అంకితము



ఎవరి పరిపూర్ణ కృపాకటాక్షంబుచే నాకీగ్రంథంబు వ్రాయునంత
శక్తియు స్వాతంత్ర్యంబును గలిగెనో, నాశరీరమునందలి
చర్మంబుచేఁ బాదరక్షల నిర్మించి జన్మజన్మంబునందును
పాదంబులకుఁ దొడిగినను నెవరిఋణంబుదీరి నేఁ
ఋణవిముక్త నగుట యసంభవంబో, యెవరు
నాకు దేవాదిదేవునికంటె నధిక
తముండయిన దేవుండో
యట్టి నాప్రియభర్త
యగు

మ-రా-రా-భండారు మాధవరావుగారి

దివ్యపాదపద్మములకు

ఈ గ్రంథంబు సమర్పించి

యంకితం బొనర్చుచున్నదానను

భండారు-అచ్చమాంబ.



విషయసూచిక





ఛాయా పటములు

భండారు - అచ్చమాంబ

అహల్యాబాయి హోల్కరు

రఖమాబాయి కేల్కర్

తోరు దత్తు

భగవతీ దేవి

ప్రకాశకుల పీఠిక

ఈ గ్రంథపు మూడవ కూర్పును ఆంధ్రలోకమునకు సమర్పించు భాగ్యము మా కబ్బినందులకు మేమెంతయు సంతసించుచున్నాము రెండుకూర్పుల ప్రతులు బహుకాలముక్రిందటనే కిర్చుపడుటచేత చదువరులకీ పొత్తము దొరకుటయే దుర్లభమైయుండినది అట్లగుట మేమొక తడవ ఈ విషయమై మామిత్రులగు శ్రీయుత లక్ష్మణరావు ఎం ఏ గారితో ప్రసంగింప వారు దయామయులై ఈ మూడవకూర్పును ముద్రించుకొన మాకనుజ్ఞ ఇచ్చిరి వారికి మేమెంతయు కృతజ్ఞులము

గ్రంథకర్త్రిగారు మూడు భాగములుగ నిగ్రంథమును వ్రాయదలంచి ఐతిహాసికస్త్రీలచరిత్రములను మొదటిభాగమున వ్రాసి ముగించిరి రెండవభాగమున వైదిక, పౌరాణిక, చారిత్రస్త్రీల చరిత్రముల వ్రాయనుద్యమించి కొంతవ్రాసి సావిత్రి పత్రికాముఖమున వెలువరచిరి కానితాము పూనిన పనిని సంపూర్తిచేయుటకు దైవము వారికి నాయువునియ్యదాయె అందుచే వారి రెండవభాగము అసమగ్రముగనున్నది ఈ యసమగ్ర భాగమును, తాము వ్రాసిన భండారు అచ్చమాంబగారి జీవితచరిత్రమును మా ప్రచురణమున ప్రకటించుకొనుటకు శ్రీమతి పులుగుర్తి లక్ష్మీనరసమాంబగారు మిక్కిలి దయతో ననుమతి ఇప్పించియున్నారు వారికి మాహృదయ పూర్వక నమస్కృతులనొనర్చుచున్నాము

కుడువబోవుచు కూరాకు రుచియడుగనేల ? ఈ సుప్రసిద్ధగ్రంథమును జదువరుల ముందిడితిమి చదివి యానంద మనుభవించుటవారిపని గ్రంథగుణములు మా యప్పిడి మాటలచే వర్ణించుచుండుట చదువరుల కాలమును వ్యర్థపుచ్చుటయగు కాదే ?

— ...ములను సంపాదించుట మిక్కిలి కష్టతమ
... మా ప్రార్థన నంగీకరించి తమతల్లి శ్రీమతి సౌభాగ్య
వతి ...మారా... ...గారి ...యాపటము నిప్పించిన
... ...స్వతి ...మలా...గారికిని, గ్రంథకర్త్రిగారి బ్లా
... ...ఆంధ్రసంత్రి ...తులగు శ్రీయుత కాశీనాథుని
... ...పు... మా కృతజ్ఞతా వందనముల నందించు
... ఈ పద్యమాల రెండవ సంపుటము ముద్రణమగు
... ...గారి సదుద్దేశ్యమును సాధ్యమైనంతవఱకు
...దలంచి వారు సమగ్రముగా రచించిన రెండవ భాగమును
... ...యించి ము... ...పుచున్నాము కాన భాషాభిమా
నులను ముఖ్యముగా ... విద్యాభిమానులను మాకు దగినంత
ప్రోత్సాహ మియ్య...రి ప్రార్థితులు

చింతాద్రిపేట, ...   ఇట్లు,
             ప్రకాశకులు



పీఠిక

ప్రపంచమునందలి జనులకుఁ బరమేశ్వరుఁడు సదా మేలే కలుగఁ జేయు ననియు, అట్టయినను నొకప్పు డతఁడు సేయు మేలు మనకు దుఃఖ రూపముగాఁ గానవించుటవలన మన మాదయానిధిని నిష్కారణుఁడని నిందించెద మనియు, నట్లు నిందించుట మిక్కిలి యజ్ఞానమనియుఁ, దత్త్వము విచారించినయెడల నెగీదు మనకు మేలని తోఁచుననియు, సుజ్ఞులు చెప్పెదరు ప్రస్తుత మీగ్రంథరచనకుఁ గలిగిన కారణమువలనను నీసంగతియే నిజమని తేలుచున్నది నాకు దైవవశంబునఁ బుత్రపుత్రికాశోకము సంభవించె అందువలన నేను సంతానహీననై కడవ గష్టమగు సంతానదుఃఖమునొందఁగా నొకనాఁడు నాసహోదరుఁ డొకప్రసంగవశమున విఖ్యాతవైయాకరణకేసరియగు నాగోజీభట్టకృతమగు నీక్రింది శ్లోకమును దివెను —

"శబ్దేందుశేఖరః పుత్రో మంజూషా మమకన్యకా"

'శబ్దేందుశేఖర' మను గ్రంథము నాపుత్రుఁడున, 'మంజూష' యను గ్రంథము నాపుత్రికయు నని యీశ్లోకమునకు నర్థము నాగోజీభట్టునకును బుత్రపుత్రికా వియోగము సంభవింపఁగా నశ్వరదేహధారులగు పుత్రపుత్రికలు పోయినను, దద్గ్రంథరూపమయిన పుత్రపుత్రికలు శాశ్వతముగా నుందురని యావిద్వాంసుఁడు మనస్సమాధానము చేసికొనియెను ఈశ్లోకార్థము విన్నప్పటినుండియు గ్రంథరచన చేయవలయునని నిచ్ఛ నాకుఁ గలిగెను నాగోజీభట్టు గారికిఁ గల విద్యలో లక్షాంశమైనను నాకు లేకపోయినను గ్రంథములవలన వారికిఁ గలిగిన మనస్సమాధానమే నాకుఁ గలుగవలయునని పిచ్చియిచ్ఛఁ గలదాననై యీగ్రంథమును దిన్నతిన్నఁగా వ్రాయఁదొడఁగితిని అందువలన నాదుఃఖము కొంతతగ్గి నాప్రయత్న మబలాసచ్చరిత్రరత్నమాలా రూపముగాఁ బ్రతిఫలించినది ఇందువలన నేను సంతానహీననుగాక సంతానవతినే యైతినని కొంత సంతసించు చున్నదాన

అబలాసచ్చరిత్రరత్నమాలయొక్క యీప్రథమభాగమున నైతిహాసిక[1] (చరిత్రకాలపు) హిందూసుందరులయొక్క చరిత్రములు వ్రాయఁబడియున్నవి కాశ్మీరు, పంజాబు, రాజపుతానా, గుజరాత్, బంగాళా, మహారాష్ట్రదేశము, ఆంధ్రదేశము మొదలయిన హిందూదేశాంతర్గతములయిన సకలదేశముల చరిత్రమును శోధించి సాధ్యమైనంతవఱకు హిందూదేశముయొక్క ప్రతిభాగములోని పూఁబోండ్ల సచ్చరిత్రంబులిందు గ్రుచ్చ యత్నించితిని అయినను నాయజ్ఞానమువలన ననేక హిందూసతుల చరిత్రంబులిందు రాకయుండవచ్చును అటుల నిందురాని యేసతీచరితంబైన నున్నయెడ ననియెవరైన నాకుఁ దెలిపిన దానిఁ గృతజ్ఞతాపూర్వకముగా నందుకొని యీగ్రంథముయొక్క రెండవకూర్పునందుఁ జేర్పఁగలను

ఈగ్రంథమును వ్రాయుటలో నాకుఁగల యుద్దేశముల నుపోద్ఘాతములో వివరించియుంటిని గాన మరల నిచట చర్వితచర్వణము సేయనొల్ల

ఈగ్రంథము వ్రాయుటకు హిందీభాష, మహారాష్ట్రభాషలలోని గ్రంథంబులే ముఖ్యాధారములని మొదలనే వ్రాసియుంటిని మహారాష్ట్రభాషయందలి ప్రాతబఖరీలును, నితిహాసములును, చరిత్రగ్రంథములును, అనేక వార్తాపత్రికలును, వారపత్రికలును కొన్ని యితరపుస్తకములును యీగ్రంథరచనకు మూలాధారము లయ్యెను కుమరి ప్రేమునీ మొదలగువారి చరితములు హిందీభాషయందలి 'భారతభగిని' యను మాసపత్రికయును, ధనలక్ష్మి మొదలగువారి చరితములకు 'సతీమండల' మను మరాఠీగ్రంథమును భగవతీయొక్క చరితమునకు 'నారీరత్నమాల' యను బంగాళీగ్రంథమును, రుద్రమదేవి మొదలగువారికి 'ఏకశిలానగర వృత్తాంతము' మొదలగు తెలుఁగువ్రాఁత గ్రంథములును, మొల్ల మొదలగువారి చరిత్రములకు 'ఆంధ్రకవులచరిత్రము' మరికొన్నివిషయములలో 'సతీహితబోధిని' 'జనానాపత్రిక' లును నాకుఁ జాల

---

[1] ఉపోద్ఘాతములో 'నైతిహాసిక కాల' మనఁగా వేయిసంవత్సరములనుండి నేఁటివఱకు జరిగినకాలము అని వ్రాసితిని కాని తదనంతరము క్రీస్తుశకమునకు మూడునాలుగువందలసంవత్సరముల పూర్వపువారగు బౌద్ధుల చరిత్రములు సహితము దొరకెను కాన నైతిహాసిక కాలమనఁగా ...యొక్క విశ్వసనీయచరిత్రము మన కెన్నిసంవత్సరముల క్రిందటి [illegible]

సహాయంబులయ్యెను కాని నే నాగ్రంథకర్తల కందఱకును కృతజ్ఞతాపూర్వకముగా ననేకవందనములు చేయుచున్నాను నాకు నింగ్లిషు రాకపోయినను మహారాష్ట్రభాషలో నింగ్లిషునందలి ఉత్తమోత్తమ గ్రంథములు భాషాంతరీకరింపఁబడినందువలన వాని సహాయముచే నింగ్లిషులోని యనేకకల్పనలను నేను గ్రహింపఁగలిగితిని స్వభాషాభివృద్ధియందు మహారాష్ట్రులు మహాదక్షులై యున్నారు మిల్లు, స్పెన్సరు, లబకు మొదలయిన యింగ్లిషు గ్రంథకారులందఱును మహారాష్ట్రస్తులతో ననఁబడుచున్నారు ఇది యాంధ్రులచే నెంతయు ననుకరణీయము ఇల్లు ఇంగ్లీషు నేర్చుకొను పరిశ్రమలేకయే యింగ్లిషు భాషలోని యుత్తమగ్రంథముల జ్ఞానము నాకొసంగి యీగ్రంథము వ్రాయుటకు నన్ను సమర్థను జేసినందుకు విశేషముగా మహారాష్ట్రభాషను కొనియాడవలయును

ఈగ్రంథము వ్రాయుటకు నాకుఁ బ్రత్యక్షపరోక్షసహాయము చేసినవారిలోఁ బ్రప్రథమమున నావరగారినిఁ బేర్కొనవలయును ఏలయన వారు స్త్రీవిద్యాభిమానులై యుండనియెడల, ఈచరిత్రగ్రంథము వ్రాయుటకు నన్నుఁ బ్రోత్సాహపఱచి స్వాతంత్ర్యమొసఁగి యుండనియెడల, నీగ్రంథమే నిర్మాణమయి యుండకపోవునుగదా నాకు సహాయము చేసినవారిలో రెండవవాఁడు నాతమ్ముఁడగు కె. వి. లక్ష్మణరావు అను మహారాష్ట్రుని పిలవఁబడు కొమర్రాజు లక్ష్మణరాయుఁడు-బి.ఏ ప్రప్రథమమున నన్ను గ్రంథము వ్రాయుటకుఁ బురికొల్పినది యితఁడే ఈతఁడు చరిత్రములు వ్రాయుపద్ధతి నాకు నేర్పి యందుకుఁ గావలసిన సాధనములను సేకరించి నాకిచ్చి, ఆంగ్లేయ భాషయందున సంస్కృతభాషయందునుగల కొన్ని చరిత్రములను మహారాష్ట్రభాషలో భాషాంతరీకరించి నాకు ననేకతీరులఁ దోడుపడియెను ఇట్టి భ్రాతను అట్టిపతిని నాకిచ్చినందున కొపరమేశ్వరుని ననేకవిధముల స్తుతియించి వారికరువురకును పూర్ణాయువును, యశమును దయచేయుమని యాదయానిధిని నెల్లప్పుడుఁ బ్రార్థించుచున్నాను ఇట్లే మనదేశమునందలి స్త్రీలందఱకును వారివారి పతులును, వారివారి సహోదరులును సహాయులగుచుండినచో మనదేశము శీఘ్రకాలములోనే స్త్రీవిద్యాభివృద్ధి గలదియయి మరల గార్గి, మైత్రేయి మొదలయిన బ్రహ్మవాదినులను, అహల్యాబాయి, భవాని మొదలయిన రాజ్యధురంధరలను, మోరికా, మొల్లలవంటి కవయిత్రులను, జిజా

ఆయె

అబలాసచ్చరిత్రరత్నమాలయొక్క యీ ప్రథమభాగమున నైతిహాసిక * (చరిత్రకాలపు) హిందూసుందరులయొక్క చరిత్రములు వ్రాయఁబడియున్నవి కాశ్మీరు, పంజాబు, రాజపుతానా, గుజరాత్, బంగాళా, మహారాష్ట్రదేశము, ఆంధ్రదేశము మొదలయిన హిందూదేశాంతర్గతములయిన సకలదేశముల చరిత్రమును శోధించి సాధ్యమైనంతవఱకు హిందూదేశముయొక్క ప్రతిభాగములోని పూఁబోండ్ల సచ్చరిత్రంబులిందు గ్రుచ్చ యత్నించితిని. అయినను నాయజ్ఞానమువలన ననేక హిందూసతుల చరిత్రంబులిందు రాకయుండవచ్చును అటుల నిందురాని యేసతీచరితమైన నున్నయెడల నది యెవరైన నాకుఁ దెలిపిన దానిఁ గృతజ్ఞతాపూర్వకముగా నందుకొని యీగ్రంథముయొక్క రెండవభాగమునఁ జేర్పఁగలను

ఈగ్రంథమును వ్రాయుటలో నాకుఁగల యుద్దేశముల నుపోద్ఘాతములో వివరించియుండుటచే మరల నిచట చర్విత చర్వణము సేయనొల్ల

ఈగ్రంథమును వ్రాయుటకు హిందీభాష, మహారాష్ట్రభాషలలోని గ్రంథంబులే ముఖ్యాధారములని మొదలనే వ్రాసియుంటిని మహారాష్ట్రభాషయందలి ప్రాతబఖరీలును, నితిహాసములును, చరిత్రగ్రంథములును అనేక మాసపత్రికలును, వారపత్రికలును కొన్ని యితరపుస్తకములును నీగ్రంథరచనకు మూలాధారము లయ్యెను కుమరీ ప్రేమ[illegible] మొదలగువారి చరితములకు హిందీభాషయందలి 'భారతభగిని' యను మాసపత్రికయును, ధనలక్ష్మి మొదలగువారి చరితమునకు 'సతీమండల' మను గుజరాతిగ్రంథమును భగవతీదేవి చరితమునకు 'నారీరత్నమాల' యను బంగాలిగ్రంథమును, రుద్రమదేవి చరితమునకు 'ఏకశిలానగరవృత్తాంతము' మొదలగు తెలుఁగువ్రాఁత గ్రంథములును, మొల్ల మొదలగువారి చరిత్రములకు 'ఆంధ్రకవులచరిత్రయు' మరి కొన్నివిషయములలో 'సతీహితబోధిని' 'జనానాపత్రిక' లును నాకుఁ జాల

---

* ఉపోద్ఘాతంబులో 'నైతిహాసిక కాల మనఁగా వేయిసంవత్సరములనుండి నేఁటివఱకు జరిగినకాల' మని వ్రాసితిని కాని తదనంతరము క్రీస్తు శకమునకు మూడునాలుగువందలసంవత్సరముల పూర్వపువారగు బౌద్ధస్త్రీల చరిత్రములు సహితము దొరకెను కాన నైతిహాసిక కాలమనఁగా దేశముయొక్క విశ్వసనీయచరిత్రము మన కెన్నిసంవత్సరముల క్రిందటినుండి దొరకునో అప్పటినుండి వచ్చుకాలమని తెలిసికొనవలయును

సహాయంబులయ్యెను కావున నేనా గ్రంథకర్తల కందఱకును కృతజ్ఞతాపూర్వకముగా ననేకవందనములు చేయుచున్నాను నాకు నింగ్లీషు రాకపోయినను మహారాష్ట్రభాషలో నింగ్లీషునందలి ఉత్తమోత్తమ గ్రంథములు భాషాంతరీకరింపఁబడుటవలన వాని సహాయముచే నింగ్లీషులోని యనేకకల్పనలను నేను గ్రహింపఁగలిగితిని స్వభాషాభివృద్ధియందు మహారాష్ట్రులు మహోద్యుక్తులై యున్నారు మిల్లు, స్పెన్సరు లెకీ మొదలయిన యింగ్లీషు గ్రంథకారులందఱును మహారాష్ట్రపుస్తకములలో నగుపడుచున్నారు ఇది యాంధ్రులచే నెంతయు ననుకరణీయము ఇటు ఇంగ్లీషు నేర్చుకొను పరిశ్రమలేకయే యింగ్లీషు భాషలోని యుత్తమగ్రంథములజ్ఞానము నాకొసంగి యీగ్రంథము వ్రాయుటకు నన్ను సమర్థను జేసినందుకు విశేషముగా మహారాష్ట్రభాషను గొనియాడవలయును

ఈగ్రంథము వ్రాయుటకు నాకుఁ బ్రత్యక్షపరోక్షసహాయము చేసినవారిలోఁ బ్రప్రథమమున నా భర్తగారిని పేర్కొనవలయును ఏలయన వారు స్త్రీవిద్యాభిమానులై యుండనియెడల, నవీనగ్రంథము వ్రాయుటకు నన్నుఁ బ్రోత్సాహపఱచి స్వాతంత్ర్యమొసఁగి యుండనియెడలను, గ్రంథమే నిర్మాణమయి యుండకపోవును. దాని నాకు సహాయము చేసినవారిలో రెండవవాఁడు నాతమ్ముఁడగు కె. వి. లక్ష్మణరావు ఎం.ఏ. మహారాష్ట్రమున ప్రసిద్ధుఁడగు కొమర్రాజు లక్ష్మణరాయఁడు ఎం.ఏ. ప్రథమమున నన్ను గ్రంథము వ్రాయుటకుఁ బురికొల్పినది యీతఁడే. ఈతఁడు చరిత్రములు వ్రాయుపద్ధతి నాకు నేర్పి యందుకుఁ గావలసిన సాధనములను సేకరించి నాకిచ్చి, ఆంగ్లేయ భాషయందును సంస్కృతభాషయందును గల కొన్ని చరిత్రములను మహారాష్ట్రభాషలో భాషాంతరీకరించి నాకు ననేకతీరులఁ దోడుపడియెను ఇట్టి భ్రాతను అట్టిపతిని నాకిచ్చినందున కా పరమేశ్వరుని ననేకవిధముల స్తుతియించి వారికరువురకును పూర్ణాయువును, యశమును దయచేయుమని యాదయానిధిని నెల్లప్పుడుఁ బ్రార్థించుచున్నాను ఇట్లే మనదేశమునందలి స్త్రీలందఱకును వారివారి పతులును, వారివారి సహోదరులును సహాయులగుచుండినచో మనదేశము శీఘ్రకాలములోనే స్త్రీవిద్యాభివృద్ధి గలదియయి మరల గార్గి, మైత్రేయి మొదలయిన బ్రహ్మవాదినులను, అహల్యాబాయి, భవాని మొదలయిన రాజ్యధురంధరలను, మోరికా, మొల్లలవంటి కవయిత్రులను, జిజాబాయి, ఖడ్గతిక్కనతల్లి భార్యలవంటి శూరమాతలను, పత్నులను, గలదియై

ను వారికని పూర్వకాలమువలెనే మనదేశము వందనీయము కాం
ఎకు సందియములేదు

ఈ గ్రంథము రచియింపఁబడిన యీగ్రంథమును దిరస్కరింపక శ్రీ రావుబహద్దరు కందుకూరివీరేశలింగము పంతులవారు తమ చింతామణి పత్రికలో ప్రచురించినందుకు వారికిఁ గృతజ్ఞతాపూర్వకముగా వందనము లాచరించెద.

ఈపీఠిక ముగించుటకుఁ బూర్వము ప్రస్తుతము మాయార్యావర్తములోఁ బ్రస్తుతము స్త్రీవిద్యాభివృద్ధికిఁ దగుసాధనములఁ గల్పించుచున్న సభలను అభినందించుట యావశ్యకము. ఈవిద్వత్ స్త్రీలంద ఱొక సంవత్సరమున కొకసారి యొకచోటఁగూడి యీవిదుషీపరిషదము స్త్రీ విద్యాభ్యుదయమును గుఱించి ముచ్చటించినయెడల నఖిల స్త్రీ జనమునకు మేలుగలదు. కాని యిట్టివిదుషీపరిషద మేర్పడు టకు ముందు ప్రస్తుతము లేకున్నను స్త్రీలలో నొకరికొకరి నామము తెలిసియుండుట స్నేహమునకుఁ గారణంబగునని తలఁచి వారి నామములను రచితగ్రంథముల సంగ్రహవర్ణనమును నిందుఁ బొందు పఱిచెద —

హిందూస్థానమందు — శ్రీమతి హేమంతకుమారీదేవిగారు నా మెం భారత మను పత్రికను స్త్రీలకు హిందీభాషలో మాసమున కొకసారి ప్రచురించుచున్నారు. ఈమె నివాసస్థలము పూర్వము అలహాబాదు (ప్రయాగ) అయి ప్రస్తుత మీమె లాహోరులోనుండును. ఈమె తనకు లాభము లేకపోయినను పరుల హితముకయి యీపత్రికా రత్నము సంవత్సరములనుండి విడువక నడుపుచున్నది.

వంగదేశమునందు — శ్రీమతి సరళాదేవి బి.ఏ. గారు — 'భారతి' యను బంగాళీ మాసపత్రికకుఁ గర్త. ఈమె పట్టపరీక్షలోనందరి నాలుగు పుటలగల యీమాసపత్రికను గడువుతప్పక ప్రకటించుచున్నది. ఇంత పెద్దమాసపత్రిక ప్రతిమాసము తప్పక అచ్చువేసి విద్వాంసులందఱుఁ జూచి 'అబ్బబ్బ! బళిబళి!' యనఁ బ్రచురబఱచుచున్న యీవిద్వాంసురాలిని మెచ్చుకొనియాడవలసి యున్నది

దాంతి పండి ప్రఖ్యాతయే ఈమె విద్య గాంచి విద్వత్ప[illegible] లీషక 'పండ[illegible]' 'సరస్వతి' యను [illegible] ఈమె సం[illegible] నాటకా [illegible] యిం[illegible] మహా[illegible] '[illegible]' [illegible] ప్ర[illegible] [illegible] గ్రంథ[illegible] [illegible] ప్రథమ [illegible] [illegible] కన్యక[illegible] క్రమము, రెండవ [illegible] [illegible] వృద్ధి యనునవి [illegible]

౨ కాశీబాయి [illegible] ఈమె [illegible] అనందబాయి [illegible] క్రమము [illegible] [illegible] క్రమముగా వ్రా[illegible] ఈ [illegible] [illegible] వేయి [illegible] [illegible] ఈమెచే '[illegible]' [illegible] గ్రంథము [illegible] వ్రాసె[illegible] ఈ గ్రం థము [illegible] మె[illegible] [illegible] సులభమా మె '[illegible] లోని [illegible] 'ఇంగ్లండు [illegible]' అను మాస పత్రికలో వ్రాయుచున్నది

[illegible] శ్రీ [illegible] మహా[illegible] మరో [illegible] [illegible] రముల [illegible] [illegible] [illegible] [illegible] నేక [illegible] [illegible] [illegible] బాలు [illegible] పిను, రమా[illegible] మొదలయినవి [illegible] [illegible] చేర్చి [illegible] చున్నారు

౪ [illegible] ఈమె [illegible] వాడ [illegible] [illegible] [illegible] [illegible] వంశముగా [illegible] చెప్పె [illegible] ఈమె కవి [illegible] [illegible] [illegible] మహాయిష్టముగాను [illegible] [illegible] [illegible] త్వముతో సమానముగా [illegible]

[illegible] [illegible] [illegible] పు[illegible] లక్ష్మీనృసింహాం[illegible] మహిళా[illegible] బోధిని [illegible] కావ్యం [illegible] [illegible] కావ్యము నందు [illegible] మహిను [illegible] [illegible] [illegible] ఈ గ్రంథము నుచితముగా బంపి[illegible] వారికి వందనము [illegible] చున్నారు

౭ శ్రీమతి [illegible] సేవ్యా[illegible] ఈమె లేడీజేన్ గ్రేయను నాంగ్ల స్త్రీ చరిత్రము [illegible] కావ్యముగా రచియించెను ఇయ్యది [illegible] [illegible] [illegible] దగియున్నది ఈ కవయిత్రి హిందూదేశమునందలి నారీరత్నము

లలో గాక స్త్రీని గాథానాయికగాఁ దీసికొని కావ్యము రచియించిన యెడల నది హిందువులకు విశేషప్రియమగునని నాయభిప్రాయము.

౭ కమలా సత్యనాథన్ — ఈమె పట్టపరీక్షలోఁ దేఱి మిగుల విద్యావతియని పేరొందెను. ఈవిదుషి చెన్నపట్టణములోనుండి యింగ్లీషుపత్రికలలో శతకంబుల మొదలగు హిందూసుందరుల చరిత్రంబులు వ్రాయుచుండును. కాని నాకుం జనువుగా నింగ్లీషుబాషాజ్ఞానము గాదు లేనందున వానిని పఠించి యర్థము వ్రాయఁజాల.

౮ బంకుపల్లి లక్ష్మమాంబగారు — శ్రీకాళహస్తీశ్వర కల్యాణోత్సవము, గౌరీశంకరపూజావిధానము, శ్రీరామేశ్వరయాత్రాచరిత్ర యను గ్రంథముల నీమె వ్రాసెను. ఈమె గ్రంథములలోని శబ్దసౌష్టవము, స్వభావోక్తులు, భక్తి, రసము వర్ణనీయములు.

గ్రంథకర్త్రులగు స్త్రీలు సెవుతు లింకను ననేకు లీహిందూదేశంబునం దచ్చటచ్చట గంపవచ్చుగాని వారియందఱి నామము లిచ్చుట నుడువనందుకుఁ గారణము నాయజ్ఞానమే కాని వారియప్రసిద్ధి కాదు.

ఈభాగము నందలి స్త్రీల పటములు సంపాదించుటకుఁ జాలప్రయత్నము చేసితిని. కాని వారిలో ననేకుల పటములే వ్రాయఁబడకుండుటను, కొందఱి కాలము పటములు వ్రాయు నాచారమే లేనందునను నాయిచ్ఛపూర్తిగా నెరవేరినదికాదు. కాని నాయదృష్టవశమునఁ గొన్ని పటములు మాత్రము దొరకినవి. కావున వానిని పుస్తకముతోఁ జదువరుల కిచ్చుటకుఁ గొంత సంతసించుచున్నదాన.

పసుమరి
మధ్యపరగణాలు
౨౭ ౭ - ౧౯౦౧

భండారు - అచ్చమాంబ.



శ్రీమతి, భండారు

అచ్చమాంబగారి జీవితచరిత్ర

పగలుకిదక్కన భోమణి, కాలశిరోమణి రే యింటిదా
రిపద నంతకుక్కె వెలుఁగు ట్లుఁ జేయుదురంతె కాని యీ
జగతిసమాటు జెందిరు నస్రము నప్రతిమాన తేజముక్కె
దగఁ లిరంతురిట్టి వనితామణు లెట్లు! దైవసృష్టిలోక్కె!!

అప్రతీకాశపాతివ్రత్యము ఉదాత్తవైదుష్యము, అనన్యసామాన్య ప్రతిభ, అనిర్వాచనీయస్వాజాత్యభిమానము, ఆహూ దీనవత్సలత, నిర్నిద్రదేశాభిమానము, నిరంతరసచ్చింత, సమానత్వము, మున్నగుగాఁల సుగుణంబులు ప్రకటీకరించి యొకానొక యందు వాసముచేయుచుండిన హిందూ దేశమునకు నాయికలనదగు జిల్లాని యీమెవరి ఎన్నిక రీతిం బాగుగు యంబుగ, ఆహ్లాదదాయకంబుగనై యొప్పుచున్నది

మహారాజ్ఞులు, పతివ్రతాతిలకములు ఊరనామములు స్వదేశభక్తు లు, పరిశుద్ధప్రవర్తనలు, స్వదేశాభిమానమాననీయలు, మొదలుగు నేక రత్నముల సచ్చరిత్రములు ఎదజన సంస్తవనీయంబులుగా విరచించి మిం యీవిదుషీమణి చరిత్రంబెంతట మాహాత్మ్యసంభృతంబుగాక పోవుగ!

కృష్ణామండలములోని మునగాల సంస్థానమునకు క్రీ॥ శ॥ 1880 ప్రాంతములవఱకు దివాన్‌గిరీచేసిన ఆర్వేల నియోగివంశజులగు కొమఱ్ఱాజు వేంకటప్పయ్య పంతులుగారు, శ్రీమతి అచ్చమాంబగారి జనకులు. ఈమ గురుఁడు సేవాధికారైశ్వర్యములచేత నేకాక పరోపకారపరాయ ణత్వము, గాంభీర్యము, బుద్ధికౌశలము, మున్నగు గుణములచే మిక్కిలి ప్ర ఖ్యాతిఁగాంచెను. ఆధ్యాత్మిక విషయజ్ఞులు, సాధ్వీలలామసితియునగు ..మాంబయను విజ్ఞానవతి యీయన సహధర్మచారిణి యీవిధియగ విధి

---

* శ్రీమతి సౌ॥ పులుగుర్తి లక్ష్మీనరసమాంబగారిచేఁ బ్రకటింపఁబడు సావిత్రీ, పత్త్రికనుండి స్వీకరింపఁబడినది

జనకుఁ సముద్రునకు లక్ష్మీకళానిధులవలెఁ క్రీ శ 1874 సం॥ న నొక కుమారుని , నాపిమ్మట నొక కుమారరత్నము నుదయించిరి ఈయిరువురి లోఁ బెద్దయైన యచ్చమాంబగారు అచ్చమాంబగారి జన్మస్థానము మాత్రి ముఖ్యాచారము ననుసరించి ఆమెతల్లి పుట్టినింటవారప్పుడు వాసము చేయుచున్న నందిగామయందు జన్మమయ్యెను ఈనందిగామయను గ్రామము కృష్ణా మండలములోనిది ఈమె మాతామహుల నివాసస్థల మాతామహులకాలములోని కం చెర్ల గ్రామమై ప్రో ,నీమె మాతామహు లప్పుడచ్చట జమీందారుల కచేరీయందు పనిచేయుచుండుట తటస్థించినందున నీమె జననస్థలమగుటయయ్యెను

మల్లెపువ్వు పుట్టినతోడనే వాసించ మొదలుపెట్టినయట్లు మన యచ్చమాంబగారు కూడ బాల్యమునాటనుండియు మిక్కిలిగా క్షమాగుణంబు, అనురక్తి దీనవత్సలత మున్నగు గల సుగుణగణంబులఁ బొడసూపుచుండెను పెద్దవారు చేయుచుండెడు కార్యములను నేక కార్యములను శ్రద్ధగా గ్రహించుచుఁ జాకచక్యముతోఁ దానుగూడ నట్టి పెద్దపనులఁ జేయుటకీమె బాల్యమందే ప్రయత్నించుచుండెడిది. ఆట చెలులతో నాటలాడెడు వేళలందుఁగాని యితర సమయములయందుగాని సాధారణముగాఁ దన కెట్టిబాధ కల్గినను దాను లోలోన సహించుచునే యుండెడిదిగాని పెద్దవారితోఁ జెప్పి వెలవడి వాపోవుట యీమె యెఱుఁగదు ఇందుకొక చిన్ని దృష్టాంతముఁ జెప్పెదను ! ఈమె యైదారు సంవత్సరముల పిల్లగానుండినప్పుడొక నాఁడీమెను పెద్దతేలొకటి కుట్టెను అనేకమంది పెద్దవారు సైతము వృశ్చికస్పర్శ తగులఁగానే యోర్పుచాలక గుట్టువీడి రోదనముచేయుచుఁ జుట్టుపట్టులవారిని బాధపెట్టుదురుకదా అట్టి తేలు నొవ్వఁబొడిచినను నాబాలికాశిరోమణి కిమ్మనక యాబాధనంతను లోలోన నణఁచుకొనుచు వారు తమంతవచ్చి తెలిసికొనునంతకు నింటలోని పెద్దవారికైనను దెలియనీయకుండెను మఱియు నీమెకుఁ జిన్నతనమున నాటపాటలు మున్నగువానికిఁ దల్లిదండ్రాదులిచ్చుచుండెడి సొమ్ము తనస్వంతమునకుఁ గర్చుపెట్టక సదా దీనులకు బీదలకు నిచ్చుచుండెడిది. ఇత్యాది సుగుణపుంజము లీమెతోఁ జిన్ననాటనుండియు వర్ధిల్లుచున్నవి గనుకనే తనజీవితకాలమందీమె యనేక విద్యాలయందారితేరి గర్భశోకాదులకు సహించి దీనజనులను గన్నబిడ్డలట్లు గారవించుట మున్నగు వానియందెంతయు ఘనతను బొందఁగల్గెను !

అచ్చమాంబగారి కౌమారోదుల యీడు వచ్చినప్పటి ... 19... సం॥ ... వివాహశుభము ... సెప్టెంబరు ... వైశాఖ ... అచ్చమాంబగారి ముక్కమాల, కొమా... యప్పుడు నైజాము రాజ్యములో ... పనిచేయుచు ... లక్ష్మీపతి కుమారుడు ... రావుగారి ... వీరచటను ... కాలములో విద్యాపరీక్షాశాలలో నుద్యోగము చేయుచున్న ... మాంబగారి అన్నగారు ... మాధవరావుగారికి ప్రథమ ... త్రివిధా... ము కలుగ ... శంకరరావుగారి ... అచ్చమాంబగారిని మాధవరావుగారి ... వివాహము చేసిరి. అదిమొదలు ... అచ్చమాంబగారు మధ్య... శాలలోనే యుండిరి.

ఇదిమొదలీమె జీవితకాలమందు ప్రతినిముషము తోడి సోదరీ... కు సన్మార్గబోధకముగా నొప్పుచున్నదని చెప్పవచ్చును. ... వంటి యీమె ... లోకమునకు సన్మార్గదీపికగా ... సృజించుటకు సంశయములేదు. "చిన్నప్పుడు మావాండ్రు నాకు ... చెప్పింపలేదమ్మా! నాకు ... చదువెట్లువచ్చును" నితలంచుమనము ... వెళ్ళినవారము ... కాలము ... పడి నాకీయూరచ్చి రాదనుకొని ... బోలియుండక ... అచ్చమాంబగారు అను విద్యాభ్యాసముయొక్క ... ఆ అచ్చమాంబగారి పదియేడుల యీడు వచ్చి వివాహమై భర్తతో ... శాలకు బోవుచుండుట విద్యయననేమో తెలియక ఇట్టి యీమె విద్యాభ్యాసమున కారంభ సమయము ఇప్పుడైనను బాగుబోయిగాని, పెద్దవారింట యొద్ద జెప్పింపబడెగాని విద్య నభ్యసించుచుండెగాని చివరకిది ఫలించి నట్లు ఫలించునుగాని, మనవారు జ్ఞానసంపాదనమునకు ... నడపిపోషకారమని తలంచి యయిన గల యీడు వచ్చునప్పటికి ... మగపిల్లలకు మాత్రము శ్రద్ధగా విద్యాభ్యాసము చేయింప ప్రారంభించెదరు ... అచ్చమాంబగారి తమ్ముడు ... లక్ష్మణ రావుగారికి పెద్దలు శ్రద్ధగా విద్యాభ్యాసము చేయించుచుండిరి. తమ్ముడు చదువుకొనుచుండు సమయములందు అచ్చమాంబగారు తమ్మునియొద్దగూర్చుండి యాయనతోడ దానుగూడ సహజాభిలాషతో విద్య నభ్యసింప మొదలుపెట్టెను. అప్పుడు తనతమ్ముడభ్యసించుచున్న తెలుగు, హిందీ, భాషలను యతనితో సమానముగా నేర్చు

గు నంతికంతకుఁ [illegible] ప్రచారముల నాతరికంటె ముందుతానే వల్లిం చు [illegible] బంపిమై [illegible] ల్వెగోఁ గొంతకాల మాగెందు విద్యల నభ్యసించెను [illegible] గారి [illegible] భాషాభ్యాసమునకై [illegible] నాగపురమునకుఁ బోల నవాబైరి [illegible] కు [illegible] భ్యాసముఁ దోడై [illegible] తోడ తగు వీడి యిల గలసు [illegible] గారి [illegible] నొంటరియై [illegible] ట్పకి విమె స్వయంకృషిచే విద్యాభ్యాసము చేయు [illegible] ండెను మఱియుఁ నామప్పుడు [illegible] మధ్యపరగిణాలలోని పై [illegible] త్రిభాష [illegible] చేసి యభ్యసించుచు దానిలోఁ గూడఁ దగు [illegible] జ్ఞానము సంపాదించెను. అచ్చమాంబగారి సహజన్ముఁడై స్త్రీవిద్యాభిమానియు సుగుణ శోభితుండు నైన లచ్మ [illegible] రావుగారు మాత్రము తమస్కూల్కు సెలవులలోఁ [illegible] గారి యొద్దనే యుండ తత్పరతతో నామెకు విద్యాభ్యాసము [illegible] సాహాయ్యము [illegible] యుండెను. ఇట్లు సుగుణవంతుఁడగు తమ్మునిసాహాయ్యముచే అచ్చమాంబగారు తెలుఁగు, హిందీ, మహారాష్ట్రము, బంగాళము, ఘూర్జరము [illegible] నైదు భాషలయందుఁ బాండిత్యము సంపాదించెను సంస్కృతమందు స్వల్పముగా నామెకుఁ బరిచయముకలదు. ఇందలి మొదట మూడు భాషలయందు సమానముగు విశేష పాండిత్య మామెకుండెను. గుణనిధియగు తమ్ముని సాహాయ్యమున నచ్చమాంబగారింతియ కాదింకయు ననేక ఘనకార్యములాచరింపఁ గల్గెను. మన హిందూదేశమున సోదరీసహితులెట్టి సోదరవర్యు నాటికిఁ [illegible] గనుగొనఁబడిన [illegible] యింతలో మనదేశము యధాస్థితికి గాదా? ఇంకేమి కావలయును? ఇచ్చు [illegible] మృకోసుగా [illegible] నిధానంబగు నిట్టి విద్యాధనం బాద్యప్రేమముతోఁ దమ సోదరీతలి [illegible] సోదరులే నిజముగు సోదరులు కాని [illegible] సారులంతఁ దీసికొనివచ్చి సర్వధనంబులు నాల్గు నాగెలు [illegible] మాత్రము పెట్టి, కన్నులఁ దుడుచు సోదరులు సోదరులా? లోకములో [illegible] తమ సోదరీని ఖలయొసు [illegible] శ్రీమతి అచ్చమాంబగారి సహోదరు [illegible] గాక!

ఇట్లచ్చమాంబగారు పెదలయొక్క [illegible] ప్రేరణగాని, పాఠశాలకుఁ బోవుటగాని, [illegible] సంభవింపక పోయినను స్వయంకృషిచే నిన్ని బాషలయం [illegible] సామర్థ్యము సంపాదించుటయేకాక అప్పుడు పైఁబడిన సంసారభాము [illegible] వహించుచు, ఊలుఅల్లికలు, దారపుఅల్లికలు, మొదలగు ననేక [illegible] లయందును, [illegible] సులయందును, గృహిణీభూషణముగు

గొప్ప గొప్ప వంటకి ముఖ్యయందుగ గూడి పమాన ప్రయుగించెను ఈమె యొక్క ల యింటి లి కుం జేయుంపు యొలుగదు

ఇనేక వి ద్యలయందు, సంస్కృ ద్యము శేష నైపుణ్య ముం త పరిపతిరగని బాలలెం లి నేకవలి యె కొలియము చెయుచుండె మా గారి ఉత్రికలు వఘు లరి ఇంటిలో ఎం గుండ్ ము గం యా సాద్వర సముక్క వ్రాదమ్మాంభీస్యము, లో కుబు, ంచకా మె నేకముం జేయిం దలం యా మెరం దయం పుత్రి బరి జే

'ఖంతగంబయ్యు మా ఖ కెండెమొచ్చ,
ఇ యు నభక్స జెం పాము
నివ్విధం విచారించి యొడ
జన యులపం మొంద సాదుజ'

నుతము ంరొక్క రాపెడి పు ల భైర్య యము ప్వరి' అచ్చమాంబగారు పుత్రికాయె ము వం లద మును సమ్ముయింద సెనెక కుగాడ సాధ్యమై సా సాన్నిధ్యముతో నొప్ప టి, వ కా సా య నట్టు, వాడ శోకంపు గయ ఘుదాయింబ గు, వేయు యనిర్వాయ మహిమాధ్యగు ప్రి యిమ్మారు'' యుఉదాత్త సవ్వింపర గారి మాంప గారి బుత్రిపుత్రికా వి నే అచ్చమాంబగారు పుత్రపుత్రికావి మె ద ముండగా నీమె ప్రాణతుల్యుడగు సోదరుడు ల ణరావుగారికి నాగికి ప్రసం వశమున నాగోజీభట్టకృతము "శబ్దేందుశేకర పుత్ర మం మును కన్యకా'' అనుశ్లోకమునుజదివి నాగోజీభట్టగారు తినకు పుత్రి వి యె ము గలు గా దనిచించిన "శబ్దేందుశేఖ' మను థము పుత్రుడుగాను "మంజూష'' యనుగ్రంథము నిపుత్రికగాను నుండ నని మనస్సమాధానము చేసికొనినట్లు చెప్ప గా నాటనుండియు నచ్చమాంబగారు నాగోజీభట్టుగారివలెనే తాముయు మనస్సమాధానము పొందవలెనని కోరి

'అబలా సచ్చరిత్ర రత్నమాల' రచించుటకుఁ [illegible]ట తన "అబలాసచ్చరిత్ర [illegible] ప్రథమభాగ[illegible] యొక్క పీఠికలో [illegible]ట "ప్రపంచకమునందలి [illegible] చేయు[illegible] వేఱే కల్గఁజేయుననియు, అట్లైనను నొక [illegible] నేయము [illegible] ముగాఁ గాల్పించుటవలన మనమా[illegible]ధ[illegible] విదితమగుననియు, [illegible]నిందించుట మిక్కిలి [illegible] ద్వము విచారించినయెడల నీకీడును మేలేయగునని తోఁచును [illegible] ప్రస్తుత[illegible]ందరచనకుఁ గల కారణమువలన నీసం[illegible] 'అ[illegible]' పతి వ్రాయుచున్నది. ఈయబలాస చ్చరిత్ర[illegible] మొదటి భాగము 1901 సం॥లోఁ బూర్తిగాఁ బ్రకటింపఁబడియె. [illegible] ఇతిహాసకాలములోని యుత్తమ స్త్రీల ప్రముఖ[illegible] మొదటి భాగము, వేద, పౌరాణిక, బౌద్ధస్త్రీల చారిత్రములతో రెండవ భాగము, ఇంగ్లాండు మొదలగు పరదేశములలోని స్త్రీల చరిత్రలతో మూఁడవ భాగము, ఇట్లు మూఁడుభాగములుగా నచ్చమాంబగారు వ్రాయఁదలఁచి మొదటి భాగము ముగియఁగనే రెండవభాగము వ్రాయ మొదలుపెట్టిరి గాని యీగ్రంథము వ్రాసి సమగ్రముగా సంగతులు [illegible]కొని వ్రాయవలయుననియు వ్రాసిన సంగతులు విశ్వాసార్హములుగా నుండవలయు ననియు నీమె యుద్దేశము కావున నీమె యేవేదవాక్యము నుదహరించినను, ఏపురాణశ్లోకము నుదహరించినను బ్రత్యక్షముగా నాయావేదములయందు నాయాపురాణములయందుఁ జూచినిగాని వ్రాయునదికాదు. ఒక్కొక వేదవాక్యము సంపాదించుటకై యెన్నియో నెలలు ప్రయత్నించుచుండెను. ఈమె 1903 సం॥ [illegible] క్షేత్రాదుల సేవించుటకును [illegible] సఖుల దర్శించుటకును కృష్ణా, గోదావరీ మండలములందున్న పలు తావులకు వెడలినప్పుడు కాశీక్షేత్రములోఁ బ్రత్యేకముగాఁ గొన్ని నాళ్లుండి వేదకాలపు స్త్రీలను గురించి కొందఱు శాస్త్రులతో ముచ్చటించి కొన్నిసంగతులను దెలిసికొనెను. తానుదహరింపఁ దలఁచినట్టి మంత్రముల నిజార్థములఁ దెలిసికొనుటకు ఋగ్వేదసంహిత దొరకక కొంతకాలము వేచియుండి తుదకెంతయుఁ గర్చుపెట్టి హైదరాబాదునుండి ఋక్సంహిత నకలు తెప్పించుకొనెను. అదియుఁ గాక రెండు సంవత్సరములలో నీమె భర్తకు ఆఱుతావులకు మార్పుగల్గినందున నీమెకు నావకాశము దొరకకుండెను. ఇటి కారణములచే నీభాగము నెమదిగా

వ్రాయఁ దటస్థించి మొదటిభాగమునకు దీనికి నాల్గేండ్లు వ్యవధియయ్యెను ఇట్లు క్రమపడ సోదరీలోకమున కమూల్యభూషణంబుగా నీ గ్రంథరాజమును సమకూర్చుచుండ నదియైనను మూర్తిగానీక యింతిలో నీదేశముయొక్క దౌర్భాగ్యదేవత మృత్యుదేవతాకారమునఁ దనకు గన్నెఱ్ఱగాఁ దేజరిల్లుచున్న యీనారమణిని మ్రింగివేసెను అబలాసచ్చరిత్ర రత్నమాల రెండవభాగమున వైదిక స్త్రీల చరిత్రములును పౌరాణిక స్త్రీలలో ద్రౌపది, సీత ఈరెండుచరిత్రలును మాత్రము ముగిసినవి ఈసతీరత్నము తానులోకమునకు గొప్పనాపదను సంఘటించి పరలోకమునకేగుటచే నప్పుడసంపూర్తిగా నుంచిపోయిన గ్రంథములు, ఇపుడు సావిత్రియందుఁ బ్రకటింపఁబడుచున్న "అబలాసచ్చరిత్ర రత్నమాల" రెండవభాగముగాక మఱి రెండుగలవు 1 క్రోసాతల్లికి 2 ఊఢచెల్లికి మొదటిది హిందూసుందరీ పత్రికకొఱకును రెండవది సావిత్రీపత్రికకును వ్రాయఁబడుచుండెను ఈగ్రంథము లారంభించుటకుఁ బూర్వమందు వ్రాసెనో పరమందు వ్రాసెనో గాని యీమె రచించినది వేఱొక శతకంబుగూడ నున్నది ఈమె గ్రంథరచనయందు బద్యరచన యిదియొక్కటియె కానఁబడుచున్నది సోదరీమణుల యుపయోగార్థము ప్రకటింపఁబడుచుండెడి పత్రికలకీమె నీతిదాయకములును నాహ్లాదకరములునగు ననేకాంశములను వ్రాయుచుండెడిది

ఈమెకుఁగల స్వజాత్యభిమానము చెప్పశక్యముకానిది ఈమె తనజాతిపై నిష్కారణముగా ద్వేషులగువారు మోపెడినిందలను గూకటివ్రేళ్లతోఁ బెల్లగించి స్త్రీజాతికిఁగల సహజ సద్గుణవితానమును సోదాహరణముగాఁ బ్రతిపాదింపఁ గంకణముఁ గట్టుకొనెను ఈప్రతిజ్ఞ 'యబలాసచ్చరిత్ర రత్నమాలా' రచనారూపముగా నెఱవేర్చుకొనెను అబలాసచ్చరిత్ర రత్నమాల రచించుటకుఁ దనకుఁగల ముఖ్యోద్దేశములను దద్గ్రంథముయొక్క యుపోద్ఘాతములో నీమె మూడుభాగములుగా విభజించి వ్రాసినది వానిని సంగ్రహముగా నిటఁ జేర్కొనియెద 1 సామాన్యముగా స్త్రీలకు మందబుద్ధి సహజభీరుత్వము మున్నగు నీచగుణముల నారోపించెడివారి యారోపణములు పక్షపాతజన్యములనియు స్త్రీలు గాంభీర్యము, సూక్ష్మబుద్ధి మున్నగాఁగల సుగుణములను సహజముగాఁ గలవారనియు నుదాహరణపూర్వకముగా స్థాపించుట 2 స్త్రీలు చదువుకొనుటవలన ననేకదుర్గుణములను బొందుదురనెడివారి

వాదము శిలాపాషాణ న్యాయమును బోలుననియు స్త్రీలు విద్యావతులైన యెడల అనేకములగు లాభములను బొందుటయే యప్రతిహతమైన సత్యమనియు రూఢిపరచుటకుఁ దన సోదరీలోకమునకు సుబోధకమును సన్మార్గబోధకమును నగు జ్ఞానదాయినీకంఠమణియని గానే నొక గ్రంథమును రచించి యొసఁగుట ఇంక స్వజాత్యభిమాన మీమె హృదయమునఁ బ్రవహించుచున్నది గనుకనే గారచించి రత్నమాలయను పత్రికను నిర్వహించినప్పుడెల్లఁ దన స్వజాతిపై మోపఁబడిన నిందలను దన సహజ క్షమను వదలి శూరరీతిని ఖండించుచు వచ్చినది ఇట్టి స్వజాత్యభిమానమూర్తియగు నీమెను నింతలో దైవము గొని పోవుటకీ స్త్రీలోకమెంత దౌర్భాగ్యముకలదో కదా!

రెండుపన్యాసములు నొకయమ్మకథ యొకపుల్లమ్మకథ చదువుపాటివారైనంతనే పెద్దవారందఱు నేమియుఁ దెలియని మూర్ఖపిశాచులనియు నితరులందఱు నెట్టిపాటివారు కారనియు విఱ్ఱవీగెడు నిప్పటి కొందఱివలెఁ గాక యీసాధ్వీ లల్లిగారు మొదలైన పెద్దలకును దోడివారలకు నెప్పుడుఁ గౌరవము జూపుచుండెడిది వీరికుటుంబము పూజనీయమగు నార్యమతము నందత్యంతాభిమానముకలది అచ్చమాంబగారు తీరిక సమయములందు పూజనీయములగు భారత భాగవత, రామాయణాది గ్రంథములును, విజ్ఞానప్రపంచములగు తత్సంబంధములగు గ్రంథములును శ్రద్ధగాఁ జదివి తల్లి మొదలైన పెద్దలకుఁ జెప్పుచుండెడిది అచ్చమాంబగారు తన ప్రాణముకంటె నధికముగాఁ జూచుకొనుచున్న తన సవతికూఁతురు వైధవ్యమున భర్తను గోలుపోఁగా నామెకుఁ దృఢతతోఁ బావన బ్రహ్మచర్యమును బోధించి జ్ఞానాభివృద్ధియు విద్యాభివృద్ధియుఁ జక్కఁగఁ గలుగఁజేసినది ఈమె 1903 సం॥ కుటుంబసహితము దేశాటనము చేసినప్పు డాయాతావులయందలి సోదరీమణులకు నైకమత్యము, సత్కాలక్షేపముచేఁ దోడి సోదరీతతిని బాగుచేసి తాము బాగుపడెడు విధానము మున్నగు ధర్మములను బోధించుచు వచ్చినది

ఎట్టివిపరీతపు స్వభావము కలవారినైనను దన సౌజన్యముచేఁ దన కనుకూలముగాఁ ద్రిప్పికొను చాతుర్యమీమెకుఁ జక్కఁగ సాధ్యమైయుండెను ఇందుకు గొప్పయుదాహరణ మీమెభర్తయే ఆయన తొలుత మిక్కిలి కోపమును స్త్రీల కారాగృహమువంటి ఘోషాలో నుంచినఁగాని పాతివ్రత్యరక్షణము జరుగనేరదను నూహను గలిగియుండెడువారు ఆయన

అనుసరించి యీసాధ్వి మొట్టమొదట కారాగృహమునందే గోపా
నుభవించెను. సౌజన్యమువలన, అప్రమేయ ప్రవర్తనా చాతుర్యమువల
నను బతిని శాంతస్వభావునిజేసె స్త్రీలవిద్యయు, ఇది స్వాతంత్ర్యము
సామాన్యోద్ధారమునకు మూలాధారములని యీమె కడందోచె [illegible]

ఈమె పాతివ్రత్య నిష్ఠావర్ణనాత్మకము ఈమె గ్రంథము
గా రచించిన 'అబలాసచ్చరిత్ర రత్నమాల' యనులి త్రివర్ణాలలో
మతి, మీరాబాయి, కొమఱ్ఱాజు లక్ష్మాంబ, ముద్దు వారి చరిత్రము వ్రా
యుచో వారి యుత్కృష్ట పాతివ్రత్యబలమును వర్ణించి చూపిన గ్రంథా
హము మూర్తీభవించి యీయాఖ్యానములయందుండెను. శీలవతులగు స్త్రీలం
దును ఒక్క కొమఱ్ఱాజు గారిగాయుండని కొమఱ్ఱాజు లక్ష్మాంబగారి చరి
త్రయొక్క పాతివ్రత్య విషయమునకొ అంత రత్నమాలయందు జేర్చిన యీ
సతీ పాతివ్రత్యాభిమానము నాపటించినది. ఈయమ 'అబలాసచ్చరిత్ర రత్న
మాల' యన్నవారికి చాలయుంటియం మాన సతీవిశేషములం జెప్పకయే
చెప్పుచుండును. ఈసతి సహజనవితయందలి మాకుంగల యభిమానముచే నా
పేరిట మరలం బ్రచురించియున్నాము "ఎవరి పరిపూర్ణ ప్రోత్సాహముచే
నాకీగ్రంథము వ్రాయునంతటి శక్తియు స్వాతంత్ర్యము ననునో —
బాల్యమునందే పలిచదువులు బాగుగ నేర్పించి జ్ఞానసంపన్నంగ బాలికా
లకుం దొడిగిన నాపరిబుద్ధిబుధిరి నేర్చు బుద్ధి విముక్తిగాలన యెవ్వండవ
మో యెవరునాకు దేవాధిదేవునికంటె నధికులైనట్టి దేవుండోయట్టి నా ప్రి
యభర్తయగు రా॥రా॥ శ్రీ॥ భండారు మాధవరావుగారి దివ్యపాదపద్మములకు
నీగ్రంథము సమర్పించి యంకితం గావించుచున్నదాను" అని పాతివ్రత్య
ధర్మమైన యీధన్య యమృతరసముతో నీట్లు వ్రాయుచున్నది. ఈవిషయము
లలో నీసాధ్వి వ్రాసిన వ్రాతకాక ప్రత్యక్షముగ నిలుగూడ నాపు ణ్యవశము
న నాకుంగిన లభించెను. ఈమె భర్తృ పుత్రికాసహితయై మాగృహంబున
నొకసమయమున కొన్ని దినంబులుండి నను ధన్యను గావించినది. ఈసతి మా
యింటనున్న సుదినంబులలో నొకదినంబున మధ్యాహ్న భోజనమును భో
జనములు చేసే వాకిటం గూర్చుంటిమి. అనాడెప్పటియట్లు నేను సఖీమణి యొ
ద్దం గూర్చుండి తాంబూలము వైకొనంగోరుచు వక్కలామెచేతనిడ యాకులు
మడిచి యిచ్చుచుంటిని. ఇట్లు నేనిచ్చు వక్కలును, ఆకుమడుపులుగూడం

వైకొని చేయి నింపుచుండెనే కాని యచటివారందఱు దాంబూలములను వైకొనుట పూర్తియైనను గాని మాత్ర మట్లె యుండెను. అదికని తాంబూలము వైకొనఁడని నేనొకటి రెండుసారు లడిగితిని కాని అట్లె వైకొందునని వారు నెమ్మదిగా నుత్తరువు చెప్పవి. నేను మఱియొకసారి యడిగినపుడు చిన్ని నవ్వు వైకొనుచుండెను. అప్పుడు మాయిరువురి స్థితిని జూచుచు మా యొద్దఁ గూర్చున్న మీనాక్షమ్మగారు (అచ్చమాంబగారి సవతికూఁతురు) మేము కూర్చున్న వాకిలి తలుపు మికఁదీసి వారు కూర్చుండె మాటలాడుచున్న వాకిలవంకకుఁ జూచివచ్చి మాతండ్రిగారింకను దాంబూలము వేసికొన లేదు వారు వేసికొనినఁగాని యీమె వేసికొనదని చెప్పెను. అందుకు మంచిది వారు తమ భోజనములు కాఁగానే తాంబూలపు పళ్లెరము వైకొనివారై పోకిరి అచ్చమాంబగారి భర్తగారు నాఁడు జరుగుచున్న ప్రసంగాను రంగుకొని తాంబూలము స్వీకరింప నట్లొంటన్యము చేసిరి. పతిభక్తి తప్ప యను సాధ్వీమతల్లి యీసంగతి గ్రహించుటచే నట్లాచరించెను. సర్వకాల సర్వావస్థలయందును పతిదేవునిగా నిట్లీ సతి పతిని సేవించుట నేను కొన్ని నాళ్లవఱకు కన్నులారఁ గాంచుచు బూర్వ సతీమతల్లులగు సీతాసావిత్ర్యాదులఁ గాంచుచున్నట్లానంద పరిధి నోలలాడితిని. ఈయుత్తమ సతి వలన పతివ్రతాధర్మము లిట్లు నియతిఁగాఁ బాలింపఁబడె వి. పరపురుషులున్న తావునుండి దూరముగాఁ దొలఁగి పోవుటయే కాని తనకేదియైన నవసరమున్నను నంటనింటిముకస్త్రీ పైనను ఏసతిని గాని దలఁచి తన తనయింటికి వచ్చినయెడలఁ దలవంచుకొని సోదరులతో మాటాడుచు ఇట్లుచ, సంతోషముగాను భాషించి వెడలిపోవుచుండెడిది. ఆహా! యిట్టి నారీరత్నము లేకదా ఆర్యస్త్రీసంతతి లోని వారము గౌరవ బిరుదమును మా స్త్రీలోకమునకు నిల్పువారు!

ఈమెయందు స్వదేశప్రీతి మెండుగా వాసము చేయుచుండెను. ఈ గుణమింత జాజ్వల్యముగా బహుకొలఁది పురుషులలో నుండును స్వదేశ వేషభాషలను మాని పరదేశ వేషభాషల నాదరించువారి నారీమణికి హృదయ శల్యములవలెఁ దోఁచుచుండెను. చదువుకొనిన కొలఁది స్వదేశాభిమాన మధికమగుచుండవలెనని యీమె తన చెలులకు శ్రద్ధతో బోధించుచుండెడిది ఈయమ తన "అబలాసచ్చరిత్ర రత్నమాల" లో నొక విదుషీచారిత్రమును వ్రాయుచు నాచరిత్రనాయికకుఁగల స్వదేశప్రీతి నిట్లు కొనియాడియున్నది

"నేఁ ఆ పురుషుఁగాని, స్త్రీగాని తమ [illegible]ము విడిచి పర[illegible] కేగినపు [illegible] ఏమి పరాచారములను విడచి [illegible]నే స్వీకరిం[illegible] గా మా చిత్రనాయిక యట్లుగాక పాశ్చాత్య [illegible]కము కలిగియుండ [illegible] చారములను విడువక [illegible]వారిని వారిని మెచ్చెను! ఆమె [illegible] హితురాండ్రకు [illegible] వారికిని మహారాష్ట్ర స్త్రీలవలె [illegible] చీరలు కట్టించుచుండెను! తాను [illegible]జరు పట్టణమున [illegible]టకు ముందు తన స్నేహితురాండ్ర కందఱకును మహారాష్ట్ర పద్ధతి ననుసరించి విందొసగెను. ఆ దినమామె తానే అనేక పక్వాన్నములు వండి భోజనములకు గూర్చుండుటకుఁ [illegible]లు వేసి [illegible]టకు విస్తరులను [illegible]టి మహారాష్ట్రాచార ప్రకారము సకల పదార్థములను వడ్డించి విందారగింప వచ్చి యువతులకు మహారాష్ట్ర స్త్రీలవలెఁ జీరలు, గాజులు, కుంకుమ మొదలైనవి యలంకరించి చేతితో భోజనము చేయు విధమంతయు వారికి జెప్పి తానును వారితోఁ గూర్చుండి భోజనము చేసెను.'

చూచితిరా యీమె స్వదేశాభిమానము! ఈ స్వదేశ[illegible] [illegible]రాయణ యొకచో శ్రీమతి [illegible]కలపూడి సీతమ్మగారి లేడీ జేన్ గ్రేయను గ్రంథమును గూర్చి "యీ కవయిత్రి హిందూ [illegible]ముగ [illegible]రణములలో నొక స్త్రీ[illegible] కావ్యనాయికగాఁ జేసికొని కావ్యము రచించియెడల నది హిందువులకు విశేష ప్రయోజనకరమగునని నా యభిప్రాయము" అని వ్రాయుచున్నది. ఈమె స్వదేశములోఁ జేసిన వస్తువులనేగాని సాధ్యమైనంతవఱకుఁ బరదేశములోఁ జేసిన వస్తువులను వాడకొనఁ గూడదని యుత్తమ వ్రతము ధరించెను. ఈవ్రతమును ఆమె ప్రతిదినమును దృఢముగాఁ బాలించుచుండెను. కనకట్టకడపటి వ్యాధిలోఁ గాళ్లకు ఉన్ని మేజోళ్లను దొడఁగ వలసివచ్చి డాక్టర్లు [illegible]గా బాజారునుండి మేజోళ్లు తెప్పించిరి. అంతవ్యాధిలోఁ గూడ నా నారీమణి యా మేజోళ్లమీఁది గుర్తులు చూచి "ఇవి స్వదేశములో జేసినవి కావు" అని వానిని బారవైచి స్వదేశములో జేసిన వానినప్పుడ తెప్పించి తొడుగుకొనెను. ఆహా! ఏమి యీ స్వదేశాభిమానము! ఇట్టి స్వదేశాభిమాన మాననీయమగు [illegible]లోపించిన మన దేశముయొక్క దౌర్భాగ్యమింతయని చెప్పఁ దరమైనదా!

బీదల కష్టములను జూచి దయ గల దుఃఖముగుట యామె సహజము. సాధ్యమైనంతవఱకు ధనము బీదలకు సహాయపరచుట యామెకు వెన్నతోఁ బెట్టిన విద్య గావున లెక్కకు మిక్కిలి యెందరో ఆమె దయకుఁ బాత్రు లైరి. సర్వజనానురంజనీయమైన యామెయొక్క యీగుణము గొప్పగాను ఎల్లరిచేతను కొనియాడబడుచుండెను. పర్యాయముగా నేక పర్యాయములు తోటలో సహపంక్తి భోజనములు గావించి బీదలకు అనాథలకు సంతర్పణ భోజనము పెట్టించి వారు సంతసించుటఁ జూచి తాను సంతసించుచుండెడిది. అనేకవిధములగు వ్రతముల నుద్దేశించి ఇతరవిధముల సువర్ణములు మొదలైనవానికై ధనము వ్యయము చేయక, యది కరువుకాలమైనందున ఆ ధనమంతయు సంఖ్యాకులగు బీదలకు నానాథులకుఁ గొన్ని దినములవఱకు నన్నము పెట్టించుటయందు వ్యయపరిచెను. విద్యార్థులయిన కొందరు బీదవాండ్ర కన్యకలను దాను స్వయముగా సంబంధములు విచారించి తన ధనము పెట్టి వివాహములు చేయుచు నా విద్యార్థులవారు పెట్టెడి బాధలన్నిటికిఁ దాదులయొగ్గి యనుభవించుచుండెడిది. ఈమె కడుపునఁ బుట్టిన సంతానము లేక పోయినను, యీ మెయింట నెల్లప్పుడు నైదాఱుగురు పిల్లవాండ్రకు విద్యాదానము దొరకుచుండెడిది. ఈపిల్లలందఱిని ఆ విధములఁ దుఃఖనఁబుట్టినవారివలెనే చూచుచున్నందునఁ దాలియు వారాపిల్లలందఱు నామెసంతానమునియె భావించుచుండిరి. ఆ పిల్లలలోఁ గొందఱా మె బంధువులును మఱికొందఱు పరాయివారును గాన్పించు వారిని వీరిని నొక్కటిగాఁ జూచి యాదరించుచుండెడిది. వారికెన్ని యంగీలో వీరికన్ని యంగీలు, వారికెన్ని టోపీలో వీరికన్ని టోపీలు! 'అయం నిజః పరో వేతి గణనా లఘుచేతసాం। ఉదారచరితానాం తు వసుధైవ కుటుంబకం॥' అని మాటయీమెయెడల నే సార్థకమైనది. ఒకసారి యొకయూరినుండి మరియొకయూరికీమె భర్తగారికి బదిలియై పోవుచు మార్గమధ్యమునందలి యొక సత్రమున విడిసిరి. ఆసత్రమును నిప్పెట్టుకొనియుండు కూలివాని గుడిసె యచ్చోటికిఁ గొంతదూరమున నుండెను. అచ్చట నెవతియో యాడుది దుఃఖపడుచున్నటుల శబ్దమువిని యచ్చమాంబగారొకడిసెకు స్వయముగా వెళ్లి వాండ్లకష్టములను విచారించి యాస్త్రీకి నీళ్లెట ప్రొద్దు లైనందున ఖర్చునకుఁ గొంతిసొమ్మిచ్చి వారి నోదార్చెను

అగ్నియుఁగాక యాకూలివాని జీతము హెచ్చుచేయుటకై తన పెనిమిటి ద్వారా యత్నముచేసి వానిజీతము కొంత హెచ్చునట్లుఁ జేసెను ఇటీవ కొంతకాలమునుండి బిలాస్‌పూరు గోష్ఠిఉన్నందున నారుబైట ద్వారములు వేసికొని కాపురముచేయుచుండిరి డిశంబరునెలలో నీరు కాంగ్రెస్ నిమిత్తమైన బొంబాయి వెళ్లుటకు సిద్ధముచేసికొని బయలుదేరఁబోఁగా నొక సేవకుని భార్య నిండుప్రొద్దులదియైయుండగున నొప్పులు పడఁజొచ్చెను అప్పుడు ప్రయాణమాపి యచ్చమాంబగారు దానికి స్వయముగా మంత్రసానితనముచేసి పురుడు పోసెను పిల్లకు గొడ్డునోరు నీళ్లు పోయించి యప్పుడు ఉన్ని అంగీలు అల్లి తొడిగించి తల్లికిఁ గావలసిన మందులు వస్త్రాలు సిద్ధముచేసి పదిరోజులకు సరిపడు సామానులు వారికమర్చి రెండవరోజున బయలుదేరి బొంబాయి వెళ్లిరి బొంబాయినుండి తిరిగి వచ్చినతరువాత నీగుడారములోనే యచ్చమాంబగారు కీర్తిశేషులైరి 1898 వ, సంవత్సరము కఱవులో నామెభర్తగారు క్షామశాల (ఫ్యామిన్ క్యాంపు) పై నధికారిగా నుండిరి అక్కడ నొకానొక తల్లిదండ్రులు నిర్దయులై రెండు నెలల తమకుమారుని విడిచి వెళ్లిరి ఆపిల్లవాని పెంచువారెవరును లేనందున మిషనరీల కిచ్చివేయవలయునని యధికారులు నిర్ణయింపఁగా దీనావనయగు నచ్చమాంబగారు సమాచారమువిని యాపిలవానిని తాఁ బెంచెదననియు బరధర్మకుల కియ్య నక్కరలేదనియు నధికారులకుఁ దెలిపి యాపిల్లనిదెచ్చి యెంతయు వాత్సల్యముతోఁ బెంచుచుండెను ఆకఱవులోనే యింకనొక 10 యేండ్ల పిల్లవాఁడు వాని యనాథయగు తల్లియుఁ జెల్లెలు నుత్తరదేశమునుండి వచ్చి బిచ్చమెత్తుకొనుచు జీవించుచుండిరి దీనబాంధవియగు నచ్చమాంబగారు ఆపిల్లవాని తెల్విచూచి వానిని బిచ్చమెత్తుకొనవలదని చెప్పి యింటనుంచుకొని యన్నివ్రయ ప్రయాసములకోర్చి విద్య నేర్పెను వాని తల్లి కొక యావును గొనియిచ్చి దాని పాలముకొని జీవనముచేయుమని త్రోవచూపెను ఆహా! ఏమి యీదీనదయాళుత్వము! దీనజనులకును అనాథులకును దల్లి పోయినది! 1904 డిశంబరు నెలలో బొంబాయికి వెళ్లి యచ్చటి ఎగ్జిబిషన్ మహిళాపరిషదము, మున్నగునవన్నియు చూచి 1 వ జనవరి నటనుండి బయలుదేరి బిలాస్‌పురమువచ్చి యానెల 5 వ తేది మొదలు 18 వ తేదీ వఱకు నఖండమైన జ్వరముచేఁ బీడింపఁబడి యీయద్వితీయ సాధ్వీమణి

19 తేదీ స ల 11 ఘంటలకు బుధద్రష్టాయమైన ప్రకృతికి గామును నుంచి శాశ్వతకీర్తికాయమును గొంచినది ఈసతి యీలోకమును విడచునప్పుడు చదివిన వేదాంతము నుపయోగపరచుకొని సుఖమును గడచి నను ల అగి తల్లిగారికి దయంతి నితరులకును బోధించి ప్రసా సమా డు సోదరుని గాలి పెరాగు పెంచుచున్న పసివాడగు దీనహాయునికి విద్యాబుద్ధులు చెప్పించుటకు శ్రద్ధవహింపుమని చెప్పెను ఈమె వియోగదుఃఖమగ్నులైన ఈమెభర్త తల్లి సోదరుడు మున్నగువారికందఱకు నీమె వ్యులజీవము వియోగజనితమగు జన్మకే నెప్పుడు దుఃఖోపశమనము మనశ్శాంతిని శ్రీ వంశుడు కటాక్షించుగాక!

— హా! వరవర్ణినిపరిముఖి! హా! విదుషీమణీ!! హా! సఖ్యా!! హా!
పావని!!! జీవయాత్రగడుపం పద్ధతి నస్వజాతికిన్
జైవ మాచరింపఁదలఁకై ధరియించినయట్టి కాయమున్
బోవిడి కీర్తికాయము నందితె! నీపనిదీరెనేకటా!!!


తే. సాధ్వి! యార్యోక్తులకు శిరసావహించు
మెంత్రాతిశయత "సుకృతీ తాయు"
యనెడు నార్యోక్తిసార్థకంబుగ నొనర్చి
ధరఁబ్రదర్శింప నిట్టులఁ దలఁచితమ్మ!

సీ. నీపాతివ్రత్యనిష్ఠాఫలంబొ నీ నయదైవతారాధనాఫలంబొ
అతివ! నీపుణ్యతీర్థాటనాఫలము నియఖిలసద్ధర్మక్రియాఫలంబు
కతన దివ్యమునకీకాంక్షితంబును నైన పుణ్యాంగనామృతిఁబొందవలె
శ్రీమహాశాంకరీ సన్నిధానంబుఁ గాంచిన ధన్యవీవంచునిన్ను

గూర్చియారీతివిలపింపఁ గూడదంచుఁ
బెద్దలెన్నెన్ని భంగుల బుద్ధిదెల్పి
యనునయించిన నీవియోగార్ణవంబు
నీదఁ శక్యంబె? మాబోంట్లకెదితెఱవు!!!

మ. త్రి చేరాం[illegible]లముఁ గేరిలలితసంపదఁ గృపాంచిఁ బెం-
న్న చేఁ గుంకుమబొట్టుచేఁ దనరి యన్నన్ రాజ్యపూర్ణాంగనా
ప్రతిలిన్ జ్ఞప్తికిఁ దెచ్చు నెమ్మొ మునొప్పన్ సుంత పైకెత్తి య
వతివాత్సల్యముతోడ మమ్ము గనుచున్నట్లె సదాతోఁచెడున్
మృతిజీవావలిఁ జేరితే యకట !! మిమ్మా చూపదన్ ద్రోచితే !

మ. అకటా !!! దైవము ! నిరు నేయితిని జేయాడెన్ సరోకనా
యిక రత్నంబును ద్రుంచివేయఁ గట ! విన్నేమందు మాదేశపున్
సుకృతం బాగతినుండె ! దేవ ! కరుణాస్తోకా ! యజస్రంబు న
య్యకలంకాత్మకు నాత్మసౌఖ్యమిడవే యుద్భూతతేజోనిధీ !



Madras The Gua dian Press Mount Road

ఉపోద్ఘాతము

అబలాసచ్చరిత్ర రత్నమాల యను పేరిట ఉదాత్తములైన స్త్రీలచరిత్రములు వ్రాయ దలంచినాను. ఈచరిత్రములు వ్రాయుటయందు నాముఖ్యోద్దేశము లేవనఁగా —

(౧) స్త్రీలు అబల లనియు, బుద్ధిహీన లనియు, వివేకశూన్య లనియు, సకల దుర్గుణములకు నివాసస్థల మనియుఁ గొందఱు నిందింతురు. స్త్రీలపయిని మోపఁబడిన యీదోషారోపణము లన్నియు నబద్ధము లనియు, స్త్రీలలో నత్యంత శౌర్య ధైర్యవతులును, అసామాన్యవిద్యావిభూషితలును, జ్ఞానవతులును, రాజ్యకార్యధురంధరత్వము గలవారును, స్వదేశాభిమానినులును, సకలసద్గుణభూషితలును, బూర్వముండిరనియు నిప్పు డున్నవా రనియు నిరూపించుట నా మొదటి యుద్దేశము. ఇంతియ కాదు స్త్రీలకు స్వాభావికప్రవృత్తి సద్గుణముల వైపుననే కాని దుర్గుణములవైపునకుఁ గాదనియు సిద్ధాంతీకరించుట నాప్రథమోద్దేశములలో నొక యుద్దేశమే.

(౨) స్త్రీలకు విద్య చేర్చిన యెడలను, వారికి స్వాతంత్ర్యమొసఁగిన యెడలను, వారు చెడిపోవుదు రనియుఁ బతుల నవమానించెద రనియుఁ గుటుంబసౌఖ్యమును నాశముచేసెద రనియు గొందఱు మహానుభావులు శంకించెదరు. ఈయారోపణము లన్నియు నిరర్థకము లనియు, స్త్రీవిద్య దురాచారప్రతీకారాను

కూల మగునేకాని దురాచారప్రవృత్త్యనుకూలము గానేరదని యు, స్త్రీవిద్యాస్వాతంత్ర్యములవలన మన దేశమునకు లాభమే గాని నష్టము గలుగనేరదనియు, స్త్రీవిద్య యత్యంతావశ్యకం బనియు, సోదాహరణపూర్వకముగా నిరూపించుట నాద్వితీయో ద్దేశము

(3) ఆంధ్రదేశములోని భగినీగణములకు మనోరంజకము గను, ఉపదేశకరముగను ఉండుపుస్తకము నొకదానిని రచిం చుట నాతృతీయోద్దేశము వట్టియుపదేశ గ్రంథములవలనను, కేవలకల్పనాకథలవలనను జేసినయుపదేశమునకంటె నిజమైన చరి త్రంబులవలనఁ జేసిన యుపదేశము అధిక ఫలప్రదం బగునని యందఱికిఁ దెలిసిన విషయమే కాన నిజములైన యీ స్త్రీల చరిత్రములవలన నాంధ్రసోదరీమణులకుఁ బాతివ్రత్యము, స్వదేశా భిమానము, స్త్రీవిద్య మొదలయినవాని గుఱించి కొంత విన్న వించుకొనవలయు నని నామూలోద్దేశము

నేను వ్రాసెడి యీచరిత్రములలో ననేకములు మహారాష్ట్ర భాషనుండియు, హిందీభాషనుండియు నాంధ్రీకరింపఁబడును కనుక నీచరిత్రములయందలి యుత్తమభాగములకయి యాయాభాషల లోని గ్రంథకర్తలను మెచ్చవలయునేగాని నన్ను శ్లాఘింప వలసినపని యెంతమాత్రమును లేదు

ఇట్టిరత్నమాలలు మూఁడు గ్రుచ్చి జనులకు సమర్పింపవలయు నని నేఁ దలఁచితిని అవి యేవి యనిన —

(౧) అబలాసచ్చరిత్ర రత్నమాలయొక్క మొదటిభాగము— ఇందు హిందూదేశమునందుఁ బుట్టిన యైతిహాసిక స్త్రీలచరిత్రము

లుండును ఐతిహాసిక కాల మనఁగా వేయిసంవత్సరములనుండి నేఁటివఱకు జరిగిన కాలము ఈభాగమునందు పద్మావతి, సంయుక్త మొదలయిన ప్రాచీన స్త్రీలు మొదలుకొని, ఆనందీ గాయి మొదలయిన యర్వాచీన స్త్రీలవఱకు నయిన యుత్తమ స్త్రీల చరిత్రములు రాఁగలవు

(౨) రెండవభాగము—ఇందు వైదిక, పౌరాణిక, బౌద్ధస్త్రీల యొక్క చరిత్రములు రాఁగలవు వైదికస్త్రీలనఁగా వేదమందు వర్ణింపఁబడిన గార్గి, మైత్రేయి మొదలైనస్త్రీలు పౌరాణిక స్త్రీలనఁగా పురాణాదులలో వర్ణింపఁబడిన పార్వతి, సీత, తార, దమయంతి, ద్రౌపది మొదలయినస్త్రీలు

(3) మూఁడవభాగము—ఇందు ఇంగ్లండు మొదలయిన పర దేశములలోని స్త్రీలచరిత్రము లుండఁగలవు

కాలమానమునుబట్టి చూడఁగా రెండవభాగములోని వైదిక పౌరాణిక స్త్రీలు మొదటిభాగమునందును, మొదటిభాగమునందలి యైతిహాసిక స్త్రీలు రెండవభాగమునందును రావలసి యుండును కాని ప్రస్తుతము రెండవభాగము వ్రాయుటకై కావలయు సాధనములు నాయొద్ద లేనందునను, ఆ సాధనములు సమకూరువఱకు నైతిహాసిక స్త్రీచరిత్రములను ఆపుట యోగ్యమని తోఁపనందునను వైదిక పౌరాణిక స్త్రీలను రెండవభాగమునందుఁ జేర్చెదను ఇది యొక గొప్పదోషముగాదు గనుక చదువరులు మన్నింతురుగాక!

మొదటిభాగమునందలి చరిత్రము లన్నియు నాయొద్ద ఒక సారి గూడనందునఁ జరిత్రములు కాలక్రమముగా వ్రాయుటకు

వీలు గలుగదు ఏయేచరిత్రము నా కెప్పుడెప్పుడు దొరకునో యాయాచరిత్ర మప్పుడప్పుడు వ్రాయఁబడును చరిత్రాధ్యయనము మన ముఖ్యోద్దేశముగాని, పరీక్షలకుఁ జదువువారివలె కాలక్రమానుగతమైన చరిత్రములను జదువుట మన యుద్దేశము కానందున నీచిన్న దోషమునుగూడ చదువరులు మన్నింతురుగాక!

మొదటిభాగమునందు రాఁగల రాణీభవానిగారియొక్కయు, రాణీసువర్ణమయిగారియొక్కయు చరిత్రములలోని కొన్నిభాగములు జనానాపత్రికయందుఁ బ్రచురింపఁబడినవి ఆ భాగములు గూడ నిందుఁ జేర్పఁబడినవని యెఱుఁగునది

భండారు - అచ్చమాంబ

అబలాసచ్చరిత్రరత్నమాల

ప్రథమ భాగము

౧ రాణీభవాని

* "గుణాఃపూజాస్థానం గుణిషు నచ లింగం నచ వయః "—భవభూతి

ఉత్తరహిందూస్థానమునందుఁ బూర్వము రాజకార్యధురంధరత్వమును వహించిన నారీమణులలో రాణీభవాని ప్రముఖురాలని చెప్పుటకు సందేహము లేదు ఈమె బంగాళాదేశమందలి రాజశాయిపరగణాలోని ఛాతీ మను గ్రామమునం దుండు ఆత్మారాంచౌధరి యనుగృహస్థుని కూఁతురు ఈమె వార్ధకమునం దీవెను జూచిన వారిప్పటికిని (క్రీ శ ౧౮౯౮) బంగాళమునందుఁ గలరని చెప్పెదరు ఈమెతండ్రి మిక్కిలి ధనవంతుఁడు కాకపోయినను, ఈమె యసమానసౌందర్యమును, అనుపమేయసద్గుణములను జూచి, నాటూరు సంస్థానాధిపతి యగు రాజరామజీవనుగారీమెను తమ కుమారునికి వివాహము చేసిరి

ఈమె చిన్నతనమునందే విద్య నేర్చుకొనినదని కొందఱు వ్రాసియున్నారు కాని యేయేవిద్య యెంతెంతవఱకు నేర్చినదో తెలియదు అయినను తరువాత నీమె చూపిన బుద్ధికౌశలమును

* సద్గుణములే పూజనీయములు , కాని వయస్సును, లింగమును (ఆఁడుతనము మగతనములును) పూజనీయములు కావు

బట్టి విచారింపఁగాఁ జిన్నతనమునం దీమె చాలవఱకు విద్య నేర్చిన దనియే తోఁచుచున్నది. దైవభక్తి, ధర్మబుద్ధి, కార్యనిర్వాహకత్వము నను నీగుణత్రయం బీవనితయందుఁ జిన్ననాఁటినుండియు వాసము చేయుచుండెను పెనిమిటి రాజ్యము చేయుచుండినప్పుడును, పతి మరణానంతరము తనకు సర్వాధికారము సంప్రాప్తమయినప్పుడును, ఈ లలన తనసుగుణములచేఁ బ్రజల నందఱిని రంజింపఁ జేసెను కావుననే, యీమెకీర్తి యజరామరముగ నున్నది

ఈమె పరిపాలించిన నాటూరుసంస్థానమును సంపాదించుటలో వీరి పూర్వికుఁడైన రామజీవనురాయ్‌గారు చూపిన ధైర్య చాతుర్యములు బహువర్ణనీయములు, గావున రాణీభవానిగారు చెందిన యమితకీర్తికి మూలకారణమయిన యీయైశ్వర్యప్రాప్తిని గుఱించి యిచ్చట సంగ్రహముగ వ్రాసెదను

కామదేవుఁడను బ్రాహ్మణునకు రఘునందన, రామజీవనులను నిరువురు పుత్రులుండిరి వారు దర్పనారాయణుఁడను చిన్న జమీన్‌దారునియొద్ద నుద్యోగములు చేయుచుండిరి రఘునందనుడు మిక్కిలి సూక్ష్మబుద్ధిగలవాఁడు, రామజీవనుఁడును తెలివిగలవాఁడే కాని రఘునందనుని యంతటివాఁడని చెప్పుటకు వీలులేదు ఆజమీన్‌దారుఁడు రఘునందనుని బుద్ధికుశలతకు సంతసించి, ముర్షిదాబాదు నవాబుయొక్క దర్బారులో నతనిని తనవకీలుగా నేర్పఱచెను తదనంతర మాదర్బారులోని వారందఱాతని చాతుర్యమునుజూచి యతనిని మిక్కిలి సన్మానించుచుండిరి. ఆ దర్బారులోని దివానునకును ఇతఁడెంతో ప్రియుఁడయ్యెను.

ఇతని సచ్ఛీలమును జూచి యా దివాను తనచేతి ముద్రసయితమీతనియొద్ద నుంచుట కిచ్చుచుండెను

ఈ సమయమునందు ముర్షిదాబాదు నవాబునకు జాలద్రవ్యము కావలసినందున, సర్కారు బొక్కసములోని ధనమంతయు నా నవాబు వ్యయపఱచెను కావున ఢిల్లీబాదుషా తన్ను రాజ్యభ్రష్టుని జేయునని యతనికి భీతి గలిగెను వ్యయపఱచిన ధన మెచ్చటినుండి యయిన దెచ్చి బొక్కసము నించుటకు వీలులేనందున నబద్ధపు లెక్కలు వ్రాసి ఢిల్లీకిఁ బంప నిశ్చయించిరి కాని యిట్టి నీతిమాలిన పనిఁ జేయుట మంచిది గాదని తలఁచి రఘునందనుఁడు, తాను ఢిల్లీకి వెళ్లి యబద్ధపు లెక్కలు లేకయె ఢిల్లీశ్వరుని సమాధానపఱచెదనని నవాబుతోఁ జెప్పెనఁట అందుకు నవాబు సంతసించి యతనిని ఢిల్లీకి బంపెనఁట అప్పు డాతఁడు తన వక్తృత్వవైభవముచే ఢిల్లీశ్వరుని సమాధానపఱచి ముర్షిదాబాదుకు వచ్చెనఁట అప్పటినుండి నవాబు రఘునందనునికి గొప్ప గొప్ప యధికారములు నిచ్చి, తుద కతనికి దనదివాన్‌గిరి యిచ్చి 'రాయ' యనుఁ బిరుదు నొసఁగెను ఇంతియ కాదు పేరు మాత్రము నవాబుది, రాజ్యమంతయు నితని దేయని చెప్పుటకు సందియము లేనంత యధికార మీతనికి సంప్రాప్తమాయెను ఇట్లు పూర్ణాధికారములోనున్న సమయమం దాతఁడు, తన తమ్ముఁడయిన రామజీవనునికి రమారమి రెండుకోట్ల జమీన్దారి యిప్పించెను తదనంతరము కొన్ని దినములలోనే రామజీవనునకు 'రాజా' యను పదవి నవాబువలనఁ బ్రాప్తమాయెను ఇప్పటివఱ కీ బిరుదు వీరివంశస్థు లనుభవించుచున్నారు.

రాజారామజీవనున కిరువురు కుమారులు గలిగిరి. వారిలో నొకఁడు బాల్యావస్థయందే గతించెను. రెండవవాని పేరు రామకాంతుఁడు. తండ్రి గతించిన పిమ్మట నీయన రాజ్యమున కధిపతియయి 'రాజా' యను పదవిని పొందెను. ఈ రామకాంతుని భార్యయే, మనచరిత్రనాయిక యగు భవాని. వివాహసమయమున రామకాంతునికి ౧౮ సంవత్సరములును, భవానిగారికి ౧౫ సంవత్సరములును వయస్సు. భార్యాభర్త లిరువురికి నొండొరుల యెడ ప్రేమానురాగము లెక్కుడుగ నుండినను త్వరలోనే కార్యవిషయములందు వీరికి బహుకష్టము ప్రాప్తించెను.

రాజారామజీవనుని కాలమునందు దయారాముఁడను బుద్ధికౌశలముగల యొక మంత్రియుండెను. రామజీవనుఁ డితనిని కుమారునివలెఁ బ్రేమించుచుండెను. రామకాంతుఁ డతనిని 'అన్నా' యని పలుచుచుండెను. ఈసమయమునందు రామజీవనుఁడు, ప్రతికార్యమునందు దయారాముని సమ్మతిచొప్పున తనకొమారుఁడు నడువవలెనని బోధించి మఱి ప్రాణములు విడిచెను. చిన్నతనమున సంస్థానమున కధికారము లభించినందున రామకాంతుఁడు, రాజకార్య వ్యవహారములయందు మనసుపెట్టక, రముగా వర్తించి రాజ్యమును పాడుచేయసాగెను. ధనరాసులన్నియు హేయసుఖములకొఱకు వ్యయపఱచుచుండెను. ఇది యంతయుఁజూచి దయారాముఁ డనేకపర్యాయములు రామకాంతునికి బుద్ధిచెప్పెనుగాని యాగర్విష్ఠుఁ డాతనిమాట చెవినిఁ బెట్టక నేయక మీఁదు మిక్కిలి యాతని నిల్లు వెడలఁ గొట్టించెను.

నాటూరునుండి యిట్లు వెడలఁగొట్టఁబడిన దయారాముఁడు రామకాంతునిపయి మిక్కిలి ద్వేషము వహించి, యచ్చటినుండి బయలుదేరి ముర్షిదాబాదుకు వెళ్లెను అప్పుడచ్చట రాజ్యముఁ జేయుచున్న నవాబు పేరు అలీవర్దిఖా అచ్చటికి వెళ్ళిన తరువాత దయారాము నవాబు కొలువు కూటమునకుఁ బ్రతిదినము వెళ్లుచుండెను కొన్ని దినముల ...చు తనబుద్ధికౌశలముచే నవాబు ప్రేమ సంపాదించెను ద... మొకనాఁడు నవాబు సమీపమునకుఁ జని "దేవరవారి ధ... యు రామకాంతుఁడు వృథా వ్యయపఱచుచున్నాఁడు ...త్తంతయు నపహరించి రాజద్రోహముచేయఁ దలఁచి యున్నాఁడు" అని చెప్పెను అప్పటి నవాబు...విచారశూన్యులు ...రాసార విచారములో... బనిచేయువారు కారయిరి ఒక్క...కొకనిని లక్షాధీశుని గాను, ఇంకొకనిని భిక్షాధీశునిగాను ...యుచుండిరి కాన దయారాముని మాటలు విన్నతోడనె, యామాట సత్యమా యసత్యమాయని విచారణచేయక, రామకాంతుని ధనమెల్లఁగొల్లగొట్టుటకును, అతనిఁ బదచ్యు...సె యతని పెదతండ్రి కుమారునికి రాజ్యమిచ్చుటకునయి ...వాబు తనసైన్యములను బంపెను నవాబుయొక్క యాజ్ఞప్ర...ము దయారాము సైన్యములతో వెళ్ళి రామకాంతుని ధన...గారములోనికిఁ జొచ్చి ధనమంతయుఁ గొల్లగొట్టసాగెను ...బలోనికి సైన్యములు చొచ్చినప్పుడు రామకాంతుఁ డం... ...రములో భార్యాసమేతుఁడయి యుండెనట

నవాబు సైన్యములు దండెత్తి...చ్చిన సమాచారము విని,

వాని నెదురించుట కసమర్థుఁడగుటచే రామకాంతుఁడు వజ్రతాడితునివలె నేమియుఁ దోఁపక నిశ్చేష్టితుఁడై యుండెను అతఁడిట్లింకఁ గొన్నినిమిషము లుండియుండినయెడల, శత్రువులాతని చెరఁ బెట్టియేయుందురు కాని కుశాగ్రబుద్ధిగల యాతనిభార్య యగు భవాని, ప్రసంగావధానము గలది గనుక, భర్తభయమును దుఃఖమును శాంతింపఁజేసి, మోయఁగలిగిన నగలను చేతఁ బుచ్చుకొని భర్తయుఁ దానును ఎవరికిఁ దెలియకుండ పట్టణము నుండి వెడలిపోయిరి చిన్నతనమునుండియు భవాని కలలోనైనను కష్టము లెఱుఁగని శ్రీమంతురాలు, పల్లకిలోనుండి కాలుక్రిందఁ బెట్టుటయైన నెఱుఁగని భాగ్యశాలి ఇట్టిలేమ కీకష్టము ప్రాప్తించి నప్పు డామె యెనిమిదిమాసముల గర్భవతిగానుండెను ఇన్ని కష్టములు ప్రాప్తించినను పతిప్రాణములు దక్కెనను సంతోషముతో నామె ధైర్యముగా నడువసాగెను వీరిట్లు మిగులప్రయాసముతో నడచి పద్మానదీతీరముచేరి యచ్చట నొకయోడవాని నాశ్రయించి, నదిదాఁటి మూర్షిదాబాదుచేరి, యచ్చట బీదవారివలె నొక చిన్నగృహమున నుండిరి అక్కడికిఁ బోయిన తరువాత, రామకాంతునకుఁ దనపూర్వపు దురాచారమునకయి పరితాపముగలిగి, బుద్ధికౌశలముగల తనభార్యచెప్పిన చొప్పున నిఁక నడచుకొనుటకు సమ్మతించెను భవాని తన్ను పెంపుడు కన్యగా భావింపవలసినదని చెప్పి, యనేకయుక్తులతో నవాబు యొక్క బొక్కసధారుఁడగు జగత్సేటనువానిని తనభర్తకు వశునిఁజేసెను తననగలలోఁ గొన్నిటిని నమ్మి యా ధనముచే నవాబుయుద్యోగస్థులఁ గొందఱిని తనభర్తపక్షము నవలంబింపఁ

జేసెను తమకుఁ బూర్వము మంత్రిగనుండి, ఓమ్మట తమ్ము నీ దశకుఁ దెచ్చిన దయారాముని బిలువనంపించి, అతని పాదములకు పెనిమిటిచే మ్రొక్కించి, తప్పులన్నియు క్షమింపుమని వేఁడు కొనెను ఇట్లు ప్రార్థింపఁగా, దయారాముని మనసు కఱఁగి, యతఁడు తిరిగి రామకాంతునికి రాజ్యమిప్పించెదనని ప్రతిజ్ఞ చేసెను తరువాత రాణిగారు తనయొడలి నగలన్నియు నేఁబది వేల రూపాయిలకమ్మి దయారాముచే నాధనమంతయు లంచము లిప్పించి, నవాబునొద్దనుండు నధికారులనందఱిని వశపఱ చుకొనెను ఇట్లు వీరిపక్ష మవలంబించిన రాజకీయోద్యోగస్థు లును, దయారాముఁడును, జగత్సేటునుగూడి, యెట్లో నవాబు మనసు త్రిప్పి మఱల రామకాంతునకు రాజ్యమిప్పించిరి ఇట్లు పోయినరాజ్యము మఱల సంపాదించుటయందు రాణీభవానిగారు చూపిన యసామాన్యబుద్ధి కౌశలమును, అనుపమేయ పతి భక్తియుఁజూచి 'స్త్రీబుద్ధి ప్రళయంకరీ' యన్నమాట సర్వదా యసత్యమనియే చెప్పవలసి యున్నది రాజ్యము తిరుగ సంప్రాప్త మయినపిదప ౧౭ సంవత్సరములు రామకాంతుఁడు, తన భార్యామణియొక్కయు, మంత్రిపుంగవునియొక్కయు ననుమతి ప్రకారము సుఖముగా రాజ్యముఁజేసి, మృతినొందెను పతిమర ణకాలమున భవాని ౩౨ సంవత్సరముల ప్రాయము గలదై యుండెను

రామకాంతుని రాజ్యము పోయినప్పుడు రాణీభవాని గర్భవతిగా నుండెనని వెనుక వ్రాసియుంటినిగదా ఆమెకుఁ గొద్ది కాలమునకుఁ బుత్రుఁడు గలిగెను తదనంతర మింకొక

కుమారుఁడు పుట్టెను కాని యీయిరువురు పుత్రులును బాల్య మునందే గతించిరి తరువాత నామెకు 'తార'యను కూఁతురు మాత్రమే కలిగెను తార చిన్నతనమునందే వితంతువయి నందునఁ దల్లియొద్దనే యుండుచుండెను

భర్త మరణానంతరము భవాని సింహాసనమెక్కెను ఆసమ యమున బంగాళాదేశమునకు సురాజద్దౌలాయను తురుష్క ప్రభువు నవాబుగ నుండెను హిందూదేశచరిత్రముఁ జదివినవారికి సురాజద్దౌలాయొక్క దుశ్చేష్టలు బాగుగఁ దెలియును ఇతఁ డు వ్యభిచారాది దుష్కర్మలకయి తన ధనమంతయు వ్యయపఱచి తనచేతిక్రింది మండలాధిపతులయొద్దనుండి, బలాత్కారముగా ధనము స్వీకరించుచుండెను ధన మీయనివారిని మిగుల బాధ పెట్టుచుండెడివాఁడు, పరస్త్రీల నక్రమముగఁ జెరపెట్టుట కీదుష్టుఁ డు వెనుకదీయునాఁడు కాఁడు న్యాయమనుమాట యాయన రాజ్యమున నౌషధమున కయినను గానరాక పోయెను తన రాజ్యమున కిట్టి దుష్టునివలన నెన్నఁడయిన ముప్పురాఁగలదని యెంచి, రాణీభవాని తన సైన్యముఁ జక్కపెట్టుటకు నారంభిం చెను సైన్యములోని భటులసంఖ్య హెచ్చించి, యుద్ధమున కస మర్థులగు భటులను తీసివేసి, సమర్థులయినవారిని జేర్చి, తానే సైన్యాధిపత్యమును స్వీకరించి సైన్యములోని యోధులచే వేగు క యుద్ధముఁ జేయించి, సేనలను బలపఱచెను ఇటులు చేసినది గావుననే యీక్రింద వివరింపఁబడు కష్టమునుండి తనరాజ్య మును నీమె తప్పించుకొనఁ గలిగినది ఆకష్టమేదియనఁగా—

రాణిగారి కొమార్తెయును గతభర్తృకయును అగుతార,

బంగాళాదేశమునం దంతట విఖ్యాతిఁగాంచిన సౌందర్యవంతు
రాలు ఈమె చక్కఁదనము సంగతివిని, నవాబునకీమెను పెండ్లిఁ
బెట్టవలెనను దుర్బుద్ధి కలిగెను తారను తనకీయుమని, యీతఁడు
భవానిగారికి వర్తమానము పంపఁగా నామె యత్యంత క్రోధా
న్వితురాలయి, వచ్చిన దూతను మిగుల నవమానపఱిచి పంపి
వేసెను ఇందుపయి నవాబు క్రోధావేశపరవశుఁడయి నా
టూరు రాజ్యమంతయుఁ బాడుచేసి తారా భవానులను జెఱఁబెట్టి
తెండని, తనసైన్యములఁ బంపెను ఇట్లు జరుగునని రాణిగారి
కదివఱకే తెలిసియుండెనుగాన, ఆమె పట్టణపు త్రోవలన్నియు
మూయించి, తానె సైన్యాధిపత్యమును వహించి తనసైన్యముల
వెంటఁదీసికొని రాజధానియొక్క బహిర్ద్వారము దగ్గఱ నవాబు
సైన్యముల నెదుర్కొనెను ఇచ్చట నొక ఘోరయుద్ధము జరిగి,
తురుష్కులు అందు సంపూర్ణముగా నోడిపోయిరి అనేకులైన తుర
కలు నవాబుయొద్దకుఁ బారిపోయిరి ఈసంగతి యితరరాజులకుఁ
దెలిసినతోడనే వారు నవాబు సైన్యముల ననేక బాధలు పెట్ట
సాగిరి

ఇట్లు బంగాళాదేశములోని మండలాధిపతుల కిందఱికి
నవాబు దుష్టుఁడని తోఁచినందువలన వారందఱును అతనిని రాజ్య
పదచ్యుతునిగఁ జేయుటకయి నిశ్చయించుట కొకనాఁడు జగత్సే
ఠుగారి గృహమునందు సభచేసిరి కృష్ణనగరు సంస్థానాధిపతి
యగు రాజాకృష్ణ చంద్రరాయలును, ఢాకాసంస్థానాధిపతి
యగు రాజరాజ బల్లవులును, పాట్నాయను నామాంతరముగల
పాటలీపుత్ర సంస్థానాధిపతియగు రాజరాయదుర్లభులును, నా

టూరురాజ్యమున కధికారిణియయిన రాణీభవానిగారును, ఆసభ యందలి ప్రముఖులయి యుండిరి ఆసభయందు క్రింద వ్రాసిన ప్రకారము సంభాషణము జరిగినవని యొక యితిహాసకారుఁడు వ్రాసియున్నాఁడు—

జగత్సేటు—సురాజద్దౌలాను పదచ్యుతునిఁ జేసి మీర్జాఫరనువానిని నవాబుఁ జేయుట ఉత్తమము ఎందుకనఁగా హిందూరాజులు చెప్పినట్లు నడుచుకొనియెద ననియుఁ, బ్రజలకు హితమగునట్లు రాజ్యముఁ జేసెదననియు నాతఁడు ప్రతిజ్ఞఁ జేసియున్నాఁడు ఇప్పుడు మనము నవాబును జేయఁదలఁచిన మీర్జాఫరు, నవాబుయొక్క సైన్యాధిపతి గనుక తురకలసైన్యము లన్నియు నతఁడు చెప్పినటులు వినఁగలవు కాన రక్తపాతము లేకయే మీర్జాఫరును నవాబుఁ జేయవచ్చును

రాణీభవాని—బంగాళా దేశపు సింహాసనముపయి, తురుష్కుని నుంపక, హిందూరాజునే యుంప గూడదా ? పోయిన స్వాతంత్ర్యమును మఱల సంపాదించుకొనుటకు యోగ్యమయిన సమయ మిదియేయని నాతాత్పర్యము

రాజాకృష్ణచంద్రుఁడు—రాణీగారు! తమరు చెప్పినమాట యోగ్యముగానే యున్నది ఎందుకనఁగా, స్వాతంత్ర్యమందఱికిఁ బ్రియమే కాని మన మనేక సంవత్సరములనుండి పరతంత్రులమయి యున్నాము మన కీర్తి నష్టమయి యున్నది పరరాష్ట్రములను ధిక్కరించి స్వసంరక్షణము చేసికొనుటకు మన మసమర్థులము మనలో నైకమత్యము లేదు పరస్పర ద్వేషము లనేకము లుగలవు కనుక హిందూనవాబు నేర్పఱిచినయెడల, మనలో

మనము కలహించి, యొకరి నొకరము సంహరించుకొనుట సంభ వించును ఇట్లు మనయంతః కలహములఁజూచి మరాటావారు మనపయి దండెత్తివచ్చి మనలను దిరిగి పరతంత్రులను జేసెదరు మరాటావారిని మన మెఱుఁగము వారు బహు క్రూరులని విం దుము మనము తురుష్కులతోఁ గలసిమెలసి యున్నాము వారి స్వభావము మనకు బాగుగఁ దెలియును కనుక వారే మనకు రాజులుగ నుండుటమేలు

రాణీభవాని—మీరు చెప్పినమాట గ్రాహ్యమే కాని రాజ్యాగూఢుఁడయినపిమ్మట, సురాజద్దౌలావలెనే, మీర్జాఫరు క్రౌర్యము నవలంబించిన పక్షమున మనమేమి చేయఁగలము?

రాజారాజబల్లవులు—అందునుగుఱించి మే మిదివఱకే విచా రణచేసి యున్నాము మీర్జాఫరును మనచేతిలో నుంచుకొనుటకు నింగ్లీషువారి సహాయ మడుగఁ దలఁచితిమి. వారు బహుబలవం తులు, కేవలము వర్తకులు రాజ్యము చేయవలయునను కోరిక వారికిఁ గలుగనేరదు వర్తకమునందు విశేషలాభము గలుగు నట్టులు గొన్నిషరతులు వారికి వ్రాసియిచ్చిన పక్షమున, వారు మన కత్యానందముతో సతతము సహాయము చేయుచుందురు. వారిసహాయముచే నెల్లప్పుడు నవాబు మనకు లోఁబడియుండు నట్టులు చేయవచ్చును

జగత్సేటు—ఇదియునుఁగాక కలకత్తానగరములోనికంపెనీవారి దుకాణమును సురాజద్దౌలా కాల్చియున్నాఁడు కాన కంపెనీ వారు సురాజద్దౌలాను ఓడించుటకు యత్నించుచున్నారు కనుక నిప్పుడు క్రొత్తగా సింహాసనస్థుఁ డగు నవాబు వారికి స్నేహితుఁ

డుగా నున్న పక్షమున వారికి చాల సహాయముఁ జేసి కృతజ్ఞులయి యుందురు వారితో సఖ్యముఁ జేయనిపక్షమున రాజ్యమునకుఁ బ్రారంభము కాఁగానే, క్రొత్తనవాబునకు వారితో యుద్ధము చేయవలసివచ్చును

రాజు రాయదుర్లభుఁడు—ఇంగ్లీషువారు దక్షిణములోని నవాబును పరాజితుని జేసిరి గాన వారితో సఖ్యమే చేయవలెను, వైరము వలదు

రాణీభవాని—నేను స్త్రీ నైనందువలనఁ దమ కిట్టి రాజకీయ వ్యవహారములలో నాలోచన చెప్పుటకు సమర్థురాలను గాను. అయినను, నాస్వల్పబుద్ధి కాలదిఁ జెప్పెద వినుఁడు ఇంగ్లీషువారిప్పుడు వర్తకులుగా నున్నారు, మనము వారి సహాయముం గోరి చేతికి మనజుట్టు నిచ్చినపుడు ఈమహారాజ్యమును జూచి వారికి రాజ్యాభిలాష గలుఁగక మానదు అప్పుడు మనగతియేమి? మరాటావారి గుణధర్మములను గుఱించి మనకుఁ గొద్దిగనైనను దెలియును కాని వీరివిషయమయి బొత్తుగ మన కేమియుఁ దెలియదు కాన తురుష్కుని రాజ్యభ్రష్టునిఁ జేయుటకును, పరదేశస్థులయిన కంపెనీవారిని దీనులవలె సహాయంబడుగుటకును, నేను సమ్మతింపఁజాలను

ఇట్లిచ్చటఁ జాల సేపువఱకు వాదవివాదము జరిగి తుద కితర రాజుల బలవంతముచే రాణీభవాని, ఇంగ్లీషువారి సహాయముఁ బుచ్చుకొని మీర్జాఫరును రాజ్యముపయి నుంచుటకు సమ్మతించి యిట్లనియె "మహారాజులారా! మీరందఱు సమ్మతించి, నిశ్చయించిన మాటకు విరుద్ధముగా నడుచుట నాకు భావ్యముగాదు

కనుక మీమాట నాకు సమ్మతమే ఈమార్పువలన తురక
వారికిఁ గల సర్వాధికార మింగ్లీషువారి కిచ్చుచున్నాము తురు
ష్కుని రాజ్యమునుండి తొలఁగించి, హిందూ దేశమున హిందూ
రాజును స్థాపించునంత శక్తియు, దేశాభిమానమును, ఐకమత్య
మును, మనకు లేనపుడును, మన దేశస్థులయిన మరాఠావారిని
మనము నమ్మఁజాలనపుడును, మనము మనరాష్ట్రము హూణుల
చేత నొప్పగించుటయే బహుయోగ్యముగా నున్నది వీరే మనకు
హితకర్త లగుదురుగాక" ఇట్లందఱును నిశ్చయించి వారివారి
సంస్థానములకు వెళ్ళిరి తరువాత ౧౭౫౭ వ సంవత్సరమున జరిగిన
ప్లాసీయుద్ధమునందు కంపెనీవారును, మీర్జాఫరునుగూడి సురాజ
ద్దౌలాను ఓడించిన సంగతి చరిత్రజ్ఞుల కందఱికిని దెలిసినదే

ఇప్పుడు నేను వర్ణించిన కాలము హిందూ దేశముయొక్క
చరిత్రములోని యొకముఖ్యభాగమయి యున్నది తురకలరాజ్య
ముయొక్క క్షయమునకును, ఇంగ్లీషు ప్రభువులయొక్క యభ్యు
దయమునకును, ఇది సంధికాలమని చెప్పవచ్చును ప్రభుత్వము
లిట్లు తలక్రిందు లయ్యెడి కాలముయొక్క మాహాత్మ్య మప్పుడు,
రాణీభవానిగారు దప్ప నితరు లెవరును గ్రహించినవారు కారని
పైని వ్రాయఁబడిన సంభాషణలవలనఁ జదువరులు గ్రహించియే
యుందురు రాణిగారి సంభాషణలవలన వారికిఁ గల యనుపమే
యస్వదేశాభిమానము వెల్లడియగుచున్నది రాణిగారు చేసిన
రాజకీయ భవిష్యత్తులన్నియుఁ దప్పక నిజమయినవని చూచి
రాణిగారి రాజనీతి నిపుణత్వమునకును, వ్యవహారమునందుఁ గల
దీర్ఘదృష్టికిని, మానవ స్వభావముయొక్క యథార్థజ్ఞానమునకును,

ఎంతయు సంతసింపవలసియున్నది రాజకార్యములయొక్క వాస్తవ స్వరూపములను బూర్ణముగా గుర్తెఱిగిన యీలలనారత్నము, మన దేశమునందు కార్యధురీణులనియు దీర్ఘదృష్టులనియుఁ బేరొందిన తోడరమల్లు, నానాఫడనవీసు, అక్కన్న, మాదన్న మొదలయినవారితోను, ఐరోపాఖండమునందు వ్యవహారవేత్త లని విఖ్యాతిఁ గాంచిన పిట్టు, పాక్సు, బర్కు, బిస్మార్కు, గ్లాడుస్టాను మొదలయిన పురుషపుంగవులతోను, బుద్ధియందు సమానురాలని చెప్పుటకు సందేహము లేదు. మన దేశమునందలి నారీమణు లిట్టి బుద్ధివైభవముఁ జూపుచుండఁగా, స్త్రీలు పురుషులకన్న బుద్ధిహీన లనియు, వారికి విద్య నేర్పవలదనియుఁ బ్రతిపాదించుట వింతకాదా? మన దేశమునందలి స్త్రీలకు స్వాతంత్ర్యము లేనందునను, వారికి విద్య నేర్పనందువలనను, మన మనేక రాణీభవానులను బోఁగొట్టికొనినవార మయితిమి. ఇన్ని నిర్బంధము లుండియు నప్పుడప్పుడు రాణీభవానులవంటి నారీరత్నంబులు మన దేశమున నుదయించుట చూడఁగా ఈనిర్బంధము లే యుండక, మన స్త్రీలకు యోగ్యమయిన స్వాతంత్ర్యము సద్విద్యయు ప్రాప్తమయి యుండినయెడల నిచ్చట నిదివఱకు ననేక రాణీభవాను లుదయించి యుందురని చెప్పుట యతిశయోక్తి గానేరదు.

రాణిగారి రాజ్యతంత్రములను గుఱించియు, రాజ్యవ్యవహారములలో నామెచూపిన చాతుర్యమును గుఱించియు నిదివఱకు వ్రాసితిమి. ఇఁక నామె ధర్మకృత్యములను గుఱించి వ్రాసెదను.

భర్తయొక్క జీవితకాలమునందు భవాని, ధర్మాత్మురాలని

విశేషవిఖ్యాతిం జెందినదిగాదు అయిన నామె సాధారణముగా దానధర్మములను జేయుచునే యుండెను దేవాలయములం గట్టించుట, చెఱువులు బావులు మొదలయిన జలప్రదేశములం ద్రవ్వించుట, అన్నసత్రములు స్థాపించుట, బీదబ్రాహ్మణుల కేమి బ్రాహ్మణేతరులకేమి వివాహాదులు చేయించుట మొదలయిన భూతదయాచరితములగు సత్కార్యము లప్పటినుండియే, రాణిగారు చేయుచుండిరి

ఈమెకు దైవభక్తి విశేషముగాం గలిగియుండెను ఏవస్తువు నయిన నీశ్వరునికి సమర్పింపక యీమె యనుభవించుట లేదు ఒకనాం డీమె పెనిమిటి యువరాజయియుండువేల వారాయులకు రెండు చంద్రహారములం గొనెను వానిలో నొకటి కాళికాదేవి కనియు, మఱియొకటి తనభార్యకనియు నాయన నిశ్చయించుకొనెను వానిలో నొకటి బహు సౌందర్యయుముగాను, మఱియొకటి సాధారణముగాను, ఉండెను వానిలో నుత్తమ మయినది తనభార్య కియ్యనలయునని తలంచి, రాజుగారు వానిని రాణిగారికిం జూపంగా నుత్తమమయినది కాళికాదేవి కిచ్చెద నని యీమె చెప్పెను అందుమీందం రాజుగారు తన యభిప్రాయమును దెలుపంగా "మీ కిష్టమైన హారము మీరు సమర్పింపవచ్చును, నా కిష్టమైనదానిని నేను సమర్పించెదను, ఇట్లయిన నిరువురి కోర్కె దీరును" అని రాణిగారు చెప్పిరి అదేప్రకారము రెండు హారములును దేవికి సమర్పించిరి ఇట్లీమె యకల్మషదైవభక్తిని జూపు దృష్టాంతంబు లనేకంబులు గలవు కాని గ్రంథవిస్తరభీతిచే నిచ్చట వ్రాయలేదు

తనకుఁ గుమారులు లేకపోయినను, తనకూఁతురగు తారకుఁ గుమారుఁడు గలిగిన పక్షమున వానికిఁ బట్టముకట్టి తాను గంగా తీరముననుండి, దానధర్మములఁ జేయుచు, ఈశ్వరుని ధ్యానము చేసికొనుచు నుండవలెనని యీమెకుఁ దాత్పర్యముండెను ఇట్టి యోచనగలదయి, తార కొకమంచివరుని దెచ్చి పెండ్లి చేసెను గాని, "తా నొకటిదలఁచిన దైవ మొకటితలఁచు" నను నామెత చొప్పున నామె యల్లుఁడు మృతినొందెను అల్లుని మరణము వలన రాణిగారి కత్యంత దుఃఖమును అపరిమితమయిన నిరుత్సాహమును గలిగెను కొన్నిదినములవఱకును వితంతుపుత్రికను జూచినప్పుడెల్ల నామెకు మిగుల దుఃఖము గలిగి చిత్తభ్రమ గలుగుచుండెనఁట నవాబగు సురాజద్దౌలా, రాణిగారి కొమార్తెను చెరఁబట్టఁ దలఁచి, సైన్యములఁ బంపెననియు, వానిని రాణిగా రోడించిరనియు వెనుక వ్రాసియున్నాను ఆయుద్ధమీవితంతువగు తారకొఱకే జరగినదని చదువరు లిదివఱకే గ్రహించియుందురు ఈయుద్ధము జరిగినప్పటినుండియు రాణిగారు తార నెప్పుడు తనవెంటనె యుంచుకొని బహుజాగరూకతతోఁ గాపాడుచుండిరి

అల్లుని చావుతో రాణిగారియాశ లన్నియు నిరాశ లాయెను రాజ్యమునకు మగవారసుదారు నెవరును లేనందువలన, రాణిగారు సంపత్తినంతను లోకహితార్థమయి వ్యయపఱచుటకు నిశ్చయించిరి ఇట్లు నిశ్చయించిన పిదప నామె చేసిన దానధర్మము లింతంతని చెప్ప నలవిలేదు వానిని విన్నవారు ఆనందాశ్చర్యములఁ బొందక మానరు. ఈమెకన్న నధిక శ్రీమంతులగు రాజు

లనేకులు గలరు, కాని యీమెచేసిన దానము లనేకములు గొప్ప గొప్ప చక్రవర్తులకు శోభించునట్టివి

ప్రతిసంవత్సర మీమె ౨ౘ వేల రూపాయలు చిల్లరదానధర్మములయందు వ్యయపఱుచుచుండెను గంగాతీరముననుండి వేదాధ్యయనముచేయు బ్రాహ్మణోత్తములకును, యోగాభ్యాసము చేయుయోగులకును, అతిథులకును, అభ్యాగతులకును, అన్నము పెట్టుటకయి యామె యనేక సత్రములను గంగాతీరమున స్థాపించి యున్నది సంస్కృత విద్యాధ్యయనమును, వేదాధ్యయనమును, శాస్త్రాధ్యయనమును జేయు విద్యార్థులకు విద్యార్థి వేతనార్థమై సంవత్సరమునకు నిరువదియైదువేల రూపాయీలు ముట్టునట్లీమె యేర్పాటు చేసినది ఆకట్టుపాటు ఇప్పటివఱకు నడచుచున్నదని చెప్పెదరు అనేక గీర్వాణపాఠశాలలు స్థాపించి, వానిపై గొప్ప పండితులను గురువులుగా నేర్పఱచి, విద్యార్థులకు పాఠశాలలోనే యన్నము పెట్టునటు లేర్పాటులఁ జేసి, శాస్త్రములందుఁ బ్రవీణులగు విద్యార్థులకు వారివారి ప్రవీణతప్రకారము పారితోషికముల నిచ్చునటులు నియమంబులు చేసెను తా నేర్పఱచిన సత్కృత్యంబులు తన మరణానంతరము నిర్విఘ్నముగా జరుగవలెనని, రాణిగారు ఈస్టు ఇండియా కంపనీవారికిఁ గొన్ని లక్షల రూపాయీలిచ్చి వానివడ్డీవలన నీ పాఠశాలలు సతతము జరుగు నటులు నియామకము చేసిరి కనుక నిప్పటికి బంగాళాదేశములో వీరికి ననేకాశీర్వచనముల నిచ్చుచు ననేకవిద్యార్థులు సంస్కృత విద్యామృతమును పానము చేయుచున్నారు ఈమె భూదానము లనేకము చేసినది, అనేకులయిన బీదకాపుల సిస్తులువదలి

పెట్టినది ఇందుచే నీమె రాజ్యమున నెదలందఱు సుఖముగానుండిరి.

కాశీ, గయ, రాజశాహి, బడానగర్ మొదలయిన పట్టణములయం దీమె గొప్పగొప్ప దేవాలయములను సత్రములను గట్టించినది వీనిలోఁ గాశీక్షేత్రములోని దేవాలయము బహు రమ్యమైనది దీనిలోని విశ్వేశ్వరుఁడు, దండపాణి, దుర్గ, తార, రాధాకృష్ణుల విగ్రహములు కడుసొంపుగానున్నవి అత్యంత సుందరములైన శివలింగంబు లింద నేకంబులు గలవు దేవాలయమంతయు శ్రేష్ఠమైన నల్లని రాతితోఁ గట్టఁబడినది ఇదే రీతిని నామె యనేకఘట్టముల రాతితోఁ గట్టించెను అనేక ధర్మశాలల స్థాపించెను కాశీయం దేడువందల గృహములఁగట్టించి యిహసౌఖ్యములవదలి కాశీవాసముఁ జేయవచ్చిన యనాధలను వానియందుంచి భోజనముఁబెట్టి వారి మరణానంతర ముత్తరక్రియలను గూడ యథావిధిగాఁ జేయించుచుండెను పంచక్రోశముచుట్టు నీమెధర్మగృహములు, బావులు మొదలైనవి యనేకములు కలవు కాశీక్షేత్రమునం దీమె సహాయమువలన నాలుగువేల ప్రజ బ్రతుకుచుండెను !

రాణిగారు మనుష్యులయందేగాక పశుపక్షి క్రిమికీటకాదులగు సమస్త ప్రాణులందును కరుణగలదియై వర్తించుచుండిరి తన రాజ్యమునం దెచ్చటను గోమహిషాదులఁ వధ కాఁ గూడదని యీమె నిబంధనఁజేసెను ఈనిబంధన నుల్లంఘించువారికి ఘోర శిక్షవిధించెను పక్షులకొఱకు దొడ్డిలో ననేక ధాన్యములు వెదచల్లించి, వానికొఱకై వచ్చిన పక్షిసమూహమును దూరమునఁ జూచి యిట్టి చక్కనిపక్షుల నుత్పన్నముచేసిన సర్వేశ్వరుని

యమ్ము ఆశక్తి ప్రేమాదులకు నానందించుచుండెను చీమలకుఁ బంచదార, చేపలకు రొట్టెముక్కలు, మార్జాలములకు క్షీరాన్నము మొదలగు భక్ష్యములనిప్పించి, యవి సుఖించుచుండుటఁ జూచి భవానిగారు మనమునందు మిగుల సంతసించుచుండుదురు. ఇట్లీమె కారుణ్యామృత ప్రవాహము ఎల్లప్రాణుల యెడలను సమానముగఁ బ్రవహించుచుండెను

ఈమె కాశీయాత్రకు బయలుదేరినపుడు ఈమె వెంట ౧౫౦౦ ఓడలు వెడలినవఁట భక్ష్యపదార్థములు ... పడవలమీఁద వెళ్ళినవఁట! ఇట్లపరిమితాన్న దానము చేసినందు వలన లోకు లీమెయన్నపూర్ణయొక్క యవతారమని యెంచుచుండిరి

రాణీభవానిగారి రాజ్యమునం దనాథులగు రోగులకౌషధం[బు] లిప్పించుటకునై యనేకౌషధాలయ ములు కట్టింపఁబడినవి ఇప్పటివలె నప్పుడు డాక్టర్లును, ఆసుపత్రులును లేకపోయినను, హిందూ వైద్యశాస్త్రమునందుఁ బ్రవీణులగు భిషగ్వర్యులనేకులు, రాణిగారివలన గొప్ప వేతనములఁ గొనుచు వైద్యశాలలయందు బీదలకౌషధంబు లిచ్చుచుండిరి రోగి, వైద్యశాల లోనికివచ్చి బాగై వెళ్ళువఱకును వానికిఁ గావలయు పథ్యపానములును, ఔషధంబులును, ఉపచారంబులును మొదలైనవన్నియు యథావిధిగా జరుపుటకు రాణిగా రనేక సేవకుల నేర్పఱచిరి ఆహా! ఈమె భూతకారుణ్యము నెంతని కొనియాడెదను ఇట్టి విశ్వకుటుంబినిని వేయినోళ్ళఁ గొనియాడినను జాలదు.

రాణిగారు సకల లోకులచే సత్కరింపఁ బడుచుండిరి కేవ

లము హిందువుల కేగాక తురుష్కులకుఁ గూడ నీమె పూజ్యురా లాయెను ఒకానొక సమయమున రాణిగారు గయలోఁ బిండ ము వేయుటకునై వెళ్ళినప్పుడు అచ్చట రాజు తనకై దులక్షల రూపాయీ లిచ్చినఁగాని పిండదానము చేయ నియ్యనని చెప్పెను రాణిగారీసంగతి మూర్షిదాబాదు నవాబునకుఁ దెలుపఁగా నాతఁడు గయాధీశ్వరుని పదచ్యుతుని జేయుటకై గొప్ప సైన్యములఁబంపెను ఈసంగతివిని యారాజుభయమొంది రాణి గారి శరణుచొచ్చెను శరణాగతుని రక్షింపవలెనని రాణిగారు తిరిగి నవాబునకు సమాధానముచెప్పి యారాజును రక్షించెను కొన్ని దినముల రాజు నవాబు కియ్యవలసిన కప్పమీయనందునఁ గారాగృహవాసుఁడయ్యెను అప్పుడును రాణీభవానిగారడ్డ ముండి యతనిని బంధిఖానానుండి విడిపించిరి

"క ఉపకారికి నుపకారము
విపరీతముగాదు సేయ వివరింపంగా
నపకారికి నుపకారము
నెపమెన్నక చేయువాఁడు నేర్పరి సుమతీ"

యని మనము చిన్నతనమునందుఁ జదివిన యీ యమూల్యమైన నీతిపద్యమునకు రాణిగారు లక్ష్యభూతలని చెప్పుటకు సందేహ ములేదు కారాగృహ విముక్తుఁడైన యారాజు రాణిగారి యొద్దకువెళ్లి, మిక్కిలి కృతజ్ఞుఁడై, తలపాగాతీసి, రాణిగారి పాదములపైనుంచి "అపకారముఁ జేసిన నాకుఁ బ్రాణదానము నిచ్చిన మీవంటి పరోపకారుల నెచ్చటఁగానను" అని విన్నవించి, సెలవు పుచ్చుకొని తనరాజ్యమున కేగెను తరువాత నెల్లప్పుడును

ఆరాజు రాణిగారి యాజ్ఞప్రకారమే ప్రవర్తించుచుండెను

నాటూరులో గంగలేనందున రాణిగారు తమ రాజధానిని అచ్చటనుండి తీసి ముర్షిదాబాదునొద్ద గంగాతీరముననున్న బడానగరమను గ్రామమునందు స్థాపించిరి ఈమె రానపుడు బడానగర మొక చిన్న గ్రామముగా నుండెను, గాని యీమె యచ్చటికి వచ్చినతరువాత నానగరము కడుగొప్పదై బడానగరము, అనఁగా, గొప్పనగరమన్న పేరును సార్థకపఱచెను

ఇఁక నీమె దినచర్యనుగుఱించి కొంతవ్రాసెదను ఈమె దినచర్య బహురమ్యముగాను, అనుకరణీయముగాను ఉన్నది ప్రాతకాలమందు నాలుగు గంటలకేలేచి, ఈశ్వరస్తుతిఁజేసి, కాగడాలు వేయించికొని గంగానదికిఁబోయి స్నానముచేసివచ్చి, పుష్పములనుగోసి, గృహదేవతను బూజించునఁట ఇంతలో సూర్యోదయము కాఁగానే గంగాతీరమునకుఁబోయి దేవాలఁ బూజించి, బీటసారులకు దానధర్మములుచేసి, పురాణశ్రవణముఁ జేయును మధ్యాహ్నకాలమప్పుడు భోజనానంతరమున రాజవేషము వేసికొని రాజసభకుఁ బోవును అచ్చటి యుద్యోగస్థులకు వారు చేయవలసిన పనులు నియమించి, వారుచేసిన పనులఁజూచి, తాను సభలో స్వయముగఁ జేయవలసిన పనులను నిర్వహించి, తిరుగఁ బురాణశ్రవణమునకుఁ బోవును సాయంకాలమప్పుడు తిరిగి దేవతాదర్శనము చేసికొని ముఖ్యమంత్రి సభకుఁబోయి, ప్రజల విన్నపములు, వ్యాజ్యములు మొదలైనవి విని, తీర్పులుచెప్పి, యిలుసేరి, దేవునిప్రార్థించి నిదురించును భవానిగా రొకవూటయే భుజించుచుండిరని చెప్పెదరు రాణీభ

వానిగారి కాలము, అప్పటి సంఘస్థితి, దృఢమైన ధర్మవిశ్వాసములు, మొదలైనవానిని విచారించి చూడఁగా, రాణీభవానిగారి దినచర్య, అప్పటికాలములో నుత్తమోత్తమమైనదనియే యెవరికైన నొప్పుకొనవలసియుండును

ఇట్లు పతిభక్తి, రాజ్యకర్తృత్వము, శౌర్యము, ధైర్యము, స్వదేశాభిమానము, భూతదయ, ఈశ్వరభక్తి మొదలైన యుత్తమోత్తమ సుగుణసంపదలకు వాసస్థానమైన రాణీభవానిగారు ౧౮ ౦వ సంవత్సరమున, అనఁగా డెబ్బదితొమ్మిదిసంవత్సరముల ప్రాయమున స్వర్గస్థులైరి వీరి మరణమునకయి లక్షలకొలఁది ప్రజలు దుఃఖించిరని వేఱుగ వ్రాయవలయునా?

భవానిగారు ఒడ్డుపొడుగు గలిగి, మిగుల సుందరముగ నుండిరి చనిపోవువఱకు నీమె శక్తితగ్గలేదఁట తుదవఱకు నీమె స్వయముగా వంటచేసికొని భుజించుచుండెనఁట

ఈమె రామకృష్ణుఁడను బ్రాహ్మణబాలుని నొకని వాని శైశవమునుండి పెంచుచుండెను తుదకు వానికే రాజ్యముగట్టి మృతినొందెను కాని రాజారామకృష్ణుఁడు సాధువృత్తిగలవాఁడగుటచే నిప్పుడు వీరిరాజ్య మొకచిన్న జమీందారియై యున్నది.



అహల్యాబాయి హొళ్కరు



* "ఉదార చరితానాంతు వసుధైవ కుటుంబకం"

ఈ యద్వితీయమైన సాధ్వీమణి చరిత్రము, మనోరంజక మయ్యును, హృదయ ద్రావక మైనట్టియు, ననుకంపనీయ మయ్యును అనుకరణీయమైనట్టియు, వీరరసవిరహిత మయ్యును శాంతిరస పరిప్లుతమైనట్టియు మూడంకముల నాటకమని చెప్ప వచ్చును! ఈనాటకముయొక్క చాలభాగము దుఃఖరూపమైన యంధకారముతో వ్యాప్తమై యున్నను, అహల్యాబాయిగారి యొక్క సద్గుణములను చంద్ర కిరణములచే ప్రకాశితమైనందున రమ్యముగానే యుండును ఈమూడంకము లెవ్వియనఁగా — (౧) అహల్యాబాయిగారి జన్మమును బాల్యమును (౨) ఆమె సంసార సుఖము (౩) ఆమె వైధవ్యమును రాజ్యము చేయుటయు ఈమూడంకములలోని సంగతులను విడివిడిగా విచారించెదము

(౧) జన్మమును బాల్యమును—బొంబాయి ప్రాంతము నందలి అహమదు నగరమను తాలూకాలో పాథరటియను చిన్న గ్రామము గలదు ఈగ్రామమునందుఁ బూర్వము, ఆనందరావు సింధేయన నొక మరాటాగృహస్థుఁడు వాసము చేయు చుండెను ఈతఁ డాగ్రామమునందుఁ బెద్దమనుష్యుఁడని పేరు

* ఔదార్యముగలవారికి విశ్వమంతయు స్వకుటుంబమే

వడసెను ఈతఁడు ధనవంతుఁడు గానందునఁ బొలములు దున్నకొ ని జీవనముఁ జేయుచుండెను ఇతని భార్యయు స్వభావమునందితనిని బోలియుండెను ఈ సత్వగుణ ప్రధానులైన దంపతులకు ౧౭౨౫ వ సంవత్సరమున నొక కన్యారత్నము కలిగెను ఈకన్యకు వారు అహల్యయని నామధేయమిడిరి ఈమెయే చరిత్రనాయికయగు అహల్యాబాయి ఈమె తరువాతఁజూపిన యసమాన సద్గుణములనుబట్టి, యీమె సామాన్యస్త్రీకాదనియు, నవతార పురుషి యనియు మహారాష్ట్రగ్రంథకర్త లనేకులు 'దేవీ అహల్యాబాయి' యని సంబోధించియున్నారు ఈమె జగదంబయొక్క యవతారమని యిట్లొక కథ చెప్పెదరు అనేక దినములవఱకు నానందరావునకు సంతానమే లేక పోయెనట అప్పుడొక్కనాఁడాయనభార్య చింతాక్రాంతురాలయియుండ వారిగృహమున కొకబైరాగి వచ్చెనఁట ఆమెచింతయొక్క కారణమును విచారించి, "మీరు కొల్హాపురమునకువెళ్లి, అచ్చటి జగదంబను సేవించినపక్షమున మీకు సంతానము గలుగును" అనిచెప్పి వెళ్లిపోయెనఁట

మన యాంధ్రదేశమునందు బెజవాడ కనకదుర్గ యెటులు ప్రఖ్యాతిని జెందియున్నదో యటులె మహారాష్ట్రదేశమునందు, కొల్హాపురములోని జగదంబ బహు విఖ్యాతయయి యున్నది బైరాగి చెప్పినప్రకారము ఆనందరావును, అతని భార్యయు కొల్హాపురమునకుఁజని యచ్చట జగదంబను సంవత్సరమువఱకుఁ బూజించుచుండిరఁట ఒకసంవత్సరముకాఁగానే జగదంబ యానందరావుకు స్వప్నమందుఁ గనఁబడి "నీవు సంవత్సరమునుండి దృఢభక్తితోఁ జే

సిన సేవచే సంతుష్టురాల నైతిని ఇఁక నీవు నీగ్రామమునకు వెళ్ళ వచ్చును నీయిచ్ఛ దీర్చుటకై నేనే నీయుదరమున జన్మించెదను” అని పలికెనఁట ఆనందరావున కిట్టిస్వప్నము కలిగినప్పుడే యాతని భార్యకుఁగూడ నిటువంటి స్వప్నమే కలిగెనఁట! తరువాతఁ గొద్ది దినములలోనే వారికి జగదంబయొక్క యంశమున నహల్యాబాయి పుట్టెనఁట! ఇటులహల్యాబాయి దేవతాంశసంభూతయని స్థాపించుట కనేక కధలను జెప్పెదరు ఇవియన్నియు నిజము గాకున్నను వినివలన నహల్యయందుఁ గల దేవతలకు శోభించు సద్గుణసమూహములును, లోకులకు నామెయందుఁ గల యమితపూజ్యభావమును వ్యక్తమగుచున్నవి

అహల్య యైదుసంవత్సరముల దైనతరువాత నామెయందు నామె తరువాతఁజూపిన సద్గుణములయొక్క యంకురములు గనిపింపఁదొడఁగెను తనతో నాడుకొనుటకు వచ్చెడి యిరుగుపొరుగు పిల్లలను బహు ప్రేమించుచుండెను ఆమెకుఁ దినుట కెవరయిన నేపదార్థము నిచ్చినను, అందులభాగము తనస్నేహితురాండ్రకిచ్చిగాని తాను భుజింపకుండెను ఏపదార్థమునైన నీశ్వరునిగా భావించి, దానిని పూజించుట యీయామెకుఁ బ్రియమైన యాటలలో నొకటిగా నుండెను ఇం చిన్నవయస్సునందుఁ గూడ నీమెకు సత్యముపై విశేషభక్తియుండెను ఆమె ఎప్పుడును నసత్యమాడునది కాదు, ఎవ్వరైన స్నేహితురాలు అసత్యము చెప్పినపక్షమున నహల్యాబాయి యామెతో మాటలాడుట మానివేయుచుండెను

ఆగ్రామమునం దొకచిన్నబడి యుండెను ఆబడి యిప్పటి

స్కూళ్ళవంటిది గాక మన దేశములోఁ బొట్టపోసికొనుటకయి కొందఱు బీదబ్రాహ్మణులు చిన్నచిన్న కుగ్రామములలో స్థాపించునట్టి బడిగానుండెను కాని పాపభీరువగునట్టియు, స్వకర్మనిష్ఠుఁడగునట్టియు, నీశ్వరభక్తిపరాయణుఁడగునట్టియు నొకబీదబ్రాహ్మణుఁ డాబడిలో పంతులుగా నుండెను ఆయనకుఁ బిల్లలవలన నమావాస్యకు పూర్ణిమకు డబ్బులు తప్ప మఱేమియు దొరకుట లేకపోయినను, పేష్వాగారిసంస్థానమునుండి నెల కైదు రూపాయిలు దొరకుచుండెనఁట ఆపంతులవారికిని అహల్యా తండ్రియగు ఆనందరావునకును అత్యంతవిహితము గలిగెను ఆపంతులకు సంతానము లేనందువలన నాయన తన స్నేహితునికూఁతురగు అహల్యనే తనకూఁతురుగాఁ జూచుచుండెను అహల్యయా పంతులవారియొద్దనే ఎప్పుడును పెరుగుచుండెను ఆమె కాయన తనశిష్యులతోఁ జదువుటయు వ్రాయుటయు నేర్పెను, అనేక గ్రంథములలోని సద్బోధ నామెకుఁ గఱపెను ఇతఁడు చెప్పు భారత భాగవతాది గ్రంథములలోనికథ లన్నియు నహల్య సావధానమతియై వినుచుండెనఁట సీతాదేవి వనవాసము, ద్రౌపదీదేవి యజ్ఞాతవాసము, దమయంతీదేవి కష్టములు, సావిత్రీదేవి విపత్తులు, వారిపాతివ్రత్యము మొదలైన సాధ్వీస్త్రీలవృత్తాంతములు మహాప్రేమతో వినుచుండెను ఇట్టికథలను మఱలమఱలఁ జెప్పుమని పంతులను వేఁడుచుండెను చిన్నతనమునందు విద్య నేర్చి యిట్టిసాధ్వీమణుల కష్టములన్నియు విని యున్నదిగనుకనే, తరువాతఁ దనమీఁదికి వచ్చిన యాపదల నన్నిఁటిని ధైర్యముతో సహించుటకు సమర్థురాలాయెనని చెప్పుటకు సందేహములేదు

చిన్నతనమునం దీమె నేర్చుకొనిన విద్యాప్రభావముచేతనే, తరు వాత వచ్చిన కష్టసమయములయందు సద్గ్రంథములు చదువుకొని మనోదుఃఖమును శమింపఁజేసికొని, తనకర్తవ్యములను జేయఁ గలిగినది ఇందువలన రెండుసంగతులు స్పష్టమగుచున్నవి ఒకటి యేమనఁగా, అహల్యాబాయిగారి కాలమునందును స్త్రీవిద్య యుండెను రెండవ దేమనఁగా, స్త్రీలు విద్య నేర్చినయెడల వారికి నెప్పుడును ఆవిద్య లాభప్రదమే యగునుగాని నష్టప్రద ము కాదు

ఇట్లు ప్రవృద్ధమానయగు అహల్య తొమ్మిదిసంవత్సరములది కాఁగానే యామెను వివాహము చేయుటకయి యామెతండ్రి వరు నివెతకనాగెను కాని మానందరావు బీద వాఁడగుటచే నాతని కొమార్తెకు మంచిసంబంధము త్వరగా దొరకకపోయెను కాని యాయోగమువలన దొరకక పోరకకి యొకగొప్పసంబంధము దొర కెను ఆవిధ మెట్టులనిన —

ఆసమయమున శాహాజీ శాహురావు పూనాపట్టణమందు పేష్వాగా నుండెను ఆయనతమ్ముఁడు రఘునాథరావు మల్హార రావుహోళకరును సర్దారును, అతని కుమారుఁడగు ఖండేరావును వెంబడి దీసికొని ఉత్తరహిందూస్థానమునకు యుద్ధార్థ మయి వెళ్లి, శత్రువులను జయించి తిరిగి పూనాపట్టణము వెళ్లునప్పుడు పాథరు గ్రామములో బసచేసిరి ఆనందరావుగారి యింటియెదుట నొకగొప్ప హనుమంతుని దేవాలయముండెను పేష్వా లాగ్రా మమునకు వచ్చినప్పు డెల్ల నాదేవాలయమునందే దిగుచుండిరి కనుక నీపర్యాయముగూడ రఘునాథరావుగా రిచ్చటనే దిగిరి

ఆరోజు బడిపంతులు పిల్లల కందఱకు సెలవిచ్చి, తాను రఘునాథ రావుగారియొద్దికి వెళ్ళి, గుడిలోన ముచ్చట లాడుచుండెను ఒక నిమిషమయిన గురువును విడిచి నిలువని యహల్య యప్పుడు గురువునొద్దకి వచ్చి కూర్చుండెను శృంగారప్రబంధంబులయందుఁ గవులు వర్ణించిన స్త్రీలవలె అహల్య చంద్రముఖి గాకపో యినను, ఆమె ముఖముపై స్వాభావిక రాజప్రభ యుండుటవలన నామె చూచువారికి బహురమ్యముగా నుండెను ఈమెను జూచి రఘునాథరావు పంతులను ఈమె యెవరని యడిగెను అప్పు డాపంతు లీమె వృత్తాంతమును జెప్పి యీమె సుగుణసంపద లను మిగులఁ గొనియాడెను అంతట ఖండేరావున కీమె యోగ్య మయినభార్య యని నిశ్చయించి రఘునాథరావుగారు ఖండేరావు తండ్రియయిన మల్హారరావుగారి యనుమతియడిగి, ఆయన సమ్మతి పుచ్చుకొని యానందరావును బిలిపించి, ముహూ ర్తము నిశ్చయించి సుముహూర్తమున నహల్యాఖండేరావు లకు వివాహము చేసిరి ఇట్లు బీదవానికూఁతు రయిన అహల్య యొక మండలాధీశ్వరుని భార్యయాయెను కనుక మనమును ఇఁక నీమెను అహల్యయను సామాన్యనామముతో వాడక, అహల్యాబాయి యన్న గౌరవ నామముతోనే వాడుదము ఇట్లు అహల్యాబాయి చరిత్రరూపమయిన నాటకములోని ప్రథమాం కము సమాప్తమాయెను ఐనను రెండవయంకములోనికిఁ బోవ కమునుపు, అహల్యాబాయిగారి భర్తయయిన ఖండేరావుగారి వంశమును గుఱించి కొంతవ్రాయుట యప్రాసంగికము కానేరదని, యిచ్చట సంగ్రహముగ వ్రాసెదను

పూనాపట్టణమునొద్ద హోళను చిన్నపల్లె యుండెను అచ్చటనొక ఖండూజీ యను గొల్లవాఁడు కాపుర ముండెను అతనికి మల్హారీ యని యొక కుమారుఁడు గలిగెను కుమారుఁడు చిన్నవాఁడుగ నుండఁగానే ఖండూజీ మృతుఁ డయ్యెను తండ్రిచనిపోయినతరువాత మల్హారీ తన మేనమామగారి యింట్లో పెరుగుచుండెను అచ్చట నీతఁడు మామగారి పశువులను మేపుచు కాలక్షేపము చేయుచుండెనఁట పశువులను మేపుచుండినను చిన్నతనమునం దనేకపర్యాయములు, మల్హారీయొక్క సాహసము, శౌర్యము, ఆజ్ఞాధారకత్వము మొదలయిన గుణము లతనిమామగారికిఁ గానిపించెను అప్పుడతఁడు తనయల్లుని పశువులు గాయవలదని చెప్పి, యతనికొఱకు, సేనాపతిదాభాడేయను సైన్యాధిపతియొక్క సైన్యమునందు చిన్నబంటుపని సంపాదించి యిచ్చెను అప్పటినుండి మల్హారీయొక్కశౌర్యము గానుపింపసాగెను ఎంతధైర్యము గలిగినను, ఎంతశౌర్యము గలిగినను, ఈగుణములను జూపించుటకు యోగ్యమయిన ప్రసంగము లేనియెడల నీగుణములు ప్రసిద్ధికి రానేరవు మల్హారీ సైన్యమునందుఁ బ్రవేశించినప్పుడు పూనాపేష్వాకును, ఢిల్లీబాదుషహాకును, యుద్ధము జరుగుచుండెను కొద్దిగ శౌర్యముఁ జూపినందున శిలేదారను అధికార మిచ్చి మల్హారీని ఈ యుద్ధమునకుఁ బంపిరి యుద్ధమునందు మల్హారీ తనశౌర్యమును, చాతుర్యమును, కౌశలమును జూపినందున నతనికి నైదువందల గుఱ్ఱపుబంట్లపై నధికారము దొరికెను తరువాత మాళవప్రాంతమునం దీతఁడు దాయబహాదరను ఢిల్లీశ్వరుని సైన్యాధిపతిని గెలిచెను ఇందునకు మెచ్చి

బాజీరావు పేష్వాగా రితనికి మాళవప్రాంత మిచ్చి, సుబేదార్ మల్హారరావు హోళకరు అన్న బిరుదునొసంగిరి ఇట్లు హోళను కుగ్రామమునందుఁ బుట్టి మల్హారిగొల్లవాఁడు, తనశౌర్యధైర్య ములచే నిందూరు సంస్థానమునకు రాజై, మల్హారిరావు హోళకరను బిరుదును సంపాదించుకొనెను, తన జన్మభూమి యయిన హోళగ్రామమును ఇతిహాసమునందు నజరామరముఁ జేసెను ఈయనభార్యపేరు గౌతమాబాయి వీరికి ఖండేరావను కుమారుఁడు గలిగెను ఇతఁడే యహల్యాబాయి పెనిమిటి ఈతఁడు చిన్నతనమునుండియు సబలుఁడై, తండ్రివలెనే శౌర్యధైర్యసాహసములు గలవాఁడని విఖ్యాతుఁ డయ్యెను

(౨) అహల్యాబాయిగారి సంసారసుఖము—ఇసుకమయమై, ప్రచండమార్తాండ కిరణములచేఁ దప్తమై, భయంకరమై యొప్పు నిర్జనప్రదేశమునందు నడుగు లెండవడిఁబురపురఁ బొక్క మధ్యాహ్నసమయమునఁ బ్రవాసము చేయు బాటసారికిఁ ద్రోవలో విస్తీర్ణమైన యామ్రవృక్షసమూహముయొక్క దట్టమైన ఛాయయుఁ జల్లని జలాశయమును గానుపించినయెడల నెంతయానంద మగునో యంతయానందము, దుఃఖపరంపరలతో వ్యాప్తమై యీచరిత్రాత్మక మయిన నాటకమును జూచువారికి 'సంసారసుఖ' మను రెండవయంక మియ్యఁగలదు అహల్యాబాయిగారి వివాహ మయినప్పటినుండి పదిసంవత్సరములవఱకు జరిగినకాల మామె జీవితములోని యత్యంత సుఖకరమయిన కాలమని చెప్పవచ్చును అహల్యాబాయిగారి వివాహ మయినప్పటినుండియు నామె విశేషముగా నత్తవారింటనే యుండెను ఆమె చిన్నప్పటినుండియు

బీదవారియింటఁ బెరిగినదైనను విద్యయు, స్వాభావికచాతుర్యమును గలదిగావున, నత్తవారిల్లుఁ బ్రవేశించినతోడనే రాజయోచితములగు శోభించెడి సుగుణము లన్నియు నేర్చుకొనెను. ఇఁక నాయింటియం దలి బాంధవులతోడ నీమె యెట్లు వర్తించుచుండెనో —

మొదటనుండియు నీమె మామగారగు మల్హారరావు ఈమెను బహుప్రేమించుచుండెను. ఈమెయు నాతనికి సేవచేసి, యాతని యాజ్ఞఁ దప్పక వినుచు, దినదిన మాతనికృపను అధికముగా సంపాదించుచుండెను. ఈమెసుగుణసంపదలను జూచి యింటిలోని వారందఱికంటెను ఈమెను మామగా రధికముగాఁ జూచువాఁడు. ఈమె గృహమునకు వచ్చిననాఁటినుండియు ననేకయుద్ధముల యందు జయము సంప్రాప్తమైనందున మల్హారరావు తన కోడలిని జయశ్రీయొక్క యవతారమని యెంచుచుండెను. ఏయుద్ధమునకు వెడలినను మొదల నహల్యాబాయియాజ్ఞఁ బుచ్చుకొని, యామెవిజయము దొఱకునని చెప్పినయెడల యుద్ధమునకు వెళ్లును. ఇట్లు వినయాదిసద్గుణములతో నహల్యాబాయి మామగారి పూర్ణకృపను బొందెను.

ఈమె యత్తగారగు గౌతమాబాయి గృహకృత్యములయందు బహుదక్షురాలైనను, చాలకోపముగలది. వివాహము కాఁగానే యాత్మబుద్ధిగల యహల్య, అత్తగారియొక్క కోపస్వభావమును గుర్తెఱిఁగి, యామెకుఁ గోపమురాకుండునటులు వర్తించుచుండెను. ఎందులగుఱించియు నత్తగారికి నెదురు మాటలాడి నదికాదు. ఎల్లప్పుడును అత్తగారి యిచ్ఛప్రకారము నడుచుచు, అత్తగారి సద్గుణములనన్నిటిని గ్రహించుచు, నామెచేత నెల్ల

ప్పూనను ఆశీర్వచనములనే యిడుచుండెను ఇంతచిన్నవయస్సునం దిల్లు ప్రవర్తించుట కెంతవిద్యాబుద్ధులు కావలయునో చదువరులే యోచింపఁగలరు

అహల్యాబాయి కిద్దరాఁడుబిడ్డలుండిరి వారిరువురును ఖండేరావుకంటెను పెద్దవారే ఖండేరావుగారి పెద్దక్కగారి పేరు హరకుబాయి, చిన్న యక్కగారి పేరు ఉదాబాయి వీరిని అహల్యాబాయి సొంతయక్కలవలెఁ జూచుచుండెను, ఇందువలన వారును మఱదలిపై నత్యంతానురాగముతో నుండిరి ఖండేరావుగారి వివాహము గాకమునుపే వీరి వివాహమైనందున నహల్య వచ్చినతరువాత వీరు బహుకాల మత్తవారియింటనే యుండుచువచ్చిరి ఐనను అహల్యాబాయి వారి నప్పుడప్పుడు పిలిపించి, చాలరోజులవఱకుఁ దనయొద్దనే యుంచుకొని, వారికిఁ దాను నేర్చినవిద్యను నేర్పెను, తాను విన్న కథలన్నియు వారికిఁ జెప్పెను ఇట్లు వీరు మువ్వురును నిష్కపటమైన ప్రేమతో నక్కచెల్లెండ్రవలె వర్తించుచుండిరి

అహల్యాబాయిగారికి సేవచేయుటకయి యనేకదాసదాసీలుండినను వారి నెన్నఁడును ఆమె యెంతమాత్రము బాధపెట్టినది కాదు వారి నెన్నఁడైనను తిట్టియెఱుఁగదు అందఱిని బహుదయతోఁ జూచుచుండెను తనకు నత్తగారును మామగారును ఇచ్చిన ధన మామె తన సేవకుల యక్కఱలు దీర్చుటయందు వ్యయపఱచుచుండెను బీదవారి సంతోషమునుజూచి తానును సంతోషపడుచుండెను ఈసద్గుణము చేతనే తరువాత నహల్యాబాయి విశేషకీర్తిని జెందెను

దేవునియందు నహల్యాబాయి కత్యంతభక్తి యుండెను చిన్ననాటి యీసద్గుణ మామెను ఐశ్వర్యకాలములోను విడచి నదికాదు అత్తగారు మామగారు చేసెడి పూజలకంటె ను ఈమె యధికపూజలును, జపములును జేయుచుండెను ఈభక్త్యాతిశేక మునకై యీమెను ఇంటివారందఱును పరిహాసించెడివారఁట

వివాహమైన తరువాత నైదుసంవత్సరముల మె వ్యక్తురాలు ఆయెను అంతవఱకు మన యాచారముల ననుసరించి భార్యాభర్తలకు పరస్పర సంభాషణ లేనందువలన నప్పటివఱకు నహల్యాబాయి పెనిమిటియందుఁ దనకుఁగల యనురాగమును జూపలేక పోయెను కాని తల్లిదండ్రులవలనఁ దన భార్యయందుఁ గల యసామాన్య సద్గుణములను వినుచుండినందున, ఖండేరావునకుఁ దన భార్య యం దదినఱకే యత్యంతానురాగము గలిగెను ఇఁక భార్యాభర్తలేకమైన తరువాత నహల్యాబాయి తన భర్తతో నెట్లు వర్తించెనో చూతము

చిన్నప్పుడామె గురువుకొద్ద వినిన సీత, ద్రౌపది, దమయంతి మొదలైన సాధ్వీమణుల చరిత్రంబులు మనమున దృఢముగా నుంచుకొని యాసాధ్వీమణులవలెఁ బతిసేవచేయవల యునని నిశ్చయించెను, ఆప్రకారమే చేయుచుండెను పతియే పరమదైవతమని నమ్మి, యతనిసేవయందును, అతని యాజ్ఞను శిరసావహించుటయందును, ఆయనను సదా సంతోషపెట్టుట యందును సదా మనోవాక్కాయములతో తత్పరురాలై యుండెను పెనిమిటికంటె వెనుక నిదురించుట, ఆయనకన్న మొదలమే ల్కనుట మొదలైన ధర్మములన్నియుఁ దప్పక నెరవేర్చుచుండెను.

ప్రతిదినము ప్రాత కాలమున ఖండేరావు వేటాడుటకు వెళ్ళి మధ్యాహ్నమునకు వచ్చుచుండెను అప్పటివఱకు నహల్యాబాయి యెవరెంత చెప్పినను, భోజనము చేయునదికాదు ఖండేరావింటి యొద్ద లేనపుడెల్లను, పెనిమిటి గ్రామాంతరమునకు వెళ్ళినప్పుడు స్త్రీలు పాలింపవలసిన నియమములన్నియు నీమె పాలించుచుండెనట ఇట్టి యకృత్రిమ ప్రేమగలభార్యను, ఖండేరా వత్యంతాదర బుద్ధితోను, అనుపమేయ ప్రేమతోను జూచుచుండెనని వేఱుగ వ్రాయవలెనా?

ఈ సుశీలముగల దంపతు లొండొరులపై నధికానురాగముతో దినములు గడుపుచుండ రెండుసంవత్సరములకు వీరికి మాలీరావను కుమారుఁడు గలిగెను తరువాత మూడు సంవత్సరములకు నొక కన్యారత్నము పుట్టెను ఈమెపేరు మంచాబాయి ఈమెతల్లివలెనే సాధారణరూపవతి, గాని, తల్లివలెనే సద్గుణసంపన్నయయ్యెను

ఇట్లు అత్తమామల సంపూర్ణకటాక్షము, భర్తయొక్క యమితానురాగము, ఆఁడుబిడ్డలప్రేమ, సేవకజనుల భక్తి, కన్యాపుత్రుల బాలలీలలు, అపరిమితైశ్వర్యము మొదలైన సుఖసాధనము లేకీభవించి తన్నుకొలువ, అహల్యాబాయి కొన్ని సంవత్సరములు సౌఖ్య సముద్రములో మునిఁగియుండెను

చదువరులారా! చరిత్రనాటకముయొక్క సౌఖ్యపూరితమైన రెండవయంకము సమాప్తమయినది ఇఁక మూఁడవయంకముఁ జూచుటకు సిద్ధముగండు

(3) అహల్యాబాయిగారి వైధవ్యమును, ఆమె రాజ్యము చేయుటయు—ఇంతవఱకు మనోరంజకమైన వర్ణనమువినిన చదువరు లీక దుఃఖపరంపరలతో వ్యాప్తమైయున్న వర్ణనమువినుటకు ధైర్యము నవలంబించి సిద్ధముకావలెను ఈ మూఁడవయంకము నందు నహల్యాబాయిగారి కష్టము లనేకములు వర్ణింపఁబడినను, సత్కృత్యములచేత నామెకీర్తి యజరామరమయినదో యాసత్కృత్యములుగూడ వర్ణింపఁబడును గనుక నీయంకము శుభాశుభవర్ణనలతో నిండియుండును

పైని వ్రాసినప్రకార మహల్యాబాయి పరమసౌఖ్యంబు లనుభవించుచుండఁగా నన్ని యైహికసౌఖ్యములు క్షణభంగురంబులై నాశముసు జెందినట్లు, ఆమె సౌఖ్యమును క్షణభంగురమాయెను అట్టి సౌఖ్యములో నామె ఒకానొకదినములుండినపక్షమున నామె కీర్తి వెలువడదని కాఁబోలు నీశ్వరుఁ డామెపైఁ గష్టములఁ బంపెను ఆమె మామగారగు మల్హారరావునకుఁ దురుష్కులతో యుద్ధము సంభవింపఁగా సమరప్రియుఁడగు ఖండేరా వత్యంతోత్సాహముతోఁ దండ్రినిగూడి యుద్ధమునకు వెడలెను అతఁడు శత్రువులను బట్టుకొనఁ బ్రయత్నించునంతలో శత్రుసైన్యమునుండి యొకగుండాకస్మికముగా వచ్చి యతని మస్తకమునకుఁ దగిలినందున నతఁడు మృతిఁజెందెను ఇటులు దన సౌభాగ్యము నష్టమయినదని వినఁగానే, పతివ్రతాతిలకమగు అహల్యాబాయి, సౌభాగ్యహీనయై యుండనోల్లక, ప్రాణసమానుఁడగు పతిని నెడఁబాయ నిచ్ఛలేక సహగమనమునకు సిద్ధమయ్యెను పుత్రమరణం బగ్నియై తనహృదయము నిదివఱకే కాల్చుచుండఁగా మల్హార

రావహల్యాబాయి సహగమనమునకు సిద్ధమయినదన్న మాట వినఁగానే యత్యంత దుఃఖితుఁడై యామెయొద్దకువచ్చి యిట్లనియె. "అమ్మా నాయందు దయ లేక ఖండూ (ఇది ఖండేరావుముద్దు పేరు) నన్ను విడిచివెళ్ళినాఁడు ఇఁక నీవును వెళ్లఁదలఁచితివా? ఈ ముసలివానిపై నీకుఁ గరుణలేదా? చనిపోయిన దహల్యయ నియు, నీవే నాకుమారుఁడగు ఖండూయనియు ననుకొని మెదను ఇంత నిష్ఠురతనువహించి నన్నును, పిల్లలను విడిచిపోకుమా" ఇట్లనేక రీతులఁ గోడలినివేడుకొనియు, నామెకు ననేకసమాధాన ములు చెప్పియు, నామెను సహగమనముఁ జేయకుండఁజేసెను ఇటులహల్యాబాయి లోకోపకారముచేయుచు వైధవ్యదశయందే కాలముగడుపుటకు నిశ్చయించెను హిందూస్త్రీల వైధవ్యమం తటి ఘోరనరకము వేఱొకటిలేదని సకలజనములకుఁ దెలిసినవిష యమే ఇట్టి హిందూవైధవ్యమను అనుపమేయ నరకకూపము లో మునిఁగియు నహల్యాబాయి, ఈశ్వరభక్తి మొదలైనసాధ నములచే మహాధైర్యముతో కాలముగడుపుచుండెను కాని యీమె యెంతెంతధైర్యము నవలంబించుచుండెనో యంతంత యధికదుఃఖము లామెకు రానాగెను ఇట్టి కష్టము లామెపైఁ దెచ్చినందునకు మనమీశ్వరుని నిందింపఁగూడదు ఇట్టికష్టము లామెకు సంప్రాప్తము కాకుండిన యెడల నానారీమణి ప్రభావ మడఁగియుండి, యార్యస్త్రీలమగు మాకు, మాలోన నిట్టి నారీ రత్న ముద్భవిల్లి మమ్ములనందఱిని పవిత్రలనుగఁ జేసెనను గర్వ మున కవకాశములేక యుండుననియు, విద్యనేర్చిన స్త్రీలు కష్ట సమయముననను సన్మార్గమును వదలక మహాధైర్యముతో నుందు

రనియు, సిద్ధాంతీకరించుటకు, ఈశ్వరుఁ డీకష్టము లహల్యాబా యికిఁ దెచ్చెను కాఁబట్టి యీసద్వైశ్వరుని మనము పొగడవల సియే యుండును

పతివిరహ దుఃఖము కొంచెమారుచుండు నంతలో, నామెను సహగమనమునుండి త్రిప్పి పుత్రభావముతోఁ జూచుకొనుచున్న యామె మామగారగు మల్హారరావుగారు గతించిరి ఐనను ఆమె ధైర్యశీల గనుకఁ జిన్ననాఁడు చదివిన విద్యాప్రభావముచే సద్గ్రంథములను జదువుకొనుచు, దుఃఖనివారణముఁ జేసికొనుచుండెను ఈ సంగతులన్నియు ౧౭౬౬ వ సంవత్సరప్రాంతమున జరిగినవి అనఁగా నీమె కప్పటికి నిరువది మూఁడుసంవత్సరముల వయస్సుం డెను మామగారు చనిపోయిన పిమ్మట నాలుమాసములకు నీమె కుమారుఁడగు మాలేరావు గతించెను ఈ మాలేరావు వలన నీమెకు నెంతమాత్రము సుఖము లేకయుండెను ఎందుకనఁగా నితఁడు బహుదుర్మార్గుఁడు ఇతఁడు దుర్మార్గుఁడై నందువలన నియ నకు రాజ్యమీయఁగూడదని పలువురు చెప్పిరి కాని పేష్వా గారియాజ్ఞచేత నితనికే రాజ్యము దొరికెను కాని యితఁడు బహుదుర్మార్గవృత్తితో నడుచుచుండెను అహల్యాబాయి బ్రా హ్మణులయం దధికాదరముగలదై వర్తించుచుండునని యెఱిఁగి వారినే యతఁడు విశేషబాధలు పెట్టసాగెను బ్రాహ్మణులకు వస్త్రదానము చేయుమని తల్లిగారు చెప్పినయెడల బ్రాహ్మణులను బిలిపించి, వస్త్రములలో తేళ్ళనుంచి వారికి నిచ్చుచుండెను సువర్ణదానము చేసెదనని చెంబులలో నాణెములుంచి, వానిలో పురుగులనుబెట్టి బ్రాహ్మణులకు నిచ్చెడివాఁడఁట! ఇట్లు బ్రాహ్మ

ణులనేమి, యితరజనులనేమి నిష్కారణముగా బాధపెట్టుచుం డెను ఇటులు మాలేరావు సర్వభూతములయందు మిక్కిలి దయగల యహల్యాబాయిగారి కత్యంత దుఖకారకుఁడగుచుం డెను ఇట్టి దుష్టుఁ డీలోకమునందుండినయెడల తనభర్తురాలగు అహల్యాబాయికి నత్యంత దుఖమగునని కాంబోలును పరమేశ్వ రుఁడు వానిని త్వరలోనే యిహలోకమునుండి తీసికొనిపోయెను తన కుమారుఁ డత్యంత దుర్మార్గుఁడని తలఁచి యహల్యాబాయి యా తనిని ఏనుఁగులచేతను గుఱ్ఱములచేతను ద్రొక్కించి చంపెనని వదంతిగలదు కాని యీవదంతికి నితిహాసమునం దాధారమే మియులేదు అహల్యాబాయిగారి న్యాయప్రియతను జూపుటకై యెవరో యిట్టికథను గల్పించినారు ఇందు విషయమై మాల్క మిదొరగా రిట్లు వ్రాసియున్నారు "మాలేరావు మరణసంబం ధమైన వదంతి కొందఱాంగ్లేయులు విని నమ్మిరి కాని నేనంతతో నూరకుండక యహల్యాబాయి యందిట్టి కళంకము గలదా, లేదా యని యత్యంత సూక్ష్మరీతిగా విచారణచేసితిని ఆమెయందు నెంతమాత్రము దోషము లేదని స్పష్టమయినది" ఈప్రకారము గా నన్యదేశస్థుఁడగు గ్రంథకారుని సాక్ష్యముండఁగ నహల్యా బాయి నిర్దోషురాలని వేఱుగ చెప్పనక్కఱలేదుగదా కొడుకును జంపిన వదంతి నిజమైనను అది యహల్యాబాయి గారికి భూషణ ప్రదమేగాని దూషణప్రదముగాదు జనకంటకుఁడగు వానిని వధియించుట రాజులకు ధర్మము అట్టిజనకంటకుఁడు సొంత కు మారుఁడైనను, పుత్రప్రేమవదలి జనులహితముకొఱకు వానిని వధియించుట యధిక భూషణాస్పదము

ఏది యెట్లయినను మాలేరావు గతించుటవలన దేశమునకు ఒకాను మేలైనదనుటకు సందేహములేదు అటులుగాక యతఁడు జీవించియున్న యెడల తద్దేశీయుల కనేక కష్టములు గలిగి దేశమంతయుఁ బాడయియుండును అహల్యాబాయిగారి సద్గుణపుంజము వెలువడుట సంభవింపకపోవును మాలేరావు మృతుఁడైనతోడనే రాజ్య మెవరిపేరిట నడుపవలయునో యని విచారణకుఁ బ్రారంభమాయెను పూనాలోని పేష్వాలు వీరికిఁ బ్రభువులుగనుక వారి కీవర్తమానము దెలియఁజేసిరి అప్పుడు మాధవరావుగారు పేష్వాగానుండిరి, అధికారమంతయు రఘునాథరావుగారి చేతిలోనుండెను మాధవరా వెప్పుడును న్యాయమార్గప్రవర్తకుఁడై యన్యాయమార్జనమునం దిచ్ఛలేక యుండెను రఘునాథరావు మంచివాఁడెగాని యొకానొకప్పు డాయన యిచ్చివానివలె మూర్ఖకృత్యంబులు చేయుచుండెను మాలేరావుకాలము చేసినప్పుడు, గంగాధర యశవంతు, అహల్యాబాయికి దివానుగానుండెను ఆయన యహల్యాబాయి కట్లుపదేశించెను "మీ స గోత్రీకుఁడగు కుఱ్ఱవాని నెవరినైనను దత్తతఁదీసికొని వాని కరాజ్యము సమర్పింపుఁడు వాఁడు పెద్దవాఁడగువఱకు నేను రాజ్యమును జూచెదను మీరు మీ కొఱకు కొన్నిగ్రామములు పుచ్చుకొని విడిగా నుండవలసినది మీ రాఁడువారగుటచే మీచేత రాజ్యముచేయుట కానేరదు" ఈమాటలకు నహల్యాబాయి సమ్మతింపక తానే రాజ్యము చేసెదనని గంగాధర యశవంతుతోఁ జెప్పెను స్త్రీయై యిట్లు స్వబుద్ధితోనే రాజ్యముఁ జేయఁదలంపఁగాఁ జూచి గంగాధరునకుఁ గోపము వచ్చి, యేదైన నుపాయము పన్ని యామె

నవమానపఱుపవలెనని యతఁడు దలఁచెను ఇట్లుతలఁచి "హోళ కెరువారి రాజ్యమున కిప్పుడు వారసుదారు లెవరు లేనందున ఈ రాజ్యము మీ రనాయాసముగాఁ బుచ్చుకొనవచ్చును" అని రఘునాథరావుకు వ్రాసిపంపెను రఘునాథ రావదివఱకే స్వతంత్ర రాజ్యము కావలయునని కోరుచున్నవాఁడుగనుక, గంగాధర పంతు గారి పత్రికను జూచినతోడనే సైన్యసమేతుఁడయి మాళవదేశ ముపై దండయాత్రకు వెడలెను ఈసంగతియంతయు దుఃఖమ గ్నయగు అహల్యాబాయిగారికిఁ దెలుపఁగానే యామె ధైర్యమవ లంబించి, భోసలా, గాయకవాడ్, దాభాడే మొదలగు రాజుల కందఱకును గుప్తముగా నిట్లు వ్రాసిపంపెను "కైలాసవాసులగు మల్హారరావు సుబేదారుగారు శ్రీమంతులకొఱకు (శ్రీమంతులని పేష్వాలకు బిరుదు) ననేక కష్టముల ననుభవించి వారిరాజ్యమును స్థిరపఱచిరి అట్టి సేవకుని మరణానంతర మతనివంశస్థులమగు మము లను రక్షించి మాచే సేవ చేయించుకొనుట శ్రీమంతులకు ధర్మము అటులు సేయక వారు మావద్దఁ గల యల్పధనమున కాశపడి, మారాజ్యమును గొనుటకు వచ్చుచున్నారు నేఁడు మారాజ్య ముపై దండెత్తి వచ్చినటులు రేపు మీరాజ్యముపైకి రాఁగలరు కనుక నాకు సహాయముగా మీరు సైన్యములను బంపవలెను" ఇట్లీమె యుత్తరములు పంపఁగానే సంస్థానాధిపతు లందఱు తమ సైన్యముల నామెకు సహాయముగాఁ బంపి, తాముసు సహాయ మునకు వచ్చెదమని వాగ్దానములు చేసిరి ఇంతలో నహల్యా బాయి మాధవరావు పేష్వాయొద్దకు రాఘోబా దురుద్దేశము లను దెలుపుటకయి యొకచారుని బంపెను అందుపై నాతఁడు

"నీరాజ్యమును గుఱించి యెవ్వరేని పాపబుద్ధి దలంచినయెడల వారిని దప్పక దండింపుము" అని ప్రత్యుత్తరముఁ బంపెను. తరువాత శత్రువుల మనమున భయంబుఁ బుట్టించుటకునై యహల్యాబాయి యొక గొప్పరాజసభ చేసి యందున దానిట్లు భాషించెను "నేను అబలనని దలంచరాదు నేను భుజముపై బొంగుపెట్టుకొని (అనగా శస్త్రిముఁ బుచ్చుకొనక యొక చిన్న కట్టెను దీసికొని యని యర్థము) యుద్ధమునకు బయలుదేఱినపక్షమున శ్రీమంతుల రాజ్యశ్రీకి మోసము రాకమానదు ఈరాజ్యమును మాపూర్వు లఖండశౌర్యముచే సంపాదించిరేకాని, యాటపాటలవలన సంపాదింపలేదు కనుకఁ బ్రభువులగువారు మావలన యోగ్యమైనసేవ చేయించుకొనవలయునేగాని, యాశగొట్టు బ్రాహ్మణులు (అనఁగా పెష్వాలు) ధనాశచే మారాజ్యమును దీసికొనియెదమనిన అటులు గానేరదని వారు దృఢముగా నెఱుఁగవలయును !" ఆహా ! ఏమి యీయుగ్రమైనాభిమానము గల క్షాత్రతేజపు పలుకులు ! మహారాష్ట్రిభాషయందీపలుకులు బహు వీరరసపూరితములయి యున్నవి కాని యంత వీరరసముతో నాంధ్రమునందు భాషాంతరీకరించుటకు వీలులేదని చింతిల్లవలసి యున్నది ఈవాక్యములు కొద్దిదినములలోనే దేశమంతయు వ్యాపించి, రాఘోబా దాదాగారికిని శ్రుతములయ్యెను కాని గంగాధరపంతుగారి ప్రోత్సాహమువలన రాఘోబాగారీమాటలను లక్ష్యపెట్టినవారుకారు రాఘోబా యేఁబదివేల సైన్యముతోఁ దనరాజ్యమును సమీపించినాఁడని విని యహల్యాబాయి యతనికిట్లు వర్తమానమం

పెను "స్త్రీతో యుద్ధముఁ జేయుట ధర్మముగాదు అందువలన మీకు కపకీర్తియేగాని కీర్తి గలుగనేరదు మీతో యుద్ధముఁ జేయుటకయి నేనును గొప్ప సైన్యమును సిద్ధముచేసి యుంచి నాను ఈయుద్ధమందు మీరు ఓడిపోయినపక్షమున మీకు తల వంపులు కాఁగలవు మీరు గెలిచినను, స్త్రీని నోడించె ననిన యపకీర్తియే గాని, మీకుఁ గలుగు లాభములేదు" ఇట్టివర్తమానము విని, రాఘోబా సిగ్గుపడి, అపజయము గలుగునేమో యని తలఁచి యహల్యాబాయిగారిని పుత్రమరణమునకై యాదరించుటకు వచ్చుచున్నానేగాని, రాజ్యమును దీసికొనుటకు వచ్చుచుండ లేదని వర్తమానమంపి, సైన్యమంతయు వెనుకనే యుంచి, పరిమితజనులతో నిందూరుకు వెళ్లి, యహల్యాబాయిని నాదరించి పూనాకు వెళ్ళెను ఈప్రకార మహల్యాబాయి, భర్తృశ్వశురపుత్రమరణశోకమువలన మిక్కిలి చింతపాలై యుండియుఁ దన దుఃఖము నడఁచి యనేకోపాయముల నాలోచించి రాఘోబావంటి యసమానశూరునిసహితము ఏమి యపాయము చేయక వెళ్లునట్లు చేయుటవలన నామె శౌర్యధైర్యసాహసాది గుణము లసమానము లయినవి యని చెప్పుటకు సందేహము లేదు

ఇట్లు రాజ్యమునకు సంపూర్ణాధికారము ప్రాప్తమైన తరువాత ౧౭౬౬ శివ సంవత్సరమునుండి ౧౭౯౫శివ సంవత్సరమువఱకు, ముప్పదిసంవత్సరము లహల్యాబాయి రాజ్యముచేసెను ఈముప్పదిసంవత్సరములలోనే యహల్యాబాయి ఆచంద్రార్కము శాశ్వతముగానుండు కీర్తిని సంపాదించుకొనెను ఆమె తనకు దూర

పుబాంధవుఁడగు తుక్కోజీరా వనువానిని సేనమంత్రిగా నేర్పఱచు కొనెను. దండెత్తిపోవుట, సైన్యములను గూర్చుట, రాజ్యమును చోరభయమునుండి కాపాడుట మొదలయిన యుద్ధసంబంధము లైన పనులన్నియు నితఁడు చూచుచుండెను. రాజ్యములోని కుటుంబసంగతు లన్నియు నహల్యాబాయిగారు చూచుచుండెను. తుకోజీ, యహల్యాబాయిగారిని సొంతతల్లివలెఁ జూచుచుండెను. అహల్యాబాయిగారును అతనియం దధికవిశ్వాసము గలిగి వర్తించుచుండిరి. ముప్పదిసంవత్సరములవఱ కిద్దఱును రాజ్యము చేసిరి, గాని యంతకాలములో నొకనాఁడైనను, తుకోజీ యహల్యాబాయిగారి యాజ్ఞను ఉల్లంఘించిన వాఁడుకాఁడు, అహల్యాబాయియు నతని నొకమాట యైనను అనినదికాదు.

అహల్యాబాయిదినచర్య — ఈమె యత్యంత నియమితముగాఁ బనులఁ జేయుచుండెను. సోమరితనము అనుమాట యీమె స్వప్నమునందైనను లేకపోయెను. ఆమె ప్రతికార్యమును, నియమించుకొనిన సమయమునకే తప్పక చేయుచుండెను. గనుక నామె దలఁచిన పనులన్నియుఁ దప్పక సిద్ధించుచుండెను. ఈమె ప్రతిదినము సూర్యోదయమునకుఁ బూర్వమె నిదురమేల్కొని, నిత్యకర్మలను నిర్వర్తించుకొని, స్నానముఁ జేసి, సొంతముగా దేవతార్చనముఁ జేయును. పిదపఁ బురాణశ్రవణము చేసి, బ్రాహ్మణులకును, బీదలకును దానధర్మము చేయుచుండెను. తరువాత భోజనముఁ జేయును. వీరిజాతియందు మాంసాహారము చేయుటకు నభ్యంతరము లేకపోయినను, ఈమెమాత్ర మెన్నఁడును మాంసమును దిన్నదికాదు. భోజనానంతరము కొద్దిగా వామకుక్షి చేసి,

రెండుగంటలకు రాజసభకు వెళ్లును అచ్చటికి వెళ్ళి వసూలు మొదలయిన లెక్కలు స్వయముగాఁ జూచి, ప్రజల కలహములను నాపి సూర్యాస్తమయమువఱకు నింటికి వచ్చును సాయంకాలము మఱల దేవపూజఁజేసి, రాజ్యసంబంధమైన మిగిలిన కార్యములనుజక్కఁపఱిచి రాత్రి రమారమి పదునొకొండుగంటల కామెఁ నిదురించుచుండెను అబాధితముగా నిట్టిక్రమము ఆమె మరణకాలమువరకును జరుగుచుండెను పండుగలు, ఉపవాసములు, వ్రతములు మొదలైన విశేషదినములు వచ్చినప్పుడుమాత్రము, అహల్యాబాయి దినమంతయు వ్రతములోనె గడుపుచుండెను. సకలనియమములు కేవల బ్రాహ్మణస్త్రీవలె జరుపుచుండెను. ఆమె రంగుబట్టల నెన్నఁడును గట్టినదికాదు ఎల్లప్పుడును స్వచ్ఛమైన తెల్లవస్త్రమునే ధరించుచుండెను పతి మరణానంతరము భూషణముల నెన్నఁడును ధరించునదికాదు హిందూశాస్త్రమునందుఁ గల వైధవ్యధర్మముల నన్నిఁటిని దప్పక పాలించుచుండెను ఇట్టినియమము లన్నియు రమారమి (౪౦) సంవత్సరములు తప్పక నడిపెను

ఆమెదానధర్మములు-అహల్యాబాయిగారి కీర్తి యీదేశము నంతటను వ్యాపించుటకు ముఖ్యకారణ మామెధర్మబుద్ధియే ఆమె నామము వినఁగానే యిప్పటికిని ఆనంద భరితులయి మహారాష్ట్రులందఱు ఆమె కనేకాశీర్వచనముల నిచ్చుచున్నారు, ఈమె సామాన్యమైన మానవకోటిలోని దైనను ఈమెను 'దేవి అహల్యా' యన్న నామముతో సంబోధించుచున్నారు ఇందుకుఁ గారణ మామె ధర్మబుద్ధియే ఈమెను స్తుతియించుట పావనకారక మనియు,

నీమెను దలంచినందువలన పాపములు నాశమగుననియు, ననేక మహారాష్ట్రీయులు దలంతురు ఇందున కీమె ధర్మబుద్ధియే కారణము ఈమె చిహ్నమేమైనను లేని క్షేత్ర మేదియు నీభరత ఖండమునందు లేదని చెప్పవచ్చును భరతఖండము క్షేత్రముల యొక్కయు తీర్థములయొక్కయు పుట్టినయిల్లు ముప్పదిమూఁడు కోట్ల దేవతలను బూజించెడి హిందువుల దేశమునం దసంఖ్య క్షేత్రము లుండుట యొక విచిత్రముకాదు ఈక్షేత్రములలో నహల్యాబాయి శాశ్వతదానములను జేసియున్నది కనుక నీమె కీర్తి విస్తరించినది క్రొత్తదేవాలయములఁ గట్టించుట, జీర్ణదేవాలయముల నుద్ధరించుట, అన్నసత్రములు వేయించుట, దేవతలకు శాశ్వతగంగాభిషేకము జరుగునట్లు నేర్పాటుచేయుట మొదలయిన యామెసమ్మిన ధర్మకృత్యము లనేకములు చేసినది క్షేత్రములలో నీమెపేరిట ధర్మకృత్యము లనేకములు జరుగుచున్నవి కేవలము క్షేత్ర బ్రాహ్మణులకే యామె దానము చేయుచుండిన దికాదు 'ఆత్మ' యను శబ్దమునువిడిచి 'విశ్వమ'ను శబ్దమును ధరించి, స్వకుటుంబమును మఱచి విశ్వమునే కుటుంబముగనెంచి, స్వబాలకులయందలి యనురాగము న తగ్గించి విశ్వములోని సమస్తప్రాణికోట్లను తమ బాలకులుగానే గ్రహించి, ఆత్మవిషయక దుఃఖమున కేడ్వక విశ్వవిషయక దుఃఖమునకై యశ్రుబిందువులు రాల్చుచు, జగమువలనఁ దమకుఁగలిగెడి మానావమానములను లక్ష్యపెట్టక, యాజగత్తుయొక్క హితార్థమే జన్మము వ్యయపఱచు విశ్వకుటుంబులయిన మహాత్ములలోనిది యహల్యాబాయియైనందున నామె శూద్రులకు, చండాలురకు, పశువు

లకు, పక్షులకు సదా హితమే చేయుచుండెను ! మృతిఁజెందిన పుత్రాదులకొఱకు దుఃఖము గలిగినపుడామె తనకుఁదానే యిట్లుపదేశించుకొనును "చనిపోయిన కుమారుఁడొక్కఁడే గాక, నీదుఃఖమునకు, నీయుద్వేగమునకు, నీప్రేమకు, నీచింతకుఁ బాత్రులైన లోకసంఘమీవిశ్వమునం దసంఖ్యముగలదు ఈజగమునం దెందఱి దుఃఖమును నివారించిన, నెందఱిని సుఖులనుజేసిన, నెందఱిని లాలించిన, నెందఱిని పాలించిన వారందఱు నీకుఁ గుమారులే కనుక నీవు వ్యక్తివిషయమైన శోకమును విడువుము ఇటులుచేసిన దుఃఖితుల దుఃఖమును బంచుకొనుటకు, సుఖుల సుఖమునువృద్ధిఁజేయుటకు ననంతావసరము లెల్లప్పుడునుదొఱకును" ఇట్లు యోజించి యహల్యాబాయి విశ్వముయొక్క దుఃఖమును మాన్పుటయందు నాత్మదుఃఖమును మఱచుచుండెను అనేకాన్నసత్రములను స్థాపించి ప్రతిదినమును సర్వజాతులవారికి ననంతముగా నన్నదానము చేయుచుండెను కాఁపువారు పక్షులను పొలములలోనికి రానియ్యక తఱుముదురని చూచి, కరుణించి, తన డబ్బు పెట్టి పండినపొలములుకొని పక్షులకొఱకు విడుచుచుండెను ! కాఁపులు తమయెడ్లను బహుబాధపెట్టెదరని చూచి మిక్కిలి జాలిపడి యహల్యాబాయిచే నియమించిన సేవకులు, కాఁపులు దున్నునప్పుడు వారినాగిళ్ళనుఆపి, యెడ్లనువిప్పి వానికి మేతయు నీళ్లను బెట్టుచుందురు మల్హారరావుగారు మరణముఁజెందినప్పుడు నాలుగుకోట్లరూపాయలు భాండాగారము నందుండెను ఇదియునుగాక యహల్యాబాయిగారి సొంతవ్యయమునకై నాలుగు లక్షల యగ్రహారము విడిగా నుండెను ఈ ధనమంతయు నేర్పుతో

సహల్యాబాయి యిట్టి ధర్మకృత్యములకై వ్యయపఱచుచుండెను

ఆమె యుగ్రశాసనము—అహల్యాబాయి మహాధార్మికయు, సర్వభూతములయందు దయగలదియు నయినప్పటికి, నామె యుగ్ర శాసనగా నుండెను ఆమె న్యాయబుద్ధియు, సత్యపరాయణతయు మిక్కిలియుగ్రముగానుండినవి ఆమె సేవకులలో నెవ్వరైన నొకతప్పు చేసినయెడల ఏయదలంపక వారికి ఘోరశిక్ష విధించుచుండెను ఆమె రాజ్యమునందు నర్మదానదీతీరమునందలి గోండువారు ప్రజలకు సహాయముం జేయుచుండిరి వారికి నామె మొదట తిన్నగా బుద్ధిచెప్పెనుగాని వారు విననందున వారలలో ననేకులకుం బ్రాణాంతశిక్షవిధించెను తిండికిలేదని బందిపోటులలోం జేరువారికి నామె యుపజీవనమునకు సాధనములం జూపుచుండెను వారికి బంజరుభూములను బీళ్లను సూరకయిచ్చి దున్నుకొని బ్రతుకుండని చెప్పెను ఇంక నెన్నడును బందిపోటులలోం గూడమని వారిచే బాసచేయించుకొనును వారు వచనమును తప్పినయెడల వారికి ఘోరశిక్ష విధించును కనుక నామె రాజ్యమునందు నన్యాయముచేయుటకు లోకులు భయపడుచుండిరి పెక్కులేల ఒకానొకసమయమునం దుకోజీ సైన్యసమేతుండై యుండినప్పుడేదో యొకతప్పు చేసెనంట ఈమాటవినంగానే యహల్యాబాయి యది నిజమాయని విచారించి, నిజమని తెలిసికొని, "రాజధానియందు సైన్యముతో మీరుండిన యెడలం బ్రజలకు మిగుల బాధగలుగును, గనుక నిందూరువదలి మీరుసైన్యము నింకొకచోటికిం దీసికొనిపొండు" అని తుకోజీకి ఆజ్ఞచేసెను ఈయాజ్ఞ నతండు శిరసావహించి తనతప్పునకు క్షమాపణ యడుగుకొనెను తుకోజీరా

వుచేసిన యపరాధ మేమనఁగా—ఇందూరిపట్టణములోని దేవీ చందను గొప్పసాహుకారు అపుత్రకుఁడై మృతిఁజెందెను అతని ధనమునకు వారసుదారుఁ డెవఁడును లేనందువలన నతని సొత్తంతయు తుకోజీ జప్తుచేసి సర్కారు బొక్కసములోనికిఁ జేర్చెను ఈసంగతి యహల్యాబాయిగారికిఁ దెలిసినతోడనే యామె దేవీ చందుభార్యను బిలిపించి, యామెమగని సొత్తంతయు నామె కప్పగించి కుమారుని బెంచుకొని సొత్తు ననుభవింపుమని చెప్పెను! ఆహా! ఏమియీయామె యౌదార్యమును, న్యాయబుద్ధియు! ఆమె రాజ్యమునందున్న మాండలికరాజు లనేకు లామెకుఁ గప్పముల నిచ్చుచుండిరి కాని యీయామె స్త్రీయైనను, విధవయైనను, ఈమెను ధిక్కరించునంత ధైర్య మెవరికిని లేకపోయెను ఈమె యుగ్రశాసనమునుజూచి "ఈమెకుఁ ద్వరగా కప్పమియ్యనియెడల నీమె యేమిచేయును" అన్నవిచార మెవరికి వచ్చినదికాదు ఒకసారి ఉదేపూరుయొక్కరాణా యీయామె నివారించిన వినక రామపురా యనుగ్రామమును గీసికొనుటకు సిద్ధుఁడయ్యెను ఆసమయమున తుకాజీరావు దక్షిణమున యుద్ధముఁ జేయుచుండెను, కాన అహల్యాబాయివద్ద నంతగా సైన్యము లేకపోయెను ఐనను భయపడక అహల్యాబాయి, కొంతసైన్యంబిచ్చి శరీపభాయీ యనువానిని ఉదేపూరురాణాపైకిఁ బంపెను అప్పుడారాణా పరాభవమును బొంది, యహల్యాబాయికి శరణుచొచ్చెను ఆమె యతనిని క్షమించెను ముప్పదిసంవత్సరముల వఱకు నీమెరాజ్యముఁ జేసెను, గాని అంతకాల మీయామెతో నెవరును తగవులాడినవారుకారు మహాదజీ శిందేవంటి రాజకుశలుఁడును, రణశూరుఁడును ఈమెను సదా

సన్మానించుచుండెను స్వరాజ్యమునందేమి, పరరాజ్యమునందేమి యీమెకు బహుమాన్యతయుండెను ఈమె రాజ్యములోని యధికారు లందఱును, ఈమెకు జాల భయపడుచుండిరి ఖేమదాసను నొక సాహుకారు కీమెరాజ్యమున, నపుత్రకుడై చనిపోయెను కమావీస్దారను అధికారి, యీసాహుకారు భార్యను లంచమడిగెను ఆమె లంచమీయనందున నాయధికారి 'నీధనమంతయు జప్తుచేసెద'నని యామెను భయపెట్టెను ఈసంగతి తెలిసినతోడనే యహల్యాబాయి యీయధికారిని అధికారము నుండి తొలఁగించెను ఖేమదాసుభార్యకు దత్తపుత్రుని దీసికొనుట కనుజ్ఞయొసఁగెను అత్యుగ్రశాసనము, న్యాయబుద్ధి, భూతదయ మొదలైన పరస్పర విరుద్ధాభాసంబులైన సద్గుణంబులను గ్రహించుట రాజుల కత్యావశ్యకంబని వేఱుగఁ జెప్పవలెనా?

ఆమె స్వభావము—ఇదివఱకు వ్రాసిన వర్ణనవలన నీమె స్వభావమిట్టిదని సహజముగా తేటపడును కాని యొకటిరెండు గుణములు వర్ణించుట యిదివఱకుఁ బడనందున నిప్పుడు వర్ణించెద స్త్రీలు సాధారణముగా స్తోత్రప్రియలు ఈదుర్గుణము స్త్రీలయందే యుండునని కాదు సామాన్యముగా సర్వజనులును స్తోత్రప్రియులే అహల్యాబాయిగారియందీదోషము లేశమైనను లేకయుండెను ఇందుకుఁ గొన్ని నిదర్శనములు గలవు ఒకానొకసమయమున నొకకవి యీమెపై నొక కావ్యమువ్రాసి బహుమతిఁ జెందుటకై యాకావ్యమును దీసికొని యహల్యాబాయి వద్దికివెళ్లెను అప్పుడామె యాకావ్యమును నదిలోఁ బడవైచి యాకవితో నిట్లనియె "ఓకవివర్యా! అల్పజ్ఞురాలనగు నన్ను

స్తుతించినందున లాభమేమి? సర్వజ్ఞుఁడయిన యీశ్వరుని స్తుతింపుమా” ఇట్లుచెప్పి యతనిని పంపివేసెను! ఈమెకుఁ బరధనమునం దాశలేకుండెనని స్థాపించెడి రెండు ఉదాహరణము లిదివఱకే యియ్యఁబడినవి ఇంకొక యుదాహరణము వినుఁడు తాపీదాసు, బనారసుదాసు ననెడి యిద్దరన్నదమ్ములు పుత్రులులేకయే గతప్రాణులైరి వారికి నాలుగులక్షల యేఁబదియేను వేల రూపాయాల సొత్తుండెను తాపీదాసుని భార్యయగు మహేశ్వరి యహల్యాబాయిగారి వద్దికివచ్చి “అమ్మా! తమరాజ్యమునందుండి తమ యనుగ్రహమువలన నాభర్తయు, మఱిదియు సంపాదించినట్టి యీయైశ్వర్యము తమదే కనుక దీనిని స్వీకరింపుఁడు” అని పలికెను అపు డహల్యాబాయి మహేశ్వరిని జూచి యిట్లనియె “నీభర్తయొక్కయు, మఱిదియొక్కయు ధనము నీదేగాని నాదిగాదు. నీకక్కఱలేని యెడల, నీపెనిమిటి పేరుండునటుల నేమయిన గొప్పకార్య మీధనముతోఁ జేయుము” ఆమాటవిని మహేశ్వరి పెనిమిటిపేరట గొప్ప దేవాలయమును, ఏటివద్ద ఘట్టమునుగట్టించెనఁట! ఇట్లింటికివచ్చు ధనమును నిరపేక్ష బుద్ధితోఁద్రిప్పిన ధన్యాత్మురాలి నెంతగొనియాడినను కొఱఁతయే ద్వాపర యుగమునందలి యుధిష్ఠిరుని నిస్పృహతను గుఱించి యొక కథచెప్పెదరు ఆర్కాటు పట్టణమును జయించినప్పుడు, క్లైవను ఇంగ్లీషు సైన్యాధిపతి, తనవద్ద దాచనిచ్చినసొమ్ము ఎవరిది వారి కిచ్చెనఁట ఈ స్వల్పమైన ఔదార్యమునకై యింగ్లీషు గ్రంథకారులతనిపై సదా స్తుతిరూపమయిన వృష్టిఁ జేయుచున్నారు కాని యివియన్నియు నహల్యాబాయిగారి యౌదార్యము ముందట తుల్ల కౌదార్య

ములేయని చెప్పవచ్చును! స్త్రీయయ్యును, గొల్ల జాతియ య్యును, ఇంత సదాచారసంపన్నతను, ఇంత శ్రేష్ఠతను, ఇంత యధికారమును సంపాదించిన యహల్యాబాయిని నారీరత్నమని యేల చెప్పఁగూడదు ఈమె స్వభావమునందు శాంతతయు, సౌమ్యతయు, విశేషముగా నుండెను గర్వం బీమెను ఎప్పుడును స్పృశించినదికాదు కపటమనుమాటయీమె యెఱుఁగనే యెఱుఁగదు, డంభ మింతైనను ఈమెయందు లేదు అసత్యభాషణ మెన్నడును జేసినదికాదు దురాచారమను మాటయు, కాలముయొక్క దురుపయోగమన్నమాటయు నామె స్వప్నమందైనను ఎఱుఁగదు ఈసాధ్వీమణియొక్క యేయే సద్గుణములను అధికముగా వర్ణింపవలయునో నాకుఁ దెలియకున్నది సర్వసద్గుణములకు వాసస్థానమయిన యహల్యాబాయియం దీసద్గుణమధికముగా నుండెననియు నీసద్గుణమల్పముగా నుండెననియుఁ జెప్పుటకు వీలులేదు

ఈవర్ణన యంతయు నతిశయోక్తియని కొందఱు అనుకొనవచ్చును అతిశయోక్తులతోఁ గావ్యమును నింపుట మనదేశములోని కవులకు స్వాభావిక ధర్మమయినందున నిట్లనుకొనుట యొక యాశ్చర్యముగాదు కాని నేను వర్ణించిన దానిలో నతిశయోక్తి యేమియులేదనియు, సత్యమే నిండియున్నదనియుఁ జూపుటకుఁ బరదేశీయులగ్రంథములోని ప్రమాణముల నిచ్చెదను. మాల్కము గారవారు తమయితిహాసమునం దిట్లు వ్రాసినారు "అహల్యాబాయితో వైరముఁ జేయుటయు, పనివచ్చినప్పుడామెకు సహాయము చేయకపోవుటయు, గోహత్యతో సమాన

ములైన పాపములని సకల మహారాష్ట్ర రాజులు దలంచుచుం డిరి ” “సకల జనులును ఆమెయందు సమానముగాఁ బూజ్యభావము నుంచుచుండిరి పేష్వావా రామె నెట్లు సన్మానించుచుండిరో యటులనే హైదరాబాదు నైజామువారును, మయిసూరులోని టిప్పు సుల్తానును సన్మానించుచుండిరి హిందువులవలెనే తురుష్కులును ఈమె దీర్ఘాయుర్వంతురాలు గావలెననియు నీమె రాజ్యము వృద్ధిఁజెందవలెననియు నీశ్వరుని ప్రార్థించుచుండిరి ” “స్త్రీయయ్యును ఈమెయందు దురభిమానములేక యుండెను స్వధర్మమునందీమెకు విశేషముగా మూఢభక్తియున్నను,పరధర్మీయులను బాధపెట్టవలయునన్న యిచ్ఛ యీమెకు లేదు ధర్మమునందును, పరమార్థవిచారమందును ఆమె సదా నిమగ్నురాలై యున్నను, ప్రజాకల్యాణము విషయమయి యెన్నడును నిర్లక్ష్యము చేసినదికాదు అత్యంత దక్షతతోను, కర్తృత్వ శక్తితోను, ఆమె రాజ్యము నడిపెను

నిష్కాపట్యమును, దీనతయు, మానవునియందుండఁగలుగునంత నీతియు, సదసద్విచారశక్తియు నామెయందు వాసము చేయుచుండినవి ఇట్లు తనయందు దోషము లేకపోయినను పరులయందుఁగల స్వాభావికదోషములను ఆమె క్షమించుచుండెను ” “అహల్యాబాయినిగుఱించి లోకు లతిశయోక్తులు పలికెదరని దలఁచి, నేనామెవిషయమయి సూక్ష్మరీతిగా విచారించితిని, వేరువేరుజనుల నడిగితిని వారందఱును, ఆమెనామము వినఁగానే ఎక్కువగా స్తుతించుచుండిరి, ఆమె నామముపై నాశీర్వచన వర్షములు గురిపించుచుండిరి లోకులయొక్క యీపూజ్య బుద్ధి

సౌభాగ్యమైనది కాదనుటకు నాకొక యాధారమైనను దొఱకినది కాదు ఎంతెంత యధికముగా విచారించితినో యంతంత యెక్కువ కుతూహలము గలుగునట్టి సంగతులే తెలియుచుండెను" "లోకు లీమె నామమునకు సాధువులకుఁ దగిన సన్మాన మిచ్చుచున్నారు, వారీమెను దేవత యనియెదరు ఈమె సద్గుణములవిషయమై యెంతదో సూక్ష్మదృష్టితో విచారించినను, పృథ్విపై నేటివఱకుఁ బుట్టిన యత్యంతపవిత్రులైనట్టియు, దూరవిచారము గలిగి నట్టియు ప్రభువులలో నీమె యొకతెయని చెప్పకతప్పదు" "నిజ ముగా నహల్యాబాయి యొక యద్వితీయ స్త్రీ" మాల్కము దొరగా రిట్లు అహల్యాబాయిగారి చరిత్రముకొఱకు ననేకరీతుల శోధించి చూడఁగా నతని కామెయం దధిక ప్రాశస్త్యభావము గలిగి యతఁడు పైని చెప్పినప్రకార మహల్యాబాయిగారినిగుఱించి వ్రాసి యున్నాఁడు ఇంత విస్పష్టవాక్యముల నాధారముండఁగా నహ ల్యాబాయి యద్వితీయస్త్రీయే యని చెప్పుట కేల సందేహింప వలెను ?

కన్యావిరహము—అహల్యాబాయి గారికి మంచాబాయి యను కూఁతు రుండెనని వెనుకనే వ్రాసియుంటిని ఈమెకే ముక్తా బాయి యని నామాంతరము ఈమెకు వివాహముచేసి యహ ల్యాబాయి యల్లుని నింటనే యుంచుకొనెను ఈయల్లుఁడు చాలరోజులవఱకు బ్రతికి, యహల్యాబాయిగారి మరణమునకుఁ గొన్నిరోజులు పూర్వము మరణమొందెను తోడనే ముక్తా బాయి సహగమనమునకు సిద్ధమాయెను అప్పు డహల్యాబాయి తనకొమార్తెను సహగమనము చేయవలదని, నయభయము

లతోఁ జెప్పి చూచెనుగాని యందువలన నెంతమాత్రము ప్రయోజనము లేకపోయెను తల్లిమాటవినక ముక్తాబాయి భర్తతో సహగమనము చేసెను

ఇట్లు కూఁతురును అల్లుఁడును మృతిఁజెందఁగా నహల్యాబాయిగారికిఁ బ్రబల మహారోగము ప్రాప్తించెను వార్ధక్యము, రాజ్యముచేసెడి శ్రమ, వ్రత నియమములు, ఉపవాసములు, కన్యామరణదుఃఖము మొదలయినవన్నియు నేకీభవించి, యీమెను దినదినము క్షీణదశకుఁ దేసాగెను తుదకామెకు శోకరుగ్ణత సంభవించి, పుణ్యశ్లోకయగు అహల్యాబాయి ౧౭౯౫వ సంవత్సరమున నిహలోకమును విడిచెను

న్యాయముగాఁ బ్రజాపరిపాలనముఁ జేసినందువలన మృతజీవు అని విఖ్యాతిని బడసిన భోజరాజు, అశోకనృపతి, అకబరుబాదుషహా, పెటర్దిగ్రేటు మొదలయిన రాజపుంగవులతో నహల్యాబాయి సమానమైనదని చెప్పుటకు సందేహములేదు అహల్యాబాయిగారియందుఁ గల సుగుణములలో నొక్కొకటి గలరాజు లెక్కడనో నూటికి కోటికి నొక్కఁడుగాని కానఁబడకున్నారు కనుక పురుషులకంటె స్త్రీలు నీతి తక్కువ వారనుట కేవలము పక్షపాతముగాదా? సకలమానవకోటికి లలామభూతయయిన యహల్యాబాయి స్త్రీయైయుండ, 'అనృతం,సాహసం,మాయా,మూర్ఖత్వమతిలోభ' తేత్యాది దుర్గుణములు స్త్రీలకు స్వాభావికములని చెప్పుట ఘోరపాతకమునకు హేతువు గాదా?

రాణీగారిలక్ష్మీబాయి

"అహాహ మహాత్మాం నిస్సీమానశ్చరిత్ర విభూతయః"*

ఈప్రపంచమునం దనేకప్రతిబంధము లుండునని ప్రతివారికిని దెలిసినవిషయమే ఇట్టిప్రతిబంధములు, పదిమందిని సంరక్షించు వారికి నెక్కువగా నుండును తనసంరక్షణలో నున్నవారిలోఁ బ్రతివానిస్వభావము వేరువేరుగా నుండుటవలన, వారికోర్కెలు దీర్చి, వారినందఱ నాజ్ఞలో నుంచుకొనుటకు బహుచాతుర్యమును, ధైర్యమును కావలయును ఒకకుటుంబమును సంరక్షించుట కింతశ్రమ యగునప్పు డొకరాజ్యమును వహించుట కెంత శ్రమ కావలయునో వేరుగఁ జెప్పనక్కరలేదు రాజ్యము చేయుటలో నెన్నికష్టము లుండునో యవియన్నియుఁ గుటుంబమును భరించువారు వహించుట సులభము । రాజ్యములో ననేకప్రకృతుల లోకులుందురు, శౌర్యధైర్యాదులు గల గొప్పగొప్పవారు లుందురు పరరాజు లెప్పుడును యుద్ధోత్సాహులయి యుందురు వీరినందఱిని సమాధానపఱచి రాజ్యశకటమును నడుపుట బహు దుస్తరము ఇందువలననే రాజ్యమును 'రాజ్యభార' మనియెదరు ఈభారమును వహించుటకు విద్య, సారాసార విచారము, దక్షత మొదలయిన సద్గుణము లనేకములు గావలయును ఒకానొక సమయమునం దీరాజ్యభారము యౌవనమునందే వహిం

---

* "అహాహా! మహాత్ములచరిత్రమహిమ అగాధము గదా"?

చుట సంప్రాప్తమైన పక్షమున నదియెంత దుస్సహమగునో వేరుగఁ జెప్పవలెనా? ఇన్నిసంగతులు లేకభవించి యీరాజ్యశకట మొక స్త్రీకి సంప్రాప్తమైనపక్షమున నామె యెటులఁ జేయునో యని మన కాశ్చర్యము దోచును కాని యీశ్వరాను గ్రహమువలన జగత్తునం దెప్పుడెప్పు డెచ్చటెచ్చట స్త్రీలకు రాజ్యాధికారము దొరికెనో యప్పుడప్పు డచ్చటచ్చట స్త్రీలు పురుషులకంటె నధిక ధైర్యముతోను, అధిక నీతితోను, అధిక న్యాయముతోను రాజ్యముఁ జేసిరని చరిత్రములవలనఁ దేటపడు చున్నది ఇదివఱ చరిత్రమాలయందు గ్రుచ్చఁబడిన ఝాశీభవా నిగారిచరిత్రము, నహల్యాబాయిగారిచరిత్రయు నీసిద్ధాంతమునే స్థాపించుచున్నవి ప్రతిదేశముయొక్క చరిత్రమునుండియు నిట్టి యుదాహరణము లనేకము లియ్యవచ్చును మలబారుదేశము నుండి యొక యుదాహరణ మియ్యఁదలఁచితిని

మలబారుదేశమునందు త్రావణకోరనియు, కొచ్చీయనియు రెండుసంస్థానములు గలవు అందు త్రావణకోరు రాజ్య మతిప్రా చీనకాలమునుండి దానధర్మములవిషయమయి విఖ్యాతిని జెంది శ్రేష్ఠమై యొప్పును ఈదేశమును మనయాంధ్రు లాఁడమళ యాళ మనియెదరు అచ్చట మగవారే లేరనియు, అందఱు నచట ఆఁడవారే యుందురనియు, గాలికే పిల్లలు పుట్టెదరని యు మనయాంధ్రులు వింతకథలు చెప్పుకొనియెదరు కాని యివి యన్నియు నిజమైనసంగతులు కావు వారియాచారవిచారము లకును, మన యాచార విచారములకును ముఖ్యభేదము లేవనఁగా —

యన దేశమందలి రీతిగాఁ దండ్రిసొత్తు కుమారునికిఁ జెందదు ఆ దేశమునందు మేనల్లునికిఁ జెందును మేనల్లుఁడు లేకపోయినయెడ , మేనకోడలికిని, ఆమె సంగతికిని జెందును ఇట్టులనప్పటఁ గన్యా ంశమునకే రాజ్యముయొక్క హక్కుగాని పుత్రవంశమునకులేదు రాజపుత్రి తొమ్మిదిపదిసంవత్సరములది కాఁగానే, తాలికట్టుటయ ను ఒక వివాహవిధిఁ జేసెదరు అందు భర్త యుండఁడు పురో హితుఁడే చిన్నదానికి మంగళసూత్రముకట్టును రాజకన్యకు యౌ వనదశప్రాప్తమైనతరువాత ొకి నంబూరిబ్రాహ్మణునిదెచ్చి యీ మెకువివాహముఁ జేసెదరు ఇ్విని 'కోవిలతంబూరా' అనఁగా రాజభవనములోని మహారాజు అని పిలిచెదరు ఈకోవిల తంబూ రానుకును, రాజకన్యకును గలిగిన యాడుబిడ్డలయొక్క సంగతికి రాజ్యము వొఱకును ముఖ్యముగా నీయాడుబిడ్డల పుత్రులకు రాజ్యము వొఱకును పుత్రులు లేనిపక్షమున కన్యలకు వొఱ కును రాజ్యము నేలుచున్న రాజుయొక్కభార్య రాణి గానేరదు ఆరాజుయొక్క కుమారులకు వారి మేనమామసొత్తు లభించునే గాని రాజ్యము లభింపనేరదు వారెన్నఁడును యువరాజులుగా నేరరు ఇంతజ్ఞాపకముండిన నీచరిత్రము దెలియుటకు లభమగును

త్రావణకోరు సింహాసనముపై ననేక స్త్రీలు ఆరూఢలయిరి వారిలో లక్ష్మీబాయి ప్రముఖురాలు లక్ష్మీబాయికిఁ బూర్వమనఁ గాఁ బందొమ్మిదవశతాబ్దారంభమున వంచిపాల బలరామవర్మగా రీరాజ్యమును ప్రతిపాలించుచుండిరి ఈరాజుగారంతగా రాజ్యపరి పాలనమునందు దక్షులు గారయిరి అందుచే బీదలకు న్యాయ విమర్శనము లేకపోయెను గొప్పయధికారులు వారివారి పను

లయం దలక్ష్యము చేయసాగిరి కొద్దియధికారులను లెక్కయడుగువారు లేనందున, రాజుగారికి రావలసినపన్నులు రాకపోయెను ఇట్లొకరికొకరు లక్ష్యము చేయనందువలన, రాజ్యమంతయు భర్తలేని భార్యవలె దీనదశకు వచ్చెను అప్పు డీస్టిండియా కంపనీవారు, రెసిడెంటు ద్వారా మీరు మీరాజ్యమును జక్కబెట్టుకొని, మంచిదశకుఁ దెచ్చుకొనవలసినదని యనేకపర్యాయములు రాజుగారికి సూచించిరి రాజుగారాయాచనలను లక్ష్యపెట్టనందున రాజ్యముయొక్క దీనదశ దినదినము హెచ్చుచుండెను ఇదిచూచి ఈస్టు ఇండియా కంపనీవారు ౧౮౧౦ వ సంవత్సరమునందు మీరు రాజ్యముయొక్కస్థితిని ఆఱుమాసములలో బాగుపఱచినసరె, లేనియెడల మీరాజ్యము బందోబస్తు మేము చేసెదమ"ని రాజుగారికిఁ దెలియఁజేసిరి ఇందుచే రాజు చింతాక్రాంతుఁడై కొద్దిదినములలోనే పరలోకగతుఁ డయ్యెను

వంచిపాల బలరామవర్మగారి తదనంతరము రాజ్యారూఢుఁడగుటకు మగ వారసదారుఁ డెవ్వఁడును లేకపోయెను రాజుగారితల్లియు, అక్కగారగు గౌరీబాయిగారును, అదివఱకే మృతిఁజెందిరి గౌరీబాయిగారికి మగసంతానము లేకయుండెను కాని యామెకు లక్ష్మీబాయి యనియుఁ బార్వతిబాయి యనియు నిరువురు కొమార్తెలుండిరి వీరును బాల్యావస్థలోనే యున్నందున వీరికిని సంతానప్రాప్తి కాకపోయెను కనుకఁ బెద్దదియగు లక్ష్మీబాయి రాజ్యముఁ జేయవలయుననియు, నామెకు కుమారుఁడు గలిగిన నతఁడు రాజ్యమునకు వారసదారుఁ డనియుఁ గంపనీవారేర్పాటు జేసిరి ఈయేర్పాటునకు ముఖ్యకారణము లక్ష్మీబాయి

గారి తెలివియే లక్ష్మీపార్వతు లిద్దరును, స్వదేశభాషయందును,
సంస్కృతభాషయందును మిక్కిలి ప్రవీణురాండ్రై, సుశీలలనఁ
బ్రసిద్ధిగాంచిరి. అందు లక్ష్మీబాయి యిరువదిసంవత్సరముల వ
యస్సు గలదైనను సుగుణములకును దీర్ఘాలోచనకును, ప్రశంస
నీయమైన యుక్తులకును, శతవృద్ధురాలికంటెఁ బ్రసిద్ధిగాంచినది
గనుక, అప్పటి రెసిడెంటుగారగు కర్నల్ మెకాలే దొరగారు,
త్రావణకోరు సింహాసనాధిష్ఠత కీమెయే యర్హురాలని యెంచి,
ఈసంగతి కుంఫిణీవారికిఁ దెలిపి "ఈమె చిన్నదయినను, ఇదివర
కీరాజ్యమునందుఁ గల యవ్యవస్థను తొలఁగించి, రాజ్యమును
ఉన్నతస్థితికిఁ దెచ్చు సద్గుణము లీమెయందుఁ గలవు" అని తన
యభిప్రాయము వ్రాసెను. కంపెనీవారి దీయంశము విని,
లక్ష్మీబాయిని సింహాసనార్హురాలను జేయుటకయి యామో
దించి, పట్టమహోత్సవము యథావిధిగా నడుపుటకై రెసి
డెంటు కర్నల్ మెకాలేదొరగారిని నియమించిరి. కాని యిం
తలో లక్ష్మీబాయిగారి దాయాదులు కొందఱీసింహాసనముపై
తమకు సంపూర్ణముగా హక్కుగలదనియు, హక్కుదారులు
తమరుండఁగా ఆఁడుపిల్లలకు రాజ్యమిచ్చుట న్యాయముకాద
నియుఁ జెప్పఁదొడఁగిరి. కాని మెకాలే దొరగారు వారి జల్ప
నలను లక్ష్యపెట్టినవారుకారు. కనుక వారు తిరుగఁబడిరి.
అందుపై వారిని, వారికి సహాయులుగనున్న వారిని, రాజ
ద్రోహులని కర్నల్ మెకాలేగారు కారాగృహమునకుఁ బం
పిరి. మొదలు వీరు తెలిచేరియను పట్టణమున నుంపఁబడిరిగాని

తరువాత నెంగ్లెండుకుఁ బంపఁబడిరి అచ్చట వారందఱును కారాగృహములోనే మృతిఁజెందిరి

ఇట్లు శత్రువుల నందఱిని ఘోరముగా శిక్షించిన తరువాత, లక్ష్మీబాయిగారికిఁ బట్టాభిషేకము గట్టుటకై రెసిడెంటు దొరగారు గొప్ప యుత్సవముఁ జేసిరి, గొప్ప రాజసభఁ జేసిరి రాజసభఁ జేసిన యాస్థానమంటప మనేక సుందరపదార్థములవలన నలంకరింపఁబడి చూచువారి కెంతయు నాహ్లాదజనకముగా నుండెను ఆమహోత్సవముఁ జూచుటకై రాజ్యముయొక్క భిన్నప్రదేశములనుండి యనేకజనులు వచ్చియుండిరి ముఖ్యాముఖ్య సామంత సర్దారులందఱు వచ్చి వారివారి నియమిత స్థానములయం దాసీనులైన పిమ్మట రాజకన్యలగు లక్ష్మీ పార్వతులు వారి దేశాచారము ననుసరించి, యుత్తమ వస్త్రభూషణాలంకారములను ధరించి వచ్చి, సభయందు వారికొఱకు నియమింపఁబడిన యున్నతాసనములపైఁ గూర్చుండిరి తరువాత కంపనీవారి ప్రతినిధియైన కర్నల్ మెకాలే దొరగారు నిలువఁబడి, యచ్చటి సభవారందఱు విన "కంపనీ సర్కారువారి యనుమతిప్రకారము, రాణీ లక్ష్మీబాయిగారిని త్రావణకోరు సింహాసనముపైఁ గూర్చుండపెట్టు చున్నాను" అని మృదుమధుర గంభీరస్వరముతోఁ బలికి, సన్మానపూర్వకముగా రాణీ లక్ష్మీబాయిని ఉచ్చస్థానమునందున్న రాజసింహాసనముపైఁ గూర్చుండఁబెట్టెను అప్పుడే యాయన సర్వజనుల యనుమతిని బడసి రాణిగారికి 'ధర్మవర్ధిని' 'రాజరాజేశ్వరి' యన్న బిరుదులఁ గూడ సంరంభముతో నొసఁగెను ఇచ్చట చదువరులు రాణిగారికి ధర్మవర్ధినియన్న బిరుదుతోఁ బ్రయోజనమేమి

యని శంకింతురేమో కనుక కొద్దిగావివరించెద. త్రావణకోరు రాజ్యముయొక్క రాజధానియగు త్రివేంద్రమునకే అనంతశయన మని పేరు ఇది యొకక్షేత్రమై యొప్పును ఇచ్చట పద్మనాభ స్వామి శేషశయనుడై యుండును త్రావణకోరురాజుల కుల దేవత యీపద్మనాభుడే రాణీగారి పూర్వుడగు మార్తాండ వర్మ, తనరాజ్యమంతయు లోకనాథ దేవునికి సమర్పించెనట! అప్పటినుండియు, ఈరాజులు తమకు 'పద్మనాభ సేవకు' లనియు 'ధర్మవర్ధకు' లనియు బిరుదుల నేర్పఱచుకొనిరి వీరి రాజముద్ర యందు "ధర్మోస్మత్కులదైవతం" అనువాక్యముండును ఇట్లు ప్రతిరాజును, రాణియు, 'ధర్మవర్ధనుడు' 'ధర్మవర్ధిని' యన్న బిరుదును భూషణముగా దలచుచుండిరి కనుక రాణీగారికి 'ధర్మ వర్ధిని' యన్న పదవి రాజ్యారోహణ సమయమున నియ్యబడెను మహారాణీగారి సంపూర్ణ నామము, బిరుదులతో మళయాళ శమునందిట్లు వ్రాయబడును "శ్రీపద్మనాభసేవినీ, వంచి ధర్మ వర్ధినీ, రాజరాజేశ్వరీ, రాణీగారిలక్ష్మీబాయి"

రాజ్యాభిషేకమయిన తరువాత ముహూర్త కాలమునకు రాణీ లక్ష్మీబాయిగారు సింహాసనంబుడిగ్గి, ప్రఫుల్లముఖముతో మెకాలే దొరగారిని, సకల సభ్యులను సంబోధించి మలయాళీభా షలో నక్షలితముగా నిట్లు సంభాషించెను —

"ఆదరం బహుమానపెట్టనా మహాశే—పరమ సన్మాననీయులగు కర్నలు దొరగారు, అనాదికాలమునుండి మాపూర్వులచే పాలిం పబడినట్టియు, ఈస్టుఇండియా కంపనీవారిచే నేటివఱకు సంర క్షింపబడినట్టియు, ఈత్రావణకోరు సింహాసనము నాకు బ్రా

ష్ఠించుమనని నేఁటివఱకు స్వప్నమందైనను అనుకొనినదానను గాను. ఇప్పు డీశ్వరేచ్ఛచేఁ బరలోకవాసులైన మామామగారగు వంచిపాలవర్మ మహారాజుగారు కేవల మిరువదితొమ్మిది సంవత్సరముల ప్రాయమువారు ఆయనమామగారు ధరించినట్లు రాజదండ మీయన దీర్ఘకాలమువఱకు ధరింపవలయునని పద్మనాభస్వామిగారి యాజ్ఞలేక పోయెను. ఆపద్మనాభస్వామిగారి యిచ్ఛానుసారమే నాకు రాజ్యము ప్రాప్తమయినది కనుక నా యనయాజ్ఞ నాకు శిరోధార్యము నేను స్వామియాజ్ఞను శిరసావహించుటకు సిద్ధముగా నున్నాను కాని నేను అబలను, అదియునుగాక యల్పవయస్కురాలను, ఇట్టి గొప్పరాజ్యకార్యముల యనుభవము లేనిదానను మాతో స్నేహమైనప్పటి నుండియు, ఈత్రావణకోరు రాజ్యమును కన్నబిడ్డవలెఁ గాపాడుచువచ్చిన ఆనిరేబిల్ ఈస్టు ఇండియాకంపెనీవారు దప్ప నాకిట్టి స్థితియందు వేఱొక యాధారములేదు కనుక కర్నలుగారు, నేటినుండి మిమ్మును నేను సొంతయన్నగా భావించి, రాజ్యముయొక్క ప్రతికార్యమునందును విశ్వాసపూర్వకముగా మీ మీఁదనే సర్వభారమును వేయుచున్నాను. ఇంతకంటె నధికమేమియుఁ జెప్పవలసినది లేదు" ఈమె గంభీర సంభాషణవిని సభికులందఱు శిల్పిసులైరట!

లక్ష్మీబాయి యల్పవయస్కురాలైనందున నామె యెట్టి స్వభావము గలదియగునో రాజ్యమెట్లు చేయునో, యింత యధికారమె ట్లు నిర్వహించుకొనునో యని సందేహముగా నుండెను కాని నిశ్చయముగా

దిగి, వాక్ప్రౌఢిమయం దసమానప్రజ్ఞ గలిగి సభాసదులను తన యిచ్ఛప్రకారమాడించెడి వాగ్మివలె, లక్ష్మీబాయి గంభీరరవముతో సంభాషించుటవిని యచ్చటివారందఱును మిక్కిలి యాశ్చర్యముఁ బొందిరి ఆసంభాషణ విన్నవారందఱును, ఈమె సామాన్యురాలుగాదనియు, ససమాన ప్రజ్ఞగలదనియు, నీమెరాజ్యమునందుఁ బ్రజలకు సుఖమే గాని దుఃఖము లేదనియు నిశ్చయించిరి ఈమె మధురగంభీర వాక్యములను విని కర్నలు మెకాలె ఈమెయం దధిక పూజ్యభావము గలవాఁడై ప్రతికార్యమందును సహాయముఁ జేయుదునని నమ్మిక పుట్టునట్లు చెప్పెను

ఈప్రకార మారాజ్యాభిషేక మహోత్సవము సమాప్తమై లక్ష్మీబాయిగారిపై రాజ్యనిర్వాహకత్వము మోపఁబడినతోడనే యామె ప్రజలక్షేమమునకై యత్నింపఁ దొడఁగెను ఆమె[1]దూరదృష్టియు, [2]దీర్ఘాలోచనయు, [3]సమయజ్ఞత్వమును, [4]ఆత్మగ్రాహకత్వమును బహుప్రశంసనీయములు అంత చిన్నతనమునం దామె బుద్ధి విశాలతఁ జూడఁగా నత్యంతాశ్చర్యమును బొందెద, యామె వయస్సునందు బాలయైనను, మనస్సునందుఁ బ్రౌఢయే యని చెప్పవలయును తన రాజ్యమునందంతటను, పరిపూర్ణ న్యాయముండవలయునని యామె కోరిక యుండెను కీసదంకు వచ్చిన తనరాజ్యమును, ఏప్రకారముగా నయిన సున్నతదశకుఁ దేవలయునని మనసా యిచ్ఛగలదై, రాజ్యపద్ధతియం దేయే సంస్కరణము లెట్లెట్లు చేయవలయునోయని రేయుంబగలును మనసులో యోజించుచుండెను పరులనేత్రములతోఁ జూచుట యామె కెన్నఁడును ఇష్టము లేకపోయెను అనఁగా సొంతముగా

తాగు మోహింపక, ఒ మలు చెప్పనలలు వడుచుట క్షామె యున్నగును సమ్మతించినగాని మెకాలేదొరగారిని ఈమె యన్నయని భావించినది నిజమే, నమ్మికతో నతనిచే ననేక రాజ కార్యములను ఉంచిరది నిజమే ప్రతిసంగ ని గణించి యతని సాహచర్య మనుకించుచున్నన్న మాటయు మె, కాని కార్యము చేయునప్పుడు

"క వింవ నచ్చరు చెప్పున
వినవలె నను పడిక వివరింపవలె—
వినికని వినయము దెలిసిన
మనుజుడె పో నీతిపరుడు మహిలో వేమా"

అను వేమనయొక్క చక్కనియుక్తి ప్రకారము నడుచుచుండెను. క్రొత్త చట్టములు చేయుటయందును, ప్రాత చట్టములను సంస్క రించుటయందును, నాగరికత వృద్ధిపఱచుటయందును, పాంత ముగా రాణి నేకనూతన కల్పనలు మెకాలేదొరగారికి దెలి యించుచు రాణిగారి యసామాన్య బుద్ధివైభవము వ్యక్తము గుచున్నది

పంచిపాల బలరామశర్మగారి రాజ్యమునం దత్యంతాస్వస్థత మొల కలిగెను, దీనికి కొలు సంస్కరింపవచ్చుననియు రాణిగారు ఉపవిలాంబయన్న కుమంత్రియొక్క మాచ్ఛేషలచే నింతవచ్చెనని రాణిగారికి దెలిసెను ఈసంగతి తెలిసినంతనే రాణిగారాకుమంత్రిని పనిమీదనుండి తీసివే సెను తరువాత 'యోగ్యుడైన దివాను దొరకువఱకు మీరే యీపనిని జూడవలసిన'దని రాణిగారు మెకాలేగారి నడిగిరి అం

దు కాతఁడు సమ్మతించి రెసిడెంటుపనియు, దివానుపనియు నిర్వ హించుచుండెను

మెకాలే దొరగారు దివానుగిరి చేకొనినతోడనే యాయన చేయవలసిన పనులను గుఱించి, యతనికి రాణిగారిట్లు వ్రాసి పంపిరి — (౧) మా రాజ్యములోని యధికారులందఱు తమతమ పనులను తిన్నగాఁ జేయుచున్నారా లేరా క్రింది యధికారులు పైయధికారుల యాజ్ఞలను వినుచున్నారా లేదా యన్న యంశము ను మొట్టమొదట విచారింపవలసినది (౨) న్యాయస్థానములయందేమి, యితరకచేరీలలోనేమి, నియామకముగా పనులు జరుగుచున్నవా లేవా యని విచారించి ప్రతి యటులు జరుగుటకై బందోబస్తు చేయవలయును (౩) ఎవరైన సంస్థానములోని యుద్యోగస్థులు తిన్నగాఁ బనులుచేయని యెడల వారికి దండుగలు మొదలైన స్వల్పశిక్షలు విధించి, వారి త్రోవకుఁ దేవలసినదే కాని, ఏకాయెకి యెవరినొ టిమియుంపఁటి తింపియుఁ కీయ వ దు (౪) వసూలు లెక్కలు తిన్నగాఁజూచి, రెవిన్యూశాఖ లన్నియు వసూలు చేయవలసినది

ఈ పైని చెప్పిన సంగతులన్నియు రాణిగారు స్వంతముగా యోజించి వ్రాసినవే ఆమెబుద్ధి వికాసమిందువలనను గూడ వ్యక్తమగుచున్నది పైని వ్రాసినప్రకారము రాణిగారు జ్ఞాపిం చినతోడనే, మెకాలేదొరగారు రాయాపను ను చేయనారంభిం చిరి మొదట సర్కారు ఉద్యోగస్థులందఱు తమతమ పనులను చట్టముల నియామకముల ప్రకారము, చేయుచుండవలయునని యొక యాజ్ఞాపత్రిక ప్రతిగ్రామములోని యుద్యోగస్థులకుఁ బంపిరి.

వారింకను తనయాజ్ఞప్రకారము నడిచెదరో లేదోయని చూచుటకై మెకాలేగారు సొంతముగా రాజ్యములోని ప్రతిగ్రామమునకుం దిరుగుచుండిరి ప్రథమమునం దాయన కనేక సంకటములు వచ్చెను కాని వాని కన్నిటికి నోర్చుకొని, మిక్కిలి ప్రయాసపడి మెకాలేగారు తుదకన్ని సంగతులును రాణీగారి యిష్టప్రకారమే సవరించెను క్రిందటిరాజుగారి రాజ్యములోని యలవాటుచొప్పున నుద్యోగస్థులందరు మిక్కిలి సోమరిపోతులై, మెకాలేగారి కఠినమగు యాజ్ఞలనైనను లక్ష్యపెట్టకపోయిరి ఇట్టు నిర్భయులయి నిదురంబోవుచున్నవారి నందఱిని మెకాలేదొరగారు మేలుకొలుపుచుండిరి చేతనైనంతవఱకు వారిని ఉద్యోగములనుండి తొలంగింపక, చిన్నపిల్లలకుం గొట్టి బుద్ధిచెప్పినటులు, దండనకు మొదలైనవానిచే శిక్షించి త్రోవకుం దెచ్చుచుండిరి కాని కొందఱిని మాత్రము ఉద్యోగములనుండి తీయక విధిలేకపోయెను ఈప్రకారమంతటను బందోబస్తున కారంభముకాగానే రాజ్యములోని వ్యాపారములు నియామక ప్రకారము జరుగసాగెను

పూర్వపు దివాను అగు ఉమని తాంబీని పనినుండి చాలించి రాణిగారు ఆపనిమీఁద కర్నలు మెకాలేదొరగారిని ఏర్పఱచినందువలన ఉమని తాంబీ కర్నలు గారిని బహు ద్వేషించుచుండెను ఒకానొక సమయమునం దతఁడు కర్నలుగారికి విషప్రయోగము చేయ యత్నించెనఁట ఈసంగతి రాణీగారికిఁ దెలిసినతోడనే యామె యందును గుఱించి విచారణఁ జేసి సాక్షులను విచారించి, అపరాధుఁడని స్థిరపడినందువలన ఉమని తాంబీని చెంగలపేటలోని

కారాగృహమునందు రాజకీయ ఖైదీగా నుండెను అప్పుటనే యతఁడు గతించెను

తరువాత రాణీగారు మహాలువిషయమై విచారింపసాగిరి. మహాలులను గురించి విచారింపఁగా, ఆదాయమెంతయో, వ్యయమెంతయో, అప్పెంతయో, తెలిసికొనుటకు మిక్కిలి కష్టముగా నుండెను ఈ కష్టతరమునైన యస్పష్టపులెక్కలు తిరుగవేసి తిరుగవేసి చూడఁగా ఈస్టు ఇండియా కంపెనీవారికిని, తిరువల్వేలి, కోశాగారము, కొచ్చి, బొంబయి మొదలయిన స్థలములయందలి సాహుకారులకును, ఇయ్యవలసిన యప్పు అత్యధికముగా బయలు దేరెను ఈయప్పంతయు లెక్కవేసిచూడ, సంస్థానముయొక్క సంవత్సరపు రాబడాయముతో సరితూగెను ఇంత గొప్పయప్పు తీరెడి యుపాయముఁ గానక రాణీగారు విచారించి, విచారించి, తుద కొక యుపాయమును జేసిరి త్రావణకోరురాజ్యమునందు గొప్పగొప్ప దేవస్థానము లనేకము లున్నవి వానియందు బహుధన మున్నను, పూజలు, అర్చలు క్రమముగా జరుగుట లేనందువలన, ఆద్రవ్యము సంస్థానమునకైన నుంచుకొని రాజు గారే యా దేవస్థానముల యుత్సవములు నడుపవలయునని పూర్వపు దివాను గొన్నిరోజులక్రిందట యోచించి యుండెను ఈయోచన రాణీగారికి జ్ఞప్తికి వచ్చి, సమ్మతి యైనందువలన, నామె దేవస్థానములయందున్న యధిక ధనసంచయమును స్వార్థపరమార్థములకు నుపయోగింపఁదలఁచెను అదెట్లనిన, దేవస్థానములవద్దనుండి యప్పుగైకొని, సంస్థానమును ఋణవిముక్తముగాఁ జేయుటస్వార్థము ఊరక మూలమూలలనుంచున్న

దేవస్థానముల ధనమునకు వృద్ధి కలుగునటులు చేయుట పరమార్థము ఇట్లు విచారించి, రాణీగారీసంగతి మెకాలేదొరగారికిఁ దెలియఁజేయఁగా, నతఁడు రాణీగారి విచారశక్తిని ఎంతయుఁ బ్రశంసించి, సమ్మతించెను.

ఇట్లు రాజప్రధానులు సమ్మతించినవెనుక, త్వరలోనే రాణీగారొక సభచేసిరి. ఆసభకు దేవస్థానముల యధికారుల నందఱిని బిలిపించి, వారికిఁ దనయుద్దేశము దెలిపి యందువలన దేవస్థానములకును, తమకును గలుగు లాభములు స్పష్టపఱిచెను. ఈసంగతియంతయు వారికి విశదపడఁగానే, వారందఱు రాణీగారు చెప్పినట్లు నడచుకొనుటకు సమ్మతించిరి. ఇందుపై నా దేవస్థానముల బందోబస్తంతయుఁ జేయుటకు రేడేరావని యపరనామముగల వెంకటరావను అధికారిని రాణీగారేర్పఱచిరి. అతఁడా పని మిక్కిలి శ్రద్ధతోఁ జేసినందువలనఁ గొద్దికాలములోనే, దేవస్థానములకుఁ గల యవ్యవస్థయంతయుఁ దీరెను.

ఇట్లప్పుడు బందోబస్తు చేసి రాణీగారు న్యాయసభలను సంస్కరించుటకుఁ బ్రయత్నించిరి. ఆమె సంస్కృతమునందు పాండిత్యము గలదయి యాచారవ్యవహారములయందు దిట్టము గలిగినది గావున, మనుస్మృతి, పరాశరస్మృతి, విజ్ఞానేశ్వరము మొదలైన పూర్వగ్రంథముల యాధారమువలనను, ఇండియా గవర్నమెంటువారి చట్టముల యాధారమువలనను, లోకులకు హితకరము లగునని తనకుఁ దోఁచిన చట్టములను గొన్నిటిని జేర్చి యొక గొప్ప చట్టముల గ్రంథము, తనరాజ్యముకొఱకు నిర్మింపవలెనని యామె దలంచెను. కాని యింత గొప్పగ్రంథము, న్యాయశాస్త్రమునందు దస

మానప్రతిష్ఠగల విద్వాంసుని సహాయము లేక కానేరవని రాణీగారికిఁ దోఁచెను ఇంతలో రాణీగారికి వివాహసమయ మాయెను నిండుయౌవనావస్థ ప్రాప్తమయినందువలన వీరికి వివాహము చేసికొనవలెనని లక్ష్మీబాయిగారు నిశ్చయించిరి పూర్వపు రాణీగారి భర్తయొక్క గాంధర్వుఁడును, కవీనుఁడును, బ్రాహ్మణుఁడును అగు రామరాజవర్మ యను పేరుగల విద్వాంసుఁ డొకఁడు, నాగినానేగీ గ్రామమునందు, వాసము చేయుచుండెను అతని విద్వత్తుకు మోహించి, యతనిని రాణీగారు వరియించిరి త్వరలోనే వీరికి వివాహమైన రాజరామవర్మగారు 'కోయిలతంబురాను' అను పదవిని జెందిరి ఇతఁడు రాణీగారికంటె నొక సంవత్సరము పెద్ద ఇతఁడు గొప్పవిద్వాంసుఁ డని కీర్తి గాంచెను ముఖ్యముగా నితనికిఁ బ్రియమైనది న్యాయశాస్త్రము సిద్ధాంతముక్తావలి మొదలైయిన న్యాయగ్రంథములను జదివి యితఁడు న్యాయశాస్త్రవిశారదుఁడాయెను ధర్మశాస్త్రమునందును ఇతనికి గొప్పప్రజ్ఞ గలయుండెను ఇట్టి యసామాన్యపండితుఁ డగు భర్తవలన, రాణీగారు చేతఁ జేయఁబడిన గ్రంథనిర్మాణమునకు బహుసహాయము గలుగుచుండెనని వేరె చెప్పవలెనా? రాణీగారి కీర్తిఁ జెప్పిన పనులయందును సహాయభూతుఁడయి వర్తించుచుండెను చదువరులారా! ప్రౌఢత్వమునందు వివాహము చేసికొను పద్ధతి మలబారుదేశమునం దుండుట వలననేగదా లక్ష్మీబాయిగారికి వయోరూపగుణవిద్యలయందు సమానుఁడయిన పతి దొరకఁగలిగెను! ప్రౌఢావివాహములు జరిగినయెడల స్త్రీనీతి భ్రష్టమగుననియు, సంఘసౌఖ్యము తగ్గుననియు వృథా వాక్పాండిత్యముఁ జూపువారు రాణీలక్ష్మీబాయి

గారి యుదాహరణముఁ జూచి, ప్రౌఢావివాహములవలనను విద్యవలనను మన కుటుంబసౌఖ్యము వృద్ధియగుచేగాని, తగ్గనేరదని మనస్సమాధానముఁ జేసికొనవచ్చును. బొమ్మలపెండ్లిండ్లవలె నోరెఱుఁగని పిల్లలకు వివాహముఁ జేసినందువలనఁ గలిగెడి నష్టము లందఱికిని దెలిసినవిషయమే యైనందువలన నిచ్చట మఱల వ్రాయవలసిన పనిలేదు. ప్రౌఢావివాహమువలని లాభములు లక్ష్మీబాయి చరిత్రమువలనను దెటపడఁ గలవు. ప్రౌఢావివాహములు జరిగినపక్షమున నిట్టినష్టములు గలుగును, అట్టినష్టములు గలుగును, అని ప్రాచీనాచారపరాయణులు వృథాభయపెట్టుచుందురు. ఈ భయము లన్నియుఁ గేవల కల్పనలేగాని, వాస్తవములు కావని లక్ష్మీబాయి మొదలగు సాధ్వీమణుల చరిత్రములవలన స్పష్టమగుచున్నవి యని చెప్పక తప్పదు. మన దేశస్థులగు మళయాళులకుఁ బ్రౌఢావివాహములవలన లాభమే గాని నష్టము గలుగుటలేదని చూచుచు, మనలోమాత్రము స్త్రీవిద్యా ప్రౌఢావివాహములవలన నష్టము గలుగునని చెప్పుట చూడఁగా మనము మనుష్యకోటిలోనివారము కామని చెప్పుట కాదా?

మిక్కిలి బుద్ధిమంతురాలగు ఆమెకు, విద్యావంతుఁడగు కోయిల తంబూరాయొక్క సాంగత్యమువలన మఱింత యుత్సాహము గలిగి, యామె యారంభించిన చట్టముల గ్రంథమును శీఘ్రముగా వ్రాయుచు, నడుమనడుమ దానిని మెకాలేదొరగారికిఁ జూపుచు, ఆయన యనుమతిని బొందుచు, ఆగ్రంథమును సంపూర్ణము చేసి దానికి, 'సత్త్వావర్థక' మను నామ మిడెను. ౧౮౧౭

వ సంవత్సరమునుండి, రాజ్యములోని సర్వవ్యాపారము సత్తా వర్ధకము ననుసరించి జరుగుచుండెను ఈక్రొత్తచట్టములప్రకారము న్యాయము జరుగవలయునని, రాణీగారు క్రొత్తన్యాయస్థానముల నేర్పఱచిరి క్రమముగా సర్వన్యాయస్థానములయందు సంస్కృతము, మలబారి, యింగ్లీషులందుఁ బ్రవీణులగువారిని నియమించిరి కోచ్చీనివాసస్థుఁడైన రామఁమేనన్ అనుపండితోత్తముని, ముఖ్యన్యాయసభలోని ముఖ్యన్యాయాధీశునిగా నేర్పఱచిరి తరువాత రాణీగారొకచట్టము నేర్పఱచి, తమరాజ్యములోని బానిసవ్యాపారమును బొత్తిగా మాన్పివేసిరి ప్రజలకు భారమైన పన్నులు తగ్గించిరి, ఉప్పు వ్యాపారమును వృద్ధిపఱచిరి ఇట్లు దినదినప్రవర్ధమానమై రాజ్య మున్నతస్థితిని బొందుచుండెను

రాణీలక్ష్మీబాయిగారు శ్రీపద్మనాభస్వామియం దధికవిశ్వాసముగలవారయి, యాదేవతను భక్తిప్రపత్తులతోఁ బూజించుచుండిరి వంశపరంపరగా జరుగుచున్న దానధర్మములను దప్పక నడుపవలయుననియు పూర్వులకంటె నధిక ధర్మకృత్యములను జేయవలయుననియు, ధర్మవర్ధనీ యన్నబిరుదును సార్థకపఱుపవలయుననియు రాణీగారు సదా యత్నించుచుండిరి గాని దివానుగారగు మెకాలేదొరగారు ఆంగ్లేయుఁడైనందువలన దానములు, ధర్మములు, అన్నసత్రములు, మొదలగునవన్నియు వ్యర్థపుకర్చులని యతఁడు దలఁచుచుండెను కినుక ధర్మసంబంధములగు కృత్యము లన్నియుఁ దిన్నగా జరుగుచున్నవా లేవా యని మెకాలే విచారించెడివాఁడు కాఁడు ఇందునుగుఱించి

ర ౹ మొఱ వినెడివాఁడు కాఁడు ఇట్లు మెకాలేగారుదాసీను లయినంతకాలను రాజ్యములోని ధర్మాదాయము విషయమయి మిక్కిలి యవ్యవస్థ యగుచుండెను ఒకరోజు రామేశ్వరమునకుఁ బోవు యాత్రికులు గొందఱు రాణీగారియొద్దకిఁ బోయి, తమకు సన్నవానాదులు ల ... ఱకుట లేదనియు, అందునుగుఱించి ... ర ... చేయుచున్నారనియు మొఱ్ఱపెట్టుకొనిరి వా రికిఁ గొంతధన మిచ్చిపంపి రాణీగారు మెకాలేగారికి నిట్లు వ్రాసి ... :

"దివి ... ఎడనం నులశారీవన్ష ములు ...

రా ... ... తులగు కర్నలు ... రగారికి—మీరు అ... నులను దక్షత ... చేయుచున్నందువలనను, మీకు దేశ ము... గొప్పతనము, స్థితి, కీ ... లు, ... లు, ఆచారములు సంపూర్ణముగా విదితమేగనుకను, వానినిగుఱించి నేను మీకు వ్రాయవలసిన యావశ్యకము లేదు మాపూర్వీకు లేర్పఱచిన నియమములును, పద్ధతులును, దానధర్మములును, ఆచారవి చారములును, వారిదయాళుత్వమున కుద్యోతకములై, ప్రబల ... ములగుటను, దే ... న్న ... ఱకు, పర్వులుఁ ... డినవి కను క మీరు పూర్వనియమములను దప్పక రాజ్యమును నడుపవల యును వానిలో హెచ్చుతగ్గు చేసియుఁ జేయకుండవలయునని మీకు నావిన్నపము రామేశ్వరమునకు వెళ్ళెడి యాత్రికుల కన్నపానాదులు, దక్షిణలు దొరకుట లేదనిన మొఱ నాచెవిని ... ఆసంగతి మీకుఁ దెలియఁజేయుచున్నాను కనుక మీ రిందువిషయమై శీఘ్రముగా బందోబస్తు చేసెదరని నమ్ముచు

న్నను మహాలింగు కిల్లాదారునకుఁ గూడ బందోబస్తు చేయుమని యాజ్ఞాపించినాను. ఈ యుత్తరప్రత్యుత్తరములవలన ఏమి యగునను ద్వారా నేను కర్నలుగారు నామాటలను సన్మానింతురని నమ్ముదును.

నేను స్త్రీనైనందువలన మిమ్ములను శ్రేష్ఠభావముతో భావించి రాజ్యమునందలి జనులన్నియు విశ్వాసముతో మీకు సమర్పించితిని. ఇకను నారాజ్యములోని, దానధర్మములు లిదివఱకు జరుగుచున్నట్లు జరిపి మీరు మాదేశమును, మాప్రజలను సుఖమును జేసెదరని సంపూర్ణముగా నమ్ముచున్నాను.

(దస్కతు) లక్ష్మీబాయి"

రాణీగారు తాము నమ్మిన ధర్మమును దృఢముగఁ బాలించుట కెంత తత్పరురాలై యుండిరో, ప్రసంగోచితముగా రాజ్యమ్ములో కిరీటము స్వతేజోబలమును నిశ్చయముగా నెట్లు ప్రకటముఁ జేయుచుండిరో, యీ యుత్తరమువలనఁ బ్రకట మగుచున్నది.

ఇట్లు శుక్లపక్ష చంద్రునివలెఁ ద్రావణకోరు రాజ్యము దినదినము నాగరికతయందుఁ బ్రవృద్ధమాన మగుచుండ ౧౮౫౧ వ సంవత్సరమున లక్ష్మీబాయిగారికిఁ బుత్రరత్నము గలిగెను. సింహాసనమునకు నధిపతి జన్మించినందువలన రాజ్యమునం దంతటను గొప్పయుత్సవముఁ జేసిరి. ప్రతిగృహమున నూతనతోరణములు మొదలైనవి గట్టి పండుగు చేసిరి. పండ్రెండవ దినమున మహోత్సవముఁ జేసి పిల్లవానికి 'దామోదరమహారాజ'ని పేరు పెట్టిరి. హిందూధర్మశాస్త్రప్రకార మిఁక మీఁదఁ ద్రావణకోరు రాజ్యా

మున కీశిశువే యధిపతి యని ప్రసిద్ధిపఱచిరి తరువాత నొక శుభ ముహూర్తమున ౧ ౬వ సంవత్సరమున ఆశిశువునకురాజ్యాభిషేకము చేయఁదలఁచిరి గివి ౨౫ చింగం, మలబారీ వత్సరం౧ ౧ రోజున రాజ్యాభిషేక మహోత్సవము జరిగెను అప్పటి వాడుక ననుసరించి యారోజున రాజగృహములో గొప్ప దర్బారు చేయించిరి రాణీలక్ష్మీబాయిగారు శిశువున కుత్తమ వస్త్రభూషణము లలంకరించి, తానును అలంకృతయై, బాలరాజును దీసికొని సభామంటపమునకు వెళ్లెను సభాజనులందఱును తమతమ నియమితస్థానము లాక్రమించిన పిదపఁ దన రెండుహస్తములతో రాణీగారు బాలరాజును దీసికొని సింహాసనమునుండి క్రిందికి దిగి, ప్రసన్నవదనయై, తన స్వాభావిక గంభీర వాణితో నందఱు నాశ్చర్యమొంద నిట్లనియె—"ఆనరేబిల్ ఈస్టు ఇండియా కంపనీవారు సదా న్యాయమార్గమునఁ బ్రవర్తింపుచుందురుగావున వారి యిచ్ఛానుసారముగా నన్నియుఁ బద్మనాభస్వామివారు సమకూర్చుచుందురు నాకులదైవ మగు శ్రీపద్మనాభస్వామివారి ప్రసాదమువలన నాకుఁ గలిగినపుత్రుని కంపెనీవారి చేతిలోఁ బెట్టుచున్నాను కనుక నితనిఁ బెద్దవానిఁ జేయుటయు, నితనికి విద్యాబుద్ధులు చెప్పించుటయు, నితని నింతవైభవమునకుఁ దెచ్చుటయుఁ, గంపెనీవారి భారమై యున్నది ఇంతకంటె నధికమేమి చెప్పవలయును?" ఇట్లుపలికి పిల్లవానిని మెకాలే దొరగారి చేతి కియ్యఁగానే, ఆయన యాపిల్లవానిని సింహాసనముమీఁద కూర్చుండఁబెట్టి "ఈరామవర్మగారు నేటినుండి యీరాజ్యమునకు రాజయ్యెను ఈయన యుక్తవయస్కుఁ

డగువఱకు రాణీలక్ష్మీబాయిగా రీతని పాలనకర్త్రియని రాజ్యము చేయఁగలరు" అని యందఱికిఁ దెలిపెను

ఈరాజ్యాభిషేక సమయముననే మెకాలేదొరగారు దివాన్ గిరి వదలుకొనిరి దేవాన్ పద్మనాభన్‌గారు క్రొత్తదివాన్‌గా రైరి కాని యీక్రొత్తదివాన్‌గా రధికారమును కొద్దిదినములవఱకే యనుభవించిరి అయిదాఱుమాసము లధికారముఁ జేసి యాతఁడు స్ఫోటకముచే మృతుఁ డయ్యెను

అటుతరువాత స్వామి యొకసంవత్సరమునకు రాణీగారికి రెండవకుమారుఁడు పుట్టెను కాని యీ యానందము విశేష దినము లుండినదిగాదు రాణీగారికి కాలింకరోగము సంప్రాప్తమై రెండునెలలలోనే యది యసాధ్యమాయెను అనేక వైద్యులనే యౌషధము లిచ్చిరికాని, వానివలన గుణ మేమియులేక వ్యాధి హెచ్చుచునే యుండెను బ్రతుకుసన్న యాశ లుడిగి సపవస నాక రాణీ లక్ష్మీబాయి, తనప్రియ భర్తను దగ్గఱకిఁ బిలిచి, తన చెల్లెలగు పార్వతీబాయిని, దన చిన్నపిల్లలను, అతని చేతిలోఁ బెట్టి యొప్పగించి, యిట్లనియె —"ఇదివఱకు నాచే సంరక్షింపఁబడిన యీపిల్లల నందఱిని మీచేతిలోఁ బెట్టుచున్నాను ఇఁక మీరు వీరందఱిని సంరక్షింపవలయును ఈరామవర్మమహారాజు యుక్తవయస్కుఁ డగువఱకుఁ బార్వతీబాయి పాలనకర్త్రియై రాజ్యము నడుపునట్లు చేసి, నాకు సహాయము చేసినట్లు, ఈమెకు సకలరాజ్యకార్యములయందు సహాయముఁ జేసెదనని మీరువచన మిచ్చిన యెడల నేను సుఖముగఁ బ్రాణములు విడిచెదను" తన ప్రియపత్ని యొక్క యీదీనాలాప వచనములను విని, రాజరాజవర్మ యు

[illegible] ను [illegible]డై, నేత్రములనుండి వెడలు దుఃఖాశ్రువులచే, [illegible] ంచేయుయుమాటరాక [illegible] నేవూరకుండి, ధైర్యమవలంబించి [illegible]త్నిలో "నేను [illegible] చేయుదును" అని పలికెను. తరువాత రా[illegible]తనైన పార్వతీబాయి వైపు [illegible]చి, మిక్కిలి [illegible] ప్రకముతో ఇట్లనియె "అమ్మాయి పార్వతీ! నీవు బాల [illegible] రాజ్యము [illegible]యవలయును ఈయుపేక్షకులను విన్నగా [illegible] ఏరిరి ఎంచి, రామవర్మ మహారాజుగారు యుక్తవయ [illegible] పూర్వకముగా, ఆయన [illegible] మాయి [illegible] స్థానాలవు [illegible]మ్ము నేను వెళ్ళు [illegible]ను" ఈప్రకారము అక్క [illegible] లక్ష్మీ[illegible]గారు [illegible]కాలమం దిట్టి యుపదేశము చేయగా విని, ఆకోమలాంగి [illegible]యగు పదియేడు సంవత్సరముల యుగల, [illegible] టమాటరాక గద్గద కంఠియై "అక్కా! నీవు [illegible] రాజ్యము నేను చేయుదును మీ [illegible] మెం [illegible]ము [illegible]చుకొనియెదను నీవు మాత్రము నన్ను [illegible]వా" యని దుఃఖింపసాగెను అప్పుడ[illegible]వా రంద[illegible]ను దు[illegible]గిరి

ఈ [illegible]ములను లక్ష్మీబాయిగారు [illegible] సుఖముల వదలి, [illegible] పర[illegible]ఖము ననుభవించు [illegible] దేశ [illegible]యు దుఃఖసముద్రములో మునిగెను [illegible]లోని ప్రతి గృహమునందును రోదన ధ్వనులు వినవచ్చుచుండెను తల్లినొంటకు రోదనము చేసిన ట్లా నేకు[illegible] రోదనము చేసిరి

రాణి లక్ష్మీబాయిగారు నాలుగు సంవత్సరములే రాజ్యము చేసిరి కాని యామె రాజ్యమునందు ననుభవించిన సౌఖ్యము ప్రజ లదివఱకై పోయిన రాజులలో నెవ్వరి పరిపాలనములోను అనుభవించినవారుకారు ఆమె ప్రజలను స్వదేహమునకంటె నెక్కువగాఁ గాపాడినది రాజ్యవిషయమై కర్నలుగారి సలహా పుచ్చుకొనినను, తనకు యోగ్యమని తోచినవానినే గ్రహించు చుండెను ఈమె స్వబుద్ధివలన నెక్కు చట్టములను నిర్మించెనని యిదివఱకే తెలిపియున్నాను న్యాయము, నీతి మొదలైన సంగతులను గుఱించి యామె చూపిన చాతుర్యమును, ఔదార్యమును, అత్యంత స్తుతికిఁ బాత్రములు ఆమెయందు దృఢనిశ్చయ మనెడి సద్గుణ మితరగుణములకంటె నధికముగా నుండెను ఈమెయం దీగుణముండెను గనుకనే, యీమె తన రాజ్యములోని న్యాయ సభలను గుఱించి యనేక సంస్కరణలు చేయఁ గలిగినది ఆమె అయోగ్యుఁడైన ప్రాతదివానును దీసివేసి, శీఘ్రప్రయత్నుఁడగు మొకాలే దొరగారిని దివానుగా నేర్పఱచెను ఇందువలన నామె విశాలమైన దూరదృష్టి వ్యక్తమగుచున్నది మొకాలేదొరగా రామె వాక్యములు మన్నించి, దేశకళ్యాణము గోరి, సదా కార్యతత్పరుఁడై రాణిగారికి మన పూర్వకముగా సహాయముఁ జేసినందు కాతని నెంతయుఁ గొనియాడ వలసియున్నది వర్ణమునందు విప్రవరుఁడగు కోయిల తంబూరాను యొక్కయు, సత్స్వభావముచే విప్రవరుఁడు నాఁడగు మొకాలేదొరగారియొక్కయు సహాయముఁ బుచ్చుకొని, క్రొత్తచట్టములను నిర్మించి, న్యాయసభలను సంస్కరించుటఁ జూడఁగా మహారా

ష్ట రాగు వి ష్ట నేర్చిరి ౦బు ౧గాని ౯ు లియా ౧ది యాజ్ఞను దప్పక ౦ గ్రహించి, యాగ్రా స్త్రీ ౨౦ ౧ పమును బోడు బొంది నిరి ప్రవర్తిల్లను

" ౧ ఫర ౦ రాఘు ౦ ౧ ౬ జ్యోతి ౦భ ౦యు ౯ పా౦రెంబళోక, సద్ధర్మత త్ప్రా ధ్రు విగ్రహవిగ్రహం ౦గు విస్వద్వర్యలుం దాను ఋ ప్రసిద్ధ్ సవసాలచిన్నయ మొగం ౦యంగం ౦యంగా ౦ ౯ ౯ కలిం పెక్కు ౦ గీ ర్తనెలయుం భాగ్యంబు ౦ వాటికి ― "

౭ గాణి ౧ ౦ చరిత్రములంవ విననవారు స్థాపించిన సిద్ధాంత ము ౧ ౦ ౧ గొప్పది ౦ ౦బు స్థాపింపవలసియున్నది ఆ ౦ ౦ చూడుడు ౦ "స్త్రీలు వాని బుద్ధితో విచారించినయెడల మా ౦ ౦ ౦ ౦లు పురుషులకంటె నధికులు కాక పోయినను, ఎట్టిరాచినను పురుషులకంటెం దక్కువవారు కారు " అనే ౦ గాత్సరములు రాజ్యముచేసి, యనుభవశీలురును, వయో వృద్ధులును అగు రా లు ౦ ౦ ౦ ౦ ధ౦ ౦ శల్యము, నీతిధైర్య ము, ౦ ౦ చారిము, లక్ష్మివాయిగారు నాలుగు సంవత్స రములు రా జ్యపాలనములో ౦ ౦ ఈమె యొక్కతె యిట్టి ౦ ౦ ౦ ౦ చూపెననిరావ ఇగ్గుచుటకు వర్ణింపంబడిన భవాన్య వాల్య ౦ ౦, ౦ ౦ ౦ వ ౦ ౦ ౦ రా లును మహారాజ్ఞులు ౦, ౦ ౦ ౦ ౦ ౦ ౦ యును, ౦ మాన్యస్థితిలోని సాధ్వీమ ౦ ౦ ౦, ౦ యుని ౦ ౦ బద్ధ ౦ మధ్య ౦ ౦ బును జూపియున్నారు ఇం ౦ ౦ ౦ ౦ యొ గ్రంథకారుం డిట్లు వ్రాసియున్నాడు ' హిం ౦ ౦ ౦ ౦ యు ౦ ౦ ౦ ౦ ౦ సంస్థానములోని రాజ్య ౦ ౦ ౦ ౦ ౦ ౦ ౦ ౦ ను, ౦ ౦ ౦ ౦

తోను, వారి నిర్న్యాయముతోను జరుగుచున్నదనియు, ఆ సంస్థానములోని ప్రజ లన్యాయ పరిపాలనచే బాధపడక సుఖించుచున్నారనియు, దినదినము రాజ్యములోని వ్యవసాయ మధికమగుచున్నదనియు వినిన పక్షమున నిక్క నాలుగు సంస్థానములలో మూఁడుసంస్థానములు స్త్రీలచేఁ బాలింపఁబడుచున్నవని నిశ్చయించుటకు సందేహము లేదు" కేవలము మన హిందూ స్త్రీలవిషయమయియే యీమాటనిమిత్తముకాదు దేశాంతములయందును రాజ్యార్హులైన రాజపుత్రికలందఱును, ఇట్టి కౌశల్యముచే నడచి రాజ్యముఁ జేసిన పురుషుల సంఖ్యకంటె, సింహాసనార్హులైన స్త్రీలసంఖ్య యత్యంత స్వల్పముగా నున్నది. అపరిమితమైన రాజుల సంఖ్యనుండి యుత్తమరాజులని యెంచఁదగినవారిని గ్రహింపవచ్చును, యంతమంది యుత్తమరాజ్ఞులను రాజ్యము చేసిన స్త్రీలయొక్క యత్యల్పసంఖ్యలోనుండి గ్రహింపవచ్చునని చెప్పుట యంతయు సంతోషమగుచున్నది. ఈసంగతి స్త్రీజాతి కెంతయు భూషణాస్పదము. రాజ్యముఁ జేసిన స్త్రీలలో ననేకులు పూర్వరాజులచే నధోగతిఁ దేఁబడిన రాజ్యములపైఁ బోరుసలిపి పూర్వరాజ్యములను మఱల మహోన్నతదశకుఁ దెచ్చిరి. ఇందున కుదాహరణము మన లక్ష్మీబాయియే. మామగారిచేఁ బాడుచేయఁబడి, కంపెనీవారి చేతులలోఁ బడుచున్న రాజ్యమును దక్కించుకొని మహోన్నతదశకుఁ దెచ్చిన లక్ష్మీబాయిగారి నెంత కొనియాడవలయునో తెలియకున్నది. స్త్రీలకు స్వాభావికములని వాడుకొనఁబడు చాంచల్యము మొదలైన దుర్గుణము లిట్టి స్త్రీల యుదాహరణముల

లోఁ గానఁబడకయే తద్విరుద్ధములైన మనోదార్ఢ్యాది సద్గుణములే కానఁబడుచున్నవి. ఇట్లు దైవయోగముచేఁ గొందఱు స్త్రీలకు రాజ్యవైభవము ప్రాప్తమైనందువలన, కొందఱు స్త్రీద్వేష్టలేర్పఱచిన సకలస్త్రీజాతి విరుద్ధములైన సిద్ధాంతములు ప్రత్యక్ష ప్రమాణములచే నబద్ధములని ఖండింపఁబడినవి. ఇట్లు రాజ్యస్థలైన స్త్రీలు స్వజాతికయి యనంతోపకారముఁ జేసియున్నారు. స్త్రీనిందకుల నోరుగట్టుట కిట్టి మహాసాధనంబుల నొసంగిన కరుణామయుఁడైన పరమేశ్వరుని స్త్రీలందఱును వేయినోళ్లఁ గొనియాడవలయును.

కొందఱు, పైన స్థాపించిన సిద్ధాంతముపై నొక యాక్షేపణ తేఁగలరు. అదియేదన "స్త్రీలు రాజ్యముఁ జేసినప్పటికిని, రాజ్యములోని యధికారులందఱును పురుషులే యైనందువలన, రాజ్యములోని యున్నతియంతయుఁ బురుషులచేఁ జేయఁబడెనే గాని రాజ్యస్థయైన స్త్రీచేతఁ జేయఁబడెనని చెప్పఁగూడదు." ఈ యాక్షేపణఁ జూడఁగానే మొదల నిజమయినదేయని తోఁచును, కాని కొద్దిగా యాత్మవిచారముఁ జేసినగూడ నిందలి యసత్యత స్పష్టము కాఁగలదు. ఈ యాక్షేపణమే నిజమని గ్రహించిన యెడల రాజుల రాజ్యములో జరిగిన లోకోపకారములకు రాజులను భూషించుటకు వీలుండదు. అశోకమహారాజు, భోజ విక్రమార్కాది చక్రవర్తులు, అకబరుబాదుషహా మొదలయిన ప్రఖ్యాతులగు రాజులరాజ్యములోనుగూడ మంత్రులును, అధికారులును, ఉండిరి. కనుక వారికీర్తికి భంగము గలుగునా యేమి? వారి రాజ్యములో జరిగిన సత్కృత్యముల

శ్రేయస్సంతయు వారి యుద్యోగస్థులకేనా? శ్రీరామ యుధిష్ఠిరు
లెన్నఁడును, స్వయముగా కాఁపువానివద్దనుండి శిస్తు వసూలు
చేయలేదని యందఱును వారి యశోకీర్తనము నేటినుండి యాప
వలెనా? ఇట్లు స్త్రీలకీర్తిని మలినము చేయవలయునని ప్రతి
పక్షులు చెప్పినయుక్తి, నిజమని యొప్పుకొనినయెడల సకల
పురుష పుంగవులయొక్క కీర్తికి నాశము గలుగుచున్నది. కనుక
నిది కువాద మనియు లేక వితండవాద మనియుఁ జెప్పవలసి
యున్నది. ఇట్లు వాదించెడివారికి రాజ్యము చేయుట యన నేమో
తెలియదనియే చెప్పవలయును. రాజ్యముయొక్క ప్రతిసంగతి
స్వయముగాఁ జేయుట రాజుపనికాదు. ఇటులఁ జేయుటయు
నసంభవమే. రాజులు మంత్రులనెడి నేత్రముల సకలరాజ్య
మును జూచుచుండవలయును. కనుక యోగ్యులయిన మంత్రుల
నేర్పఱచుటయు, తగిన యుద్యోగస్థులను కల్పించి వారిని
ప్రోత్సాహపఱచి, వారిచే యోగ్యమైన పనులను జేయించు
కొనుటయే యోగ్యముగా రాజ్యశకటము నడుపుట. ఈసంగతి
ప్రతిపక్షులెట్లు మఱచెదరో తెలియకున్నది. బుద్ధిమంతులై
నట్టియు, రాజకార్యధురంధరులైనట్టియు, ప్రజాహితదక్షులై
నట్టియు సేవకులను పరీక్షించి, వారినే మంత్రులఁగాను, గొప్ప
గొప్ప యధికారులఁగాను, నియమించి, అయోగ్యులను దీసి
వేయుట సద్రాజలక్షణము. ఇంత చేసిన రాజు, స్వయముగా
రాజ్యములోనిపనులను జేయనక్కఱలేదు. తనసేవకుల, మంచి
యాలోచనలను వినునంతబుద్ధి యాతని కుండినఁ జాలును.
అతఁడు నియమించిన సేవకగణము రాజ్యహితముకొఱకై చేసెడి

[illegible]త్యముల యశస్సంపాదయు [illegible]దే ఇవలనే రాజ్యము [illegible] స్త్రీ వినియము [illegible] వచ్చును రాజ్యములోని మంచి యధికారులు పురుషు[illegible] యిచ్చుటకేని, వీరికి నధికార మిచ్చుట యందుం [illegible] గుణాగ్ర[illegible] రాణిగారిదేగనుక, రాజ్య ముసంగుటం గలిగిన నే [illegible]తినలసిం గలుగుకీర్తిక నామెయే [illegible]పాత్రురాలు ఈ సంగతి లక్ష్మీబాయిగారి చరిత్రమువలన స్పష్టమగును ఆమె రాజ్యమునందు [illegible] ల కేల సౌఖ్యము గలిగెను? ఈ[illegible] [illegible] ప్రతిపక్షులు, మెకాలే మొదలయిన [illegible]ల యత్నములు [illegible]ఖ్యముగలిగెనుగాని రాణిగారియత్న [illegible] అని నాడు చెప్పెదరు ఇందుపై నీ [illegible] [illegible]మూను రాజ్యము చేయునప్పుడేల లేకపోయె యని యడిగెదము ఇంతేకా, ఆయన యిట్టి మంచియధికారులను చేర్పలేకపోయె, అయోగ్యులయినవారిని అధికారులనుగా చేర్పతీరునని [illegible]పించును అంతేగా, వీరు యోగ్యులయిన వారలు వీరు అయోగ్యులయిన సేవకులన్న తారతమ్యజ్ఞానము [illegible]కలిగెను, ఈ జ్ఞానము రాణిగారి మామగారి లేకపో[illegible] ఇదే మంచి సింహాసనాధిపతికిని, చెడ్డసింహాసనాధిపతికిని గలభేదము

కనుక, రాజ్యకార్యములందు స్త్రీలు పురుషులతో సమానమైన [illegible]ర్థ్యంబును జూపినారని వెనుకం జేసినసిద్ధాంతమే మఱల స్థిరపడుచున్నది [illegible]డుమ ప్రతిపక్షులు చేసిన పూర్వపక్షము ఖండితమగుచున్నది ఇంత వ్రాసి యీమహాసాధ్వీచరిత్రను ముగించుచున్నాను

శికందరుబేగము

* "సుచింత్యచోక్తం సువిచార్య యత్కృతం
సుదీర్ఘకాలేపి నయాతి విక్రియాం"

ఇదివఱకీ చరిత్రమాలయందు వర్ణింపఁబడిన ముగ్గురు స్త్రీలు హిందూనారీమణులే గనుక మేము కేవలము హిందూస్త్రీల పక్షపాతుల మని కొందఱనుకొనఁగలరు. అట్లుగాక మేము సకల స్త్రీవర్గపక్షపాతుల మని దెలుపుట కిప్పుడొక యవన స్త్రీచరిత్రమును వ్రాయుచున్నాము.

నర్మదానదికి నుత్తరమున మధ్యహిందూస్థానమున భూపాళ మను సంస్థానమొకటి కలదు. ఇంగ్లీషు సర్కారువారి గ్వాలేరు సంస్థానమీ సంస్థానమునకు నుత్తరభాగముగా నుండును. ఈ సంస్థానము యొక్క వైశాల్యము రమారమి యేడువేలచదరపుమైళ్లై యుండును. సంవత్సరమున సంస్థానముయొక్క రాబడియము ౨౧ లక్షలరూపాయిలు. కథానాయిక యగు శికందరుబేగ మీ రాజ్యమునకు రాణిగా నుండెను.

పదియేడవ (౧౭) శతాబ్దముయొక్క యంత్యమునందు ఢిల్లీలో రాజ్యముఁ జేసిన యౌరంగజేబు బాదషహావద్ద సర్దారుగా నున్న దోస్తమహమ్మదను తురుష్కునిచే నీరాజ్యము సంపాదింపఁబడెను. ఈయన ఘనమగు సర్దారుఁడు, శూరుఁడనియు, సాహసి యనియు, బుద్ధిమంతుఁడనియు విని యతనికి నౌరంగజేబుగారు

* చక్కఁగా యోజించి చెప్పినమాటయుఁ జక్కఁగా విచారించి చేసినపనియు దీర్ఘకాలమునకును విఫలములు కానేరవు.

షహా మొట్టమొదట సైన్యములో నొక చిన్న యధికార మిచ్చెను తదనంతర మొకి ఎర్రాయము దోస్తమహమ్మదు సైన్యముతోఁగూడ రాజకార్యమునకయి మాళవప్రాంతమునకుఁ బోయెను ఇతని ధైర్యాదిగుణములఁ జూచి, యచ్చట సుబేదారితనియం దనుగ్రహము గలవాఁడై, బాదుషాగారితోఁ జెప్పి, యితనిని భైరసియాప్రాంతమునకు సుబేదారుగా నేర్పఱచెను అప్పట నుండు కాలములోఁ దనచాతుర్యమువలనఁ దాను సుబేదారుగా నున్న ప్రాంత మంతయుఁ దనచేతికిఁ దెచ్చుకొని, ఔరంగజేబు మరణానంతర మూతఁడు స్వతంత్రరాజై, భూపాళ అనుపట్టణమును రాజధానిగా నేర్పఱచుకొనెను కనుక బేగముగారి వంశమున కీతఁడు మూలపురుషుఁడని చెప్పవచ్చును

దోస్తమహమ్మదుఖాన్ ౧౭౨౮వ సంవత్సరమున మృతుఁడయ్యెను ఇతని మరణానంతరము భూపాళరాజ్యమును గుఱించి యనేకకలహములు జరిగెను కాని తుదకు సులతానుమహమ్మదు, యారిమహమ్మదు, ఫైజుమహమ్మదు, హయాతుమహమ్మదులు క్రమముగా రాజ్యాధికారులైరి వీరిలో నాఖరువాఁడగు నవాబు హయాతుమహమ్మదు ౩౦ సంవత్సరములు రాజ్యము చేసెను ఇతనిరాజ్యములోనే మరాఠావారితో ననేకఘోరయుద్ధములు జరిగినవి ఇతఁడు కాలముచేసిన తదనంతర మతనికుమారుఁడగు గోసమహమ్మదు రాజ్యభ్రష్టుఁ డాయెను ఈగోసమహమ్మదు పేరుకు రాజుగా నుండినను నితని పినతండ్రికుమారుఁడగు వజీరుమహమ్మదు రాజ్యమును జరుపుచుండెను ఈవజీరుమహమ్మదు ధైర్యస్థైర్యములుగల పురుషుఁడు గావున నాభూపాళ

దేశముపై వచ్చినసంకటములనన్నిటిని నివారించి, దండెత్తి వచ్చిన పరరాజుల శోధించి రాజ్యమును రక్షించెను ఈ వజీరుమహమ్మదు ౧౮౨౬ వ సంవత్సరమున గతించెను అనంతర మాయనకుమారుఁడగు నజరుమహమ్మదు రాజాయెను ఇతఁడు గొప్ప వతెనే బహుగుణసంపన్నుఁడయి ప్రజలను సుఖపెట్టెను ఈనవాబుకొమార్తెయే శికందరుబేగము హిందూదేశ చరిత్రములో భూపాలబేగ మని ప్రసిద్ధిగాంచిన నారీరత్న మీమెయే నజరు మహమ్మ గొక దినము తనకొమార్తెను ముద్దాడి యాడించుచుండఁగా, అతని బావమఱఁదియగు, ఎనిమిదిసంవత్సరముల వయస్సుగల ఫౌజదారుఖాను అచ్చటనే యొక చిన్నతుపాకిఁ దీసికొని యాడుకొనుచుండ నందులోనిగుండు అకస్మాత్తుగా నెగిరి, నవాబుకుఁ దగిలి యతనిని గతప్రాణునిఁ జేసెను!

వజీరుమహమ్మదుకుఁ బుత్రు లెవరును లేకపోయిరి, శికందరు బేగ మను కొమార్తెమాత్ర ముండెను కాని యీమె చిన్నదై నందువలన నీమెకు రాజ్యము కట్టుటకు విలులేకపోయెను అప్పు డచ్చటియధికారు లందఱును కంపనీవారి యనుమతిఁ బుచ్చుకొని నజరుమహమ్మదుకు నన్నకుమారుఁ డైన మునీరమహమ్మద ఖానునకు శికందరుబేగమును పెండ్లిచేసి యతనిని నవాబుగాఁ జేయవలయుననియు, వివాహ మగువఱకు నజరుమహమ్మదు భార్య యగు కుదసిబేగము రాజ్యము చేయవలయు ననియు నిర్ణయించిరి అటులనే శికందరుబేగము తల్లియగు కుదసియా బేగము రాజ్యాధికారిణి యాయెను చేతికి సంపూర్ణాధికారము

వచ్చినతోడనే యామె చక్కఁగా రాజ్యము చేయసాగెను రాజ్యసౌఖ్యము బహుదినములవఱకు ననుభవింపవలయు నన్న యిచ్ఛ గలదై కుదసియాబేగము తనకొమార్తెకుఁ ద్వరగా వివాహముచేయకపోయెను త్వరగా వివాహమైనయెడలఁ దనకు రాజ్యము పోఁగలదని, మునీరుమహమ్మదుఖాను వివాహోత్సుకుఁడై తనకు వివాహము త్వరగాఁ జేయుమని యతఁడు కుదసియాబేగమును పోరసాగెను ఇందువలన వీరిద్దఱికి వైరము సంప్రాప్తమాయెను కాని రాజ్యములోని సామంతులు, ఉద్యోగస్థులు మొదలయినవారందఱును కుదసియాబేగముపక్షమువారయి యందఱును, ప్రార్థనము చేసి నిబంధనను కొట్టివేసి, మునీరుఖానుకు ౧౧, రూపాయ లిచ్చి, వారితగవుతీర్చి, కుదసియాబేగమే రాజ్యము చేయవచ్చునని నిర్ణయించిరి మునీరుఖానుకును శికందరుబేగముకును వివాహము చేయవలయు నన్నయేర్పాటు మీఱినతరువాత, జహాంగీరనువానితో శికందరుబేగముగారి వివాహముఁ జేయవలయునని నిర్ణయించిరి ఈ జహాంగీరుకూడ శికందరుబేగముయొక్క పెదతండ్రికుమారుఁడు ఇచ్చట హిందూవులకు మహమ్మదీయులలోఁ గల యొకరూఢిని జ్ఞాపకముంచుకొనవలయును మనలో మేనమామకూఁతురును వివాహమాడుట సశాస్త్రీయమైనను, తురకలలోఁ బినతండ్రి పెదతండ్రుల కొమార్తెలతోఁ బెండ్లియాడుట సశాస్త్రీయము ఇది మనకు వింతగాఁ గానుపించునుగాని, తురకలలో సామాన్యమైనరూఢియే

కుదసియాబేగము సంపూర్ణముగా రాజ్యలోభగ్రస్త యైనందువలనఁ దనబిడ్డను జహాంగీరున కిచ్చి వివాహము చేసెదనని

కాలము గడపుచుండెనేగాని, త్వరగా వివాహము చేసినదిగాదు. ఐనను శికిందరుకాగ ముప్పదిరెండవ సంవత్సరముననామె వివాహము జరిగెను ఈ వివాహసమారంభము బహు గొప్పగా జరిగెనట. వివాహము జరిగినతోడనే జహాంగీరుతాను 'నవాబు' అనుబిరుదును వహించి, రాజ్యము చేయ యత్నించెను. తనచేతిలోని రాజ్యము వదలఁగూడదని కుదషియా బేగము నిశ్చయించెను. ఇట్లు రాజ్యలోభముచే, అత్తగారును, అల్లుఁడును పరస్పరవైరు లయిరి. ఇట్లు కొంతకాలము జరిగిన పిమ్మట, ఒకరితో నొకరు యుద్ధము చేయుటకయి వారిద్దఱును సైన్యములను పోగుచేసిరి. కుదషియా బేగమునుబట్టి కారాగృహమునం దుంచుటకయి జహాంగీరుఖాన్ యత్నించెను. కాని యతనికిఁ జాలునంత ధైర్యము లేనందువలన నతఁడు యత్నమునందు విఫలుఁడయ్యెను. ఇట్టియత్నము జరిగినందుకు వారి బేగము అత్యంత క్రోధాన్వితురాలయి యుద్ధమునకు సన్నద్ధురాలాయెను. ఇద్దఱికిని ఘోరయుద్ధము జరిగి యందు జహాంగీరు పరాజితుఁడయ్యెను. అందువలన నతనికి మూఁడు మాసములవఱకు కారాగృహవాసము చేయవలసివచ్చెను. కాని యింతలో ఇంగ్లీషువారును, మఱికొందఱును, మధ్యస్థులై, ఆయనను విడిపించి, ౧౮౫౮ వ సంవత్సరమున రాజ్యాభిషిక్తునిఁ జేసిరి. కుదషియా బేగము గారికి ౭౦,౦౦౦ రూపాయీల స్వతంత్రజమీందారి యిచ్చిరి. అప్పటినుండి యామె భూపాళరాజ్యవిషయమైన సంగతులలోనికి రాఁగూడదని కట్టుదిట్టములుచేసికొనిరి.

జహాంగీరు రాజ్యముఁ జేయుటయందు దక్షుఁడు కానందు వలన లోకప్రియుఁడు గాకపోయెను స్వభావముచేత దుష్టుఁడై యందువలన భార్యను దిన్నగాఁ జూడకుండెను సదా వ్యసనాసక్తుఁడై యున్నందువలన భార్యాభర్తల కనుకూలత లేక కలహములే జరుగుచుండెను కాని శికందరుబేగము సద్గుణవతి గనుక, ఆదాంపత్యకలహము చాలరోజులవఱకు జరగినదికాదు పెనిమిటి కెన్నియయినంతవఱకు బుద్ధిచెప్పి చూచి లాభములేదని తెలిసికొని, కలహము లాపుటకై యాకె యయి తల్లివద్దికి వెళ్లి యుండు చుండెను జహంగీరుఖాన్ దుర్మార్గుఁడై, యత్యంతవ్యసనాసక్తుఁడై యందువలనఁ దొమ్మిదిసంవత్సరములే రాజ్యముచేసి ౧౮౬౦వ సంవత్సరమున మృతుఁడయ్యెను ఇతనికి దస్తగీరను దాసీపుత్రుఁ డొకఁడుండెను జహాంగీరు మృతుఁ డయినప్పు డీదాసీపుత్రునకు రాజ్య మియ్యవలసినదని మృత్యుపత్రమునందు వ్రాసెను కాని యీ మృత్యుపత్రము నెవరును ఒప్పుకొనిన వారు కారు శికందరుబేగమునకు శహాజహానను స్వల్పవయస్కురాలగుకూఁతు రొకతె యుండెను ఈమె రాజ్యమున కధికారిణి గనుక నీమె పెద్దదియగువఱకు నీమె పేరిట శికందరుబేగముగారు రాజ్యపరిపాలనము చేయవలయునని యింగ్లీషువారు నిర్ణయించిరి.

శికందరుబేగము మొదలే బుద్ధికుశలత గలదని విఖ్యాతిఁ జెందియుండెను అందులో నింత గొప్పరాజ్యమునకు స్వామిని యైనందువలన నామెకు బుద్ధి వికాసముఁ జూపుటకు మఱింత యవకాశము గలిగెను వర్షోదయమువలన చాతకములకును, క్షీరపానమువలన హంసపక్షులకును, చంద్రోదయమువలన చకోర

ములకును, అత్యంతానందము గలిగినటుల, శికందరుబేగము రాజ్యాధికారమును వహింపఁగానే ప్రజల కమిత ప్రమోదము గలిగెను ఈమె సింహాసనారూఢ కాఁగానే సంస్థానమునం దంతటను గొప్పయానందక్షోభమునకుఁ బ్రారంభ మాయెను రాజ్యమునం దనేకోత్సవములు జరిగెను

ఈమె రాజ్యకార్య ధురంధరత్వమును సవిస్తరముగా వర్ణింపఁబూనిన నొక గొప్పస్వతంత్రగ్రంధమగును కనుక నటులచేయక యీమెవిషయమయి యొకగ్రంధకారుఁడు సంక్షేపముగా వ్రాసియున్నసంగతినే యిచ్చట భాషాంతరీకరించి వ్రాసెద "శికందరుబేగమునకు రాజ్యాధికారము సంప్రాప్తమైనందువలన, ఆమె బుద్ధిప్రకాశము ప్రసరించుట కత్యంత విశాలమైన యవకాశముదొరకెను ఆమె కర్తృత్వ సామర్ధ్యములను గుఱించి లోకులకుఁ గల నమ్మకము నిజమని యామె కార్యముల వలన స్థిరపఱచెను ।రాజ్యమునకుఁ గల ఋణమంతయు నామె యాఱుసంవత్సరములలోఁ దీర్చివేసెను [a]గ్రామములు, తహాశ్శీలు వగైరాలు మక్తాకిచ్చెడి పూర్వపురీతిఁ దీసివేసి, సొంతముగా గ్రామాధిపతుల వద్దనుండి తానే పన్నులు పుచ్చుకొననాగెను [b]కొన్నిపదార్థములఁ గొందఱు వ్యాపారులే యమ్మవలయునని గల నిర్బంధములఁ దీసివేసి, ఆపదార్థము లందఱు అమ్మవచ్చునని యేర్పాటు చేసెను ఇట్లు వ్యాపారవృద్ధికిఁ దాను ముఖ్యకారణమాయెను [c]టంకశాలయొక్క బందోబస్తు సొంతముగా నామె చూచుకొనెను [d]సంరక్షకభటుల ననేకులఁ గ్రొత్తగా నేర్పఱచి, వారు దేశమునకు నష్టముచేయకుండ క్షేమమే చేయునటుల నేర్పాటు

చేసెను. ఇట్లు రాజ్యమునందనేక సంస్కారములాచరించెను. ఆమె ధైర్యముతో, సతతయత్నముతో, బుద్ధికుశలతతోఁ బ్రజల హితముకొఱకు రాజ్యమునందుఁ జేసినసంస్కరణములు, అనుభవము గలిగినట్టియు, రాజ్యకార్యధురంధరుఁ డగునట్టియుఁ బురుషునకుఁగూడ భూషణాస్పదంబులు" ఈ గ్రంథకారుని వాక్యముల వలన శికందరుబేగ మెంత రాజధర్మనిపుణయయినది తేటపడుచున్నది. ఈమెయందుఁ గల ముఖ్యగుణము వత్సలత, అనఁగా ప్రజలను వాత్సల్యముతోఁ గాచుకొని రక్షించుట. ఇందు విషయమై భర్తృహరి గారు నీతిశతకమునం దిట్లు వ్రాసియున్నాఁడు —

రాజన్ దుధుక్షసి యది క్షితిధేనుమేనాం
తేనాద్య వత్సమివ లోకమముం పుషాణ
యస్మింశ్చ సమ్యగనిశం పరితుష్యమాణే
నానాఫలైః ఫలతి కల్పలతేవ భూమిః *

ఇట్లు బేగముగారు లోకులయెడ వాత్సల్య ముంచుటవలన, వారు సకలజనులచేఁ బూజ్యులయి, పృథ్విని కల్పవృక్షముగా నెంచి, స్వేప్సితఫలములను గైకొనిరి! బేగముగారివలెఁ బ్రజావాత్సల్యమే పరమధర్మమని సకలరాజులు తలంచి, అటుల వర్తింపుటకు యత్నించినపక్షమున, లోకములోని జనులందఱు నానందింతురుగదా? తమ ప్రజలలోని వైరముడుగునుగదా?

* "తే. గీ. ధరణిధేనువుఁ బిదుకంగఁ దలఁచితేని
జనులఁ బోషింపు మధిప వత్సములమాడ్కి
జనులు పోషింపఁబడుచుండ ధాత్రి కల్ప
లతతెఱంగున సకలఫలంబు లొసఁగు."

ర్యముతోసంత ప్రశంసనీయము ఇట్లనేకతుల బేగముగారు ఇంగ్లీషువారికి సహాయముచేసి అంతట శాంతిపడిన తరువాత నింగ్లీష వారిరాజ్యము స్థిరపడుటకును అనేకతుల సహాయము చేసెను ఈప్రకారముగా నీమె ఇంగ్లీషు వారికి క[illegible]ద్ధులను [illegible]పి పంపుచువలన, వారీమెను చాల సన్మానించి, అదివఱకుం గైకొనిన ఖైరసి గ్రామప్రాంత మామె కచ్చివేసి [illegible]వ సంవత్సరమున నింగ్లీషువారు, శికందరు బేగము భూపాలసంస్థానమునకు స్వామిని యనియు, మరణకాలమువఱ కీమెయే రాజ్యము చేయవలయు ననియు, ఈమె మరణానంతర మామెకొమార్తెకు రాజ్యము [illegible]రఘుననియు నేర్పాటుచేసిరి ఇట్లు బేగముగారి యిచ్ఛ సిద్ధించెను ఇంగ్లీషువారు కృతజ్ఞతాబద్ధులై నామెకు నాలుగు తోపుల బహుమాన మొసంగిరి వా[illegible]౩వ సంవత్సరమున గొప్పదర్బారుచేసి బేగముగారికి 'స్టార్ ఆఫ్ ఇండియా' అను నా హిందూదేశముయొక్క నక్షత్ర మను బిరుదు నొసంగిరి ఇట్లు బహువిధముల నింగ్లీషుప్రభువు లామెను సన్మానించిరి

శికందరుబేగ మిట్లు రాజ్యకార్యనిర్వహణతనుగుఱించి కీర్తిని సంపాదించి, ఇంగ్లీషువారియెడ రాజనిష్ఠను జూపి, వారిచే ననేక సన్మానములను బడసి, ప్రజలప్రీతికి పాత్రురాలయి ఐహికసుఖముల ననంతముగా ననుభవించుచుండెను కాని సౌఖ్యములలో నామె పారమార్థికవిచారమును మఱచినది కాదు ఆమె బీదల యం దధికదయగలదయి వారి దుఃఖనివారణమున కనేకోపాయములను జేసెను ఈమె స్త్రీలకు స్వాభావికములయిన యనేక ధర్మకృత్యములను జేసియున్నది పురుష్కుల ధర్మశాస్త్రప్రకార

మాసె ప్రతిదినమును మూడుగంటలు దప్పక ఈశ్వరప్రార్థన చేయుచుండెను. ౧౮౨౨ వ సంవత్సరమున, ఆమె రాజ్యమంతయు వెళ్లి విప్పించి, ఆరాజ్యమును కాపాడవలయునని ఇంగ్లీషు ప్రభుత్వమువారికి విన్నవించి, తాను మక్కాయాత్రకు వెళ్లెను మసహింపువ్రులకుఁ గాని సొటులకు, తురష్కులకు మక్కా అటులని చదువరులు గ్రహింపఁగలరు యాత్రచేసికొని అచ్చట ననేకధర్మములుచేసి, దానశీలురాలని కీర్తినిజెందెను అచ్చటినుండి తిరిగి తనరాజ్యమునకు వచ్చి, ౧౮౬౭ వ సంవత్సరము వఱకుఁ బరమార్థ విచారములలో సుఖముగాఁ గాలము గడిపెను ౧౮౬౮ వ సంవత్సరమున నీమెకు రోగవ్యాధి కలిగి, అక్టోబరు నెల ౯ వ తేదిని ఈమె కాలధర్మమును జెందెను అప్పుడీమె ప్రజలును, ఇంగ్లీషువారును దుఃఖితులయిరి

ఈమె కాలము చేసినతరువాత,నీమెకూఁతురగు షహాజహాన్ బేగము సింహాసన మెక్కి, మిక్కిలి న్యాయముతో రాజ్యము చేయుచున్నది తల్లివలె నీమె ప్రజావాత్సల్యమునందును, ఇంగ్లీషువారియెడ రాజభక్తిదృఢముగాఁ జూపుటయందును మిక్కిలి ఖ్యాతిని గన్నది ఈమె సుగుణములను దర్బారునందు నింగ్లీషువారు పొగడి యీమెకు జి సీ ఎస్ ఐ అన్నపదవిని ఇచ్చిరి

లార్డు క్యానింగుగారి ప్రభుత్వసమయమునందాయన భూపాలుసంస్థానము జూచుటకు వెళ్లి, యచ్చటి ప్రభుత్వమును జూచి మెచ్చి యా సంస్థానమును గురించి యిట్లు వ్రాసియున్నాడు —

సికందరు బేగము

"భోపాలు సంస్థానాధీశ్వరు లెప్పుడును రాజ్యకార్యధురంధరత్వమునకును రాజభక్తికిని ఔదార్యమునకును ప్రఖ్యాతులయి యున్నారు ప్రస్తుతపు సంస్థానాధీశ్వరియొక్క తల్లిగా రగు సికందరు బేగముగారు ౧౮౫౭వ సంవత్సరమున బ్రిటిషువారికి (ఇంగ్లీషువారికి) చేసినసహాయ మెన్నఁడును మఱువఁదగినది కాదు ఇప్పటి బేగముగారు తల్లిగారి రాజ్యము గ్రహించినటులనే, ఆమెసద్గుణములను గూడ గ్రహించినది ఈమె, నానాప్రకారవిచారము గలిగినట్టియు, బుద్ధివైభవము గలిగినట్టియు, రాజ్యకర్త్రియని పేరొందినది ఆమె లోకోపకార ప్రదములైన యనేకకార్యముల కొఱకు నత్యంత ధనమును వ్యయపఱచినది ఈమె రైలు కట్టుటకు సహాయము చేసినది భోపాలులోని లోకులకొఱకు నద్వితీయ మయినజలము తెప్పించినది తాను కొన్నిదినములక్రిందట తన సైన్యములలోనుండి యిచ్చెద నన్నసైన్యమును బ్రిటిషువారు తీసికొనవచ్చుననియు, ఆసైన్యము హిందూదేశసంరక్షణార్థ ముపయోగింపవలసినదనియు, నీమె గారు నేఁడు తెలియఁజేసినది"

ఈవంశస్థు లిటులనే కీర్తిం జెంది, సికందరుబేగమువంటి యనేక బేగములచే భూషితు లగుదురుగాక యని యీశ్వరుని ప్రార్థించి, యీ చరిత్రము సమాప్తి చేయుచున్నాను



మైనాబాయి హోవారిణ్.

“[illegible]

ఈకథా[illegible] యగు ఆనందరావు హోవారు గారు వ్రాసియుత్రి 'హోళ్కర్' అను శబ్దము 'హోవారు' అన్న శబ్దముయొక్క మహారాష్ట్ర రూపము స్త్రీనామ మచ్చరించు నప్పుడు, మహారాష్ట్ర భాషయందు గింటినెగియొక్క మహారాష్ట్ర రూపము వికల్పముగా ప్రయోగింపబడును కనుక మైనాబాయి హోవారు అని వ్రాయుటకు బదులుగా హోవారిణి వ్రాసి యున్నాను అటులనే అహల్యాబాయి హోళ్కర్ అని వ్రాయవచ్చును

మైనాబాయిగారిమామగారగు ఖండేరావుగారు, దేవాసం స్థానాధీశ్వరుఁడగు గోవిందరావుగాయకవాడ్ పుత్రికను వివాహమాడిరి. చిన్నదిగ నుండఁగా నున్నకాలమున ఖండేరావు పరలోకగతుఁడయ్యెను అప్పుడాయనభార్య, రాజ్యభార మంతయుఁ బ్రధానిపై నుంచి, పుట్టినింటికి వెళ్లి, మగశిశువునుగని, మృతిఁ జెందెను తరువాత ఆపిల్లవాఁడు ఇరువదిసంవత్సరములవాఁడై తనరాజ్యమునకు వెళ్లఁగా నచ్చటి మంత్ర్యాదులు రాజ్యలోభముచే నాపిల్లవానికి నేమియు నీయక వెడలఁగొట్టింప యత్నించిరి వారిలో గంగరావుటోకేకరను దివాన్ ప్రముఖుఁడై యుండెను కాని మంత్ర్యాదులు తప్ప రాజ్యములోనిప్రజలందఱును రాజు పక్షమువారగ నైనందున నాతఁడు మంత్ర్యాదుల నోడించి తనరాజ్యమును సంపాదించెను కాని యితఁడు

రాజ్యము చేసినంతకాలము రాజ్యమున కనేకులవలన ననేకసంకటములు సంప్రాప్తించి, రాజ్యము క్రొత్తముగానుండగా కష్టతరమాయెను. ఈసంస్థానమును సాధించువారిలో శిందే హోళకరులు ముఖ్యులై యుండిరి. వీరివలన రాజ్యమున కత్యంతకష్టము గలిగెను. ఇట్టి సంకటసమయమున ఆనందరావు ఆకస్మికముగా నేత్రవ్యాధివలన మృతిజెందెను. అప్పుడు రాజ్యభారమంతయు నతనిభార్యయు గుణవతియు నగు మైనాబాయిగారిపై బడెను. అప్పుడు, స్త్రీయని యామెను ధిక్కరించి, శివరాంశోధుడను మరాటీవాడను సరదారు రాజ్యమంతయు నాక్రమించుకొనెను. అత్యంత్రాణసంకటమున మురారిరావు [illegible] ములిచ్చి రాజ్యములోని యధికారుల ననేకులను [illegible] నందున, నీఘ్రాలోనే నగల మైనాబాయి, ప్రసవసమయమున [illegible] గ్రమములో నుండుట మంచిది కాదని తలంచి, అచ్చటనుండి యల్లదేశ ఇందూరు [illegible] యున్నంతటనే మగబిడ్డ వారికి గలిగెను. [illegible] నికి రామచంద్రరావని పేరుపెట్టిరి. మగశిశువు గలిగినందున మైనాబాయిగారి కత్యంత ధైర్యస్థైర్యములు గలిగి మురారిరావు [illegible]

నేరిరించి, కుమారునకు రాజ్యము సంపాదించి పెట్టుమనెను. ఇంతలో నానాసంస్థానములోని కక్షిదారులు, పెనరా కోటమీంది యధికారి, మైనాబాయిని కొమ్ము [illegible] పూనించె ప్రోత్సాహము బుట్టిన యమదూతను లేదీ కోటను సంరక్షింప [illegible] గెను. ఇట్లు కొన్నిదినములలో మైనాబాయి రాజ్యము [illegible] లము కాగానే మురారిరావు భయపడ [illegible] టము చేయసాగెను. కొందఱు మధ్య

స్థలము నేర్పఱచి, వారిద్వారా "నేను మీయాజ్ఞ ప్రకారమే నడుచుకొనఁగలను" అని కపటహితులైన మైనాబాయిని నమ్మించి, యామెను ధారానగరమునకు రమ్మని విన్నవించెను ఆమాటలు నమ్మి, ఇందూరునుండి యామె ధారాపట్టణమునకు బయలుదేరెను త్రోవలో మురారీరావుపంపున వారనేకు లామెకెదురై పుత్రవాత్సల్యమున్నట్లై యామె నభినందించి, హితులవలె మాటలాడి యటులనే నటించి యామెను వెంబడించి, ధారాపట్టణమునకు వచ్చిరి అచ్చట నామె నొకగృహమునందుంచి, వెంటనే యాగృహముచుట్టు పిచ్చికత్తులు ధరించినభటుల నుంచిరి ఇంతతో సంతుష్టిఁ జెందక నామె యింటికి నిప్పు ముట్టింప యత్నించిరి! ఆహా! రాజ్యలోభమువలన మనుజుఁ డెంతెంత దుష్కృత్యములను జేయు [illegible]!

ఈసంగతి మైనాబాయిగారి సేవకులకుఁ దెలియఁగానే, వారు రోదనము సేయుచు యజమానురాలివద్దికి వెళ్ళి, మురారీరావు చేసినమోసమును దెల్పి, "మగవేషముతో మీ రెచ్చటికైన పాఱిపోయి ప్రాణములఁ దక్కించుకొనుఁడి" యని వేఁడుకొనసాగిరి కాని యామె వారితో నిట్లనియె "మీరు నాహితముకొఱకే యిట్లు చెప్పితిరిగాని యటుల జేయుట నాకు యుక్తముగాఁ దోఁచలేదు ఎవరికి నెన్నఁడును వెన్నియ్యని రాజవంశమునఁ బుట్టి యట్టివంశమునకే చొచ్చినందువలనఁ బాఱిపోవుట నాకు యుక్తముకాదు ఇట్టికృత్యమునకు నే నెట్లు సాహసింతును నా కష్టముకాని స్థలమునకుఁ బోవరాదు ధర్మము దప్పక నాకర్హమైన స్థలమునం దుండినప్పుడు నాకు మరణము సంప్రాప్తించినను

సంతోషమే ఇట్లు మృతి నొందినయెడల స్వర్గమును చేరి వారి సుఖమును చెంది పోయెదను" అని దయనయుక్తమైన సంభాషణము చదివినప్పుడు ప్రభుభక్తిప్రకాశకము శ్రేష్ఠమగు నీయానతి —

సంతత్సు నిహతాం చిత్రం భవేద్ముక్తిం గోమయం
ఆసత్సుచ మహాశైల లాభమాసక్తకేన *

ఇట్లు మైనాగాయి నిస్వార్థయమైన ధైర్యము కనబరచి యప్పటికే పలుమారు టకి చెప్పియుండెను. ఇంతలో నామె వద్దనుండు పరిచారికాగణములో నొకతె తన కొమారుని మైనాగాయి కప్పి, రాజ్యము నిధిలోనిమొఱ యాయె కుమారునిం దాను తీసికొని యెటులనో తప్పించుకొని సామ్రాజ్యము వెడలి, రాణాగారి పక్షమువారిచే సంరక్షింపఁబడిన కోటలోనికిఁ బోయి చేర్చి యచ్చటముగా నుండెను. ప్రభువు ప్రాణముల కాపాడినదానిని గాంచి కుమారుని సమర్పించిన మైనాదాసి స్వామిభక్తి యత్యంత గొనియాడఁదగినది. ఇట్లు మహానుభావులగు దాసీజనములు స్త్రీలలోఁ గూడఁ గానిపించుచుండెను. పుత్రులందున్న యాస్వాభావము గలవారిని పొందుట యన్యాయము కాదా. కామదేహములనే ప్రేమపూర్ణదేహములని యెరింగినవారై ప్రేమించువారు పురుషులైనను, స్త్రీలైనను వందలకొలది యిందుఁ గొల్లలుగ నుందురు

"తే. గీ. సంతసమ్మున గ్గకుకు తీమహాత్ము లర్ప్రాణయు
మభినవోత్పలకోమలం బగుచు నెంచయు,
నాకులు వొందరనుడు మహాకహేష
రాష్ట్రసంఘాతకరసంబచెత సృష్ట

ఇట్లుర్చుకొనుచును, రాజ్యమునకు నధిపతియు నైన తనకుమారుని సురక్షితస్థలమునకుఁ బంపి, మైనాబాయి, రాఁగలసంకటముల నన్నిటిని ధైర్యముతో నెదిరించుటకు సన్నద్ధ యయ్యెను తనవద్దనున్న మితపరివారమునకు ధైర్యము పుట్టునటులమాటలు చెప్పి, శత్రువులు తమమీఁదికి వచ్చినపక్షమున వారిని భయము లేక యెదిరింపుఁడనియు, మనసంఖ్య తక్కువగా నున్నను సత్యము మనవైపునను, అసత్యము శత్రువులవైపునను ఉన్నందున 'సత్యమేవజయతే' యని యున్నది గనుక మనకే జయము కలుగుననియు, నామహాధైర్యశాలిని యగు మైనాబాయి తనపరివారమునకు బోధించెను! ఇట్లు బోధింపఁబడిన వీరులసంఖ్య బహుస్వల్పమైనను వారు ఖడ్గములను ధరించి తమయజమానురాలికి నేమియు మోసము గాకుండ, స్వప్రాణముల నాశపడక రక్షించుచుండిరి, తా నిట్టిసంకటములలో నున్నాననియుఁ దనకుసహాయము చేయవలసిన దనియు శిందేసర్కారువారివద్దకు గుప్తముగా మైనాబాయిగారు మనుష్యుని బంపెను ఇంగ్లీషువారిసహాయమునుగుటకై వారివద్దకుఁగూడ గుప్తముగా పరిచారకునిఁ బంపెను కాని యీచిక్కులలోఁ గలిసినందువలనఁ దమ కేమినష్టము గలుగునో యన్నభీతిచేత వారెవరును ఆమెకు సహాయము చేయుటకు నేరాకపోయిరి గొప్పవారై యుండినపక్షమున ధనాశకు సంకటముల నైన నోర్చుకొని వీరిలో నెవరైన మైనాబాయిగారికి సహాయము చేసియే యుందురు ఈసంగతు లన్నియు మురారిరావుకుఁ దెలియఁగానే యతఁడు క్రోధావేశపరవశుఁడై యీమె నిప్పుడే నేలపైచి కాల రాచెదనని తలఁచి, యాప్రయత్నములో

నుండెను కాని మైనాబాయి యెంతమాత్రము జడియక మురారీ రావున కిట్లు వర్తమానము చెప్పెను "నీ వెన్నికుయుక్తులఁ బన్నినను, రాజ్యాధికారి యగు నాకుమారుఁడు నీచేఁ జిక్కనేరఁడు నన్ను నీ వేమి చేసినను చింతలేదు, కాని నేను వీరపత్నిని అన్న మాటమాత్రము మఱవకుము" ఈ మాటలు విని యాగ్రహపడి మాలేరావు మైనాబాయిని జంప యత్నించుచుండఁగా, బరోడా సంస్థానము మంత్రియొక్క తమ్ముఁడగు సఖారాంచిమణాజి గుజరాతు దేశమునుండి, గొప్పసైన్యముతో రాణిగారికి సహాయము చేయుటకయి వచ్చుచున్నాఁడని విని యాతఁడు ధారానగరము వదలి పలాయనముఁ జేసెను. అప్పుడు రాణిగారు బంధవిముక్తయయి కుమారుని పేరిట రాజ్యతంత్రము లన్నియుఁ జూడనారంభించెను బరోడానుండి వచ్చిన సైన్యాధిపతికి, రాణిగారు స్వయముగా రాజ్యముఁ జేయుట సమ్మతము కాకపోయెను ఎందుకనఁగా తాను చేయు సహాయమువలనఁ దన కేమయినలాభము కలుగవలయుననియు, తన యజమానుఁ డయిన బరోడారాజున కేమయిన లాభము కలుగవలయు ననియు నతని యభిప్రాయమై యుండెను కాని మైనాబాయిగారిబుద్ధి కుశలతవలన నీ రెంటిలో నేదియు సిద్ధించినది కాదు ఇట్లు రాజ్యము సంపాదించుకొనుట శక్యము కాదని తెలియఁగానే సఖారాంచిమణాజీ రాణీగారివద్ద మంత్రిగ నుండి కార్యములను జూచుటకు సమ్మతించెను పైనివర్ణించిన సంకటములవలన సంస్థానమునకు నప్పు చాల పెరిగెను ఈ యప్పంతయుఁ దీర్చుటకు మంత్రిగారి సహాయముచే రాణిగారనేకోపాయములను బన్నిరి కాని సఖారాంచిమణాజీ త్వర

లోనె కాలధర్మము నొందెను తరువాత నతనికిఁ బ్రియుఁడగు బాపూ రఘునాధరావుగారు దివానయిరి ఇతని చాతుర్యము వలనను, పరిశ్రమమువలనను, మైనాబాయిగారి ధైర్యసాహస ములవలనను ధారాసంస్థాన మనేకసంకటములనుండి రక్షింపఁబడి నది పరదేశములందు యిలునారులు దండయాత్రకు వెడలి, ధన మార్జించి మైనాబాయిగా రప్పుడేయుఁ దీర్చిరి తరువాత నీసం స్థాన మనేకసంకటములలోఁ జిక్కి తుదకుఁ బరకీయు లగు హూణ ప్రభువుల సహాయముచే సురక్షితం బయ్యెను కాని యీకథా భాగముతో మనకుఁ బ్రయోజనము లేదు మైనాబాయిగారు రాజ్య మత్యంతధైర్యముతోను, న్యాయముతోను నడిపెనుగాన నిప్పటికి నామెను ఆదేశస్థు లనేకముగాఁ బొగడుదురు ధారాసం స్థానచరిత్రమునం దీమెను చరిత్రకారుఁడు బహు నుతించినాఁడు ఇందూరుసంస్థానమున నెట్టుల అహల్యాబాయిగారు భూషణప్ర దులో యటులనే ధారాసంస్థానమునకు మైనాబాయిగారు భూష ణప్రదు లని చెప్పవచ్చును ఒకకవి యిటులవ్రాసియున్నాఁడు —

చ నతు లగుచు న్మహోన్నతిఁ దనర్చుచు నన్యగుణోక్తిచె గుణో
న్నతిఁ బ్రకటించుచు న్బర నర్పియకార్యసమర్థత సమం
చితనిజకార్యసంగ్రహము చేయుచు, నిష్ఠురవాదుల క్షమా
వృతి నిరసించుచు న్, బరఁగు ధీరులు ప్రాజ్ఞులుగారె యేరికి

ఈపద్యమునందు వర్ణించిన గుణము లన్నియు మైనాబాయి గారియం దుండినవి గావున నామె యందఱిచేఁ బ్రాజ్ఞ యని చెప్పుటకు సందేహము లేదు



వీ ర మ తి.

స్త్రియ స్తథా పారసీయా యథా తా కార్యవస్తుని
పుంవత్ ప్రవృత్తి మాధాయ సాధయేయు రనాకులాః,*

సంసారరూప మయినరథమునకు స్త్రీపురుషులు రెండుచక్రము లని యందఱికిని దెలిసినవిషయమే ఈరెండు చక్రములు సమానముగా నుండినఁగాని సంసారరథము తిన్నగా నడవదు రెండు చక్రములలో నెంతెంతభేద ముండునొ యంతంతకష్టముగా రథము నడచును పురుషుఁడు జ్ఞానవంతుఁడును, స్త్రీ యజ్ఞానాంధకారమగ్నయునైన యెడలఁ గుటుంబములోఁ గొంతమాత్ర మైనను సౌఖ్య ముండనేరదని మనలోని యనేకోదాహరణముల వలన స్పష్ట మగుచున్నది భార్యాభర్తృరూపమయిన రెండు గిల్లులు విద్యాబుద్ధులయందు సమానముగా నుండినపక్షమున సంసారశకటము బహుసులభముగా డచు ననియు, నడుమ నెన్ని సంకటములు వచ్చినను ఆగక, చక్రద్వయ సహాయముచె సులభముగాఁ గదలు ననియు, తుద కానందముగా నీప్సితస్థలమునకు రథము చేరుననియుఁ, జూపుటకు వీరమతిచరిత్ర మత్యంతోపయోగకర మయినది కాన చదువరులు దీనిని విశేషశ్రద్ధతోఁ జదువవలయును

శాలివాహనశకాబ్ద మందలి పండవశతాబ్దమునను నెక మూడవశతాబ్దమునను గుజరాతు దేశమున చావడావంశస్థుఁ

* "పురుషులవలె ధైర్యము నవలంబించి, భీతిఁజెందక సర్వకార్యము లను నిర్వహించునటుల స్త్రీలకు విద్య నేర్పవలయును

డగు గిరజుఁడను రాజు, ఝకటోశా యను గ్రామమును రాజధానిగా నేర్పఱచుకొని ప్రజాపాలనముఁ జేయుచుండెను ఇతనితండ్రి బ్రతికియున్నను, అతఁ డతివృద్ధుఁ డయినందువలన, గిరజుఁడే ప్రజాపరిపాలనము సేయుచుండెను వృద్ధరాజుకు గిరజుఁడుగాక వేఱుసంతాన ముండెను వారందఱిలోఁ గడగొట్టు కూఁతురిపేరు వీరమతి ఈమె యందఱికింటెఁ జిన్నదయినందునఁ గడు గారాబముగాఁ బెరుగుచుండెను చిన్ననాటి నుండియు రాజపుత్రులతోఁ గలసి మెలసి యుండుటవలన నామె రాజపుత్రులు నేర్చుకొను విద్యలన్నియు నేర్చుకొనెను కావ్యవ్యాకరణాదులయందు నామె కృషిచేసెనో లేదో తెలియదుగాని, చక్కఁగ వ్రాయుట, చదువుట, లెక్కలు మొదలగునవానిలో నామె ప్రవీణత సంపాదించినదని చరిత్రమువలనఁ దెలియవచ్చుచున్నది ఇదియును గాక అశ్వారోహణము, గజారోహణము, సాముచేయుట, గద త్రిప్పుట, యుద్ధములో వింట నంబుపయోగించుట మొదలైన రాజపుత్రుల కత్యంతావశ్యకమైన ధనుర్విద్యలును ఆమె నేర్చుకొనెను! ఇట్లు యుక్తవయస్సు వచ్చువఱకు వీరమతి, స్త్రీలకు స్వాభావికము లగు సౌందర్య గాంభీర్యవినయాది సుగుణములను విడువకయే 'పుంవత్ప్రగల్భ' యయ్యెను

వీరమతి దినదినప్రవర్ధమాన యయి పదునాలుగు సంవత్సరంబులది కాఁగానే, నామె వివాహయోగ్యయైన దని తలఁచి అపుడుగల యత్యంతశ్లాఘనీయ మయిన స్వయంవర పద్ధతి ననుసరించి యామె వివాహము చేయ నిశ్చయించి, ఆమె యన్నగారగు గిరజమహారాజు దేశదేశములకు విప్రుల నంపి, అచ్చట

చ్చట రాజపుత్రుల లక్షణము లరసి వారి చిత్రపటములను తెండని చెప్పెను విప్రు డాప్రకారమే దేశదేశములకు వెళ్లి యనేకరాజపుత్రుల స్వరూపపటములను దెచ్చి వీరమతికిం జూపి, యాయా రాజపుత్రుల స్వభావగుణములను నోటితో వర్ణనచేసిరి వారిలో, ధారానగరములో రాజ్యము చేయుచున్న ఉదయాదిత్య మహారాజుగారి కుమారుం డగుజగదేవుం డనురాజపుత్రుని సద్గుణములను వినియు, నతని సుందర రూపమును జూచియుం దానాతనిం దప్ప మఱియొకరిని వరింపనని వీరమతి నిశ్చయించుకొనెను ! ఈ సంగతి యామె యన్నగారికిం దెలుపంగా నతండు 'నాచెల్లెలగు వీరమతిని మీ కుమారుం డగు జగదేవున కిచ్చెద' నని ఉదయాదిత్యునకు శుభలేఖ పంపెను

ఉదయాదిత్యుండు పార్వవంశ్యపురాజు, విక్రమాదిత్యుని వంశములోని రవ వ పురుషుడు ఈయన మాలవదేశములోని ధారానగరమును తన రాజధానిగాం జేసికొని యనేక సామంతులకుం జక్రవర్తిగానుండెను చావడావంశస్థుం డగు బిరుజరాజతనిక సామంతుండుగానే యుండెను ఉదయాదిత్యుం డత్యంత శౌర్యవంతుండని ప్రఖ్యాతినిం జెందినవాండు ఇతని భార్యలిద్దఱుండెరి ఈ రాణీల నామములు తెలియకపోయినను పెద్దభార్య వాఘేలీవంశములోని దనియును, రెండవభార్య సోళంకవంశములోని దనియునుం దెలియుచున్నది వాఘేలీరాణికి రణధవలుండనియు, సోళంకీరాణికి జగదేవుండనియుం బుత్రులు గలిగిరి

వాఘేలీ సోళంకీరాణులు సవతు లయినందున నొండొరులొండొరులపయి నత్యంత మత్సరముతోం బ్రవర్తించుచుండిరి

బహు పత్నీత్వదోష మీ దేశమునందు బహుకాలమునుండి, శిష్టాచారముగా నడుచుచున్నందున ననేక కుటుంబముల గృహ సౌఖ్యము నాశన మగుచున్నదని సకల జనులకుఁ దెలిసినవిష యమే ఒక స్త్రీని వివాహమాడి, యామె తన సహధర్మచారి ణియనియు, నర్ధాంగియనియు, 'నాతిచరామి' యని వివాహ మునందు నామెకు వచన మిచ్చితిననియు మఱచి, రెండవభార్య ను వివాహమాడి, మొదటి భార్యయందలి ప్రేమను విభజించుట గొప్ప యన్యాయమని చెప్పవలెనా? ఏకపత్నీవ్రతమును, 'కప త్నీవ్రతమును, ఉత్తమ నాగరికతా ద్యోతకములని పెద్దలు చెప్పుదరు మనసమాజములో స్త్రీలయెడ జరగెడి యన్యాయం బులలో బహుపత్నీకత్వ మొక గొప్పయన్యాయము 'సవతి పోరు స్వర్గమునందయిన నక్కఱలేద'న్న సామెతవలననే యీ బహుపత్నీకత్వమువలన సమాజమునందుఁ గలిగెడి కల్లోలములు వ్యక్తము కాఁగలవు కావున కుటుంబదుఃఖమునకుఁ గారణమ యిన యీ బహుపత్నీకత్వమును మాన్పి, యనాదికాలము నుండి యీ దేశమున నడుచుచున్న యేకపత్నీవ్రతమువలెనే, యే కపత్నీవ్రతమును దేశాభిమానులు స్థాపించెదరని నమ్ముచున్నాను

ఉదయాదిత్యమహారాజు వాఘేలిరాణియందు బద్ధానురాగుఁ డయి, సోళంకిరాణిని దాసివలెఁ జూచుచుండెను కొంతకాల మునకు సవతిమత్సర మధికమయి, వాఘేలిరాణి సోళంకిరాణిని ఇల్లు వెడలఁ గొట్టించెను కాని మంత్ర్యాదులు మధ్యస్థులయి, సోళంకిరాణియొక్కయు నామె కుమారునియొక్కయు నుదర నిర్వాహకమునకు రెండుగ్రామముల నిప్పించి, వాసము చేయుట

కయి యూరిబైట నొక్కగృహము నిర్మించిరి సోళంకిరాణి విచారశీల గావున, సంప్రాప్తమయిన దుస్థితియందుఁగూడ తన కుమారునకు విద్యాబుద్ధులు చెప్పించుటకు మఱచినది కాదు ఇతర వ్యయము లన్నియుఁ దగ్గించి, మిగిలిన ధనముతోఁ గుమారునకు రాజయోగ్య మైనవిద్య లన్నియుఁ జెప్పించెను ఇట్లు జగదేవుఁడు కొన్ని దినములలో రణధవలునికంటె నధికశూరుఁడని విఖ్యాతిని జెందెను ఇందుచే రాజ్యమునందలి లోకు లందఱును, జగదేవుని యందే బద్ధానురాగు లయి యుండిరి రాజుకూడ జగదేవుని శౌర్యసాహసముల విని సంతోషించుచుండెను కాని వాఘేలి రాణికిఁ గోపము వచ్చునేమోయని రాజు తనకు జగదేవుని యందుఁ గలప్రేమ స్పష్టపఱుచుటకు వెఱచుచుండెను ఇట్లు కొంతకాలము జరిగినవెనుకఁ బైని వర్ణింపఁబడిన విరజరాజుగారం పినశుభలేఖను దీసికొని కొందఱు బ్రాహ్మణు లుదయాదిత్యుని సభకు వచ్చిరి ఆశుభపత్రికలను జూచి, రాజు ఆనందభరితుఁ డాయెను, గాని రణధవలుని వివాహము కానందున, వాఘేలి రాణి జగదేవుని వివాహమున కనుజ్ఞ యిచ్చునో లేదోయని సంశయించెను కాని జగదేవుని యదృష్టమువలన రాజుగారు వాఘేలిని త్వరలోనే సమాధానపఱుపఁ గలిగిరి

ఇట్లు పెద్దభార్యయనుజ్ఞ పుచ్చుకొని ఉదయాదిత్యుఁడు టుకుతోడా గ్రామమునకుఁ దరలివెళ్లి, కుమారుఁ డగుజగదేవునకు వివాహముఁ జేసి కోడ లగువీరమతిని వెంబడిఁదీసికొని, ధారానగరమునకు వచ్చెను జగదేవుని వివాహ మయినప్పటి నుండియు సోళంకిరాణియు, జగదేవుఁడును, పూర్వగృహమునం

దుండక రాజగృహమునందే యుండిరి కొన్నిరోజులత్తవారి యింట నుండి, విరమతి పుట్టినింటికి వెళ్లెను.

రాజగృహమునందుండి, రోజును రాజసభకు వచ్చి రాజకార్యము లనేకములు నిర్వహించుచుండుటవలన జగదేవునికీర్తి దినదినము వృద్ధిని జెంది సభవా రందఱును, అతనినే ప్రేమించుచుండిరి వాఘేలీకుమారుఁ డయినరణధవళుఁడు చిన్నతనమునాటి నుండియు వెఱ్ఱివానివలె నుండుటచేత వాఁ డెవరికిని ప్రియుఁడు గాకపోయెను ఇట్లు తనకుమారునిఁ జూచి యందఱు అసహ్యపడుదు రనియుఁ దనసవతికుమారుని నందఱు ప్రేమించెద రనియుఁ జూచి, యటులనే కొన్నిరోజులు జరగ నిచ్చినయెడలఁ దనకుమారుని వెడలఁగొట్టి జగదేవుఁడే రాజగు ననియు వాఘేలిరాణి తెలంచెను జగదేవుఁడు తనసవతితల్లి యగు వాఘేలీరాణిని సదా సంతోషపెట్టవలయు ననియు, తనపయి నామె పుత్రవాత్సల్యము నుంచవలయు ననియు, నెల్లప్పుడు ఆమె యంతఃపురమునకుఁబోయి యామెకరుణను బడయుటకుఁ బ్రయత్నించుచుండెను. ఇట్లు తనయంతఃపురమునకు శుద్ధాంతకరణముతోఁ బలుమారు వచ్చెడిబాలునిపై గొప్పనెప మొక్కటి మోపి, రాజునకు నమ్మికపుట్టునటులఁ జేసి, వాఘేలి యా జగదేవుని రాజ్యము వెడలఁగొట్టించెను అప్పు డాకుమారుఁడు ఒక గుఱ్ఱమును, తన యాయుధములను మాత్రము వెంటఁబుచ్చుకొని, పట్టణ మను స్వతంత్రసంస్థానమునకు వెళ్లి, యచ్చటిరాజునొద్ద నేదియైన నధికారము సంపాదించుకొనవలయు నన్న యుద్దేశముతో నా సంస్థానమునకు బయలుదేఱెను కాని యంతలోఁ దనసహధర్మచారిణి యగు

వీరమతినిఁ జూచి, యామె యనుజ్ఞ వడసి, పట్టణమునకు వెళ్ళు దమని తలంచి, గుఱ్ఱమును టుకుటోడాపట్టణము వైపునకుఁ ద్రిప్పెను ఇట్లు జగదేవుఁడు బయలుదేఱి కొన్ని దినములకు టుకుటోడాగ్రామసమీపమున నున్న యొక యుద్యానవనము చేరెను అచ్చటికిఁ జేరువఱకు సాయంకాల మయినందువలనను, గుఱ్ఱము ప్రవాసముచే నత్యంతాయాసము పడినందువలనను, అచ్చట కొద్దికాలము శ్రమదీర్చుకొని, రాత్రి వెన్నెలలో గ్రామము చేరవచ్చునని దలంచి, జగదేవుఁ డా యుద్యానములోనికి వెళ్లి, గుఱ్ఱమును విడిచి, తాను ఫలాహారము చేసి నిదురించెను

జగదేవుని వెడలగొట్టినతరువాత వామేశిరాణి వెంటనే కొందఱు దుర్మార్గులకు ధనాశఁ జూపి, జగదేవునిఁ ద్రోవలోఁ జెఱపట్టి రండని వారిని బంపెను జగదేవుఁడు వెళ్లినదిక్కునకె వారు వెళ్లిరి, గాని తన సవతితల్లి తనను జంపుటకయి యిట్టి మనుష్యులను బంపునేమో యని తలంచి, జగదేవుఁడు పెద్దత్రోవను విడిచి వంకరదారిని నడుచుచుండెను కనుక వామేశి పంపిన మనుష్యుల కతఁడు త్రోవలోఁ గనుపడినవాఁడు కాఁడు పైని వర్ణించిన యుద్యానవనములో నిదురించినప్పు డా నలుగురు మనుష్యు లచ్చటఁ బ్రవేశించి, నిదురించుచున్న రాజపుత్రుని బంధించి యడవిలోనికిఁ గొనిపోయిరి అంతలో దైవవశమున వీరమతియు, నామె చెలికత్తెయుఁ బురుషవేషములు వేసికొని, వేఁటాడి యావనములోనికి వచ్చిరి అప్పు డచటి సేవకజనము లామెతో నెవరో రాజపుత్రుఁ డచ్చటికి వచ్చెననియు, నిద్రించుచున్న సమయమున నతనిని నలుగురు దొంగలు పట్టకొని పోయి

రనియుఁ జెప్పిరి ఆమాటలు వినినతోడనే వీరమతియు నామె చెలికత్తెయు దొంగలు పోయినత్రోవనె రాజపుత్రుని విడిపించుటకై గుఱ్ఱములను పరుగెత్తించిరి. కొంతదూరము పోయిన తరువాత నొక యరణ్యములో నాహారస్త్రీలు, కాలుచేతులు కట్టబడియున్న జగదేవుని నడుమఁ బెట్టుకొని యతనిని జంపవలెనా వలదా యని తమలోఁ దాము వాదించుకొనుచుండిన చోరచతుష్టయమును గాంచిరి. పురుషవేషధారులగు వీరిద్దరిని జూచి దొంగలు వారివద్దిధనముఁ దిగికొనవలె నన్న యిచ్ఛచే వారి మీఁదికిఁ వచ్చిరి, కాని వీరమతియు నామె సహచరియు భీతి నొందక వారిపయి తమ కంకి పత్రములను, భల్లములను బ్రయోగింపసాగిరి. ఆదుష్టులు వేయఁగలిగిన ప్రయత్నములఁ జేసిరిగాని వారిలో నొకఁడు వీరమతిచేఁ జచ్చెను, మఱియొకఁడు చెలికత్తె యొక్క భల్లప్రహారణమువలనఁ దొడ తెగి క్రిందఁ గూలెను. వీరమతిని జూచి మిగిలిన యిద్దఱును పారిపోయిరి. అప్పుడు వీరమతి జగదేవుని బంధనములు విప్పి, యతఁడు తనపెనిమిటియని తెలిసికొని, తానెవరో చెప్పక యతనిని గ్రామమునకు రమ్మని బలవంతముచేసి, వెంటఁ దీసికొనిపోయెను. అచ్చటికి వెళ్ళినతరువాత నిజస్వరూపముఁ జూపఁగా, తన ప్రాణములు రక్షించినది తన యర్ధాంగియే యని తెలిసికొని, జగదేవుఁడత్యంత సంతోషచిత్తుఁ డయ్యెను. అప్పుడు వీరమతి "మాకుఁ దెలియపఱుపక యిటుల నొక్కరు వచ్చుటకుఁ గారణంబేమి" యని భర్తను అడిగెను. అంతపయి నతఁడు తన వృత్తాంత మంతయుఁ జెప్పి "నన్నుఁ గొనిపోయినదుష్టులు మాసవతితల్లిగారిచేఁ బంపఁబడినవారు. నే

నీకమీఁద నిచ్చట నుండినపక్షమున, నీయన్నగారు మాతండ్రికి సామంతుఁడుగాన నతనికిఁ జేటు వాటిల్లును, గనుక నేను పట్టణ సంస్థానమునకుఁ బోయి యచ్చట నుద్యోగమును సంపాదించు కొని, నిన్నుఁ బిలిపించుకొందును పోవుటకు నన్నాజ్ఞ యిమ్ము” అని పలికెను అందుపయి వీరమతి, తన్ను వెంటఁ దీసికొని వెళ్ళవలయునని తొందర పెట్టసాగెను అందుమీఁద జగదేవుఁడు బావమఱఁది యగు బిరజుని సమ్మతిఁ బుచ్చుకొని, భార్యను వెంటఁ దీసికొనిపోవుటకు సమ్మతించెను వెంటఁగొంత సైన్యముఁ దీసి కొనవలసినదని బిరజుఁడు బలవంతపెట్టెనుగాని, యందుకు జగదే వుఁడు సమ్మతింపక పోయెను భార్యాభర్తలిరువురు రెండు గుఱ్ఱ ములపయి నెక్కి, యుద్ధమునకు నుపయోగించు శస్త్రములను వెంటఁ దీసికొని, పట్టణమునకు బయలుదేఱిరి

ఇట్లు ప్రవాసము చేయుచు వారొకనాఁడు మధ్యాహ్న మొక యూరిలో దిగి భోజనముచేసి, విశ్రమించి, యచటి వారిని పట్టణమునకుఁ ద్రోవ యేదియని యడుగఁగా వారు రెండు దారులు గలవనియు, నం దొకదారిలో మనుష్యులను దిను రెండు బెబ్బులు లున్నవనియుఁ జెప్పిరి అప్పుడు పులు లున్న త్రోవనే మనము వెళ్లి, వానిని వేఁటాడి చంపి లోకుల కుపకారము చేయుద మని, వీరమతి జగదేవునితోఁ జెప్పెను భార్యయొక్క శౌర్యోత్సాహములను జూచి జగదేవుఁడు సంతసించి యా దారినే వెళ్లుటకు సమ్మతించెను వా రా త్రోవను నాలుగుక్రోశముల దూరము పోఁగానే వారు “ఈ క్రూరమృగమును జంపి మా ప్రాణములను రక్షింపుఁడి” యన్నధ్వనిని వినిరి ఆశబ్దము వచ్చెడి

దిక్కునకు వా రిరువురు తమగుఱ్ఱములను త్రిప్పి కొంతదూరము వెళ్లిరి దూరమునుండి చూడఁగాఁ బెద్దచెట్టుపై నిద్దఱుమనుష్యులు కూర్చుండి గజగజ వడఁకుచుండుటయు, క్రింద నొక పెద్దపులి బొబ్బలు పెట్టుచు, నెగురుచు, భయంకర మయిన కోపమును దాల్చి చెట్టుపై నున్న మనుష్యులను క్రిందఁ బడ వైచుటకుఁ బ్రయత్నించుచుండుటయుఁ గానవచ్చెను ఇట్లుఁ జూచి వారిరువురు ఆపులిని సమీపించి యొక పొదచాటునుండి, దాని వీపునకుఁ దగులునట్టుగా బాణము వేసిరి అంత నాపులి వృక్షముక్రింది మనుష్యులను వదలి, వెనుకకుఁ దిరిగి తనను నొప్పించిన దంపతులపయికి నురికెను అంతలో జగదేవుఁడు మఱియొక బాణము వేయఁగా నది తప్పిపోయెను అందుచేత నాపులి మఱింత గర్జించుచు, జగదేవుని సమీపించెను అప్పుడు వీరమతి తనచేతికత్తి నాపులిపొట్టలోఁ గ్రుచ్చఁగా నది క్రిందఁ బడి ప్రాణములు విడుచుచుఁ బెద్దగా బొబ్బరించెను ఆఘోర శబ్దమును విని, పొదలలో నున్న యాఁడుపులి యంతకంటెఁ బెద్దగా నఱచుచు, తనప్రాణనాయకుని సహాయమునకు వచ్చెను అప్పు డా శూరదంపతులు కూడి యాపులినిగూడఁ జంపిరిగాని దానిగోళ్ళచే గీరఁబడినందున జగదేవునిగుఱ్ఱము బాధచే మృతిఁ బొందెను అందుకు జగదేవుఁడు మిక్కిలి చింతించి, తనదేహముపయి పచ్చడము దానిపై కప్పెను చెట్టుపయిని యిద్దఱుమనుష్యులు దిగి వచ్చి, తమప్రాణదాతలకు నమస్కరించిరి మీ రెవ్వరని జగదేవుఁడు వారిని నడుగఁగా వారిట్లు చెప్పిరి "ఉదయాదిత్యమహారాజుగారికి రెండవకుమారుఁ డగు జగదేవుఁ డిరువది

దినముల క్రిందట నెకారణమువలననో యింటినుండి బయలుదేఱి యెవరికిం జెప్పక యెచ్చటికో పోయినాఁడు అతనితల్లియగు సోలంకిరాణి యతనిని వెదకుట కయి ధీరసింహుఁడనుమంత్రిని బంపినది మేము ధారానగరమునకు వచ్చుచున్నయొక పల్లెలోని వారము ప్రవాసములో నందఱికంటె ముందు పోయి భోజన ప్రయత్నము చేయుటకయి ధీరసింహుఁడు మమ్ము వెంబడి తెచ్చినాఁడు నిన్నటిరోజు మేము ధీరసింహునికంటె మొదట బయలుదేరి, ముందటిగ్రామమునకుం బోవుచుండఁగా, త్రోవతప్పి యీ యడవిలోకి వచ్చి పెద్దపులులచే బాధితుల మయితిమి" ఇట్లు వారిచేఁ దనతల్లి క్షేమసమాచారమును తనను వెదకుట కయి తనతల్లిగారు తన కత్యంతప్రియుఁడగు ధీరసింహునిఁ బంపిన దనియును విని, జగదేవుఁ డెంతో ముదితుఁడయి ధీరసింహుఁ డెచ్చట నున్న వాఁడో యచ్చటికిఁ దీసికొనిపొండని వారి నాజ్ఞాపించెను వారిలో నొకఁడు ముందు, నడుమ గుఱ్ఱముపయి, జగదేవవీరమతులు వారివెనుక నింకొక సేవకుఁడు, ఇట్లు నడుచుచు, కొంతదూరము వెళ్లినతరువాత వారికి నెవరో గుఱ్ఱపురౌతులు, ఎనిమిది పదిమంది యెదురుగా వచ్చుచున్నట్లు గానిపించిరి వారు ధీరసింహుని మనుష్యులేయని నమ్మి జగదేవాదులు వారిరాకకు నెదురు చూచుచు నిలువఁబడిరి కాని కొంత సేపటికి వచ్చెడివారు తమకు మిత్రులుగాక, యెవరో శత్రువులని తెలిసెను అప్పుడు జగదేవవీరమతులు శస్త్రాస్త్రములను సవరించుకొని యుద్ధమునకు సన్నద్ధులయిరి వారివెంబడి నున్న సేవకులు కొన్ని

రాళ్ళను పోగు చేసికొని యచ్చటనున్న యొక వృక్షమునెక్కి శత్రువులపయి రువ్వనాగిరి

ఇంతలో నాగుఱ్ఱపురౌతులు వచ్చి, యాదంపతులను జుట్టుకొనిరి వా రెనిమిదిమంది యున్నందున వారితోఁ బోరి గెలుచుట యసాధ్యమని తెలఁచి, జగదేవుఁడు వారు తమపయికి రాకుండ ఖడ్గము తనచుట్టు త్రిప్పుకొనుమని తనభార్యకు సూచించి తానును అదేప్రకారము చేసెను వీరిలో వెనుక జగదేవుని పట్టుకొని పోయినవారిలోనివాఁ డొకఁ డున్నందున, వీరందఱును వాఘేలీరాణిగారిచేఁ దమ్ము చంపుటకునై పంపఁబడిన వారని వారు గ్రహించిరి ఇట్లు కత్తి చుట్టుఁ ద్రిప్పుకొని యాత్మసంరక్షణము చేసికొనుచున్న యాదంపతుల పయి నాశత్రువులనేకబాణములు గురిపించిరిగాని యవి యన్నియు వేగముతోఁ ద్రిప్పఁబడుచున్న ఖడ్గముచే ఖండితము లయ్యెను ఆసమయమున వారిశరీరమును స్పర్శించుటకు వాయుదేవునికిఁగూడ శక్యము కాకపోయెను ఇట్లు మహావేగముతోఁ గత్తి కొంతసేపు త్రిప్పి డస్సి యిఁక నటుల చాలసేపు సేయుట యశక్యమని తలఁచి వీరమతి, వారుచుట్టిన యావరణమును పగులఁదీసి యవతలికిఁ బోవ యత్నించెను, అటులనే సేయుటకయి పతికిని సూచించెను వారిరువురు రెండుప్రక్కల నావరణమును బగులదీయుటకయి యత్నింపఁ జొచ్చిరి వీరమతి యాశత్రువుల నాయకునిపయి నొకబాణము వేయఁగా నతఁ డాబాణమును దప్పించుకొనెనుగాని యాబాణము దగిలి వానిగుఱ్ఱము కూలెను ఆగుఱ్ఱము కూలఁగానే యతఁడును క్రిందబడి మూర్ఛిల్లెను ఇట్లు వీరమతిచేఁ

దమనాయకుఁడు భంగపడుట చూచి యితరులందఱుఁ గ్రోధావేశపరవశులయి యాయబలపైకి నురికిరి వారంద ఱొక్కసారి పేర్చియార్చిన వీరమతి వారితోఁ బోరాడెనుగాని, యావఱకు ఖడ్గము త్రిప్పిత్రిప్పి యలసియున్నందున నాఘోరకలహములో నాచేతిపట్టు బడి ఖడ్గము క్రిందఁబడెను దానిని తీసికొనుటకై యామె ప్రయత్నించు నంతలో రెండుబాణములు వచ్చి యొకటి యామె కాలికిని మఱియొకటి యామె చేతికిని తగిలెను వానిని దీయుటకై యత్నించుచుండ నొకఁడు వెనుకనుండి వచ్చి యామె మెడఁ బట్టుకొనెను ఇందుపై నామె మూర్ఛిల్లెను గాని యింతలో జగదేవుఁడు తనఖడ్గముచే నాదుర్మార్గుని రెండుచేతులను దునిమి, తన ప్రియభార్యను విడిపించుకొనెను ఇఁక జగదేవునకు మూర్ఛిల్లిన భార్యను రక్షించుకొనుటయు, శత్రువులతో యుద్ధము చేయుటయునను రెండుపనులు కలసివచ్చెను ఇట్లు జగదేవుఁడు తనశౌర్య మంతయుఁ జూపుచుండఁగా ధీరసింహుఁ డిరువది గుఱ్ఱపురౌతులతో నదేమార్గమున వచ్చుట సంభవించెను ఆయన జగదేవుని గుర్తెఱింగి యాదొంగల నందఱిని ఖైదుచేసెను తరువాత ధీరసింగుగుఱ్ఱము దిగి జగదేవుని కౌఁగిలించుకొని, యతనిచే దొంగలవృత్తాంత మంతయు విని మూర్ఛిల్లియున్నది వీరమతి యని తెలిసికొని యామెకు శీతోపచారములు చేయించి, గాయములకుఁ గట్లు కట్టించెను అంత నామె స్మృతి నొంది లేచి, ధీరసింగును చూచి, యతనికి మ్రొక్కెను తరువాత వారందఱును ఆరోజున నచ్చటనే కూడి భోజనాదులు చేసిరి భోజనోత్తరము ధీరసింగు జగదేవునితో నిట్లు లనియె "ఇదియంతయు వామేవీ

రాణిగారు చేసినపనియే కినుక నీవు ధారానగరమునకువచ్చి, యీసంగతినంతయు మీతండ్రిగారికి విశదపఱచి, నియందు దోషము లేకపోవుట స్థాపించుకొనవలసినది ఇందుకై నేను నీ వైపున సాక్ష్య మిచ్చెదను" అందుపై, తా నట్లుచేసిన తన సవతితల్లికి నవమాన మగుననియు, తా నింటినుండి బయలు దేఱి నప్పుడు తన శౌర్యబలముచేఁ గీర్తిసంపాదించిగాని తండ్రికి ముఖముఁ జూపనని ప్రతిజ్ఞఁ జేసితిననియు, తాను పట్టణమునకు వెళ్ళి యచ్చట తన గొప్ప విక్రమముచేఁ గీర్తియు శ్రీయు సంపాదించి, తల్లిని దండ్రిని జూచుటకు వచ్చెదననియు జగదేవుఁడు ధీరసింహునితోఁ జెప్పెను ధీరసింహుఁ డందుకు సమ్మతించి, తనగుఱ్ఱములలో నొకదానిని జగదేవుని కిచ్చి, యతనియాజ్ఞఁ బుచ్చుకొని ధారానగరమునకు వెడలెను అప్పుడు జగదేవుఁడు "మాతల్లిగారికి నాక్షేమసమాచారము చెప్పి, యామెకు నేమియు నాయాసము గాకుండఁ జూచుచుండవలసినది" యని చెప్పెను ఆమంత్రి సత్తముఁడు రాజధానికిఁ బోయి యటులనె చేసెను ఇచట నాదంపతు లిద్దఱు గుఱ్ఱములపయి సవారు లయి మార్గములో ననేకసంకటములఁ బడుచు కొన్నిరోజులకుఁ బట్టాణ మని యపరనామము గల అణహిలపురమునకుఁ జేరిరి ఆగ్రామమునకు సమీపమున సహస్రలింగతటాక మను నొకచెఱువున్నది ఆతటాకతీరమున దిగి యచ్చటనే గుఱ్ఱములను వీరమతిని ఉంచి తాను బస చూచివచ్చెద నని జగదేవుఁడు గ్రామములోనికిఁ బోయెను

జగదేవుఁడు గ్రామములోనికి వెళ్ళిన కొంతసేపటికిఁ జెలువున కొక్కివపి ఏళకు వచ్చి వీరమతినిఁ జూచి నేర్పుగా నామె పేరు, ఆమె పెనిమిటిపేరు మామపేరు కనుఁగొనిపోయి యాసంగతులన్నియుఁ దన యజమానురాలితోఁ జెప్పెను ఆకాలమున నాపట్టణము పంద్రెండుక్రోశముల వైశాల్యము గలది యయి బహు రమ్యముగా నుండెనట జయసింగు సిద్ధరాజను రాజు ప్రజాపరిపాలనము చేయుచుండెను ఆయన ధర్మాత్ముఁ డనియు, దయాశాలి యనియుఁ బ్రసిద్ధి కెక్కెను కాని అతఁడు రాజ్యములోనియధికారులం బంపకి వారిపయి నమ్మిక గలిగి ప్రవర్తించుటచే నాపట్టణమందు ననేకాన్యాయములు జరుగుచుండెను ఆపట్టణమునకుఁ గొత్త్వాలనఁగా దండనాయకుఁడుగా నున్న మంగరసీ యనువాఁడు స్వయముగా నన్యాయములు చేయించుచుండెను స్వయముగా దొంగలను బ్రోత్సాహపఱచి వారు తెచ్చినసొమ్ములో భాగము గొనుచుండెను వేశ్యాంగనాసక్తుఁడయి గ్రామమునం దనేక వేశ్యాంగనలను దెచ్చియుంచెను వారిలో జామొతి యనువేశ్యాంగన మిక్కిలి చక్కనిదై లెక్కింపరాని ధనమును సంపాదించెను దానియిల్లు రాజభవనమువలెను పూఁదోటలు రాజోద్యానములవలెను గానుపించును ఈవేశ్యాంగనలలోని రాణి తనదేహమును విక్రయించుటయే గాక పట్టణములోని యనేక సాధ్వీమణులను మోసపుచ్చి తన యింటికి రప్పించి, బలవంతముగా వారిని కాముకజనుల కర్పించి వారిపాతివ్రత్యమును భంగము చేయుచుండును దండనాయకుని కుమారుఁ డగు లాలదాసనువాఁడుగూడ జారశిరోమణి యని

పేరు గాంచి యీజామోతికి దాసుఁడయి యొప్పుచుండెను

పైని చెఱువునకు నీళ్ళకొఱకువచ్చి వీరమతి నామగ్రామ ములు కనుఁగొనినదని చెప్పినవనిత యీజామోతియొక్క సేవకు రాలు దాసి చెప్పినమాటలు విన్నతోడనే యావేశ్యాంగన రాజస్త్రీకి యోగ్య మయినవేషము వేసికొని మేనాయెక్కి, వెంటఁ గొందఱు భటులను దీసికొని వీరమతి యున్నచోటికి వెళ్లెను అచ్చట నామెను గాంచియెవరో కావలసినదానివలె నామెవద్దికి వచ్చి, "పరాయి వారివలె మీరిల్లు వేరు బసచూచుకొనుట న్యాయమా ? మీరు వచ్చెద రని మొదటే కబురు చేసినపక్షమున మేము మీకెదురుగనే వచ్చి యుందుము నేను ఉదయాదిత్యుని పినతండ్రి కూతురను, జగ దేవునికి వేలువిడిచిన మేనయత్తను బస చూచుట కయి జగదేవుఁడు పట్టణములోనికి రాఁగా రాజుగా రతనిని జూచి యానవాలుపట్టి రాజమందిరములోనికిఁ దోడుకొని వచ్చిరి అచ్చట నతనిచే నీవిచ్చట నున్నసంగతి విని నిన్ను రాజ భవనమునకుఁ దిసుకొనిపోవ వచ్చితిని ఈగుఱ్ఱములు మొదలైన వానిని నాబంట్లు తీసికొనిరాఁగలరు ఈమేనాలోఁ గూరుచుండు ము పద, పోయెదము" అని పలికెను ఆమాటలు విని యామె చెప్పినసంగతు లన్నియు నిజమనుకొని వీరమతియామెవెంబడి రాజగృహమునకు సరిపోవుచున్న యామె గృహమునకుఁ బో యెను అచ్చటికి వెళ్ళినపిదప నావేశ్యాంగన వీరమతికి నభ్యంగన స్నానము చేయించి, కొంతసేపటికి భోజనమునకు లెమ్మని పిలి చెను అందుపైని మామేనయల్లుఁడు భోజనము చేసినఁగాని నేను భోజనముచేయనని యామె యుత్తర మిచ్చెను అందుపై జామోతి

తన పరిచారికలలో నొక దానిని, 'మీకొఱకు మీమేనయత్త కని పెట్టుకొని కూర్చున్నది' అని చెప్పి జగదేవునిఁ దీసికొనిరమ్మని పంపెను ఆదాసి పోయినటుల నటించి, తిరిగివచ్చి, రాజుగారితో జగదేవుఁడు భోజనము చేసినాఁడు, మిమ్ములను వీరమతిగారిని భోజనము చేయుమని చెప్పినాఁడు అనిచెప్పెను అందుపయి వీరమతి కొంచెము భుజించెను తరువాత నా వారయువతి యొక సుందరమైన యఱగూపి వీరమతిని అచ్చట విశ్రమించుమని చెప్పి వెళ్ళెను ఈసంగతు లన్నియుఁ జూచి వీరమతికి సంశయము గలిగెనుగాని సాయంకాలమువఱకుఁ బెనిమిటి వచ్చునేమోయన్న యాశచే నామె యాగదిలో శయనించెను సాయంకాలము కాఁగానే యింటి యజమానురాలు మఱల వచ్చి భోజనమునకు రమ్మని పిలిచెనుగాని, భర్త వచ్చి భోజనము చేయనిది తాను అన్నము ముట్టనని వీరమతి తననిశ్చయము తెలిపెను అపుడు జామోతి యేమియుఁ జేయలేక కొన్ని ఫలాహారము లచ్చటఁ బెట్టి తినుమని చెప్పి వెడలిపోయెను పోవుచు జామోతి గదియొక్క వెలుపలి గొళ్ళెమును వేసికొనెను అదియంతయుఁ జూచి యిది యొక మాయగానున్నదని తలఁచి వీరమతి మఱింత భీతి నొందెను ఆమె యాగదిలోఁ గూరుచుండి పెనిమిటిని యెప్పుడు చూచెదనా యని చింతించుచుండెను

ఆపట్టణములోని దండనాయకుని కుమారుఁడగు లాలుదాసునకుఁ బ్రతిదినమున నొక క్రొత్త యువతిని సమర్పించుట జామోతి యొక్క నిత్యవ్రతము ఆరోజు వీరమతివంటి చక్కనిస్త్రీ దొరికె

నందుకు నామోతి యెంతయు సంతసించి, తనకు గొప్ప బహుమానము దొరుకునని నిశ్చయించుకొని యుండెను. సాయంకాలము కాఁగానే యావారకాంత యాదినము జరిగినవృత్తాంతమంతయు లాలుదాసునకుఁ దెలిపి, వీరమతి పెనిమిటిపేరు చెప్పి యతనిఁబట్టి కారాగృహములో వేయించి, రాత్రికి నాతనిని (లాలుదాసును) తనయింటికి రమ్మని చెప్పెను. ఆ నరాధముఁడు రాత్రి నియమితకాలమునకు, వేషము వేసికొని, సురాపానము చేసి, నామోతి గృహమునకు రాఁగా ఆచండాలిని పుచ్చుకొనవలసిన ధనమంతయుఁ బుచ్చుకొని యతనికి వీరమతి యున్న మెడఁ జూపి, తన నివాసస్థలమునకు వెళ్లిపోయెను. ఆ నరాధముఁడు మేడ యెక్కినప్పుడయినచప్పుడువిని, భర్తృధ్యానరత యైనచరిత్రనాయిక, తనభర్త వచ్చెనని తలంచి సంతసించెను గాని మాకీచకుఁడు లోనికి రాఁగా వానిభయంకర మైనస్వరూపమును జూచి, పరపురుషుఁ డని యెఱిఁగి గజగజ వడఁకసాగెను. అంతలో రాజస్త్రీలకు స్వాభావిక మైన ధైర్యము నవలంబించి, యెన్నియో బోధవచనములచే నాదుష్టుని దుర్మార్గమునుండి తొలఁగింప యత్నించెను. ఆమాటలువినక ఆ నరపశువు, మదోన్మత్తుఁడయి, వివేకశూన్యుఁడై, వీరమతియొక్క పవిత్రదేహమును దనపాపపుహస్తములతో స్పర్శించుటకై యత్నించెను. ఇఁక నూరకుండిన మానమునకు భంగము కలుగునని తలఁచి, యా యతులపరాక్రమశీల యగు అబల తన నడుములోని గుప్తఖడ్గము సర్రునఁ దీసి యా నరాధముని రెండు తునకలుగాఁ ద్రుంచెను. ఈఖడ్గ మెక్కడిది యని చదువరులకు సందేహము వచ్చునేమో. ఆకాలపు ప్రతిరాజపుత్రస్త్రీకి

నడుమునను మొలకట్టు పాపమునకొక సన్నఖడ్గము అమరియుం ను. ఈ ఖడ్గములు వంచిన విరగనట్టి యుక్కుతోఁ జేసినవి. ఇవి మొలకట్టు ఆకారము గలబంగారుపు ఒరలో నుంచుటవలనఁ జూచు వారికి మొలకట్టులవలెనె గానుపించును. మానమునకు మోసము గలుగుచున్న పక్షమున రాజపుత్ర స్త్రీ లాఖడ్గమును ఉపయో గించుచుండిరి. ఆఖడ్గమునే సంకటసమయమున విరమతి యుపయో గించి, తనమానమును సంరక్షించుకొనినది! ఆహా! ఇట్టి పతివ్రతా తిలకంబులఁ గొనియాడ నెవరితరము? స్త్రీ పురుషుల కందఱికిని వం దనార్హమైన యీ నాకీతిలకము మునితిలకుఁడైన మనువు వ్రాసిన

అరక్షితా గృహేరుద్ధాః పురుషైరాప్తకారిభిః
ఆత్మానమాత్మనా యాస్తు రక్షేయుస్తాః సురక్షితాః *

అనిన వచనమును నుదాహరణముగా స్థాపించి, స్త్రీలకయి మహోపకారముఁ జేసినది. ఓ యాదరణీయురాలా! యుచితజ్ఞా పాతివ్రత్యగౌరవము! వనితలకుఁ బాతివ్రత్యమే శ్రేయమనియు, గ్రాహ్యమనియు, లలామభూతమనియు నమ్ముఁడు. పాతివ్రత్యమునకంటె నెక్కుడుధర్మము స్త్రీలకెద్దియు లేదు. పతివ్రతా స్త్రీలను సంరక్షించుటకయి సదా సర్వేశ్వరుఁడు సిద్ధముగా నుండును. పాతివ్రత్యమునకుఁ దన్నుఁ దానే రక్షించుకొను సామర్థ్యముగలదని కొందఱు చెప్పుచుందురు. అనఁగా పతివ్రతా స్త్రీ లెంతమరలైనను, ఎన్ని సంకటములలో మునిఁగియున్నను, వారికి స్వసద్గుణములను గాపాడుకొను సామర్థ్య మీశ్వరుఁ డిచ్చును

* ఆప్తులైన పురుషులచే గృహమున నిర్బంధింపఁబడు స్త్రీలు రక్షితురాండ్రుకారు, ఏ స్త్రీలు తమయాత్మను తామే కాపాడ కొందురో వారే సురక్షితురాండ్రు

పతివ్రతలను దుష్టుల చెఱలోనుండి విడిపించుటకయి పతివ్రతలనంబడి యెల్లప్పుడును దేవదూత లదృశ్యులై తిరుగుచుందురని యొకపాశ్చిమాత్యకవి వ్రాసియున్నాఁడు కీచకుని గృహమునకుఁ బోవునపుడు ద్రౌపదీదేవి తనపాతివ్రత్యమును రక్షింపవలసినదని సూర్యునికి విన్నవింపఁగా,

క. "తరణియు గుఃఖిత యగు-
త్తరుణిం గాచుటకు నత్యుదగ్రభుజావి।
స్ఫురశౌర్యు నొక్క రక్కసుఁ।
గరుశార్దూలముఁ జుక్కడుచు గ్రక్కనఁ బనిచెన్"

అని మహాభారతమునఁ జెప్పుచున్నారము గదా? దమయంతి శాపంబునఁ గిరాతుఁడు దగ్ధుఁ డయ్యెననియు విందుము ఈదేవదూతలును, రాక్షసుఁడును, శాపసామర్థ్యమును పతివ్రతాస్త్రీల యొక్క సత్ప్రవర్తనమును, దృఢనిశ్చయమును, శౌర్యసాహసములును అనియె చెప్పవచ్చును తమధర్మమునకు భంగము కలుగుట సంభవించినప్పుడు పతివ్రతా నారీమణులకుఁ గ్రోధాతిరేకము కలుగును ఆక్రోధాతిశయమునందె దుష్టుని శిక్షించి, పాతివ్రత్యమును సంరక్షించుకొను సామర్థ్యము గలదు కనుక హిందూసుందరులారా! ప్రాణములైనఁ బోఁగొట్టుకొని మీ పాతివ్రత్యమును రక్షించుకొనుఁడు మీసచ్ఛీల మనుధనమును అపహరించుటకయి యనేక నరచోరులు సదా తత్పరులైయుందురు మీకు విద్యనేర్పక మూర్ఖులను జేసి తమవలలో వేసికొనవలెనని యనేకులు స్త్రీవిద్య యక్కఱలేదని ప్రతిపాదించెదరు వారిమాటలు వినకుఁడి సద్విద్యను గఱచి, పతివ్రతలచరిత్రము

లను జదివి, వారివలె ప్రవర్తించుటకు యత్నింపుఁడి విద్యనేర్చు కొనిన యిట్టిసంకటములు రావని నాతాత్పర్యముగాదు కాని యిట్టి సంకటములు సంప్రాప్తించినపుడు మూర్ఖులవలె నిరాశను బొందక, విద్యనేర్చినస్త్రీలు ధైర్యము నవలంబింతురు సంకట మును దొలఁగించుకొనుటకు వారికి ననేక యుక్తులు తోఁచును విరిమతికి శస్త్ర మెటుల నుపయోగించినదో యటులనే విద్య యిప్పటి స్త్రీలకు సంకట సమయమునం దుపయోగించును కనుక మీరాతిప్రవత్యాగము ర్ధమై మీరెల్లప్పుడును విద్యయనుశస్త్రము ను వెంబడి నుంచుకొనుఁడి

ఇట్లు నరాధముఁడగులాలుదాసును యమసదనమునకుఁ బంపి, వానిశరీరమును గుడ్డలో మూటగట్టి హేమమతి యామూ టను గవాక్షముగానుండి వీధిలోఁ బాఱవైచెను తదనంతరము బాలిక మఱి యెవరు రాకుండునటుల మేడత్రోవ లోపల బిగి యించుకొని యిఁక నేమేమి విచిత్రములు జరుగునో చూతమని చేత ఖడ్గమును ధరించి గవాక్షమువద్ద నిలువఁబడెను అంత రాత్రి గస్తి తిరుగు సంరక్షకభటులు కొందఱా మూటను జూచి, విప్పి, దండనాయకుని కుమారునిశవ మని తెలిసికొని, తత్క్షణమే యాసమాచారము దండనాథునికిఁ దెలియఁజేసిరి తనపుత్రునిశవమును జూచి, దండనాయకుఁడు శోకాకులచిత్తుఁ డై, యాశవ మెచ్చట దొరకినదని యాభటుల నడిగెను జామో తియొక్క గుప్తగృహసమీపమున దొరకినదని వారు చెప్పఁగా నతఁడు వెంటనే యావారకాంత యింటికిఁబోయి లాలుదాసుఁ డేఁడియని యడిగెను అందుపై జామోతి నవ్వి యతఁ డొక

క్రొత్తరంభావిలాసములో నున్నాఁడు వెఱవకుఁడి, పలుచుగాలి వచ్చెదనని మేడపైకిఁ బోవుటకు వెడలెను కాని పైకిఁ బోవు త్రోవయె మూసియున్నందున, నెన్ని పిలుపులు పిలిచినను, ఎవ రునుఁ బలుకకపోయిరి అప్పు డామె మఱలివచ్చి యాసంగతియం తయుఁ గొత్వాలుతోఁ జెప్పెను అప్పు డతఁడు కొందఱు భటు లను బిలిపించి, యామేడతలుపులను దీయ యత్నించెను కాని జామోతియింట జరిగిన ఘోరకృత్యము లన్నియు నామేడలో జరుగుచున్నందున నావేశ్యాంగన యెవ్వరికిని దీయ నలవిగాని ఘనతర మైనతలుపు ఆమేడకుఁ బెట్టించి యుండెను కనుకఁ గొత్వాలు చేసినయత్నము లన్నియు విఫలము లయి తలుపు రాకపోయెను అప్పుడు వీధిగోడకు నిచ్చెనవేసి గవాక్షములో నుండి లోపలికిఁ బోద మని నిశ్చయించి యటులనే నిచ్చెన వేసి కొని యొకభటుఁడు పై కెక్కి గవాక్షములోఁ దలఁ బెట్టఁగానె యచ్చట నిలుచున్న వీరమతి తనఖడ్గముతో వానిమెడఁ ద్రుం చెను అంత వానిమొలోఁ బడి, వానిమొండెము వీధిలోఁబ డెను! అందుకు భయము నొందక మఱియొకఁడు పైకిరాఁగా పతివ్రతాతిలక మగుమనచరిత్రనాయిక వానినిగూడ ఖడ్గమునకు బలియిచ్చెను! ఇట్లు పదునొకండుగురు మేటిమగ లాయబలచే నిహతులైరి!! అప్పుడు పై కెక్కుట కేవాఁడును సాహసింపక పోయెను ఇంతలో రెవా ర్తి వ్రాత కాల మగుటవలన గ్రామ ములో నంతయునిండి, యావారవనిత గృహమునకు లోకులు గుంపులు గూడి రానాగిరి ఒకస్త్రీ పండ్రెండుగురుభటులను గూల్చిన దని యంద ఱనుకొనఁగ నాపట్టణపు రాజుకూడ వి=

అతెం డిట్టి విచిత్రమును చూచుట కయి స్వయముగా నచ్చటికిపో యెను అచ్చట నామె చంపినవారి నందఱినిఁజూచి, స్వయముగా నిచ్చెనపైకి నెక్కి, గవాక్షమువద్ద నిలువఁబడి, యిట్లనియె "ఓ యసమాన శౌర్యము గల స్త్రీ! నీవెవ్వరవు? ఇట్లు నాప్రజలను జంపుటకుఁ గారణమేమి? నేనీపట్టణమునకు రాజును నీకెవరైన నపరాధము చేసినపక్షమునఁ జెప్పుము వారిని నేను దండించెదను" అందు పయి "మహారాజా! నేను చావడా కులోత్పన్నుఁడయిన బిరజమహారాజుగారి చెల్లెలను, ధారానగరమునకు నధిపతియైన యుదయాదిత్య మహారాజుగారి కోడలను నాపేరు వీరమతి" అని చెప్పి తనవృత్తాంతమంతయు తన్నుమోసపుచ్చి వేశ్యాంగన యిచ్చటికిఁ దీసికొని వచ్చినవిధమును సవిస్తరముగాఁ జెప్పి, లాలుదాసుని యనుచితకృత్యమును దెల్పి, "నాపాతివ్రత్య రక్షణమున కయి నేను వానిని జంపితిని, నన్నుఁ బట్టుకొనవచ్చిన పదునొకండుగురనుగూడ అందునకే వధించితిని, నేను క్షత్రియకన్యను నాదేహమునందుఁ బ్రాణ ముండువఱకు నన్య పురుషస్పర్శ కానియ్యను" అని స్ఫుటముగా వీరమతి పలికెను ఆమాటలువిని రాజెంతయు సంతసించి "రాజపుత్ర స్త్రీలకుఁ దగినపని చేసితివి, వెడలిరమ్ము, నిన్ను నేను నా పుత్రికవలెఁ బాలించెదను నీపెనిమిటిని వెదకించెదను" అని పలికెను కాని "నాపెనిమిటి వచ్చినఁగాని యీమేడతలుపు తియ్యనని ప్రతిజ్ఞ చేసియున్నాను కనుక మొదట నాపెనిమిటిని దెప్పించినపక్షమున నిమయాజ్ఞ శిరసావహించెదను లేనిపక్షమున నిచ్చటనే దేహము విడిచెదను" అని వీరమతి యుత్తరం మిచ్చెను

అప్పుడు రాజు తనభటులను బంపి వెతకించి, కారాగృహ మునం దున్నజగదేవుని దెప్పించెను భర్తనుజూచి యామె యానందించి, మేడతలుపు తీసి వెలుపలికి వచ్చెను రాజు జామాతిని ఖైదులోవేయించి దాని యిల్లంతయు జప్తుచేయించెను పిమ్మట జగదేవ వీరమతులను దనరథమున నెక్కించుకొని, యింటికిఁ దీసికొనిపోయెను పట్టణపుత్రోవను రథములో నెక్కి వీరమతి పోవుచుండ ననేక స్త్రీలు ఆమెకు వందనములు చేసి, కులాంగనలపాలిటిరాక్షసు లైన లాలుదాస జామాతులను శిక్షించి పట్టణపు పాతివ్రత్యమును రక్షించినమహాపతివ్రత యీమె యే యని వేయినోళ్ళ కొనియాడఁ జొచ్చిరి

రాజుగారు పూర్వపుదండనాయకుని దుశ్చేష్టలను గనుఁగొని యతనిఁదీసి, జగదేవుని బుద్ధిప్రభావములఁ జూచి యతనిని దండనాయకునిగా నియమించెను అధికారము చేతికి రాఁగానే జగదేవుఁడు రాజ్యమునందుఁ గల యవ్యవస్థయంతయు మాన్పి, రాజ్యములో నంతయు న్యాయము జరుగునట్లు చేసెను దినదినము శౌర్యవిద్యాదులచే నతఁడురాజునకు నధిక ప్రియుఁడయ్యెను ఇంతలో వీరమతి గర్భవతియై యామెకుఁ బుత్రుఁడు పుట్టెను అప్పుడు జగదేవుఁడు గొప్పయుత్సవముచేసి యాశిశువునకు జగద్ధవుఁ డని పేరు పెట్టెను ఈసంగతి తన తల్లిదండ్రులకుఁ దెలుపుట కయి యొకదూతను బంపెను ఇట్లు సుఖముగాఁ గాలక్రమణము చేయుచుండఁగా నొకనాఁడొక చమత్కారము జరిగెను అందువలన జగదేవుని కుటుంబమంతయు నాశముఁ జెందునేమో యని భీతిగలిగెను అదియెట్లనిన

జగ దేవునికి నధికారప్రాప్తియైనప్పటినుండియు దుష్టులకు బహు బాధ గలుగుచుండెను కనుక వారందఱును జగదేవునిఁ జంపుట కై యనేకోపాయములఁ బన్నిరిగాని యవియన్నియు నిష్ఫలము లయ్యెను కాని యొకసంవత్సర మాపట్టణమునఁ గత్తెరలుపుట్టి లోకు లనేకముగాఁ జచ్చుచుండిరి ఎన్నియుపాయములు చేసినను గత్తెర యాగకపోయెను అప్పుడు రాజు సర్వప్రజాసంహార మగు నేమోయని భీతిల్లి, తన్ని వారణమునకై యూరిబైటనున్న కాళి కాదేవినిఁ బూజించుటకు రోజును స్వయముగా వెళ్ళుచుండెను ఇట్టి సంకటసమయమున నెవ రేమిచెప్పినను, ఎట్టి యసంభవము లైన దైవికచమత్కారములను జూపినను రాజుగారు నమ్మఁగల రని తలఁచి దుష్టు లొక యుక్తిని గల్పించిరి వారిలో నొకఁ డు కాలికాదేవి విగ్రహమునకు వెనుక నిలువఁబడి రాజుగా రేకాంతముగాఁ బూజచేయునప్పుడు, దేవి పలికినటు లె యిట్లనియె „ ఓమహారాజా ! నీభక్తికి మెచ్చితిని , ఈరోగముపోవుట కొక యుపాయము చెప్పెదను వినుము సర్వసద్గుణ సంపన్నుఁడైన యొక రాజకుమారుని నాకు బలియిచ్చినపక్షమున, ఈ రోగము పోయి నీప్రజలు సుఖింతురు , నీవును నూరేండ్లు రాజ్యముచేసి యా నంద మొందెదవు ” అందుకు రాజు “ఓతల్లీ ! నారాజ్యములో సకల సుగుణములు గల రాజపుత్రుఁ డెవ్వఁడు గలఁడో నీవే యా నతియిమ్ము” అనెను అప్పుడు కాళికాదేవి యిట్లనియె “వత్సా ! నీరాజ్యములో నిట్టి రాజకుమారుఁడు లేఁడని చింతపడకుము నీదండనాయకుఁ డగు జగదేవుఁ డిన్నిగుణములు గలవాఁడు కనుక నతనిని బలియిచ్చిన పక్షమున నీవును, నీప్రజలును సుఖిం

చెదరు ” ఈమాటలు విని రాజు మిక్కిలి ఖిన్నవదనుఁడై
యింటికిఁబోయెను రాజు ఖిన్నవదనుఁ డగుటకుఁ గారణ మేమి
యని, జగదేవుఁడు విచారించి, యాసంగతినిఁ దెలిసికొని, చిన్న
పోవలదనియు, లోకులకొఱకును, రాజుగారికొఱకును, దాను
సంతోషముతోబలి పోయెదననియును, రాజుగారితోఁ జెప్పెను
రాజు వలదని చెప్పెనుగాని యామాటలు వినక జగదేవుఁ డింటి
కిఁబోయి భార్యతో నామాటలు చెప్పఁగా నామె తానును,
దనకుమారుఁడును బలివచ్చెదమని చెప్పెను ఇట్లు లోకహితా
ర్థమై యాత్మదేహములను సమర్పింప నిశ్చయించి యాదంపతులు
తమసొత్తంతయు బీదలకుఁ బంచిపెట్టి,యభ్యంగనస్నానము లాచ
రించి, ప్రాత కాలమున మంగళవాద్యములతో దేవికడకుఁ బోయి
రి దేవికిఁ బూజచేసి, మొదటి పిల్లవానిని, పిదప వీరమతిని,
తరువాత జగదేవుని బలియియ్యఁదలంచిరి ఇట్లు ఆదంపతులు
కృతనిశ్చయులై యున్న సమయమున రాజుగారికి నాసమాచా
రము తెలిసి, వారి నివారించుటకై యతఁడు దేవిగుడికి వచ్చెను
వచ్చి జగదేవుని వలదని రాజు నివారించుచుండఁగా నాదుష్టులలో
నొకఁడు మరల దేవి వెనుకకుఁ బోయి దేవివలెనే యిట్లనియె—
‘ రాజా ! వలదని యతని నివారింపకుము ఈబలివలన నీకుఁ
చాలలాభము గలుగును ” ఈమాటలు వినఁగానే రాజుగారికి
సంశయము గలిగి, దేవి వెనుక వెదకి చూడఁగా నాదుష్టులకృత్రి
మము తెలిసెను ఇదేకథ కొందఱిట్లు చెప్పెదరు జగదేవుఁడును
అతని భార్యాపుత్రులును కాళికాదేవివద్దికిఁబోయి స్వదేహము
లను స్వహస్తములతో బలి యిచ్చికొనిరఁట వీరందఱు మృతు

లయినవెనుక రా జచ్చటికి వచ్చి, వారినిజూచి దు ఖించి, తనదే హమునుగూడ దేవికి సమర్పింపఁ బోఁగా, దేవి ప్రత్యక్షయయి యతని నివారించి, మృతులయి పడియున్న జగదేవాదుల లేపె నఁట ఈ రెండుచరిత్రములలో నేది నిజమై యుండవచ్చునో చదువరులే గ్రహింపఁ గలరు

ఇట్లు దుష్టుల దుర్మార్గత తెలిసినతోడనే రాజుగారు వారికిఁ దగినశిక్షలను విధించి జగదేవుఁడు లోకహితార్థమైయును, రాజ హితార్థమైయును జూపెనసాహసమునకయి యతనికి నేను యిచ్చి నను ఋణము దీఱ నేరదని యెంచి, యతనికిఁ బ్రభావతి యనుతన కొమార్తె నిచ్చి వివాహము చేసెను కూఁతుతో ననేకగ్రామా దుల నల్లునికి వరదక్షిణ యిచ్చెను దుష్టులు జగదేవునకుఁ గీడు చేయఁదలఁచిరిగాని, యందువలన నతెనికి మేలే కలిగెను

ఈప్రకారము జగదేవుఁడు సుఖముగా కాలక్రమణము చేయు చుండఁగా నచ్చట ధారానగరములో ఉదయాదిత్యుఁడు వాఘేలి రాణీగారి కుతంత్రములను గానలేక యామెచెప్పుచున్నట్టురాజ్య ము చేయుచున్నందున, రాజ్యములో నంతయు నన్యాయ ములు జరుగుచుండెను ప్రజ లందఱు అసంతుష్టులై యుండిరి ఈసంగతు లన్నియుఁజూచి దగ్గరనున్న యొక రాజు దండెత్తి వచ్చి, ఉదయాదిత్యునిరాజ్యమును దీసికొని, యతనిని అతని బాంధవుల నందఱిని గారాగృహములో వేసెను ఈసంగతియం తయు జగదేవునికిఁ దెలిసి యతఁడు, మామగారియాజ్ఞ పుచ్చు కొని, బయలుదేఱి, ధారానగరమునకుఁ బోయి, శత్రురాజుల నోడించి, తండ్రిగారిని మరల రాజ్యారూఢునిగాఁజేసెను

అప్పుడు మంత్రిసత్తముఁ డగుధీరసింహుఁడు రాజునకు జగదేవుని సమాచార మంతయుఁ జెప్పి, యతనియం దెంతమాత్రము తప్పులేదనియు, వాఘేలీరాణియొక్క కుయుక్తులే జగదేవుని దుఃఖములకుఁ గారణము లనియుఁ దెలియఁ జెప్పెను అప్పు డుదయాదిత్యుఁడు జగదేవుని గౌఁగిటఁ జేర్చుకొని, ముద్దాడి, యతనిని యువరాజుగా నియమించెను అప్పటినుండి ఉదయాదిత్యమహారాజుగారికి వాఘేలీరాణియం దనసహ్యత గలిగి, యాయన సోళంకీరాణిగారినే ప్రీతితోఁ జూచుచుండెను, కాని వాఘేలిని దిన్నగాఁ జూడవలసినదని పతివ్రతాతిలక మగు సోళంకీరాణి భర్తకుఁ జెప్పుచుండును ఉదయాదిత్యుని యనంతరము జగదేవుఁడు సింహాసనము నెక్కి న్యాయముగా రాజ్యపరిపాలనము చేసెను

జగదేవునకు ముగ్గురుభార్య లుండినను, వారియందఱిలో మొదటినుండి, పతికిఁ బ్రతికార్యమందును సహాయముచేసి, యతనిఛాయవలెఁ దిరిగిన వీరమతియే యతని ముఖ్య మహిషిగా నుండెను కాని యామె సద్గ్రంథములను జదివినదిగనుకఁ గణ్వమహాముని శకుంతలకు నుపదేశించిన

శుశ్రూష స్వగురూన్ కురు ప్రియసఖీవృత్తిం సపత్నీజనే
భర్తృ ర్విప్రకృతాపిరోషణమ యాస్మప్రతీపం గమః
భూయిష్ఠం భవ దక్షిణా పరిజనే భాగ్యే ష్వనుత్సేకినీ
యాంత్యేవం గృహిణీపదం యువతయో వామా కులస్యాధయః *

అను సదుపదేశము ననుసరించి సదాచారిణియై, గృహిణి యన్న సార్థక బిరుదమునువహించెను



రాణీరామాబాయి

"వజ్రాదపి కఠోరాణి మృదూని కుసుమాదపి
లోకోత్తరాణాం చేతాంసి కోహి విజ్ఞాతు మర్హతి ‡

ఈ యసమానసాహసము గలిగిన శూరనారీరత్నము రాజపుత్రస్థానములోని చిత్తూరు సంస్థానాధీశ్వరుఁ డగు మల్ మహారాజుగారి ధర్మపత్ని ఢిల్లీచక్రవర్తులలో నుత్తమోత్తముఁ డని కీర్తినిఁ జెందిన యక్బరుబాదుషాతో జగమల్ మహారాజు సమకాలికుఁడు రాణిరామాబాయి తనబుద్ధిప్రభావముచేఁ బెనిమిటిపయికి వచ్చిన సంకటములను బెక్కునారులు తప్పించెను, గనుక అప్పటినుండి మహారాజుగారు భార్యయనుమతిలేక యేకార్యమును చేయకుండెను

తనసార్వభౌమత్వమును స్థాపించునప్పుడు, అక్బరుబాదుషా యీ చిత్తూరు రాజ్యముపైకి దండెత్తి వచ్చి, నీవు నాసామంతుఁడవుగానుండి నాకుఁ గొంత సాంవత్సరికపు సిస్తు చెల్లించుటకు నొప్పుకొనవలసినది, లేనియెడల యుద్ధమునకు రావలసినది, అని

చ గురులకు సేవఁజేయు, మనుఁగుంబతిఁ జూడుము నీసపత్నులన్,
వరుఁ డలుకన్ వహించినను భర్తృవిరుద్ధవుగాకు మీసునన్,
పరిజనులందుఁ జూపుము కృపంగడుఁ, బొందకుభాగ్యగర్వమున్,
తిరిగిన నిట్లు, కొంతురు సతీత్వము కాంతలు, నింద్య లొండుచోన్

‡ గొప్పవారిమనసు వజ్రమునకంటెఁ గఠోరముగాను, పుష్పమున కంటె మృదువుగాను ఉండును కనుక వారి మనసు ఎవరు కనుఁగొనఁ గలరు ?

జగమల్ మహారాజునకు వర్తమానముచేసెను అందుపయి జగమల్లుఁడు, మాబొందిలోఁ బ్రాణము లుండువఱకు మేము దీనులవలె మీకు శరణుచొచ్చి, మీసామంతులము కానేరము, మీతో యుద్ధమే చేసెదము అని ఢిల్లీవల్లభునికి వర్తమానము చేసి, కోటద్వారము లన్నియు మూయించి, సైన్యసమేతుఁడయి, బురుజులమీఁది కెక్కి శత్రువులతో యుద్ధము చేయసాగెను కాని ప్రతిపక్షు లగుతురుష్కు లధికు లయినందున, క్షత్రియుధైర్య మంతకంతకుఁ దగ్గుచుండెను ఒకనాఁడు జగమల్ మహారాజుగా రొకబురుజుపయినుండి, శత్రువుల యమితసంఖ్యను, అసమానశౌర్యమును జూచి, తాము శత్రువులచే హతులై, తమస్త్రీలందఱును అగ్నిలోఁ బ్రవేశింప వలసినసమయము దగ్గఱకు వచ్చినదని తలఁచి యెంతయుఁ జింతాక్రాంతుఁడాయెను అప్పుడు రామాబాయి సైన్యములోని భటులను ప్రోత్సాహపఱచుచు నచ్చటనే యిటునటు తిరుగుచున్నందున నామె తనపతియొక్క దైన్యమును జూచి, యత్యంతదుఃఖితురాలయి, సంకటమునుండి తొలఁగించుట కొకయుపాయము యోచించి, భర్తతో నిట్లనియె "నేను మాఱురూపముతో శత్రుసైన్యములోనికిఁ బోయి, మనముఖ్యశత్రుఁ డగు అక్బరును జంపివచ్చెదను మనరాజ్యమును రక్షించుకొనుట కయి, యింతకంటె వేరొకయుపాయము లేదు" ఈమాటలు విని రాజు, తనభార్యయొక్క సాహసమున కత్యంతాశ్చర్యముఁ జెంది, "ఇంత గొప్పకార్యము నిచేతఁ గానేరదు" అని ప్రత్యుత్తర మిచ్చెను ఈమాటలు విని రామాబాయి యిట్లనియె "అందునుగుఱించి

మీరు సంశయింప నక్కఱలేదు ఆభారమంతయు నీశ్వరునిమీఁదను నామీఁదను వేసి మీరునాకు అనుజ్ఞ యిండి భర్తయనుజ్ఞచే భార్య యెంత గొప్పకార్యముల నయినను జేయఁగలదు" ఇట్లు భార్యచే ధైర్యముతో వేఁడఁబడినందున జగమల్ మహారాజుగారు కొంచెము యోచించి యిట్లనియె "నీసుకుమారహస్తములచేఁ, కఠినహృదయు లగు శత్రువుల హృదయభేదనము చేయఁగల నని నీకు ధైర్యము గలదేని నియిష్టప్రకారము చేయుము కాని వెంట నొకచిన్నకత్తి గుప్తముగా నుంచుకొనుము, ఎప్పుడయిన మానభంగ మగునట్టిప్రసంగము వచ్చినపక్షమున రాజపుత్రస్త్రీలకు యోగ్య మయిన యాత్మహత్య చేసికొని మానమును రక్షించుకొనుము" పతియనుజ్ఞ దొరికినతోడనే రామాబాయి యత్యంతప్రముదితహృదయ యయి, తనవేషమును మార్చి, కావివస్త్రములను ధరించి, ముక్తకేశిని యయి, పెద్దపెద్ద పూసలహారములను వేసికొని ఫకీరువేషమనఁగా తురకబైరాగివేషము ధరించెను చిన్నఖడ్గము నొకదానిని గుప్తముగా దాచుకొని, ఫడే లొకటి వెంటతీసికొని, యెవరికిఁ దెలియకుండ కిల్లావెడలి, శత్రు సైన్యములోనికిఁ జొచ్చెను అచ్చటి సంరక్షకభటులతో నామె "నేను బాదుషహాను జూచి యాశీర్వదింప వచ్చితిని, నన్నతనివద్దికిఁ దీసుకొని వెళ్ళుఁడి" యని పలికెను ఆమె మృదుమధురవచనములను విని, యామె యెవరోయొక గొప్పఫకీరయి యుండవచ్చునని యెంచి, యామెను బాదుషావద్దికిఁ దీసికొనిపోయిరి అచ్చటికివెళ్లి యామె బాదుషాకుఁ దురష్కులకు యోగ్య మైనరీతిని జోహారులొనరించి, యాశీ

ర్వచనము లియ్యఁ జొచ్చెను ఆమె ముఖలక్షణమును నిరీక్షిం చిచూచి, యక్బరు "నీవేమియిచ్ఛతో నిచ్చటికి వచ్చితివ"ని యడిగెను "హిందూ దేశపుచక్రవర్తు లగుమిమ్ము నాశీర్వదించి, ఈశ్వరభజనచే మెప్పించి బహుమతి పడయవచ్చితిని" అని యామాయబైరాగిని చెప్పెను ఇట్లు చెప్పి యామె ఫడేలువా యించి, దాని కనుకూలముగా నాలాపము చేసి, యొక హిందూ స్థానికీర్తన పాడఁగా, అతిమధుర మయిన యామెకంఠస్వరము విని బాదుషా పరవశుఁ డయ్యెను ఇట్లు అక్బరు తల్లీనుఁడై కనులుమూసికొని చేతులతోఁ బాటకుఁ దాళమువేయుట చూచి, యాయోగిని, మెల్లఁగా కత్తితీసి, బాదుషాగారి కంఠముఁ దెగ వేయ యత్నించెను ఇంతలో గానము ఆగినందున బాదుషా కనులు తెఱచి, ఖడ్గపాణిని యయినయోగినినిఁ జూచి, ఆమె చేయఁదలఁచినపని యెఱిఁగి యుక్తితో నామెచేతిలోని కత్తి గుంజుకొనెను

ఇట్లు తనమనోరథము విఫలముకాఁగా, రామాబాయి యేమియుఁ దోచక దిగ్భ్రమఁజెంది నిలిచి యుండెను అప్పుడు అక్బరు 'నీగానమునకు మెచ్చితిని, నీకేమి కావలయునో యడుగుకొనుము, నీయపరాధము క్షమించితిని అని" పలికెను ఆపలుకులు విని రామాబాయి తనవృత్తాంతమంతయు బాదుషాకుఁ దెలిసి, "ప్రాణములకాశపడక నేనిచ్చటికి వచ్చినాను, నాయుద్దేశము పలించినదికాదు కనుక నేను మరల మాసైన్యములోకి పోవొల్ల ఎవరిచేతనయిన నాశిరస్సు తెగవేయింపుఁడి ఇదే నాయిచ్ఛ అనిచెప్పెను ఇట్టి ప్రగల్భవచనముల కాశ్చర్యపడి, ఉదా

రుఁ డగు ఢిల్లీశ్వరుఁ డిట్లనియె "నీవెందుకొఱకువచ్చితను, శూరు లగు నాభటు లొకయుబలపై తమశస్త్ర నిపుణతఁజూపరు నే నిచ్చటికి స్త్రీలతో యుద్ధము చేయుటకై రాలేదు" ఇట్లు పలికి ఆయసమానుఁ డగుబాదుషా, తనముఖ్యసేవకులను వెంటనిచ్చి రామాబాయిని జగమల్ వద్దికిఁ బంపివేసెను!

ఇట్లు భగ్నమనోరథమై తిరిగివచ్చినతరువాతఁగూడ రామాబాయి ధైర్యమును విడువక భర్తతో నిట్లనియె "ప్రాణేశ్వరా! ఈతుచ్ఛులచేత మనము౦ఏఱము కోలుపోవుసమయము తటస్థించినది కాని మనము ప్రాణావసానపర్యంతము దీనత్వముఁ జెందక వైరులతోఁ బెనఁగులాడి స్వర్గసుఖము అనుభవించెదము" ఇటు లనేకరీతుల బెనిమిటికి ధైర్యము చెప్పి యుద్ధము జరుపుచుండెను

ఒకనాఁ డక్బరుసేనలు నిచ్చెనలు వేసికొని బురుజులపై నెక్క యత్నింపుచుండ వారిని వారించి, యనేకులను క్రిందపడవేసి, తమ సైన్యములను ప్రోత్సాహపఱచుచు తటిత్తోయదములవలె బురుజులపై రామాబాయిగారును, జగమల్‌గారును తిరుగుచుండిరి అప్పుడు తురకసైన్యములోనుండి వచ్చిన యొకబాణము తగిలి జగమల్‌మహారాజు గతప్రాణుఁ డయ్యెను అది చూచి క్షత్రియు లందఱు తమప్రాణముల కాశపడక కిల్లానుండి వెడలి, బురుజుల పైని నిలిచి, అక్బరుసైన్యముపై నిప్పులు కురియింపసాగిరి ఇంతలో మ్లేచ్ఛసైన్యములో నంతటను మహారాజు చచ్చినసంగతి తెలిసి, వా రందుకు సంతసింపుచు కిల్లాలోనికి నెప్పుడు చొచ్చెదమాయని యోచించుచుండిరి అంతలో నొక ద్వారమునుండి,

యనేక క్షత్రియసైన్యములు వెడలి, బాదుషాసైన్యములపైఁ బడి యార్చి వేర్చెను అప్పుడు వారిలక్షణము చూడఁగా, వారు మరల లోనికిఁ బోదుమను ఆశ లేక, కన్నుల నిప్పులు రాల్చుచు, వీరావేశపరవశులయి, పగరపై నెగిరి యొక్కొక్కరు పదుగురేసి ప్రతిభటుల ప్రాణములఁ గొనుచుండిరి వారి రౌద్రావేశము చూడఁగా తురక లప్పుడే నిశ్శేషు లగుదురని తోఁచెను ఈసైన్యములో అందఱికంటె ముందుఁ బురుషవేషమున నసమానరణ ప్రియత నుఁ జూపుచున్నది పతివిరహితయగు రామాబాయియే! పతిప్రాణములకు మారుగా బాదుషాప్రాణములు బలి యియ్యకపోయినయెడల తనజన్మము వృథాయని యెంచి, త్రిపురమర్దని యవతారమును ధరించి, యెదురుగ వచ్చినవారి నందఱిని ఖడ్గమునకు బలి యిచ్చుచు, నొక్కొక్కయడుగు ముందుకు నతిత్వరగాఁ బోవుచు, ఎట్లైన బాదుషాను సమీపించి, యతని శిరము తన చేతి ఖడ్గముతో నఱకవలెనని యత్నించుచుండెను ఆమె, నడుమ వచ్చిన ప్రతిభటుల రక్తముతో స్నానము చేయుచు, ప్రతిభటుల ఆయుధములచే శరీరముపై పెక్కుగాయములైనను, తనప్రయత్నములను వదలక, రాజమందిరద్వారమువఱకుఁ బ్రవేశించెను! అచ్చటికిఁ బోవువఱ కీమెబలము చాల తగ్గినందువలన నచటి భటు లామెను బట్టుకొని అక్బరువద్దికిఁ దీసికొనిపోయిరి ఆమె సాహసధైర్యశౌర్యాదులు వినియుఁ గనియు బాదుషా యత్యంతాశ్చర్యము నొంది, యిట్టి శూరనారీమణిని గాంచుట దుర్లభమని యెంచి, సమీపవర్తినులగు పరిచారికలను పిలిచి, ఆమె శరీరమునందలి గాయము లన్నియు కడిగి, ఔషధోపచారము

చేయుఁడని యాజ్ఞాపించెను ఇట్లప్పట కొన్నిరోజులవఱకు ఉప
చారములు జరిగినతరువాత, ఆమెగాయములు చాలవఱకు మాని,
యామెకుఁ బూర్వబలము వచ్చెను అంతట నామె యొకరోజు
బాదుషాను చూడవలయునని యిచ్ఛ దెలుపఁగా నామెను,
బాదుషాముందటికిఁ దీసికొనిపోయిరి అప్పు డామె నిర్భయ
ముగా బాదుషాతో నిట్లనియె "నేను అనేక పర్యాయములు
నిన్నుఁ జంపఁ బ్రయత్నించితిని కాని యీశ్వరేచ్ఛ వేరుగా
నున్నందున నాప్రయత్నములన్నియు నిరర్థకము లయినవి నా
ప్రాణము లున్నయెడల ఎన్నటికైనను నాపెనిమిటిని జంపినపగ
సాధింపకపోను కాన ఇప్పుడు నేను నీచేతఁ జిక్కినందున ఈనారి
క్షమకుఁ బాత్రురాలను కాను మరణమునకును నేను వెఱచుట
లేదు ప్రాణేశ్వరుని సమీపమునకుఁ బోవలె నన్నయిచ్ఛ నన్ను
త్వరపెట్టుచున్నదిగనుక, మీరు తమ సేవకులలో నెవరికైన నన్ను
త్వరగా యమసదనమునకుఁ బంపుటకు ఆజ్ఞ యియ్యవలసినది"
ఇట్టి ధీరోదాత్తవచనములు విని అక్బరుబాదుషా కొంతసేపు
చింతాక్రాంతుఁడయి, ఆమెతో నిట్లనియె 'ఓ! శూరనారీరత్న
మా! ఇంతపతిప్రేమ గలిగినట్టియు, శౌర్యము గలిగినట్టియు నీమీఁ
ద నాశస్త్ర మెట్లాడును' నేను శూరపురుషులతో యుద్ధము చే
యుదునేకాని, స్త్రీలకొకముల్లయినను దాకనియ్యను నీపెనిమిటి
గతించినందునకయి నాకును మిక్కిలి వ్యసనముగా నున్నది మిమ్ము
ను మా అంకితులను జేయుట మాపనిగాని, మిమ్మును జంపుట మా
ముఖ్యోద్దేశము కాదు అయినను జరిగిపోయినసంగతికి దుఃఖించిన
ప్రయోజనము లేదు ఇప్పటి కయినను మీరు నేనన్నప్రకారము

నాకువశ్యులయి మెలఁగుదురేని, ఈయుద్ధము ఆపివేసి మీ దేశవా సులకందఱికి అభయ మిచ్చెదను" ఇందుకు రామాబాయి యిట్లనియె "ఈచిత్తూరు సంస్థానములో క్షత్రియు లుండువఱకు ఈ రాజ్యము మీచేతఁ జిక్కనేరదు రాజపుత్రులబొందిలోఁ బ్రాణము లుండువఱకు వారందఱు మీతో యుద్ధము చేయుదురుగాని, దీను లయి మీకు శరణు రారు వారందఱు నిహతు లయిన తరువాత మీరు మీయిష్టప్రకారము చేసికోవచ్చును" అప్పు డక్బరు "మీరు మ్లేచ్ఛులు దుష్టులని మమ్మును నిందించెదరు కాని మీయందును మాయందును గల భేదము చెప్పెదను వినుము నీవు నన్నుఁ జంపుట కనేక యత్నములు చేసితివి ఇప్పటికిని నీవు నన్నుఁ జంపుటకు కృతనిశ్చయురాలవుగానే యున్నావు నేను మీహితము కొఱకయి చెప్పిన మాటలు నీవు వినుచుండ లేదు నీ విన్నిసారులు నాచేతఁ జిక్కినను నిన్ను శిక్షింపక నేను విడిచిపెట్టినాను ఇందువలననే మీ క్రూరతయు మానాథుత్వమును దేటపడుచున్నవి" అని చెప్పి, ఆమెను బల్లకిలో నెక్కించుకొని, కిల్లాలో విడిచిరండని సేవకులకు నాజ్ఞాపించెను అప్పుడు రామాబాయి తన ప్రయత్నములన్నియు నిరర్థకము లయినందుకుఁ జింతించుచు, స్వజాతినింద వినినందువలన రోష మావహిల్ల కన్నులబాష్పకణము లొలుక, పంజరములోఁ జిక్కినపులివలె నేమియుఁ జేయలేక కిల్లాద్వారము సమీపించి తనబిడ్డలకడఁ జేరెను అంత నామె యిచ్చట కిల్లాలో నున్న రాజపుత్రుల నందఱిని బిలిపించి, యొకగొప్పసభ చేసి, "ఓ! క్షత్రియవీరులారా! ఇదివఱకు మీరు మాసంస్థానమును

రక్షించుటకయి సింగములవలెఁ బోరాడితిరి మీబాంధవులలో ననేకులు ఈయుద్ధమున మృతులయిరి ఇంతచేసినను మనము గెలుతు మన్నయాశ అడుగంటినది కొద్దిరోజులలోనే మ్లేచ్ఛులు కోటలోనికిఁ జొరఁబడుదురు కాని నీఁక ప్రాణముల కాశపడక మీశౌర్య మంతయుఁ జూపి వీరశయనము నొందవలసినది ఇదియే క్షాత్రధర్మము” అని వారికి నుత్సాహము కలుగునట్లు సంభాషించెను అందుకు వారందఱును సంతోషముతో యుద్ధము నకు సన్నద్ధు లయిరి కాని వారిలో నొకసర్దారుఁడు “ తల్లీ ! మన మిట్లు వ్యర్థముగాఁ బ్రాణములఁ గోలుపోవుట కంటె బా దుషాగారితో సంధిచేసి రాజ్యమును సంరక్షించుకొనుట మేలు” అని పలికెను ఆమాటలు విని రాణీరామాబాయిగా రసహ్యపడి, కన్నుల నిప్పులురాల క్రోధాయమానమానస యయి యాసర్దా రునిఁ జూచి, “నాప్రాణవల్లభునిఁ జంపినదుష్టునితో సంధిచేయు మని చెప్పుటకు ని కెట్లు నోరాడెను ? నీముఖము చూడ నొల్ల ను ఈక్షణమే నాయెదుటనుండి వెళ్ళిపొమ్ము” అని పలికెను ఇట్లామె పలుకఁగా నక్కడ నున్నవారందఱును వాని నత్యంత తిరస్కారదృష్టితోఁ జూడ వాఁడును మిక్కిలి లజ్జితుఁడయి తల వంచుకొని తొలఁగి చనెను

అంత నామె వారలనందఱినిఁజూచి, వారి స్వామిభక్తికి మెచ్చి “మీరందఱు క్షత్రియధర్మమును ఎఱుఁగుదురు శత్రు వెంతమంచివాఁడయినను, మనస్వాతంత్ర్యమును నష్టము చేయు టకయి వాఁడు వచ్చినప్పుడు, మనము వానితో యుద్ధముచేయ వలసినదేకాని, సంధిచేయకూడదు క్షత్రియునకు యుద్ధమందుఁ

జచ్చుట వివాహముతో సమానము, సంధిచేసి బ్రదుకుట చావుతో సాటి కాన నుత్తమక్షత్రియు లగు మీ రెట్టిమరణము కోరవలయునో నేను వేరుగఁ జెప్ప నక్కఱలేదు" అని ముచ్చటించెను అందుపై సర్దారు లందఱును ఏకముఖముతో, మేమందఱము మారాణికొఱకును, రాజ్యముకొఱకును ప్రాణముల యం దాశయుంచక వైరులతోఁ బోరాడి భూదేవికి రక్తస్నానము చేయించి, మాశిరములను అర్పించెదము, అని గర్జించిరి ఆగర్జనకు నెంతయు సంతసిల్లి రామాబాయి వారినందఱిని, యుద్ధమునకుఁ బంపెను అట్లు వారు దండు వెడలినతరువాత, రామాబాయి, తమకుమార్తె లగుచంద్రావతి, లీలావతులను బిలిచి తనతోడ వారిని పరలోకయాత్రకు రమ్మని యెట్లు చెప్పుదు నని విచారపడుచుండెను ఇంతలో వారిరువురు సంగతు లన్నియు విని తల్లివద్దికి వచ్చి కూర్చుండిరి వారిలోఁ బెద్దకూఁతురివయస్సు పదునేడుసంవత్సరంబులును, చిన్నకూఁతురివయస్సు పదునేను సంవత్సరములును యౌవనావిర్భావముచే నత్యంత సుందరముగాఁ గానఁబడుచున్న కొమార్తెలను జూచి కొంతసేపామెకు నేమియు పలుకుటకు నోరాడకపోయెను కొంతసేపటికి నామె ధైర్యము తెచ్చుకొని పుత్రికలతో నిట్లనియె "నే నెన్ని ప్రయత్నములుచేసినను దుర్భాగ్యవశమున మనకు జయము కలుగక తురకలచేతులలో మనము పడవలసి వచ్చినది కనుక మన మందఱము అగ్ని దెవుని ఆశ్రయించి, అపవిత్రులయినతురకలచేతులలోఁ జిక్కక, శాశ్వతసుఖము గలస్వర్గమున కేగి సుఖింపవలయునని నేను నిశ్చయించినాను కనుక మీ రీలోకములోనే

యుండి యనేకదుఃఖములను అనుభవింపఁ దలఁచెదరో, లేక పతి ప్రాణములుపోవు పరమపదమునకుఁ బోవఁదలఁచెదరో, స్వరగాఁ జెప్పఁడి" అందుకుఁ జంద్రావతి మిక్కిలి యుత్సాహముతో "అమ్మా! మేమురాచకన్నెలమై ప్రాణములు దాచుకొనుటకు యత్నించెదమా? ఇట్టిస్థితియందుఁ బ్రదికియుండి తురకలచేతుల లోఁబడి మానభంగమును బొందుట మాకెల్ల ఇష్టమగునా? మనపూర్వులందఱు ఇట్టిసంకట సమయములందుఁ జేసిన సత్కృత్యమునే చేయుటకు మేమును సిద్ధముగా నున్నాము" అని చెప్పెను ఆబాలికయొక్క ధీరవచనములు విని రామాబాయి మిక్కిలి సంతసించి, వారిని కౌఁగిలించుకొని, యిట్టిసుగుణవతు లీజగమున నుండినపక్షమున నెట్టిమహాకార్యములు చేసియుందు రో యని తలఁచి, కన్నులబాష్పబిందువులుగార కొంతసేపు దుఃఖించెను అప్పుడు బాలికలుగూడ ఆర్తినాదము లెసఁగ నేడ్చిరి ఇట్లు కొంతసేపు మనోదుఃఖము బాష్పరూపముగ వెలువడిన తరువాత, రామాబాయి దుఃఖమున ఆఁపుకొని బాలికలకు ధైర్యము చెప్పి వారిఁ నోదార్చెను వారినిఁ దీసికొని రాజపుత్రులు యుద్ధమునకు సన్నద్ధులయియున్నచోటికిఁ బోయి వారిలోఁ బ్రతి వానికి నుత్సాహము గలుగుమాటలుమాట్లాడి, "రేపు ప్రాత కాలమున మీరందఱు, ప్రాణములు పోయినవని యెంచి, శత్రుసేనలతో యుద్ధము చేసి ముక్తి వడయుఁడి' అనిచెప్పి, వారిభార్యల కడకుఁబోయెను పురుషులు యుద్ధమునకుఁ బోయినతోడనే వారి స్త్రీలు ఎవరిక వారు చితులమర్చుకొని, అందు కూర్చుండి, నిప్పు ముట్టించుకొని పతివ్రతలపదవికిఁ బోవలయుననియు, తురకలు

కిల్లాలోకి వచ్చునప్పటికి నచ్చట మంటపొగలును, భస్మరాసులును తప్ప మఱేమియు నుండకుండ చేయవలసినదనియు నావీరపత్నులకు రాణిగారాజ్ఞాపించి స్వమందిరమునకుం బోయిరి స్వమందిరమున రాత్రి అంతయు రాణీగారు ఈశ్వరునిఁ బ్రార్థించుచుండిరి కడమ స్త్రీలందఱును తమతమ యత్నములలో నుండిరి

తెల్లవారువఱకు రాజపుత్రు లందఱు యుద్ధసన్నద్ధులై యొకరొకరుగా వెలి కోటద్వారము సమీపమున గుంపులుగూడిరి అప్పుడు వారిమనోవికారము లన్నియు నేకీభవించి శత్రుసంహారేచ్ఛయందుఁ గలిసినందున వా రప్పుడు ప్రత్యక్షకాలాంతకుల వలెఁ గానఁబడుచుండిరి వారిభార్యలు తమప్రియపతులయొక్క కడసారిదర్శనము చేసికొని పోవలయునని యెంచి, అచ్చటికి వచ్చి యిప్పుడు తప్పిన మరల నగుపడరని యెంచి తమప్రియపతులను, పుత్రులను, అన్నలను, దమ్ములను, గౌగిలించుకొనుచు, ముద్దాడుచు, మ్రొక్కుచు, తనివి తీరకుండ చూచుచుండిరి వారిమధ్య వారికందఱికిఁ బూజ్యురాలగు రామాదేవి తనకొమార్తెల యిద్దరిని ఇరుప్రక్కల నుంచుకొని యిక్కలి ఖేదముద్రతో నానవీరులను, వీరపత్నులను జూచుచుండెను ఇట్లొకముహూర్తము వఱకు అచ్చటపురుషులును స్త్రీలును గొల్లు మని రోదనము చేసిరి ఇంతలో రామాబాయిగారు ధైర్యము తెచ్చుకొని, స్త్రీ సమూహములోనుండి వెడలి వచ్చి దీర్ఘ స్వరముతో "ఓ రాజపుత్రులారా! మీరు మీశరీరముతో మీ స్త్రీలయొక్క మానముగూడ మ్లేచ్ఛులకు నొప్పగింప, నిశ్చయించితిరా యేమి" అని పలికెను ఈమాటలు కర్ణశూల

మువలెం దోచినందున "అట్లుకాదు అట్లుకాదు" అన్నశబ్ద మంతటి నోటినుంచి వెడలెను "అట్లైనరోదనము చాలించి పురుషులు యుద్ధమునకును స్త్రీలు అగ్నిప్రవేశమునకును వెడలవలయును విలంబము చేయవలదు" అని రామాబాయి యాజ్ఞాపించెను యజమానురాలి యాజ్ఞ యైనతోడనే, పురుషులు తమఖడ్గకార్యమునకును స్త్రీలుతమ యగ్ని కార్యమునకును వెడలిరి

అచ్చట తురుష్కులు ఆరోజున కిల్లాద్వారము లెట్లైనం బగులకొట్టుకొనిలోనికిం బ్రవేశింపవలయు నని యత్నించుచుండిరి అంతలో కిల్లాయొక్కపూర్వద్వారకవాటముఁ తెరచుకొని వేలకొలంది రాజపుత్రులు 'హరహరమహాదేవ' యన్న రణనాదము చేయుచు వెడలిరి! వారి భయంకరమైన యుగ్రతను జూచి తురుష్కులు కొంత వెనకకు జరిగిరి, కాని మరల ముందుకు వచ్చి మొగలుఁ పోరాడసాగిరి వారికప్పుడు ఘోరయుద్ధము జరిగెను ఒకవైపు హతాశు లయినను శౌర్యముతోఁ బోరాడువారును, రెండవవైపు కొద్దిగా గెలిచినయెడల మనమే రాజులమన్న నిశ్చయముతో, బోరాడువారును గలిగియున్న యారణము పదునెనిమిదవ నాటిప్రాత కాలమందలి భారతయుద్ధమును బోలియుండెను హిందువు లొకవయిపునను దురుష్కు లొకవయిపునను తమ శౌర్యాతిశయమంతయుం జూపుచుండిరి ఈరాజపుత్రుల నెటులనైన గడచి కిల్లాలోనికిం బోవలయు నని తురకలు ఘోరముగాం బోరాడుచుండిరి ఆరెడిదీపమునకుం గాంతి

హెచ్చునన్న నామెతచొప్పున రాజపుత్రుల వీరావేశ మంత కంతకు హెచ్చుచుండెను ఇట్లు కొంతసే పిండారులను నుగ్గు చేసికొని ఎనుంగుపెంటలు కావించిరి తరువాత తురకలసైన్య ములు నలుదిక్కులనుండి యెక్కి వచ్చిన రాజపుత్రులపైఁ గవియఁగా రాజపుత్రు లనేకులు గతప్రాణులైరి ఇట్లు అనేక రాజులు క్రమక్రమముగాఁ గూలుచున్నను రాజపుత్రులు శత్రు లకు వెన్నిచ్చి పారరైరి ఇంతలో సాలంగారుఁ డనురాజ పుత్రుల ముఖ్య సర్దారుఁడు పడెను అతని మృత్యువుఁ జూచి మిగి లిన రాజులందఱు ధైర్యము విడిచి యుద్ధపరాఙ్ముఖు లగుటకు యత్నించు చుండిరి కాని వారినందఱిని మఱల యుద్ధమునకుఁ ద్రిప్పుట కొక వింత జరిగెను అందుచే వారందఱు మఱలి తిరిగి యుద్ధమునకుఁ బ్రవృత్తులైరి ఆవింత యేదన —

ఈయుద్ధము జరగుటకుఁ గొద్దిరోజులు పూర్వము పదునెని మిది సంవత్సరముల రాజపుత్రునికిని పదునేను సంవత్సరముల బాలికకును వివాహమాయెను యుద్ధమునకుఁ బ్రారంభ మయి నదినమున నాకుఱ్ఱవాఁడు ఖడ్గము తీసికొని యుద్ధమునకు బయ లుదేరెను అపు డానవోఢాబాలిక తనభర్తతో యుద్ధమునకుఁ బోయెద నని సన్నద్ధురాలాయెను పోవలదని యెవ రెంతచెప్పి నను వినక, తనపతి దేహమువాల్చినచోటనే తన దేహమును వాల్చెద నని దృఢముగాఁ బట్టుపట్టెను ఇట్లుకోడుకుకోడండ్ర నిశ్చయమును జూచి యాపిల్లవానితల్లి సంతసించి, వారికిఁ బ్రో త్సాహము కలుగునటుల ననేకవచనములు చెప్పి, వారిచేతికి ఖడ్గముల నిచ్చి కొంతదూరమువఱకు వారినిఁ బంపి తిరిగిపోయెను

వెనుక వర్ణించినట్లు, కొందఱు రాజపుత్రులు యుద్ధరంగమునుండి పాఱి వచ్చుచున్నసమయమున, ఈనూతన బాలదంపతులు రణములోనికిఁ బ్రవేశించిరి వారు శత్రుసంహారము చేయుటను జూచి పాఱిపోవుచున్న క్షత్రియులు సిగ్గుపడి, మఱల యుద్ధములోనికిఁ జొచ్చిరి ఆబాలుఁడును, వానిభార్యయు ననేకులనుయమసదనమున కనిచి తుదకు వారును వీరస్వర్గసుఖము ననుభవించుటకయి యుద్ధరంగములో పాతులయిరి తరువాత తురకలు హతశేషు లయినక్షత్రియుల నొక్కొక్కరిని జంపి కోటలోనికిఁ బోవుటకు సిద్ధ మయిరి

కొన్నిదినములక్రిందట సౌఖ్యమున కాటపట్టయినజగమల్ మహారాజుగారికోట అప్పుడు దుఃఖమునకుఁ బుట్టినిల్లాయెను! రాజగృహమువద్ద, చిచ్చు నాయగ్గి సిద్ధముచేసికొని రాణిరామాబాయిగా రిరుప్రక్కల నొక్కొక్కరొకమాత్ర నుంచుకొని, ఇతర రాజస్త్రీలతోడ మిక్కిలివిచారముతోఁ గూర్చుండియుండెను వారందఱు కొంతసేపు రాజపుత్రులకు జయ మిమ్మని యీశ్వరుని ప్రార్థించి, తల లెత్తి యేమి వార్తయని యెదురు చూచుచుండిరి ఇంతలో శరీర మంతయు రక్తముతో నిండి, లెక్కలేని గాయములచే బాధపడుచున్న పురుషుఁ డొకఁడు మహావేగముతో నచ్చటికి వచ్చెను వానిని గుర్తించి రామాబాయి "ఓరామసింగా! జయమేనా?" అని యడిగెను ఇంతలో నాపురుషుఁడు నిలువలేక భూమిపైఁ బడి, తలయెత్తి రామాదేవికి వందనము లాచరించి "అమ్మా! ఇంకెక్కడి జయము? ఆయుధము పట్టుకొనుశక్తి మాచేతులలో నున్నంతవఱకు మేము పోరాడి,

వైరుల పీనుఁగు పెంటలు చేసితిరి కాని మీదురదృష్టమువ లన మనవారందఱు మడిసిరి ఒక రిద్దఱున్నవారు, కాని వారును మృతు లయినవారే యని తలంపవలసినది తూర్పుద్వారము వద్దఁ బడిన పీనుఁగులగుట్టును గొద్దికాలములోఁ దీసివేసి తురకలు కోటలోనికి రాఁగలరు ” అని చెప్పి మాటాడలేక కొంత కొట్టు కొని ప్రాణములను విడిచెను

వాఁ డట్టి కర్కశ మయిన వర్తమానము చెప్పి ప్రాణము విడుచుటచూచి, రాజపుత్రస్త్రీల నందఱిని జూచి యామె యిట్లనియె “అక్కలారా' ప్రాణసమాను లగు మీపతులును, దమ్ములును, బుత్రులును యుద్ధములోఁ జచ్చి స్వర్గమునకుఁ బోయిరి వారియంశము మీయందుఁ గలదు ఇఁక నాలస్యము చేసిన యెడల వీరకాంతలు వీరమాతలు అగు మీరు మ్లేచ్ఛులచేఁ జెర పట్టఁబడి దూషిత లగుదురు, వారికి దాసీ లయి యుండవలసి వచ్చును ఈశబ్దోచ్చారణయే నాకెంతయో శ్రవణ కఠోర ములుగా నున్నవి కనుక శీఘ్రముగా నగ్నిలోఁ బ్రవేశింపుఁడి ఇటులఁ జేసినచోఁ దప్పక స్వర్గసౌఖ్య మనుభవించెదరు ” ఈ మాటలు విని యందఱును మేము సిద్ధముగా నున్నారమని యరచి తమతమ పసిపిల్లలను తీసికొని అగ్నిలో దుముకుటకు సన్నద్ధలైరి ఇంతలోఁ దూర్పు ద్వారములోఁ బ్రవేశించిన తురకల “దీఁ దీఁ” అన్నరణఘోష వినఁబడినందున, స్త్రీలందఱును, ద్వరపడి చితులపై నెక్కి, చితులకు నిప్పు ముట్టించిరి క్షణములో కోట అంతయు నగ్నిమయ మాయెను మండుమంటల దాహమునకు తాళఁజాలక తురకసైన్యములు వెనుకకు జరి

గెను కాని యొక రాజపుత్ర స్త్రీయయినను మంటలోనుండి పారిపోనే కాదు మంట లన్నియుఁ జల్లారినతరువాత అక్బరు బాదుషా కోట చూడవచ్చెను అప్పుడు కోట జనశూన్యమయి, నిశ్శబ్దమయి, మహాభయంకరమయి తోఁచెను భస్మములై పడియున్న యార్యవీరాంగనలను జూచి ఆబాదుషా మిక్కిలి దుఖించి "పాతివ్రత్యము రక్షించుకొనుటలో ఆర్యస్త్రీలతో సమానమె స్త్రీలునురారు, వీరే యుత్తమోత్తమ పతివ్రత" లని పలికెను

ఈ చరిత్రమునందు పతి భక్తి ధైర్య సాహసములను గుఱించి చరిత్రనాయిక యగు రామాబాయిని, పాతివ్రత్యరక్షణమునందుఁ గల తత్పరత్వవిషయమయి రాజపుత్ర స్త్రీలను, స్వదేశాభిమానమును గుఱించి బాలదంపతులను, ఔదార్యమున కయి అక్బరు బాదుషాను వేయినోళ్ళ గొనియాడవలయును!



కుమారీ ప్రేమదేవి.

"భవో౽హి లోకాభ్యుదయాయ తాదృశాం" *

ఈమె ఢిల్లీనగరమునందు ౧౮౭౬ వ సంవత్సరము ఆగష్టునెల ౧౬వ తేదిని జన్మించెను. ఈమె తండ్రిగారగు దేవీప్రసాదుగారు, ఇంజినీరింగు ఇలాఖాలో అసిస్టాంటు ఇంజనీరుగా నుండిరి. దేవీప్రసాదుగారికి స్త్రీవిద్యయందభిమానముగలదు గనుక ఇతరులవలె వారు పుత్రికాజన్మమునకు దుఃఖించినవారు కారు. ఈ భరతఖండమునందలి స్త్రీల దురదృష్టమేమో కాని ఆడుపిల్లపుట్టినదని విన్నతోడనే, యేదో యొక గొప్పసంకటము సంప్రాప్తించినట్లు తండ్రియు, ఆప్తులును చింతాక్రాంతులయ్యెదరు. బారసాల మొదలైన వేడుకలంతగా చేయరు. ఆడుపిల్లలను ఎత్తుకొని ముద్దాడనని దీక్షవహించిన దీక్షితులుగూడ మన దేశమునందు అనేకులు గలరు. ఇట్లు బాలికాజన్మమత్యంత అశుభప్రదమని జనసామాన్యులెంచెదరు. ఇట్లెంచుటకు, స్త్రీవిద్యాభావమువలనను, స్త్రీస్వాతంత్ర్యాభావమువలనను హిందూసుందరీమణులకుం గలిగిన దురవస్థయే ముఖ్యకారణమని తోచుచున్నది. ఈ దేశములోపల స్త్రీ పరంపరాభివృద్ధియై "పుత్రేణదుహితా సమా" యన్న పురాతనవచనము సత్యమని మాదేశస్థులు శీఘ్రకాలములోనే యెంచుదురుగాక. పుత్రజన్మోత్సవమునలెనే పుత్రికాజన్మోత్సవముకూడ ఆనందముతోం జేయుదురుగాక.

---

* "ఇట్టివారిజన్మము లోకహితముకొఱకే"

దేవీప్రసాదుగారు, స్త్రీవిద్యాభిమానులని వెనుక వ్రాసియుంటిని. ప్రేమదేవి యైదుసంవత్సరము లది కాఁగానే యామెను తండ్రి కుమారీవారి శాలకుఁ బంపెను. దేవీప్రసాదుగారి భార్యయు విద్యాన్విత యైనందున ఆమె తన కూఁతునకు విద్య గఱపుచుండెను. ఇట్లు పాఠశాలయందును, ఇంటను విద్య నేర్చినందున ప్రేమదేవికి నేడు సంవత్సరముల ప్రాయము వచ్చువఱకు నాగరీ భాష సంపూర్ణముగా వచ్చి, సంస్కృతమునందుకూడ కొద్దిగా ప్రవేశము గలిగెను. అంత నింటిలో నొక యుపాధ్యాయుని నియమించి, ఆమెకు ఇంగ్లీషు నేర్పఁగా బుద్ధి సూక్ష్మతవలన నామె తొమ్మిదిసంవత్సరముల ప్రాయమువఱకును నింగ్లీషు పుస్తకములు నాల్గు నేర్చుకొనెను! దినదిన మామె విద్యయం దధికప్రీతి గలదై జ్ఞానాభివృద్ధిఁ జేయుచుండెను.

బాల్యమునుండి, యీయామె ఈశ్వరునియం దధిక విశ్వాసము గలిగి ప్రవర్తించుచుండెను. ఈశ్వరుఁడు సకలమానవుల ప్రార్థనలను విని వారివారి మనోరథములు పూర్తి చేయు నని యీయామె నమ్మియుండెను. ఇట్లు నమ్మి ప్రతిదినము ప్రాతస్సాయంకాలములయందు నీశ్వరునిఁ బ్రార్థించును. ఈమె భక్తిఁ జూచి తల్లిదండ్రు లెంతయు సంతసిల్లిరి. ఇట్లు పదునొకండు పండ్రెండు సంవత్సరముల ప్రాయము వచ్చునప్పటికి ధర్మశ్రద్ధ హెచ్చి ఆమె ధర్మగ్రంథముల ననేకములను శోధించెను. తుదకు జగత్తులోని సౌఖ్యము లన్నియు తుచ్ఛము లనియు, ఈశ్వరభజనమునఁ గలిగినట్టియు పరోపకారమువలనఁ గలిగినట్టియు సౌఖ్యమే నిజమయిన సౌఖ్య మనియును, ఆమె నిర్ధారణము చేసి, అట్లు ప్రవర్తించు

టకు నిశ్చయించెను ౧౮౮౨ వ సంవత్సరమున ఎస్ ఎస్ అగ్నిహోత్రియను ధర్మశీలుఁ డొకఁడు దేవధర్మమను నవీన ధర్మమును స్థాపించి, అందునుగుఱించి లోకుల కుపదేశము చేయుచుండెను ఈ సమాచారము ప్రేమదేవిగారికిఁ దెలిసి ఆమహాత్మునిఁ జూచుట కామెకు నిచ్ఛగలిగెను ఇట్లు ఇచ్ఛగలిగిన కొద్ది దినములలోనే యామె తండ్రిని అగ్నిహోత్రిగా రున్న గుజరావలి యనుగ్రామమునకు మార్చిరి అచ్చట నగ్నిహోత్రిగారి యుపదేశమున నామె యంత కరణము అతిశుభ్రము కాఁగా ఆమె తన జన్మమంతయుఁ బరోపకారములోనే వ్యయపఱుచుటకు దృఢముగా నిశ్చయించెను అప్పటి కామెవయస్సు పదునాలుగు సంవత్సరములు! ఇంత చిన్నవయస్సునం దింత పరమార్థవిచారము కుదురుట చూడఁగా ప్రేమదేవి, సాధుమండలిలో నొకతె యని చెప్పవలసి యున్నది

కొన్నిరోజుల కామె బ్రహ్మసమాజవార్షికోత్సవము చూచుటకయి తండ్రిగారితో లాహోరు పట్టణమునకుఁ బోయెను అచ్చటి యుపన్యాసములు, ధర్మచర్చలు, ప్రార్థనలు విని యామెమనసు మఱింత కరఁగి, అచ్చటనే యోగిని యయి సత్సంగములో నుండవలెనని యిచ్ఛగలిగెను కాని తండ్రిగారి నిర్బంధమువలన నామె యతని వెంబడి అమృతసరు పట్టణమునకుఁ బోయెను కొంతకాలమునకు లాహోరులో స్త్రీలకు వైద్యశాస్త్రము నేరుపుటకుఁ బాఠశాలయొకటి స్థాపించఁబడెను ఈమాట విని ప్రేమదేవిగారిని ఆమెతండ్రి వైద్యవిద్య నేర్చుకొనుటకు లాహోరుకుఁ బంపెను అచ్చట నీకన్యాలలామ వైద్యశాస్త్రము నభ్య

సించుచు సమయము దొరకినప్పుడు బ్రాహ్మతత్వములను జదువుచు, సజ్జనులయుపదేశము వినుచు ఆనందముతో కాలక్రమణ చేయుచుండెను ఇంతలో బ్రాహ్మసమాజముయొక్క ద్వితీయ సాంవత్సరికోత్సవము జరిగెను అప్పుడు జరిగిన యుపన్యాసములన్నియు విని, ప్రేమదేవి లేచి నిలువంబడి, గద్గదకంఠ యయి యీశ్వరుని బ్రార్థించి, తనజీవిత మాయనకు సమర్పించితి ననియు, ఆయనమహిమ వెల్లడించుటలో తనజీవితము గడుపుదుననియు, ఆర్యస్త్రీలయున్నతి కొఱకై యత్నించెద ననియుం బ్రతిజ్ఞచేసెను ! ఇట్టిఘన మయినప్రతిన విని యచ్చటి వారికంద ఱికిని మహాశ్చర్య మాయెను అప్పటినుండి యామె క్రైస్తవ మిషనరీస్త్రీలవలె నవివాహితయయి యుండి పరోపకారము చేయుటకు నిశ్చయించెను ఈసంగతులన్నియు విని యామె బాంధవు లనేకులు సన్యాసము స్వీకరింపవల దనియు, వివాహ మాడి సంసారసౌఖ్య మనుభవింప వలసిన దనియు నుపదేశము చేసిరి కాని ఆమె తన నిశ్చయమును వదలినదికాదు ఎందఱెన్ని సౌఖ్యములను జూపినను ఆమె స్వీకృతకార్యమును వదలి సంసారసముద్రములో మునుంగుటకు సిద్ధ మయినది కాదు

అవివాహితగా నుండి, పరోపకారము చేయుట అనంగా నేమి యని మాస్త్రీచదువరు లడుగుదురేమో వారిసమాధానమున కయి అందునగుఱించి కొద్దిగా వ్రాసెదను పశ్చిమఖండమునందలి క్రైస్తవధర్మమునందు రోమనక్యాథొలిక్కులని యొక మత స్థులుగలరు వారిలో స్త్రీలకుం బురుషులవలెనే సన్యాసము గలదు మనదేశమునందు విధవలెట్లు మరణపర్యంతము బ్రహ్మ

పరిశ్రమము చేయుదురో అటులనే యూరోపును క్యాథోలిక్కు-
యోగినులు బ్రహ్మచర్యమును పాలించెదరు మనలో పతివ్రతా
యాకత్వము నెట్లు పాతివ్రత్యమందురో అటులనే వారిలో స్త్రీల
బ్రహ్మచర్యమును పాతివ్రత్య మందురు ప్రొటెస్టాంటు మతమునం
దిట్టి యోగినులు లేకపోయినను అనేక పరోపకార పరాయణలు
వివాహ మాడక బ్రహ్మచారిణులుగా నుండి, పరహితము లనేక
ములు చేయుచున్నారు వారు చేయుపను లేవనగా, I తమతమ మత
ముల దేవాలయములయందు భజనప్రార్థన లాచరించుట, II సమయ
ముకొలందిని జ్ఞానవిహీనులగు నితర స్త్రీల యిండ్లకుం బోయి వారి
కు ధర్మోపదేశము చేయుట, III చదువురానివారికిఁ జదువునేరుప
ట, IV కుటుంబములో నుపయోగించు కుట్టుపనులు మొదలయినపను
లు నేర్పుట, V రోగిణులుగా నున్న స్త్రీల కౌషధంబు లిచ్చి, వారిని
బాగుచేయుట, VI బందిఖానాలోనికిఁ బోయి అచ్చట నున్న ఖైదీల
కు బోధచేసి వారికి నీశ్వరునియందు భక్తి కలుగునటుల చేయు
ట, VII దొంగతనము మొదలైన యపరాధములవలని నష్టములు
వారికిఁ దెలియఁ జెప్పి వారిని ఆయపరాధములనుండి పరావృ
త్తులను చేయుట మొదలయినవి యిట్టిమహోపకారపుఁబనులు
చేయుట కయి పశ్చిమదేశములలో ననేక స్త్రీలు ప్రతిసంవత్స
రము, కుటుంబసౌఖ్యమును వదలి బయలుదేరుచున్నారు
ఇట్టి స్త్రీలను దేవాంగన లని చెప్పుట కేమి సందేహము ? వీరి
సహాయమువలన వేలకొలఁది దుఃఖితు లిదివఱకే సుఖులైరి ,
లక్షలకొలఁది యధార్మికులు ధార్మికు లయిరి

పై నివర్ణించి వేసినట్టి యింగ్లీషు స్త్రీల చరిత్రములు చదివినది యగుటచే ప్రేమదేవి తానును వారివలెనే యవివాహితగానుండి లోకకల్యాణము చేయఁ దలఁచెను ఇందునకై యామె లోకస్తుతికిఁ బాత్రురాలని చెప్పుటకు సందేహము లేదు ఎందుకనఁగా ఎవరెవరు స్వార్థమును విడిచి, పరార్థమును జేయుదురో వారు లోకవంద్యులుగాక నింద్యులెట్లగుదురు కాని హిందూసమాజము యొక్క ప్రస్తుతపద్ధతినిబట్టి చూడఁగా బాలికలు వివాహములేక యుండుట స్వప్రాయము కాదని నా తాత్పర్యము బ్రాహ్మణ కన్యక వివాహమాడక యుండవలదని శాస్త్రమున్నందు వలనను వైవాహికవిధి సమాజోన్నతికి నత్యంతావశ్యకంబై యున్నందు వలనను, విద్యావతులు వివాహమాడినయెడల సమాజమునందు జ్ఞానవతు లయినభార్యలు, తల్లులు, అక్కలు కొఱవడుట సంభవింపకపోవుట వలనను, పశ్చిమదేశవాసులకు హితప్రదమయిన యీబ్రహ్మచారిణులపద్ధతి, ఇప్పుడు మన దేశమునందు హితప్రదము కానేరదని నాయభిప్రాయము

వితంతువులకు పెండ్లి

పరోపకారము చేయుటకు మనదేశమునందు బాలికలవివాహితలుగా నుండు నంతయావశ్యకమే లేదు మనసామాజిక నిర్బంధనలవలన నీదేశమునం దిట్టి బ్రహ్మచారిణులు, సన్యాసినులు లక్షలకొలఁది యున్నారు ప్రతిసంవత్సరము లెక్కలేక పెరుగుచున్నారు వీరెవరని సంశయింప నక్కఱలేదు వీరు మహాదుర్భాగ్యలగు బ్రాహ్మణవితంతువులే యని వేరుగాఁ జెప్పవలెనా ? కేవలము దుఃఖము ననుభవించుటకొఱకే యీదేశము

నందు జన్మించిన వితంతువులకు సద్విద్య గఱపి పైని వర్ణింపఁ బడిన పరోపకారము లన్నియు వారిచేఁ జేయింపవచ్చును పరోపకారము చేయుటయందు వీరి జన్మమంతయు వ్యయ మయిన యెడల నిప్పటివలె వారికి, శమజన్మము కేవల నరకమనితోఁపదు, వారిసంకటము లనేకములు తగ్గును కనుక వితంతువులను ఈకార్యమునందుఁ బ్రవేశపెట్టిన పక్షమున రెండు లాభములు గలవు। ఒకటి వితంతువులదుఃస్థితి సంస్కరించుట, రెండవది వారిద్వారా లోకోపకారము చేయుట ఇప్పుడు వితంతూద్వాహములు జరుగుచున్నవిగనుక నిట్టిపరోపకారకార్యములకు వితంతువులుగూడ దొరకుట దుర్లభమని కొందఱు చెప్పుదురేమో కాని యిట్లు సంశయింప నక్కఱలేదు అచ్చటచ్చట వితంతూద్వాహములు జరుగుచున్నను, మన హిందూసమాజము "శాస్త్రాత్ రూఢిర్బలీయసీ" యన్నమంత్రమును జపించుచున్నందున, పునరుద్వాహాచార మీదేశమునం దంతటను వ్యాపించి సర్వసమ్మత మగుటకు నొకయుగము కాకపోయినను, ఒక శతాబ్దమయినను కావలయును కనుక దుఃఖసముద్రములో మునిఁగియున్న పూర్వసువాసినులకు సద్విద్య నేర్పి వారిని పరోపకారపరాయణలను చేయుట యిప్పటికాలములో నత్యంతావశ్యకము ఇట్లు ఆత్మోన్నతి చేసికొని పరోన్నతి చేయుట హిందూధర్మమునకుఁగాని, శాస్త్రమునకుఁగాని విరుద్ధము గానందునఁ బునర్వివాహమును దిరస్కరించినటులఁ బూర్వనాగరికులీకార్యమును తిరస్కరింపఁ జాలరు "పరోపకారః పుణ్యాయ" అని యున్నదిగనుక నవనాగరికులవలెనే పూర్వనాగరికులుకూడ

ఈకార్యమునకు సహాయము చేయఁగలరు కనుక బ్రాహ్మసామాజికు లేమి, ప్రార్థనాసమాజమువారేమి, భారతమహామండలాధ్యక్షు లేమి, హిందూధర్మవర్ధకు లేమి, దివ్యజ్ఞానసమాజము వారేమి, శశిపాదబనర్జిగారు బంగాళాదేశమునందు స్థాపించినట్టు, వితంతువులకొఱకు నొకపాఠశాల స్థాపింపవలయును ఆపాఠశాలలయందు, అనాథస్త్రీల కుపయుక్తమైన సంగతులు నేర్పి వారిని మిషనరీస్త్రీలవలె లోకోపకారిణులను చేయవలయును ఇట్టిపాఠశాల పూనాపట్టణమునం దొకటియు, చెన్నపట్టణమునం దొకటియు స్థాపింపఁబడునని విన్నాము ఇట్టిసత్కార్యములకు సజ్జనులు సహాయము చేయుదురు గాక నిలు గలిగినవారు తమ బాంధవు లగు ప్రార్వ్యవాసినులను, డఫరి౯ దొరసాని గారి సన్మానార్థమయి స్థాపింపఁబడిన స్త్రీవైద్యశాలలకుఁ బంపి, వారికి స్త్రీచికిత్సాశాస్త్రము నేర్పి వారిచే లోకోపకారము చేయింపవచ్చును వృద్ధశ్రోత్రియు లగు శాస్త్రపండితులు, తమయింటిలోని వితంతువులకుఁ గొద్దిగా సంస్కృతము చెప్పి, వారికిఁ గించిత్స్వయజ్ఞానము గలుగునట్లు చేసి, వారిచే నితర స్త్రీలకుఁ బురాణాదులు చెప్పించి, ధర్మోపదేశము, పాతివ్రత్యమాహాత్మ్యము, గృహనిర్వాహకత్వము మొదలయినవి యుపదేశింపవచ్చును ఇందును గురించి విద్వాంసులు విచారణ చేయుదురుగాక యని కోరి, మూలచరిత్రమునకు వచ్చెదను

లాహోరుపట్టణములోని వైద్యశాలలో ప్రేమదేవి అధ్యయనము చేయుచుండెనని వెనుక వ్రాసియుంటిని ఆపాఠశాలయందీమె తనబుద్ధికుశలతఁ జూపుచు అందఱికంటె నధికముగా విద్యా

ధ్యయనము చేయుచుండెను నాలుగుసంవత్సరంబు లచ్చటఁ
జదివి తుదకుఁ బరీక్షయందు నితరులకంటెఁ బై తరగతిలోఁ గృ
తార్థురా లాయెను అప్పు డామెకు విశేష బహుమతులు దొరక
నవి తాను చేయదలఁచిన పరోపకారకృత్యములు చేయుచునే
పరీక్షకుఁ జదివినను అద్వితీయబుద్ధి వైభవముచే నీమె పరీక్షలో
గొప్పగా కృతార్థురా లాయెను అచ్చట నీమె చదువుచున్న
సమయముననే ఆమె తండ్రిగారిని నచ్చటికి మార్చిరి అప్పటినుండి
యామె తండ్రిగారివద్దనే యుండి చదువుచుండెను ఆకాలమునందు
వివాహ మాడుమని ప్రేమ దేవిగారిని ఆమెతండ్రి అత్యంత నిర్బంధ
పెట్టసాగెను ఒక గొప్పధనవంతుఁ డగువరునిఁ జూచి కూతును
వాని కిచ్చి వివాహముచేయుటకు నిశ్చయించెను కాని దృఢని
శ్చయము గల యామె తండ్రిగారితోఁ దనకు వివాహ మక్కఱ
లేదని స్పష్టముగాఁ జెప్పెను అందుపైఁ దండ్రి యామెను
నిర్బంధ పెట్టిన లాభము లేదని యెంచి వివాహ విచారము
వదలి వేసెను తనయింట నీమె యొక స్త్రీ సమాజము నేర్ప
ఱచి, వారవారము సమాజములోని స్త్రీల కందఱకని బోధ సే
యుచుండెను బ్రాహ్మసమాజవార్షికోత్సవమునందు ఈమెను "దే
వధర్మపరిచారిక దీక్షిత" గా నియమించిరి ప్రేమదేవిగారు గ్రామ
మునందు స్త్రీలకొఱకు ఒక యౌషధాలయ మేర్పఱచి, యచ్చటి
స్త్రీలకు బాలురకు నౌషధంబు లిచ్చుచుండెను ఇదిగాక యీమె
ప్రతిదినమును ఘోషాయందుండు ఆఁడువారి యింటికిఁ బోయి
వారికి దైవభక్తి నుపదేశించి, కుట్టుపనులు, విద్య మొదలై
నవి నేర్పి యుపకారము చేయును అనేక స్థలములలో స్త్రీ

విద్యాస్వాతంత్ర్యములను గూర్చి యుపన్యాసము లిచ్చుచుండెను బీదలకుఁ జేత నైనంత సహాయము చేసి, వారి దుస్థితి బాగు చేయుటకై యీశ్వరునిఁ బ్రార్థించుచుండెను ఇట్లు అనేకపరోపకారకృత్యములు చేసి, మఱియు ననేక సత్కృత్యములఁ జేయఁ దలఁచెను కాని యామెచేయు పరిశ్రమవలన నామె దేహ మంతకంతకు దుర్బలము కాసాగెను ఆమె తన దేహ మశాశ్వతమని యెఱిఁగినదిగావున, తనరోగమును లక్ష్యపెట్టక లోకోపకారమునకై పాటుపడుచుండెను అంత్యకాలము సమీపింప, నీమె తనచరిత్రము స్వయముగానే యింగ్లీషుభాషలో వ్రాసియుంచెను తరువాత నంతకంతకు వ్యాధి హెచ్చి ప్రేమదేవి ౧౮—౭ వ సంవత్సరమునందుఁ బరలోకవాసిని యయ్యెను ఈమె యింకను జీవించి యుండినపక్షమున, చేసినకార్యములకంటె గొప్పగొప్ప సత్కార్యములు చేసియుండు ననుటకు సందేహము లేదు

రాణీదుర్గావతి.

గీ. చిదుకులఁ గదల్చుటను నగ్ని చెలఁగి మండు,
చెడుగు చేయుటచేఁ బాము పడగ ద్రిప్పు,
మఱియు క్షోభంబువలననే మానవుఁడును
దనదు మహిమంబు చూపును దథ్యముగను —వీరేశలింగకవి

పదునాఱవ శతాబ్దమున బుందేల్‌ఖండు సంస్థానములోఁ బ్రసిద్ధి కెక్కిన రాజులలోఁ బ్రథముఁ డగుచందవేల్ రాజునకు రూపగుణ సంపన్నురాలగు ఒక కన్యక గలిగెను ఆమెపేరు దుర్గావతి ఆమె రూపగుణముల కీర్తి దిగంతముల నిండి, యనేక రాజపుత్రు లామెకొఱకు చందేల్ రాజును ఆశ్రయించుచుండిరి కాని యారాజపుత్రులు తనకూఁతునకుఁ దగినవారు కారని యెంచి చందేల్ రాజు వారి కేదో యొక కారణము చెప్పి పంపుచుండెను ఒకనారి గఢామండలా సంస్థానాధిపతియగు గోండురాజు దుర్గావతినిఁ దన కిమ్మని యామె తండ్రిని వేఁడెను ఈగోండురాజుయొక్క శౌర్యసాహసములను గుఱించి చారులచే వినినదిగావున దుస్గావతియు నాయనయందు బద్ధానురాగయై యుండెను గోండులు జాతియందును, విద్యయందును, నాగరికతయందును రాజపుత్రులకంటెఁ దక్కువవారు గోండువా రార్యులుగారు, అనార్యులు కనుక నిట్టి నీచకులజునికిఁ దమ శ్రేష్ఠవంశపుకన్యను ఇచ్చుటకు చందేల్‌రాజునకు నిష్టము లేక పోయెను కాని అప్పుడు గోండురాజు మిక్కిలి బలవంతుఁడుగా

నుండెను. ఈరాజు పాలించెడి గఢామండలరాజ్యమంతగా గొప్పది కాకపోయినను, అతఁడు మిక్కిలి బలవంతుఁడై, అతనికి అనేక రాజులు సహాయముగా నుండిరి. ఇట్టి రాజుతోఁ బోరిగెలుచుట దుర్లభమనియు, దుర్గావతి మనము అతనియందుఁ జిక్కియున్నదనియు నెఱిఁగి, చందేల్‌రాజు గఢామండలేశ్వరునకుఁ దన కన్యక నిచ్చి మహావైభవముతో వివాహము చేసెను.

వివాహము జరిగినతరువాత నత్తవారింటికి వచ్చునప్పుడు దుర్గావతి, తండ్రి రాజ్యమునందున్న బీదసాదల కనేకులకు శాశ్వత జీవనము లేర్పఱచెను. అందువలన వారందఱు నామెను తమ పాలిటి దైవమని భావించి, యామె కనేకములైన దీవన లొసంగిరి. ఈమె గఢామండలమునకు వచ్చినతరువాత నీమెభర్త, రాజ్యవిచారణ మేమియుచేయక, యీమెయందే యధికానురాగము కలవాఁడై, సదా నర్మదానదీతీరమునను, అచ్చటనున్న యుద్యానవనములయందును విహరించుచు కాలము వ్యర్థపుచ్చుచుండెను. అనేక పర్యాయములు దుర్గావతి రాజ్యమును బాగుగా నేలుమని రాజునకు బోధించెనుగాని విషయాసక్తుఁడయిన రాజు ఆమాటలను లక్ష్యపెట్టినవాఁడు కాఁడు. అంతఁ గొంత కాలమునకు దుర్గావతిరాణి గర్భవతియయి యొకపుత్రునిఁ గనెను. ఆపుత్రునికిఁ బదిసంవత్సరములప్రాయము వచ్చినప్పుడు, రాజుగారేదో రోగముచేత మృతి నొందెను. అప్పుడు రాజ్యపాలన మంతయు దుర్గావతిమీఁదఁ బడినందున నామె తనకుమారుని సింహాసనాధీశుఁ జేసి, యతనిపేరిట తానే రాజ్యముఁ జేయ జొచ్చెను. ఆమె తన పెనిమిటివలెఁగాక, మిగుల దక్షతతో,

న్యాయముతో, రాజ్యపరిపాలనముఁ జేయుచుఁ బ్రజలను సంతోష పెట్టుచుండెను

ఇట్లు తనప్రజలను సుఖపెట్టుచు, పరరాజులతో వైరము లేక యైదాఱుసంవత్సరములు రాణీగారు రాజ్యము చేసినతరువాత మొగలాయి రాజైన యక్బరుబాదుషా ఆమెకీర్తి విని, యిట్టి రాజ్యము పరిపాలించెడిరాణి మనకు నంకితురాలుగా నుండవలయు నని నిశ్చయించెను, ఇట్లు తలఁచి యక్బరు ఆసఫ్ఖాను అను ప్రసిద్ధవీరుని ౧౫౬౪ వ సంవత్సరమున దుర్గావతిరాజ్యము పైకిఁ బంపెను! అక్బరు సకల సద్గుణసంపన్నుఁడని చరిత్రకారులు చెప్పెదరు అతనియందు ననేక సద్గుణము లుండెడివి ఇతర యవన ప్రభువులతోఁ బోల్చి చూచినయెడల నతఁడు దేవసమానుఁడే యని చెప్పుటకు సందేహములేదు కాని యిట్టి మహాత్ముని గూడ రాజ్యకాంక్ష వదలినది కాదు రాణి దుర్గావతి, యక్బరు నేమి, ఆయనరాజ్యములోని ప్రజలనేమి యెంతమాత్రము బాధ పెట్టినది కాదు వారి జోలికైన నెన్నఁడు పోయినదికాదు ఇట్లు లుండఁగా నాయబలమీఁదికి సైన్య మంపుట మహాత్వా కాంక్షగాక మఱియేమి ? ఇట్లు ఆసఫ్ఖాను శూరుఁడు (అవును అబలతో యుద్ధమునకుఁ దలపెట్టినవాఁడు శూరుఁడే) తనపై దండెత్తి వచ్చుచున్నాఁడన్నమాట విని, దుర్గావతి భయపడక, మహాధైర్యముతో యుద్ధమునకు సిద్ధము చేయసాగెను మహాప్రయత్నము చేసి కొద్దికాలములోనే ౫౦౦ కరులను, ౫౦౦౦ తురంగములను, గొప్పకాల్బలములను సిద్ధపఱచెను తాను పురుష వేషము ధరించి, ఆయుధములను బుచ్చుకొని, యేనుఁగు పైనె

క్కి ప్రత్యక్షదుర్గవలె యుద్ధభూమికి వెడలెను! ఆమెనుజూచి సైనికుల కిండజిక్కిని ఉత్సాహము గలిగి వారిశౌర్య మినుమడియై వారు శత్రుసైన్యముపై నడచి యతిధూర్తు లగు యవన సైనికుల ననేకుల జంపుమాప, మఱినాఁ డా సేనాధిపతిని యమసదనమున కనుప నిశ్చయించిరి కాని ఢిల్లీశ్వరునిచె మహావీరుఁడని ప్రఖ్యాతిని గాంచిన ఆసఫ్ఖాన్ కొద్దిసైన్యముతో నీమెను జయించుట దుస్తర మని తెలిసికొని, మఱినాఁ డింక సైన్యమును గూర్చుకొని, తమవద్దనున్న ఫిరంగీ లన్నియు నగ్రభాగమున నుంచి, గోండుసైనికులపై నకస్మాత్తుగా వచ్చి, తన సామర్థ్య మంతయుఁ జూప వారు భీకాకుపడి శత్రువుల మార్కొన శక్తులు కాకయుండిరి ఇట్టి దురవస్థఁ జూచి, దుర్గావతీకుమారుఁ డల్ప వయస్కుఁ డయ్యును, అభిమన్యు కల్పుఁడుగాన, తాను ముందై వెడలవలదని సైనికులకు ధైర్యమిచ్చి, శత్రువులను మార్కొనెను ఇట్లు కొంతసేపు మహాధైర్యముతోఁ బోరాడి యా బాలవీరుఁడు బాణఘాతముచే మూర్ఛిల్లెను అప్పుడు సైనికు లందఱు చింతాక్రాంతులై యా దుఃఖవార్త, యింకొకవైపున తురకలను మర్దించుచున్న దుర్గావతికిఁ దెలియఁజేసిరి ఆమాట విని, దుఃఖించుట కిది సమయము కాదని యెంచి, రాణీగా రిపుమంత్రైవను జలింపక పుత్రవాత్సల్యమును ఆపి, తనసేనాధిపతికి నిట్లు వర్తమానము చేసెను "ఈసమయము ధైర్యమును వదలి దుఃఖించుచు కూర్చుండఁ దగినది కాదు శత్రుహననము మన ముఖ్యకర్తవ్యము ఈశ్వరేచ్ఛ వలన నైన కార్యమునకు వగవఁ బనిలేదు కాన పిల్లవానిని శిబిర

ముసకుఁగొనిపోయి తగిన యుపచారములు చెయుఁడు నేని ప్పుడు యుద్ధమును విడిచి వచ్చుటకు వీలులేదు రణయజ్ఞము సమాప్తము చేసి, ప్రాప్తియున్న మరలఁ జూచెదను" ఈయనుజ్ఞ ప్రకారము సైనికులు కార్యమును జరిపిరి

యుద్ధమునందుఁ గొంతసేపు వారికి జయమును, కొంతసేపు వీరికి జయమును గలుగుచు, తుద కెవరు గెలుతురో నిశ్చయింపుటకు వీలు లేకయుండెను ఇట్లు కొంతసేపు ఉభయపక్షముల సమానముగా యుద్ధము జరిగి, అది హిందువుల స్వాతంత్ర్య నాశన కాలముగాన, తురుష్కులకే యాధిక్యము వచ్చెను గోండు సైనికులు పోరాడిపోరాడి, ఉత్సాహహీనులైరి గోండు లెట్లెట్లు ఉత్సాహహీనులైరో, అట్లట్లు మ్లేచ్ఛబలము హెచ్చుచుఁ బోయెను తమరాజ్యమును గోండుదేశమునందు స్థాపించవలె నన్నదృఢేచ్ఛ గలవారు గనుక 'దీ—దీ—' అను రణశబ్ద ముచ్చరించుచు, ఘోరముగా గోండు సైన్యములను దెగటార్చిరి ఇట్లు భయంకరమయిన హననయజ్ఞము జరుగఁగ, మూడువందల సైనికులతోడ దుర్గావతిరాణిమాత్రము బ్రతికి భయంకరముగాఁ బోరాడుచుండెను ఆమెను మార్కొనుటకు ఆసఫ్‌ఖా— దుర్గావతివద్దికి స్వయముగా వచ్చెను కాని యామె రౌద్రమునుజూచి భయమంది, దూరముపోయి, అటనుండి యామెపై బాణవర్షమును గురిపింపఁదొడఁగెను ఆమె యీబాణముల నన్నిఁటినిఁ దునిమెను కానియందొక బాణము శిరస్సునందు గ్రుచ్చుకొనఁగా నామె మఱింత క్రోధాయమానమానసయై, ఆ బాణమును తానె పెరికివైచి, మఱింత రౌద్రముతో యుద్ధము చేయసా

గాను! అప్పు డామెశరీర మంతయు రక్తమయ మైనసంగతి గాంచి, ఆమె డస్సిన దని తెలిసికొని, స్వామిభక్తి గలయొకసేవకుఁ డామెను సమీపించి యిట్లనియె, "అమ్మా! మీరిఁక యుద్ధమును జేసినందువలన లాభ మేమియు లేదు కొద్దికాలములోనే శత్రువులు మిమ్ము జెరఁబెట్టఁ గలరు వారిచేతులలోఁబడక శీఘ్రముగా నిచ్చటనుండి పలాయనముచేయుట మేలు తమకొకయిబ్బంది లేక నేను ఆవలకు దీసికొని పోయెదను" ప్రియసేవకుఁడు పలికిన యీవచనములు విని ఆమె చింతించి, శత్రువులు నిజముగా సమీపించుచున్నా రని చూచి, పవిత్ర మైనదేహము మ్లేచ్ఛులచే నపవిత్ర మగునన్న మాటమాత్రము తలఁపునకురాఁగా సహింపలేక, విషణ్ణవదనయై, తనసేవకునిఁజూచి యిట్లనియె "ఓరీ! నీవన్నమాట నిక్కము ఇదిగో నాచేతనున్నఖడ్గముం గొని, యిచ్చటనే నాశిరచ్ఛేదము చేయుము, నేను క్షత్రియకన్యను, కావున పగరకు వెన్నిచ్చి, చనుట నాకనుచితము ఈశరీరము శత్రువు లంటఁ గూడదు కావున నీ వన్యథా విచారము చేయక నాతల దునుముము అందుచే నేను వీరస్వర్గమును బొందుదును నాయాజ్ఞ విని నన్నుసంకటమునుండి కాపాడినందున నీకును బుణ్యమే గలుగును, పాపము గలుగ నేరదు" ఈమాటను విన్నతోడనే యాస్వామిసేవాపరాయణుఁడయిన సేవకుఁడు నిశ్చేష్టితుఁడై యేమియుఁ దోఁచక నిలువఁబడెను కొంతసే పట్లు నిలువఁబడి వాఁ డిట్లనియె "తల్లీ నావిన్నప మాలకించి, ఈయేనుఁగు నెక్కుఁడి అది శీఘ్రముగా మిమ్మును శత్రువులబారినుండి తప్పించి, యవతలకుఁ గొనిపో

వును నేను స్త్రీవధ చేయవలెను" అప్పు డారాణీగారు
మిక్కిలి విచారించి, మ్లేచ్ఛ సైన్యము సమీపించుట గని, తన
ఖడ్గమునకు మ్రొక్కి దానితోఁ దనంతట దానే పొడుచుకొని
రణభూమియందే ప్రాణములు విడిచెను!!! రాణీగారిశవము
మ్లేచ్ఛులచేఁ బడకుండ నామె సేవకుఁడు భద్రపఱిచి, తానును
యుద్ధముచేసి యచటనే మృతుఁ డయ్యెను! రాణీగారికుమారుఁ
డును పరలోకగతుఁ డయ్యెను ఇట్లొక తురకబాదుషాయొక్క
రాజ్యలోభము చేత గోండుసంస్థానములోని నిరపరాధు లగులోకు
లందఱు హతులైరి అహా! రాజ్యలోభ మెట్టి ఘోరకృత్య
ములను జేయునో చూడుఁడి

ఈరణశూరు రాలైనదుర్గావతియొక్కసమాధి జబ్బలపురము
వద్ద నున్నది ఆసమాధియొద్దనే యీమె గుణవర్ణనాత్మక మైన
శిలాశాసనము కలదు అచ్చటికి వెళ్ళిన బాటసారు లందఱును
ఆసమాధిని మహాభక్తితోఁ జూచి యీశూరనారిని గుఱించి
పూజ్యభావమును వహించెదరు పరమధార్మికుఁ డయిన యొక
బాటసారి యిందునుగుఱించి యిట్లు వ్రాసియున్నాఁడు "దుర్గా
వతియొక్క సమాధి యాపర్వతదేశమునందు నిర్మింపఁబడినది
అచ్చట రెండు పాషాణస్తంభంబు లున్నవి వానినిఁ జూడఁగానే
వెనుక జరగిన యుద్ధము మూర్తివంతముగాఁ గనులయెదుటఁ
గానఁబడును ఆగిరిశిఖరముమీఁద నిప్పటికిని భయంకరమైన
రణఘోషము రాత్రిపూట వినవచ్చునని యచ్చటిలోకులు నమ్మె
దరు నిర్జన మయ్యును రమణీయ మగునీస్థలమునకు వచ్చెడి
బాటసారులు ప్రేమపూర్వకముగా రాణిగారి సమాధిని దర్శి

తురు. ఆమెపరాక్రమ శ్రవణముచే విస్మయచిత్తులయి సానంద ముతో నామె సమాధిని బూజించెదరు. ఆస్థలమునందుఁ బ్రకాశ మానము లయినగాథా తునుక లనేకము లున్నవి. ఆగాథాతునుకలను కిలే రాణీగారికి గాటనారు లర్పించెదరు. ఈపూర్వాచారము ననుసరించి, నేను దుర్గావతియొక్క దివ్యగుణములను అభినం దించుటకయి యొకగాథాతునుక సమాధికి సమర్పించితిని ” అను ఇట్టి యసామాన్యశౌర్య మేరిక నభినందనీయము గాకుండును ? క్షత్రి యులకు నత్యంత శ్రేయస్కర మయినధర్మమును నాచరించి స్వర్గ ద్వారమునందుఁ జొచ్చినవారు పురుషులయినను, స్త్రీలయినను సర్వజనవంద్యులే. శ్రీకృష్ణమూర్తియు నర్జునున కిదియే బోధించి నాఁడు —

యదృచ్ఛయాచోపపన్నం స్వర్గద్వార మపావృతమ్
సుఖినః క్షత్రియాః పార్థ! లభంతే యుద్ధ మీదృశమ్

* ఓ అర్జునుఁడా! కోరకుండ సంభవించినట్టియు, తెఱవఁబడిన స్వర్గ ద్వారరూపమయినదియు నగు నిట్టి యుద్ధమును ఏరాజులు పొందుచున్నారో, వారలు సుఖు లగుచున్నారు —భగవద్గీత అ ౨ శ్లో ౩౨

1857 — 2

సౌభాగ్యవతి రఖమాబాయి కేళోకర్.

స్త్రీవిద్యావిజయధ్వజము !!!

సంపత్సరస్వతీ సత్యం సంతానం సదనుగ్రహః
సత్తా సుకృతిసంభారః సకారాః సప్త దుర్లభాః †

వర్తమానకాలమునం దీహిందూదేశమున స్త్రీవిద్యను గుఱించి యనేక వాదవివాదములు జరుగుచున్నవి ఉన్నతవిద్య స్త్రీలకు నేర్పవలయునా వలదా యన్నసంగతిని గుఱించి యనేకు లనేక విధములుగా వితర్కించుచున్నారు కొందఱు, స్త్రీలకుఁ బురుషులవలె నన్ని విద్యలు చెప్పవచ్చునని చెప్పెదరు స్త్రీలకు బురుషులవలె నున్నతవిద్య యక్కఱలేదనియు, వారి కక్షరజ్ఞానము గలిగినఁ జాలుననియుఁ గొందఱు చెప్పెదరు స్త్రీలకు నింటి పనితప్ప చదువుతో బొత్తిగా ప్రయోజనము లేదనియు మఱి కొందఱు చెప్పుచున్నారు స్త్రీలకు విద్య నేర్పినయెడల వారు గర్వింతు రనియు, వినయాది స్వాభావిక సద్గుణములను త్యజింతు రనియు, భర్తలను లక్ష్యము చేయరనియు, అందువలన సంసారము చక్కఁగా జరగక, స్వధర్మ మంతయు చెడి, సమాజసౌఖ్య మంతయు విధ్వంస మగుననియుఁ గొందఱు ప్రతిపాదించెదరు ఇట్లు ప్రత్యక్షముగా ఉదాహరణము లేమియు నెదుట

---

† సంపత్తి, సరస్వతి (విద్య), సత్యము, సంతానము, సదనుగ్రహము (పెద్దలకృప, లేక గొప్పవారి ఆశ్రయము), సత్త(అధికారము), సుకృతిసంచయము, ఈసకారసప్తకము దుర్లభము సుమా

లేనందువలన నెవరికి మనసు వచ్చినట్టు వారు స్త్రీవిద్యావిషయ
మయి మాటలాడుచుందురు 'విద్యా దదాతి వినయం' అని
యున్నది గనుక విదుషీ స్త్రీ లితర స్త్రీలకంటె నధికసుశీలము గల
వారును, అధిక వినయసంపన్నలును, కావలయును ఐనను
విద్యచే స్త్రీలు చెడుదురని యనేకులు చెప్పుట వినఁగానున్నది
ఇట్టి యాక్షేపకు లాడుమాటలు కేవల మబద్ధమని నాఁ
టకుఁ బ్రత్యక్షప్రమాణములే కావలయును ఉన్నతవిద్య నేర్చు
కొని, మహావిద్యావతులని పేరు వడసియు, వినయాదిసద్గుణ
విభూషితలయి, ధర్మశ్రేష్ఠల విడువక ఇంగ్లీషువారి దురాచార
ములను గ్రహింపక, వారి సద్గుణములనుమాత్రమే గైకొనుచు
పాతివ్రత్యమును బూర్ణముగాఁ బ్రతిపాలించిన సతీశిఖామణుల
యొక్క ప్రత్యక్ష చరిత్రములే దుర్భాషలాడు ప్రలాపకులను లజ్జి
తులను జేయును ఇట్టిపవిత్రచరిత్రములవలన, మనదేశమునందు
గల స్త్రీవిద్యాద్వేషము సమూలముగా నడఁగఁగలదు ఈ
దేశమునందు స్త్రీవిద్య వృద్ధిఁ జెందినకొలఁదిని, ఇట్టిసుగుణశో
భిత లయినవిదుషీరత్నము లనేకులు గలుగఁగలరు ఇప్పుడు
దొరతనమువారిసహాయమువలన నీదేశమునం దనేక బాలికా
పాఠశాలలు స్థాపింపఁబడినవి ఈపాఠశాలలయందు నేర్చుకొని
యచ్చటచ్చట విదుషీరత్నము లుత్పన్న లగుచున్నారు ఇదియు
నుగాక యనేక స్త్రీవిద్యాభిమానులు, తమభార్యలకు విద్యచెప్పి
వారిని తమసహధర్మచారిణులుగాఁ జేసికొనుచున్నారు ఇట్లు మ
నదేశమునం దుద్భవించుచున్న విదుషీమణులసుగుణసంపదలు,
లోకులకుఁ దెలిపి, స్త్రీవిద్యను వృద్ధిపఱుచుట ప్రతిస్వదేశాభి

మానునిపని కనుక నిప్పుడు బ్రతికియున్న యొకమహాసాధ్వి యొక్క దివ్యచరిత్రము చదువరులకీ యబలాకీర్తిమాలయందు గ్రుచ్చం దలంచితిని ఈమె పేరు సౌభాగ్యవతి రఖమాబాయి కేళోకర్ ఈపతివ్రతాతిలకముయొక్క I విద్యావైభవము, II అసామాన్యసౌజన్యము, III నిస్సీమపతినిష్ఠ, IV పరమవినయము, V సంపూర్ణశాలీనత, అనుపమేయమౌదార్యము, VII అనుకరణీయమయినగృహనిర్వాహకత్వము, మొదలయిన సద్గుణసమూహమును జూచి, విభ్రమము జెంది యెంతగొప్ప పూర్వనాగరికుఁడయినను, తనమనసులోని స్త్రీవిద్యాద్వేషము సంపూర్ణముగాఁ బోఁగొట్టుకొనియెడు స్త్రీవిద్యాభిమాని కాక మానఁడు ఇట్టిప్రభావ మీచరిత్రమునందుఁ గలదు గావుననే, యీమెను మహారాష్ట్రములోని పూర్వనాగరికులగు పత్రికాకర్తలుగూడ వేయినోళ్ళ కొనియాడుచున్నారు కావుననే యీమె చరిత్రమునకు శిరోభాగమునందు నేను 'స్త్రీవిద్యా విజయధ్వజము' అని పేరుపెట్టితిని శిరోభాగమున నుదాహరింపఁబడిన శ్లోకమునందుఁ జెప్పఁబడిన సకారసప్తక మీమెయందు నేకీభవించియుండుటఁ జూచి, మహాశ్చర్యమగ్నురాలనై, ఇట్టిపవిత్రచరిత్రమును వ్రాసినయెడల సోదరీమణుల కత్యంతోపయోగ మగునని యెంచి రఖమాబాయిగారి చరిత్రము సంక్షేపముగా వ్రాయుచున్నాను

సౌ రఖమాబాయిగారు మహారాష్ట్రవైశ్యులు ఈజాతివారు చాల తక్కువగానుండి, బొంబాయి, సోలాపూరు, విజాపూరు, వసయీ, యన్నగ్రామాదులలోనే యున్నారు ఈమె బొంబాయి పట్టణమునందు ౧౮౬౨ వ సంవత్సరాంతమున

జన్మించెను చిన్నతనమునం దీమె విద్యాభ్యాసము చేసినది కాదు ౧౮౬౭వ సంవత్సర ప్రాంతమున బొంబాయిలో, డాక్టరు కృష్ణాజదాదాజ యన్న ఆయనతో నీమె వివాహము జరిగెను ఈ వివాహసమయమునుండియే, యీమె నిజము యినచరిత్రమునకుఁ బ్రారంభ మయినదని చెప్పవచ్చును రా శ్రీ కృష్ణాజీగారి మూలనివాసస్థలము వసయీ యన్నగ్రామము ఈయన బొంబాయిపట్టణములోని గ్రాంట్ మెడికల్ కాలేజిలో వైద్యశాస్త్రము నభ్యసించి, డాక్టరుపరీక్షయందు పారంగతుఁ డయ్యె ఈయనకుఁ జిన్ననాటినుండియు విద్యావ్యసనము గలదు పాఠశాలయం దభ్యసించిన వైద్యశాస్త్రమునందేకాక, మహారాష్ట్రభాష, వ్యాకరణము, కవిత్వము మొదలయినవాని యందుఁగూడ కృష్ణాజ ప్రవీణుఁ డయ్యెను ఈడాక్టరుకుఁ బ్రథమమునుండి స్త్రీవిద్యయందుఁ జాల అభిమానముగలదు కేవలాక్షరజ్ఞానముమాత్రము స్త్రీలకుఁ జాలునని యీయన అభిప్రాయముకాదు పురుషు లభ్యసించు నున్నతవిద్యలన్నియు స్త్రీలకు నేర్పవచ్చునని కృష్ణాజగారి యభిప్రాయము విద్యవలన నాఁడువారు చెడిపోవుదు రన్నమాట యసత్యమని డాక్టరుగారి యభిప్రాయము గనుక, తాను స్వయముగా తనభార్యకు విద్య నేర్పి, స్త్రీవిద్యా నిందకులమాటలు స్వప్న సృష్టిలోనివేగాని, వాస్తవ సృష్టిలోనివి కావని ప్రత్యక్ష ప్రమాణముతో సాధించుటకు డాక్టరు కృష్ణాజగారు నిశ్చయించిరి

తననిశ్చయము ననుసరించి కృష్ణాజీగారు రఖమాబాయికి విద్య నేర్పుట కారంభించిరి ఆమెకు వివాహమునకుఁ బూర్వము విద్యా

గంధ మయినను లేకపోయినను, బుద్ధికుశలత గలిగినదిగావున, త్వరలోనే మహారాష్ట్రము వ్రాయుట, చదువుట చక్కఁగా నేర్చుకొనెను. అందువలన ఆయన కధికోత్సాహము కలిగి, భార్యకు విద్యచెప్పుట యాతని కొకవినోదమైన పనిగాఁ దోఁచెను. తన యుద్యోగమునకును, రోగులయిండ్లకువెళ్ళి చూచుటకును కావలసినవేళతప్ప, కడమసమయ మంతయు కృష్ణాజిగారు భార్యకు విద్యగఱపుటయందే గడపుచుండెను! ఆకాలమునందు భార్యాభర్తలిరువురును యౌవనసంపన్ను లయ్యుండియు, ధన సంపన్నులై యుండియు, నితరులవలె స్వేచ్ఛాసుఖములయం దిష్టము లేనివారై, యుభయులును విద్యాభివృద్ధికై పాటుపడుచుండిరి! అట్టి సమయమునం దెంతమాత్రము విసుగులేక, ఆమె యెంత త్వరగా నభ్యసించిన నంత యుత్సాహముతో బోధించిన కృష్ణాజీగారి సదుద్దేశము నెంతయుఁ బ్రశంసింపవలసి యున్నది. కృష్ణాజీగారు తమభార్యకు విద్య గఱపినరీతి యత్యంత ప్రశంసనీయముగాను, అనుకరణీయముగాను, ఉన్నది. రఖమాబాయిగారు చదువుకొను అఱలోఁబెట్టిన ప్రతిపదార్థమును బోధప్రదముగానే యుండెను. గోడలకు గోడసంచులు మొదలైనవి కొట్టుటకుమారుగా గోళములయొక్కయు, గోళార్ధములయొక్కయు, నక్షత్రములయొక్కయు, సూర్యమండలముయొక్కయు, గ్రహణములయొక్కయు సుందరమైన పటములను కృష్ణాజిగారు కొట్టించిరి. జగత్తులో పర్వతములయొక్కయు, నదులయొక్కయు, ద్వీపములయొక్కయు, పటములను శ్రమపడి సంపాదించి, గది నలంకరించుచుండెను. ఆవిద్యామందిరమందు, భిన్నభిన్న దేశ

ములలోని లోపల ప్రతిమలును, సీత, తార, ద్రౌపది మొదలైన పౌరాణికసాధ్వీమణుల పటము లును అహల్యాబాయి, ఎలిజబేతు మొదలైన స్త్రీలయొక్కయు, వాషింగటన్, నెపోలియన్ మొదలైనవారియొక్కయు పటములును, తుకారాము, రామదాసు, మోరోపంతు, ముక్తేశ్వరుఁడు మొదలయిన మహారాష్ట్రకవులయొక్క బోధవచనములు పెద్దయక్షరములతో వ్రాయఁబడిన కాగితములును, స్థలస్థలమునందుఁ గానవచ్చుచుండెను. సూర్యునిచుట్టు పృథివి యెటులు తిరుగునో, పృథివిచుట్టుచంద్రుఁ డెట్టు తిరుగునో చూపుటకుఁ జేయఁబడిన యంత్రము, వాయుభారమును గొలుచుయంత్రము, ఉష్ణత గొలుచు యంత్రము, పాలలో నీరు కలిసినది లేనిది తెలిసికొనుటకుఁ జేయఁబడినయంత్రము, పిల్లవేసెయంత్రము, నాగరికత నిమిత్తమై చేయఁబడిన గడియారము మొదలయిన చిన్నచిన్న కొద్దివెల గలయంత్రములచే నాగది యలంకరింపఁ బడుచుండెను. ఇట్లు ఆవిద్యామందిరమం దెటఁజూచినను, ఆనందప్రదము లయినట్టియు, బోధప్రదము లయినట్టియు జ్ఞానప్రదము లయినట్టియు వస్తువులే గానవచ్చుచున్నందున, ఆగృహము కేవలముగా సరస్వతీ దేవియొక్క విలాసమందిరముగాఁ దోఁచుచుండెను ! ఇట్టి సరస్వతీమందిరమునం దధ్యయనము చేసినందువలన రఖమాబాయిగారికి సరస్వతీ దేవితో నతిశీఘ్రముగా సహవాసము గలిగెనని చెప్పుటకు సందేహము లేదు. ఆగదిలోని యేయే పదార్థమువైపు ఎప్పుడెప్పుడు దృష్టిపోయిన నప్పుడప్పుడు కృష్ణాజీగారు వాని వాని విషయమై భార్యకు సవిస్తరముగా బోధ చేయుచుండిరి

అచ్చటి ప్రతి పదార్థమును జూచి దానిని గుఱించిన సంగతు లన్నియు సంపూర్ణముగాఁ దెలిసికోవలయునని యామెకుఁ గుతూహలము గలిగి యామెభర్తను సవినయముతో ననేక ప్రశ్న లడుగుచుండెను. డాక్టరు కృష్ణాజి సర్వము తెలిసినవాఁడుగావున, భార్యకుఁ గలిగినశంకల కన్నిఁటికిని తగిన సమాధానములు చెప్పి, ఆమె జ్ఞానమును వృద్ధిపఱచుచుండెను. ప్రసంగానుసారముగా 'నీతిహాసము,' 'పదార్థవిజ్ఞానశాస్త్రము,' 'రసాయనశాస్త్రము,' 'జ్యోతిషశాస్త్రము' మొదలైనవానిలోని సంగతు లన్నియు మనోరంజకముగా నుండునటుల బోధించి యామె మనస్సునందు నాటునట్లు చేసెను! వ్యాకరణము, గణితము మొదలైన విషయములు నేర్పునప్పుడేమి, నేర్చుకొనునప్పుడేమి పురుషులకే మహాకఠినముగా నుండును. స్త్రీల కంతకంటెఁ గఠినముగా నుండునని వేరుగాఁ జెప్పవలెనా? ఐనను కృష్ణాజీగారు గణితవ్యాకరణములను గూడ సులభముగాను, మనోరంజకముగాను భార్యకు నేర్పిరి! ఇందుచేతనే రఖమాబాయిగారు గణితవ్యాకరణములలో మిక్కిలి ప్రవీణయై, కోలాపూరుపట్టణములో నధ్యాపనము చేయునప్పుడు, ఈవిషయములలోని ప్రావీణ్యమును గుఱించి ప్రఖ్యాతిని వహించెను. ఇదియంతయు కృష్ణాజి దాదాజిగారి పరిశ్రమఫల మని చెప్పుట కేమి సందేహము? ఇంగ్లీషు నేర్చుకొని, మాతృభాషలను మఱచిపోవువారివలెఁగాక కృష్ణాజీగారు, మహారాష్ట్రభాషయందుఁ బ్రావీణ్యము గలవారుగావున, ఆయన తనభార్యకు మహారాష్ట్రభాషయొక్క సాహిత్యశాస్త్రమును గూడ నేర్పెను

ఇట్లు రఖమాబాయిగారు మహారాష్ట్రమునం దధికాభ్యాసము గలవారై, యింగ్లీషువిద్య నభ్యసించుటకుఁ బ్రారంభించిరి ఆమె కుఁ గల యుత్సాహమువలనను, కృష్ణాజిగారి పరిశ్రమమువలనను కొన్నికాలములోనే యాభాషయందుఁ రఖమాబాయిగారి కిఁ బాలప్రవేశము గలిగెను ఇదియంతేయు, నామె స్వయముగా నింటిపని చేసికొని తీరినకాలములో నేర్చుకొనెను! బకి వేరే క యింటనే యభ్యసించినను, బడియం దభ్యసించి ప్రవీణు లనఁబడు వారికంటె నధికముగానే నేర్చెను!! కాని, యింతవిద్యావంతురా లయినను, ఈమెకు నతురజ్ఞాన మైనకిలదని, యిరుగుపొరుగువారి కేమి, బాంధవులకేమి తెలియక యుండెను!!! ఐనను కస్తూరి పరిమళ మెంత దాచినను దాగనేర దన్నట్లు, ఈమె యెంత గుప్త ముగా నుండినను, ఈమె కీర్తి యిక్కాలి చమత్కారముగా నీవ లకు వచ్చెను

డాక్టరు కృష్ణాజి యెల్లప్పుడును తమపనియం దధికశ్రద్ధ గల వాఁడయి, కౌశలముతోఁ దానిని నిర్వహించుచుండెను కానఁ బైయధికారు లాయనను జాల మెచ్చుకొనుచుండిరి అప్పటి యధి కారిపేరు డాక్టరు జాన్సను ఒకరోజు డాక్టరు జాన్సన్ అక స్మాత్తుగా కృష్ణాజిగారి వైద్యశాల చూచుట కయి వచ్చెను వచ్చి, సత్వరముగా వైద్యశాలకు రావలసినదని వ్రాసి కృష్ణాజి యింటికి కాకచీటిని బంపెను కాని కృష్ణాజిగారు రోగిని జూచుటకయి, దగ్గఱ గ్రామమునకు వెళ్లియున్నందున, ఆయుత్త రము రఖమాబాయి చేతఁబడెను ఆయుత్తరము ఇంగ్లీషులో నున్నందున, ఆమె దానిక్రింద "కృష్ణాజిదాదాజిగారు ఇంటివద్ద

లేరు రోగినిజూచుటకయి గ్రామాంతరము వెళ్లియున్నారు, సాయంకాలమునకు రాఁగలరు" అని యింగ్లీషులోనే వ్రాసి, దొరగారివద్దికిఁ ద్రిప్పి పంపెను ఆకాగితము చూచుకొని, ఆయన యింటికిఁ బోయెను, గాని ఆకాగితముపై దస్కతు లేనందున నాగిత మెవరు వ్రాసిరో యని సాహెబునకు సంశయము కలిగెను

తదనంతర మారోజుసాయంతనము కృష్ణాజిగారు గ్రామము నుండి వచ్చి వెంటనే డాక్టరు సాహెబుగారి యింటికి వెళ్లిరి అనేకసంగతులను గుఱించి మాటలాడి ప్రసంగానుసారముగా దొరవారు "నాయుత్తరమునకు ఇంగ్లీషుతో జవాబు వ్రాసిన వా రెవరు?" అని కృష్ణాజిని అడుగఁగా "జవాబు వ్రాసినది నా భార్యయే" యని యాయన ప్రత్యుత్తర మిచ్చెను అప్పుడు దొరగా రత్యంత విస్మితులయి "ఇంతవిద్య నామె యెచ్చట నభ్యసించెను" అని యడిగెను అందులకు కృష్ణాజిగారు "ఇదియంతయు నేను ఇంట నేర్పినవిద్యయే, గాని మఱి యెచ్చటను నేర్చుకొనినది కాదు" అని చెప్పెను ఈమాటలు విని దొరగారు మిక్కిలి యానంద మగ్నమానసులై 'మీభార్య దర్శనము నా కగుటకు నేమయిన నభ్యంతరము కలదా?' యని మిక్కిలి పూజ్యభావముతో నడిగెను అందునకు కృష్ణాజిగా రొప్పుకొని, యింటికిఁ బోయిరి మఱునా డుదయమున దొరగారు వచ్చి, వైద్యశాలయంతయు సంశోధించినతరువాత కృష్ణాజీ తన యధికారిని నింటికిఁ దీసికొనిపోయి భార్యను జూపించెను ఆమెను చూడఁగానే నిన్నప్రత్యుత్తరము వ్రాసిన స్త్రీ యీమెయే యయియుండవచ్చునా యని దొరగారికి సంశయము కలిగెను

నాని కొద్దికాలములోనె ఆమె సంభాషణవలన నామె విద్యావిషయము వ్యక్తమయి, జాన్సనుగారి సంశయము తొలగెను ఇంతలోనేయింత యింగ్లీషువిద్య నేర్చుకొనుట గాంచి వారవారికి మిక్కిలి యాశ్చర్యమయి, ఆయన కృష్ణాజీ గారిని, రఖమాబాయిగారిని మిక్కిలి కొనియాడెను వారి పరిశ్రమను అభినందించి వారికి నుత్సాహము కలుగునట్లు చేసెను

కృష్ణాజిగారి యీయుదాహరణమువలన నీదేశములోని పురుషులు బోధగ్రహింపవచ్చును ఈదేశములో బాలికాపాఠశాల లుండినను పాఠశాలలకుఁ జిన్నచిన్నపిల్లలే వెళ్ళుచుందురు కొంచెము పెద్దవారయిన తరువాత ఆడుపిల్లలు పాఠశాలకు వెళ్ళుటకు సిగ్గుపడుదురు కనుక హిందూస్త్రీలకు సంపూర్ణముగా విద్య నేర్చుకొనుటకు బాలికాపాఠశాల లుపయోగింపవు ఇదియునుగాక యనేకబాలికాపాఠశాలలలోఁ బురుషులే యుపాధ్యాయులుగా నుండుటవలన ననేకులు, తమ బాలికలను పాఠశాలలకుఁ బంపనొల్లరు కావున స్త్రీవిద్యాభిమానులగు పురుషు లందఱును తమతమభార్యలకును, బిడ్డలకును, చెల్లెండ్రకును, ఇంటివద్దనే చేతనయినంతవిద్య గఱపవలయును కేవలము అక్షరజ్ఞానమేకాక సమస్తవిద్యలును గృహములో నేర్పవచ్చునని, రఖమాబాయిగారి యుదాహరణమువలన స్పష్టమగుచున్నది కావున ప్రస్తుతస్థితిని విడువఁదలచి యున్న దేశములోని పురుషులు గృహమునందునె చేతనైనమట్టుకు స్త్రీవిద్యను వృద్ధిచేయవలయును ఇట్లు చేసిన బహుసులభముగాను, శీఘ్రముగాను, ఈదేశమునందు స్త్రీవిద్యాభివృద్ధి కాఁగలదు

భార్యకుఁ జదువు చెప్పినపుడు డాక్టరు కృష్ణాజిగారికిఁగాని, అత్యుత్సాహముతోఁ జదువుకొనునపుడు సౌ॥ రఖమాబాయికిఁ గాని, ఆవిద్యవలన ధనము సంపాదింపవలెననిన యూహ లేదు విద్య నేర్పుటయందును, నేర్చుకొనుటయందును వారి ముఖ్యోద్దేశము లేవియన, 'ఆమె మానసోన్నతిచేసి ఆమెను జ్ఞానవతిని జేయుటయు, స్త్రీల కిట్టిజ్ఞానము గలిగిన చెడుదురన్న లోకోక్తి యబద్ధమని చూపి అట్లు మిథ్యోక్తు లాడువారిని లజ్జితులను చేయుటయు, మన దేశములోని స్త్రీలకు నొక యుత్తమోదాహరణము చూపుటయు, స్త్రీకి జ్ఞానప్రాప్తియై సృష్టిచమత్కారజ్ఞానమంతయు భార్యాభర్తల కిరువురికి సమానముగానున్న వారిజీవితకాలము విశేషసుఖముగా జరుగునని వారితాత్పర్యము ' ఈయుద్దేశముతోనే చేతనైనంతమట్టుకు కృష్ణాజిగారు భార్యకు విద్యనేర్పిరి కాని యీవిద్యవలన వారికి ద్రవ్యసంచయము గలుగవలయు నని యీశ్వర నియామక ముండినందువలన, సుఖముగానుండి జ్ఞానమును సంపాదించుచున్న యీదంపతుల కొకగొప్పసంకటము సంభవించెను అదియేదియన—

డాక్టరు కృష్ణాజిగారికిఁ జన్నతనము నుండియు పనస అను పేరుగల యొక నాసికారోగ ముండెను అందువలన అప్పుడప్పుడు కొద్దిగా బాధ కలుగుచుండెను కాని విశేషబాధ లేకయుండెను ఆయన స్వయముగా వైద్యుఁడు గనుక ఆరోగమున కేదో యౌషధము చేయుచునే యుండెను కాని యామందులవలన నేమియు గుణములేక కొన్నిరోజులకు ఆరోగము హెచ్చసాగెను డాక్టరుగారత్యంత పరోపకారబుద్ధి కలవారుగావున అనేకుల

కాయన ప్రతిపాత్రిం డమ్యెను లోకు లాయన పరోపకారబు
ద్ధికి మెచ్చి, ఆయనను పనవేల్ మ్యునిసిపాలిటిలో మెంబరుగా
నేర్పఱిచిరి ఆమ్యునిసిపాలిటీ సభలో నొకనాఁడు ఏదోయొక సంగ
తిని గురించి వాదము చేయుచుండఁగా నకస్మాత్తుగా నాయన
ముక్కులోని నస అధికమై ముక్కునుండి రక్తప్రవాహము
గారఁజొచ్చెను అప్పు డాయన నిరుపాయుఁడై ఆప్రసంగ మంతయుఁ
జాలించి యింటికి వెళ్ళ వలసినవాఁడాయెను ఆరోజునుండియు
రోగము దినదినము హెచ్చుటయే కాని తగ్గుట లేకపోయెను
అప్పుడా రోగము విశేషబాధాకరముగఁ దోఁచి, కొంత కాలము
వఱకు కృష్ణాజీగారు ఇంగ్లీషు ఔషధోపచారములు చేసిరి సౌ|
రఖమాబాయియును మిక్కిలి శ్రద్ధాభక్తులతోఁ దీక్ష నుపచా
రము చేసెను కాని యేమియు లాభములేకపోయెను కనుక
నింగ్లీషు ఔషధములు చాలించి, దా శాస్త్రియను పేరు గ
సిన హిందూవైద్యునివద్ద కృష్ణాజీ మందుపుచ్చుకొనసాగెను ఆ
యనమందువలన మొదట కొద్దిగా గుణముకలిగెను కాని మొ
త్తముమీఁద నేమియు లాభము లేకపోయెను ఇట్లేమియు సుగుణ
మగుపడకపోవుట చూచి, యాహిందూవైద్యుఁడు ఒకగొప్ప
యౌషధమును సిద్ధము చేసి, ౨౮ దినములకు మాత్రలు కట్టి
యిచ్చెను ఈగొప్ప యౌషధమువలన గుణ మగుచుండుట
యటుండఁగా, ముక్కేకాక మొగ మంతయు వాచి శ్వాసో
చ్ఛ్వాసములుసహితము నడచుట దుర్లభ మాయెను అన్నము
మ్రింగుటకు పోవుటలేక పాలైనను మిక్కిలి కష్టముతో గొంతులో
జారుచుండెను అట్టిసమయమునం దాదంపతులకుఁ గలిగినచింత

వేఱుగా వక్కాణింప నక్కఱలేదు 'అయ్యవారిని చేయఁబో యిన కోఁతియాయెను' అను లోకోక్తిచందమున బాగుపడను యత్నించుచుండఁగా ప్రాణసంకటమే సంప్రాప్తించెను అప్పు డాయన జీవించియుండుటయే దుర్లభమని వైద్యు లనుకొనిరి కాని సాధ్వి రఖమాబాయిగారి మంగళసూత్రముయొక్క మహి మచేఁ గృష్ణాజిగారి ప్రాణముమీఁది సంకటము తప్పెను కాని శాశ్వతమైన యంగవైకల్యము సంప్రాప్తించెను కనుక నిరాశనుబొంది కృష్ణాజిగారు ఉద్యోగమును విడువుకొన వలసి నవారాయెను ఇట్టి సంకటసమయమున రఖమాబాయిగారి కెంతమనోవ్యాధి యుండెనో చదువరులె యోచింపఁగలరు

సుఖానంతరము దుఃఖము, దుఃఖానంతరము సుఖము సంభ వించుట జగత్తుయొక్క ధర్మమేయని పెద్దలు చెప్పుదురు కృష్ణా జిగారు పరోపకారు లను పేరొందిరి రఖమాబాయిగూడ దయ, సత్యము, శీలము, శాంతిమొదలైన గుణములు కలదై, సద్వి ద్యాభ్యాసమువలన బంగారమునకు పరిమళమబ్బినట్లు ప్రశంసనీ యమై యుండెను ఇట్లు సద్గుణశీలు రయి విద్యావ్యసనము తప్ప మఱి యేవ్యసనమును ఎఱుఁగనిదంపతులకు నిట్టిసంకటము గలుగుటచూడఁగా దైవగతి విచిత్రమని చెప్పక తప్పదు

కృష్ణాజిగారివ్యాధి కొద్దిగా కుదిరినను, అంగవైకల్యము ప్రాప్తించినందున, నలుగురిలోఁ దిరుగుటకుఁగాని, యుద్యోగము చేయుటకుఁగాని వీలులేదని యెంచి, భార్యాభర్త లిరువు రొక పల్లెయందు నేకాంతముగా నుండ నిశ్చయించిరి అందుకుఁ దగిన యేర్పాటు చేసికొని వారు దగ్గఱనున్న యొకపల్లెకు వెళ్లి, బీద

లవలెఁ గాపుర మునుండి అచ్చటను కృష్ణాజీగా రప్పుడప్పుడు రోగముచే బహుబాధితు లగుచుండిరి ఔషధమువలన నేమియు గుణము లేకపోయెను

అట్టి సమయమున రఖమాబాయిగారు చూపిన ధైర్యమును చేసిన పతిసేవయు వర్ణనీయములు ఆమె చేసిన పతిశుశ్రూష వినినపక్షమున పురాణములలోని పతివ్రతల చరిత్రము చదువుచున్నామా యేమి యని తోచును పతికి మహాసంకటదుఃఖ మగునని తలంచి, యామె తనకుఁ గలదుఃఖ మంతయు నడంచి, సంతోషవృత్తిని ధరించి పతిసేవ చేయుచుండెను ఆమె పతికి ననేకధైర్యపుమాటలు చెప్పి, పెక్కుసారి దుఃఖసమయమునందు నుగూడ సంతోషపెట్టుచుండెను ఆరోజులలో విసుగులేక రఖమాబాయిగారు చేసిన యసమానసేవను తలఁచుకొని కృష్ణాజీగారు ఇప్పటివఱకును ఆనందబాష్పములు రాల్చుచుందురు! ఆహా! ఏమి యీపాతివ్రత్యముయొక్క మహిమ! సాధారణ యువతు లందఱును తమభర్త లారోగ్యవంతులై యుండుకాలమునందు వారికి వినయముతోఁ బనులు చేయుచునేయుందురు కాని కష్టసమయమునఁగదా వారి నిజమైనప్రేమ పరీక్షింపఁబడును? అట్టి పరీక్షయందు సంపూర్ణముగాఁ గడతేరినవారుగదా నిజమైన గృహిణు లనఁబడుదురు? ఇట్టిపరీక్షయందు విద్యావిభూషితయైన రఖమాబాయిగారు ఇతరస్త్రీలకంటె నెక్కువగాఁ గడతేరి విద్యాయందజ్ఞానులచే నారోపింపఁబడు దోషము మిథ్యయని వెల్లడిచేసినారు! ఇట్టి సంకటసమయమునం దీపతివ్రతాతిలకము

యొక్క పతిప్రేమ తగ్గక యిబ్బడియయ్యెను!! ఇట్టిదిగదా విద్యా ప్రభావము!!!

ఇక్లాదంపతు లిద్దఱు ఆపల్లెయందుఁ గాలయాపనము చేయు చుండఁగా, వారి కాగ్రామమునందు ప్రొద్దుపోవుట దుస్తరమయ్యెను చిన్నప్పటినుండియు గొప్పనగరములో వాసము చేసినవారుకావున వారికి పల్లె రమ్యముగాఁ గానిపించదయ్యెను వారి బిడ్డల కచ్చట నౌషధంబులు దొరకకపోయెను ఇట్టిదురవస్థలో వారికొమార్తెయొకతె ఔషధాభావమువలన మృతినొందెను ఇట్లచ్చట వారికి దుఃఖములె సంప్రాప్త మైనందువలన వారి కాగ్రామమునం దరుచిగలిగి, వారందఱును సముద్రతీరమందున్న ఆలీబాగుపట్టణమునకు వచ్చిరి వీరి అదృష్టమువలన అప్పుడు డాక్టరు జాన్స్టనుదొరగారును, పనిమీఁద నాగ్రామములోనే యుండిరి జాన్స్టనుదొరగారికి కృష్ణాజియందుఁ బరిపూర్ణకటాక్ష ముండెనని వెనుకనె వ్రాసియున్నాను కాని నాదొరగారు కృష్ణాజి యెచ్చట నున్నాఁడని, లోకులను నడుగుచుండెను కాని ఆయనకుఁ గృష్ణాజి యెచ్చట నున్నది బొత్తిగాఁ దెలిసినదికాదు తాను ఆలీబాగుకు వచ్చినతరువాతను మఱచిపోక, ఆపరోపకారపరాయణుఁడైనదొరగారు కృష్ణాజిని గుఱించి వీరిని వారిని అడుగుచునే యుండెను ఒకరోజు కృష్ణాజిగారు త్రోవలోఁ బోవుచుండఁగా, ఆయనను గుర్తించి దొరవారినేవకుఁ డొకఁడు, ఆయనవద్దికిఁ బోయి, 'దొరవారునిమ్మును వెదుకుచున్నారు' అని చెప్పెను ఆమాట విని కృష్ణాజి చాల సంతోషించి, తత్క్షణమే యాదొరగారిని దర్శించుటకుఁ

బోయెను. ఆదొరగారు కృష్ణాజికి సంభవించిన దురవస్థనుజూచి వ్యసనపడి, పూర్వము కృష్ణాజి యుద్యోగమును వదలినప్పుడు తాను పైకివ్రాసి కృష్ణాజిగారికొఱకుఁ దెప్పించిన బహుమానపు వ్రాయలతనికిచ్చెను. కృష్ణాజి మిక్కిలి మంచివాఁడని పైయధికారులవద్ద జాన్స్టనుగారు ప్రశంసచేసి కృషి చేసినందువలననే మాపైకము దొరికెనని వేఱుగఁ జెప్పవలెనా? ఇందువలననే జాన్స్టనుదొరగారి సదయాంతఃకరణము వ్యక్త మగుచున్నది. ఇట్లు ధనసాహాయ్యము చేయుటయే కాక, ముందు జీవనము నడుచుటకుఁ గూడ ఆయన యొకయుపాయము సూచించెను. దొరగారు కృష్ణాజితో నిట్లనిరి "నీ విప్పు డిక గ్రుడ్డివాఁడవై యేమియుఁ జేయుటకు శక్తిలేనివాఁడ వైతివి గాన నీకుటుంబమును పోషించుకొనుట కష్టము. నీభార్య యధికవిద్వాంసురాలును, సూక్ష్మబుద్ధిగలదియునై యుండ మీ రూరక కూర్చుండుట నాకు బాగుగా లేదు. ఆమె కెచ్చటనయిన నుద్యోగము దొరకఁగలదు. వాటింగ్ దొరగా రిప్పుడు విద్యాశాఖయందు ఇన్స్పెక్టరుగా నున్నారు. నీవు వెళ్లి ఆయనను దర్శింపుము. అవశ్యముగా లాభము కలుగఁగలదు" అనిచెప్పి జాన్స్టనుదొరగారు, విద్యాశాఖాధికారికి నొకయుత్తరము వ్రాసియిచ్చి, అది తీసికొని కృష్ణాజని ఆదొరగారివద్దికిఁ బొమ్మని యాజ్ఞయిచ్చెను. ఇట్టి మహోపకారమునకై కృష్ణాజిగారు కృతజ్ఞతాపూర్వకముగా దొరగారికి సలాముచేసి యింటికిఁ బోయెను. అచ్చట తన రాకకు నెదురు చూచుచున్న రఖమాబాయిగారికి ఆవర్తమాన మంతయు సంతోషముతో సవిస్తరముగాఁ జెప్పి, జాన్స్టను

దొరగారు వాటింగ్టను దొరగారికి వ్రాసియిచ్చిన యుత్తరము చూపెను ఆసంగతియంతయు విని రఖమాబాయిగారికి మొదట కొంచెము మహానందమాయెను గాని కొద్దిసేపులోనే యింతపని నాచేత నెట్లగునా యని ఆమెకుం బెంగగలిగెను తన కెంతవిద్య వచ్చినను, తాను వైద్యుండను పరీక్ష లియ్యలేదనియు, ఎవ్వరైనం బరీక్ష చేసిన నెట్లు వ్రాయ నసదుననియు, వ్రాసి అయినను, ఏదైన నుద్యోగము దొరకినను దాని నెట్లు నిర్వహించుకొనం దననియు నామె చింతింపసాగెను దొరగారు చెప్పినట్లు ఇప్పుడు చేయకపోయిన మనకు ధన మెట్లు సంప్రాప్తించుననియు, దొరగారిచ్చిన యుత్తరమును ఇప్పు డుపయోగింపనియెడల మరల నిట్టి ప్రసంగము రానేరదనియు నామె విచారించుచుండెను అటులనే డాక్టరు కృష్ణాజిగారి మనసు చాల అందోళనముగానే యుండెను ఇట్లు వీరు త్రొక్కుడుపడుచున్న కాలములో నేమో ఎనిమీం యనా ట్రెయినింగు కాలేజి (అధ్యాపకలకు అధ్యాపనవిధి నేర్పుటకై నియమింపంబడిన వారిశాలలోని) శిక్షకురాలా గ్రామమునకు వచ్చెను ఆమె రఖమాబాయిగారిని జూచి యామె మనసునం గలసంశయముల నన్నిటిని తొలంగించి, కృష్ణాజీ గారికి ధైర్యము చెప్పి వారందఱు పూనాకుం బోవునట్లు చేసెను

వారుభయులు పూనాపట్టణమునకు వెళ్లి, వాటింగ్టనుదొర గారిని దర్శించి డాక్టరు గాస్టనుగారు ఇచ్చినయుత్తరము వారి కిచ్చిరి ఆయుత్తరమునందు దాదాజిగారి దురవస్థను స్పష్టముగాం దెలిపి, ఆయనకు సహాయము చేయవలసినదని వ్రాసియుండెను దాదాజిగారి దురవస్థను ఆదొరగారు స్వయముగాం జూచి, తన

చేత నగునంత సహాయము చేసెదనని చెప్పెను. ఆచారగారు రఖమాబాయిని కొన్ని ప్రశ్నలడిగి, ఆమె చెప్పిన యుత్తరములవలన నామె మిక్కిలి విద్యావంతురాలని గ్రహించి, 'ఇంట చదువుకొని యింతవిద్యను సంపాదించినందునకు నీవెయే ప్రథమోదాహరణమని నేఁ జెప్పఁగలను. అయినను, ఈమె యిచ్చట ఫిమేల్ ట్రేనింగ్ కాలేజియొక్క లేడీ సూపరింటెండెంటుగారిని, (ముఖ్యాధ్యాపకిని) దర్శించి, ఆమెవద్దనుండి యొక సిఫారసు పత్రమును సంపాదించినపక్షమున, మిక్కిలి యుపయోగకరముగను' అని చెప్పెను.

ఆచారగారి యనుమతిప్రకారము, రఖమాబాయిగారు, పూనా ఫిమేల్ ట్రేనింగ్ కాలేజియొక్క యధికారిణి యగు మిస్ ఇ ఆర్ మిచల్ దొరసానిగారిని దర్శించి తమ యవస్థను తెలిపెను. ఆదొరసానిగారు మిక్కిలి యుత్తమురాలు గనుక, రఖమాబాయిగారి దురవస్థకు మిక్కిలి చింతించి, ఆమెయొక్క విద్యావినయాదిగుణముల కెంతయు మెచ్చి, ఆమెను పరీక్షించెను. పరీక్షించి రఖమాబాయిగారి విద్యాప్రవీణతకు సంతసించి, 'మీకు సంపూర్ణముగా విద్య వచ్చుననుటకు సందేహము లేదు. కాని యిచ్చటి కాలేజియొక్క నియమానుసారము, ఏవి కాలేజిలోఁ గొన్నిరోజులయినయుండనిది యోగ్యతాపత్రిక యిచ్చుటకు వీలులేదు' అని చెప్పెను. అప్పుడు రఖమాబాయి యా పాఠశాలలో కొన్నిరోజు లుండుటకు సమ్మతించెను.

ఇట్లు కొన్నిరోజులు భార్యాభర్తలిరువురును పూనాపట్టణమునందే నివసించియుండిరి. కాని కాలేజినందు రఖమాబాయిగారు

క్రొత్తగా నేర్చుకొనుసంగతి యేమియు లేకపోయెను కాన నామె కొన్నిరోజులు వృథాకాలక్షేపము చేయవలసివచ్చెను ఈక్రొత్త మార్పువలన నామె మనసు అస్థిరమై యేమియుఁదోఁచక యెట్లో కాలక్రమణ చేయుచుండిరి వారి కుటుంబమునకు అచ్చటి నీరు పడనందువలన వారి దేహము లెప్పుడును అస్వస్థముగానే యుండెను ఇంతలో రఖమాబాయిగారు గర్భవతియైనందువలన నీలాండుటును సెలవు తీసికొని యెచ్చటికైనను పోవలయు నని నిశ్చయించిరి ఇంతలో, బొంబాయిపట్టణమున జ్యూమతస్థులచే స్థాపింపఁబడిన స్త్రీపాఠశాలకుఁ బ్రధానోపాధ్యాయిని కావలసి వచ్చెను ఆస్థలమునకు రమ్మని రఖమాబాయిగారిని విశేషముగా బలవంతపెట్టసాగిరి మిచల్ దొరసానిగారుగూడ ఆస్థలమును స్వీకరింపవలసినదని రఖమాబాయిగారికి నుపదేశించిరి పూనా పాఠశాలలోని పరీక్ష యప్పటికి చాలకాల మున్నందువలన రఖమాబాయిగారు ఆపనికి నొప్పుకొని పూనాపాఠశాలలో నొక సంవత్సరపు సెలవు తీసికొని ముఖ్యోపాధ్యాయినిగా బొంబయికిఁ బోయెను అచ్చటికిఁ బోయినప్పుడు ఆమెకు సూపరింటెండెంటయిన మిచల్ దొరసానిగా రొక యోగ్యతాపత్ర మిచ్చెను ఆపత్రికవలన మిచల్ దొరసానికి రఖమాబాయిని గుఱించి గల గౌరవాభిప్రాయము వ్యక్త మగుచున్నది కావున నాపత్రిక నిచ్చట నుదాహరించెదను —

"పూనా ౨౭ వ డిసెంబరు ౧౮౮౧

" ఈ పత్రికావాహినియగు సౌ॥ రఖమాబాయి కేళోకరు, పూనాపట్టణముననున్న ట్రేనింగ కాలేజిలోఁ గొన్నిరో లవఱకు

నధ్యయనము చేసినది. ఆమె నేర్చుకొనవలసిన సంగతులన్నియుఁ బూర్తిగా నేర్చుకొనెనని చెప్పవచ్చును. జ్ఞానాపట్టణావు గాలి యీమె శరీర ప్రకృతికి సరిపడనందున నేను ఆమెకు, జీతము (విద్యార్థి వేతనము) లేనిపద్ధతిమీఁద సంసంవత్సరము సెల విచ్చితిని. ఈమె యత్యంత సద్గుణసంపన్నురాలును, శ్రేష్ఠమైన ఆచరణపరాయణురాలును అయి, జ్ఞానసంపాదనయందు దాసక్తి కలదియై యున్నది. ఈమె సర్వోత్కృష్ట మగు ఉపాధ్యాయిని అగునని నాయొక్క యభిప్రాయము"

(దస్కతు) ఎమ్ ఆర్ మిచెల్,

లేడీ సూపరింటెండెంటు, ఫీమేల్ ట్రేనింగుకాలేజ, పూనా

విద్యానిధి యని చెప్పఁదగిన మిచల్ దొరసానివద్ద నుండి యిట్టి స్తోత్రపత్రిక సంపాదించుసంతవిద్య సంపాదించిన రఖమాబాయిగారి పరిశ్రమను మన మెంతయుఁ గొనియాడవలసి యున్నది. ఇంటిపను లన్నియు మగనిచేఁ జేయించి, యీమె యింతజ్ఞానము సంపాదించె నని కొందఱు వికటతార్కికులు అనెదరేమో. అట్లనుకొనుట గొప్ప తప్పు. ఇంటిలోనిపనియంతయుఁ దానే చేసికొని, పిల్లలను తానే సవరించుకొని, మిగిలినసమయములో నే రఖమాబాయిగారింతవిద్య నేర్చుకొనిరి. విద్య నేర్చుకొనుచున్నానని గృహకృత్యములయందు నిలత్యము చేసినదికాదు. మొదటినుండియు ననఁగా వీరిస్థితి బాగున్నప్పటినుండియు, రఖమాబాయి స్వయముగా నింటిలోని కార్యములు నన్నింటిని చక్క పెట్టుకొనుచుండెను. ఇట్లింటిపనియంతయు తానేచేసి, తెనవారిములను చదువును. ఇందువలన, రఖమాబాయిగారు తమ ఆయు

ష్యములోని యొకగదియ యైనను వ్యర్థపుచ్చక, ప్రతినిమిష
మును సత్కార్యమునందే వినియోగించుచుండి రని స్పష్టము
గాఁ దెలియవచ్చుచున్నది

స్త్రీవిద్య యక్కఱలేదు అని చెప్పెడివా రెల్లప్పుడును, స్త్రీల
కింటిలోఁ గార్యము లనేకము లుండును కాన వారికిఁ జదువుకొ
నుటకు వ్యవధియే దొరకదు, అని యాక్షేపించుచుందురు
కాని యిది దురాక్షేపణయే యని రఖమాబాయిగారి యుదా
హరణమువలన స్పష్ట మగుచున్నది ఇదియునుగాక, కొంచెగా
నాలోచించి చూచినయెడల నీయాక్షేపణయందు సత్యాంశ మెంత
మాత్రమునులేదని విశద మగును ప్రొద్దున లేచినప్పటినుండియు,
రాత్రి నిదురింపఁబోవువఱకు ఇంటిపనులె చేయుచున్న స్త్రీలు దేశ
మున నేమి యేదేశమున నేమి చాల లే రనియు, ఇట్టి స్త్రీలుండు
ఆవశ్యకతయు లేదనియు, అందఱికిఁ దెలిసినవిషయమే అత్యంత
దరిద్రులై జవనము కొఱకు ఇంటిలోని స్త్రీయును పురుషులును
భిక్షాటనమో కూలిపనియో చేయుచున్న అతి దరిద్ర కుటుంబ
ములలోని స్త్రీలకుఁ దప్ప, సాధారణస్థితిగల ప్రతిగృహములోని
స్త్రీలకుఁ బొరుగిండ్ల పెత్తనములు చేయుటకు అధమపక్షము
రెండుమూడుగంట లయిన వ్యవధియుండునని మన మెఱుఁగుదు
ముకదా? ధనవంతులయింటి స్త్రీల కేమియుఁ బని యుండద
నియు, వారుకాలిపైకాలువేసికొని దినమంతయు ముచ్చటిపురాణ
ములు చెప్పుచుందు రనియు విశ్వవిఖ్యాతమేకదా? వీరికి దినమం
తయు వ్యవధియే యని చెప్పవచ్చును పైని చెప్పఁబడిన నిరు
పేద స్త్రీలను చదువుకొనుఁ డనియెవరును చెప్పలేదు వారిపురు

షులును విద్యాహీనులయిరో యుందురు మన దేశమునందలి పరోపకారులు ఎడికొఱకు శాస్త్రి పాఠశాలలను స్థాపించువఱకు వీరు అజ్ఞానములోనే యుండవలసినవారు ఇందుకు ఉపాయము లేదు కాని మధ్యమస్థితి గల హిందువారును, ధనవంతుల యింటి స్త్రీలును ఎల చదువుకొనఁ గాడకో తెలియకున్నది 'ఎల్లమ్మ గారి యింట గోంగూర వండిరి పుల్లమ్మగారియింట పులుగు కూర వండిరి" అని రాజకార్యములు చెయుటకంటె విద్య నభ్యసించుట శ్రేయస్కరముకాదా రోజు రెండుగంటలు చదువుకొని సంస్కృతమువంటి కఠినభాషలలోఁ బ్రవీణులైనవారనేకులుగలరు కనుక మన దేశములోని స్త్రీలు కాలము వ్యర్థపుచ్చక విద్య నేర్చుకొనినయెడల వారు ఎవ్వరిలోఁ బడిన నావిద్యలోఁ బ్రవీణులు కావచ్చును కనుక పైయాక్షేపణ నిరాధారమయినదని యనియే చెప్పవలసియున్నది

బొంబాయి యందుండు 'ఆంగ్లోఇండ్యాస్సు అసోసియేష—' యొక్క బాలికాపాఠశాల మిక్కిలి విస్తీర్ణముగానుండె, అందు మూడు వందలకంటె నధికముగ బాలికలు చదువుకొనుచుండిరి వారికి విద్య చెప్పుటకు ముగ్గురుపాధ్యాయినులుండిరి బాలికలకు విద్య నేర్పుటయం దిదివఱకు రఖమాబాయిగారికి ననుభవము లేకుండినను, ఆమె యాపనిని శ్రద్ధవహించి చేసెను బాలికలకు జక్కఁగా చదువు చెప్పుటయందుఁ బ్రసిద్ధి వహించి, అసోసియేషను వారివలన నత్యుత్తమప్రశంసాపత్రిక పుచ్చుకొనెను అచ్చట నున్నస్వల్పకాలములోనే యామె తనసద్గుణములచే సకలజనులకుఁ బూజ్యురా

లయ్యెను అందువలన నామె యీపారశాల విడుచునప్పుడు జ్యాయిష్కమిటీవారు, ఆమెవియోగమున కెంతయుఁ జింతిల్లిరి.

బొంబాయిలో నున్నకాలముననే, ఆమె ప్రసవకాలము గడచి, బాలింతతనము సమాప్తియయి, పూనా ట్రేనింగుకాలేజ యొక్క చివరపరీక్షకు వచ్చి యందు నామె యుత్తమోత్తమముగా కృతార్థురా లాయెను ఈక్రింది యోగ్యతాపత్రికవలన నామె విద్యావైభవము తెలియఁగలదు

"ఫీమెల్ ట్రెనింగ్ కాలేజి, పూనా' ౧౬ మార్చి ౧౮౮౩

"ఇందువలనఁ దెలియఁజేయుట యేమనఁగా, సౌ॥ రఖమాబాయి కేళ్లోకర్, పూనా పెమెల్ ట్రేనింగ్ కాలేజలోని అత్యుచ్చమయినపరీక్షయందు, అత్యంతోత్తమముగానే, ప్రథమతరగతిలోను కడతేరినది మఱియు నీమె మంచి సద్గుణవతియు, అప్రతిమసదాచరణపరాయణయు, మంచి యుపాధ్యాయినియు నయియున్నది ఈమె యిప్పుడు కాలేజి విడిచి పోవుచున్నదిగాన, ఈకాలేజతో సంబంధించినవా రందఱును ఆమెను అభినందించుచున్నారు"

(దస్కతు) ఎమ్ ఆర్ మిచల్,
లేడిసూపరింటెండెంటు, ఫీమెలు ట్రేనింగుకాలేజి, పూనా

ఈయోగ్యతాపత్రిక సామాన్య మయినది కాదు ఈపత్రిక చూచినతోడనే రఖమాబాయిగారియొక్క విద్యావిశేషములను గాని సద్గుణములనుగాని విశేషించి వర్ణింపనక్కఱలేకయే యవి తేటపడఁగలవు వెనుక నుదాహరించిన యోగ్యతాపత్రికయందును, ఈపత్రికయందును మనము ఆనందముతోఁ జూడవలసిన

సంగతి యొకటి గలదు అదియేదనఁగా, మిచల్ దొరసానిగారు రఖమాబాయిగారిని కేవలము విద్యావైభవమును గుఱించియే నుతింపక, సద్గుణములను గుఱించియు విశేషముగాఁ బొగడి యున్నది ఇందువలన 'విద్యా దదాతివినయం' అన్న వచనమీమె యందు సార్థక మయినదని చెప్పుట కెంతమాత్రము సందేహము లేదు

ఇట్లు రఖమాబాయిగారు పరీక్షయందుఁ గృతార్థురా లయి కొంతకాలము విశ్రాంతి పుచ్చుకొనవలయు నని తలఁచి యుం డెను కాని యింతలో కోలాపూరు దర్బారువారు, ఇంగ్లీషు దొరతనమువారిని ఒక యుత్తమోత్తమోపాధ్యాయిని కావల యునని యడిగిరి అందుపై బొంబాయిసర్కారువారు సౌభాగ్య వతి రఖమాబాయిని తమవైపునుండి కోలాపూరుసంస్థానమునకు నిచ్చితి మని నియామకము చేసి ౧౧ రూపాయి ప్రవేశన మిచ్చి రఖమాబాయిగారిని కోలాపురమునకుఁ బంపిరి కోలాపురము చాల దూరమని మొదట రఖమాబాయిగా రచ్చటికిఁ బోవు టకు ననుమానించిరి కాని మిచల్ దొరసాని మొదలయినవారు, ఆమెకు ధైర్యము చెప్పి, కోలాపురము సంస్థానమయినందువలన త్వరలో నీకు జీత మెక్కువై లాభము గలుగునని బోధించి నందువలన నామె పోవుటకు నొప్పుకొనెను

కోలాపురమునకుఁ బోయినతరువాత రఖమాబాయిగారిని మాతుశ్రీ ఆనందీబాయి రాణీగారికి విద్యనేర్పుటకు నియమించిరి కాని కొద్దిరోజులలోనే మాతుశ్రీగారి భర్తయగు నాల్గవశివాజి మహారాజుగారు గతించినందున నామెకు మిక్కిలి దుఃఖమును

శౌదాసీన్యమును గలిగి యామె విద్యాధ్యయనమును మానెను అప్పుడు రఖమాబాయిని ఫిమెల్ ట్రేనింగుకు అధికారిణి యయిన, మిస్ లిటిల్ సూపరింటెండెంటుగారి చేతిక్రింద కోలాపూరులోని ఫిమేలు ట్రెయినింగుకాలేజిలోఁ ప్రధానోపాధ్యాయినిగా నేర్పాటి చిరి అచ్చట నీమెచేతిక్రిందఁ బనిచేయువా రెవరును లేకపోయి నను ఒక్కతెయే యన్నిపనులను నిర్వహింపుచుండెను

౧౮౮౭-వ సంవత్సరమునందు రఖమాబాయిగారు క్రొత్తగా కోలాపురమునకు వచ్చినప్పుడు వీరికుటుంబమున కనేకములైన యిబ్బందులు కలిగెను ఉండుటకు వారికి మంచియిల్లయినను దొరకినది కాదు కాని అప్పుడచ్చటనున్న బర్వేదివాన్ గారు, ఈ దంపతులకుఁ జాలసహాయము చేసిరి పొలిటికల్ ఏజంటుగా రయిన కర్నల్ రీవసుదొరగారు, వీరికష్టములను జూచి కరుణించి పాఠశాలకు సమీపమున నున్నయొక సర్కారుబంగళా రఖమా బాయిగారికి నుండుట కిప్పించిరి ఇట్లు రఖమాబాయిగారి సచ్ఛీలమునుజూచి, అంగ్లేయులు ఆమెను మన్నించుచు, సత్కరింపు చుండిరి

రఖమాబాయిగారివర్తన మత్యంత సరళముగా నుండును మాటలయం దేమి ప్రవర్తనమందేమి వగలు అన్నమాట యామెకు తెలియదు ఆమెయొక్క సరళత చూచి తీరవలయునే గాని యిట్టిదని యెంత వర్ణించినను సంపూర్ణముగాఁ దెలియఁ జాలదు ఆమె యెల్లప్పుడును తనకర్తవ్యమునందే చిత్తము గలిగి యుండును ఇతరమైన యధిక ప్రసంగముల కెన్నడును పోదు ఆమెను క్రొత్తగాఁ జూచువారు, ఆమె సరళతనుజూచి, ఆమె

యెవరో సాధారణపు స్త్రీ యని యెంచుదురేగాని యింత గొప్ప విద్వాంసురాలని సంశయింపఁగలరు గణితము, వ్యాకరణము, ఇతిహాసము మొదలగు గహనమైన శాస్త్రములయందు నీమెకుఁగల మార్మికపరిజ్ఞానమును జూచి, ఈమె శారదాదేవి యొక్క యవతారమా యేమియని సంశయింపవలసి యున్నది! బాలికలకుఁ జదువుచెప్పెడి యుపాధ్యాయినులకు నుపాధ్యాయినియైన రఖమాబాయిగారి విద్యాతిశయము వేఱుగా వర్ణింపవలెనా? కావ్యములయందును, కుట్టుపనియందును, ఈమెకు విశేషప్రతిభకలదు ఈమెశిష్యురాండ్రు నలువురీమెవలెనే ప్రవర్తించుటకు యత్నించుచున్నారు ఆహా! యీమెభాగ్యము! మొదటమొదట, లేడీసూపరింటెండెంటయిన లిటిల్ దొరసానికి నీమె సద్గుణములు దృశ్యమానము లయినవికావు కాని సద్గుణములు చాలరోజులు దాగియుండవుగనుక, క్రమక్రమముగా లిటిల్ దొరసానిగారికి రఖమాబాయిగారి సద్గుణములు దృశ్యమై యామెయం దధికవిశ్వాసమును, భక్తియుఁ గలిగెను ఈదొరసానిగారు సీమకు వెళ్లపోవునప్పుడు, అడుగనిదే తాను రఖమాబాయిగారికి నొకయోగ్యతాపత్రిక యిచ్చినది ఆపత్రిక యీచరిత్రముయొక్క తుదను ప్రచురించెద ఆపత్రిక చూచిన యెడల నీదొరసానికి రఖమాబాయియందు నెంత గౌరవము కలదో తెలియఁగలదు ఇట్లు స్వపరిశ్రమవలనను, స్వసద్గుణములవలనను, సదాచరణమువలనను, రఖమాబాయిగారు లోకపూజ్యతకు నర్హురాలైరి.

ఇట్లు కొన్నిరోజు లయినతరువాత మిస్ లిటిల్ దొరసాని ఇంగ్లండు దేశమునకు వివాహనిమిత్తమై పోఁదలఁచి, తనయుద్యోగమును వదలుకొనెను ౧౮౯౪వ సంవత్సరమున ఆగస్టు నెలలో దొరసానిగారు తనపనిని వదలుకొని వెళ్ళిపోయెను అప్పుడాగొప్పపని యెవరి కియ్యవలయునని సంస్థానాధీశ్వరునికి సంశయము గలిగెను మిస్ లిటిల్ దొరసానిగారికి, నాలుగువందల యేఁబది రూపాయలు జీతము, ఉండుటకు గొప్పబంగళా, కావలసిన పరిచారకులు, రెండుగుఱ్ఱములబండి, సంస్థానము వారిచ్చుచుండిరి కోల్హాపురసంస్థానమునందుఁ గల బాలికాపాఠశాలల కన్నిఁటికిని, ఆమెయే యధికారిణిగా నుండెను ఈపను లన్నియుఁ జేయుటకు ఇంగ్లీషుస్త్రీ తప్ప నితరు లెవ్వరును సమర్థురాండ్రు కారని బహుజనుల యభిప్రాయము కనుక మరల నెవరినయిన ఆంగ్లేయస్త్రీని, దెచ్చి యాపని యియ్యవలెనని, సంస్థానములోని యధికారులు తలఁచిరి కాని యట్టిపనుల నేగాక యింతకంటె గొప్పపనులనుగూడ నిర్వహించునంత విద్యయు, సామర్థ్యమును రఖమాబాయిగారికిఁ గలవని కోలాపురములోని యనేకవిద్వాంసులకుఁ దెలియునుగనుక, ఆపట్టణమందలి విద్యావిలాసము, జ్ఞానసాగరము మొదలయినపత్రికలు, రఖమాబాయిగారికిఁ దప్ప నితరులకు సూపరింటెండెంటు పని యియ్యఁగూడదని, యధికారులకుపదేశించెను ఇట్లు పత్రికలు, రఖమాబాయి యోగ్యురాలని శ్రీమహారాజా ఛత్రపతిగారికి నెఱిఁగింపఁగా, వారును, దివానును, సభ్యులును ఆమోదించి, ఆసన్మానప్రద మయిన గొప్ప యుద్యోగము రఖమాబాయికి నిచ్చిరి ఈమె కీయుద్యోగ మొక

యమూల్యభూషణమని చెప్పవచ్చును ఈపతివ్రతాతిలకమునకు లేడి సూపరింటెండెంటు పనికంటెను అధికమయినపని యిచ్చి నను శోభించఁగలదని చెప్పుటకు సందేహము లేదు కాని మన దేశమున స్త్రీలకు నాలుగునూఱులుజీతముఁగాని, రెండుగుఱ్ఱ ముల బగ్గీగాని, కావలసిన సేవకులఁగాని యెవరిత్తురు లిటిల్ దొరసానికి మొదట నిన్నూఱు రూపాయిలు జతముండెను కాని రఖమాబాయి హిందువుగనుక నామెకు మొదటనూఱు రూపాయి లే చాలునన్నారు జీత మెంతయినను, అధికారము రఖమాబాయి గారి కిచ్చినందుకుఁ గొల్హాపురాధిపతిని మనము కొనియాడవలసి యున్నది రఖమాబాయిగారికి నిట్టియధికార మిచ్చి మహారాజు గారు, ఆమెనే కాక హిందూస్థానరుల నందఱిని సన్మానించిరని చెప్పుటకు సందేహము లేదు ఇటులనే యితరమహారాజ లును, తమతమ రాజ్యములలో స్త్రీవిద్యాభివృద్ధిని జేయుదురుగాక

ఇప్పుడు రఖమాబాయిగారికి దొరకిన యధికారము బహు గొప్పదియు, మాన్యత గలదియు ననుటకు సందేహము లేదు కాని యిందునుగుఱించి యీమెకు లేశమాత్రమైన అభిమానము ను, గర్వమును లేదు తానొకశ్రేష్ఠురాలననిగాని, ఇతరులు తన్ను సన్మానించవలెననిగాని యీమెకు నెప్పుడును తోఁచక, ఈమె యెల్లప్పుడును మర్యాదను విడువక స్వకార్యమునందు దక్షు రాలై యుండును ఆమె యెల్లప్పుడును గృహిణికి శోభించునట్టి బట్టలనే ధరించును ఇంగ్లీషువేషముగాని, బూట్లు, మోజాలు, మొదలైన వానిఁగాని యెన్నఁడును ధరించదు ఈమె పాఠశా లలోఁ జదువు చెప్పునప్పు డెవరైనఁ బురుషులు పాఠశాలఁ

జూడవచ్చినయెడల కుర్చీమీఁదనుండి లేచి నిలువఁబడును. కూర్చుండవలసినదని వారంతగా బలవంతపెట్టినయెడల, అచట బల్లమీఁదఁ గూర్చుండును స్త్రీకి స్వాభావిక మైనమర్యాదను విడిచి యెప్పుడును పురుషులతో మాటలాడదు ఇటుల నెల్లప్పు డున్న వినయాదిసద్గుణము లామెను సేవించుచునే యుండును

విద్యవలన స్త్రీలు దాంభికురాం డ్రగుదురనియు, అవిధేయ లగుదురనియు, వారికిఁ స్వాభావికము లయినవినయమర్యాదాది సద్గుణముల నతిక్రమించెదరనియు, తమ విద్యాతిశయముఁ జెప్పు కొని మురియుచు గర్విష్ఠురాం డ్రగుదురనియు, స్త్రీవిద్యాద్వేష్ట లొత్తియొత్తి చెప్పెదరు ఈమాటలన్నియు శశశృంగముల వలెను, ఆకాశపుష్పములవలెను, అత్యంతాభావములని సప్రమా ణముగా స్థాపించుటకుఁ గాఁబోలును సౌభాగ్యవతి రఖమాబాయి గా రవతరించిరి గర్వమనుదుర్గుణము 'విద్య' యను సద్వస్తువునం దెట్లుపుట్టునో తెలియకున్నది గర్వము స్వతంత్రమైన యొకదు ర్గుణము అది విద్యావంతులయందేగాని, తక్కిన యితరుల యందుఁ గానుపించదని లేదు విద్యావిహీనునియందుఁగూడఁ గానుపించును అక్షరశూన్యుఁ డయిన మంగలిమంగాయకు, చాకలి సరవాయకు, కమ్మరిగుండాయకు గర్వ మనుదుర్గుణము లేదని చెప్పుట కెవ్వరు సాహసింతురు? అక్షరశత్రువు లైన ఆచారపు అన్నమ్మ, చేదస్తపు చెలమమ్మ లందఱును గర్వము లేనివారేనా? ప్రాయికముగా అక్షరసహితులకంటె నక్షరరహి తులే యెక్కువ గర్విష్ఠులుగ నుండుదురు ఇట్లుండుటచే గర్వ మను దోషము స్త్రీవిద్యయం దారోపించుట యుక్తమై యుండ లేదు.

ప్రఖ్యాతనైన విద్యాధికులయిన పురుషులేమి, స్త్రీలేమి, గర్వము గలవారుగాఁ గానఁబడిన, అది వారిస్వభావదోషమో, లేక సాంగత్యదోషమో అయియుండును, గాని విద్యాదోషము కానేరదు ఇదియునుగాక యిట్టిగర్వమున కింకొకచిన్నకారణము గలదు కొద్దిగా నాత్మవిచారము చేయువారికి ఆకారణము తెలియఁగలదు తనకు రెండుకాళ్లును, రెండుచేతులును గలవని గర్వపడినమనుజుల మన మెన్నఁడయినఁ జూచితిమా? లేదు ఇందుకుఁ గారణమేమి? అంతయు మనుష్యులకును రెండుకాళ్లు, రెండుచేతులు ఉండుటవలన అందునగురించి యెవ్వరును గర్వము వహించుటకుఁ గారణములేదు అనఁగా నితరులకంటెఁ దమలో నేమైన నాధిక్యము గలిగినఁగాని, మానవుఁడు గర్వము వహింపఁడు కనుక పురుషులలో నేమి, స్త్రీలలో నేమి యొకరిద్దఱికి విద్య నేర్పినయెడల గర్వము గలుగుట సంభావ్యము కాని వారిలో ననేకులకు విద్య నేర్పినయెడల గర్వమునకు స్థానమే యుండదు మొదట ఇంగ్లీషువిద్య యీదేశమునందు ప్రారంభమయినప్పుడు, ప్రవేశపరీక్షలోఁ గృతార్థులయినవారు ధన్యుల మనుకొనుచుండిరి ఇప్పు డదేవిద్య ననేకులు అభ్యసించుటవలన, ఈకాలమునందుఁ బట్టపరీక్ష యిచ్చినవారికిఁ గూడ గర్వమున కవకాశములేక యున్నది కనుక స్త్రీవిద్యచే స్త్రీలు గర్విష్ఠలగుదురేమో యని భీతి యున్నచో, అందుకుఁ దగినయుపాయము స్త్రీలకుఁ జదువు చెప్పకయుండుట కాదు స్త్రీవిద్యను ప్రోత్సాహపఱిచి, బాలికాపాఠశాలలను వృద్ధిచేసి, జనానా స్త్రీలకుఁ జదువుచెప్పుటకుఁ దగినస్త్రీలను నియమించి, అనేకస్త్రీలకు

విద్యాదానము చేయుటయే విద్యవలనఁ గలుగు నన్నగర్వమును అణఁచుటకు నుత్తమోపాయము ఇట్లనేకస్త్రీలలో బహువిద్యా ప్రసార మయినయెడల, ఒకరికంటె నొకరు విద్యావతు లయినం దున, గొప్పవిద్య రానిస్త్రీల కెవరికిని గర్వము కలుగనేరదు గొప్పవిద్య వచ్చినవారికిని గర్వ ముండఁబోదు ఎందుకనఁగా గొప్పవిద్యను సంపాదించి, మహాపండితు లనియు, విద్వాంసుల నియు నేటివఱకుఁ బేరొందినవారిలో నెవరో కొందఱు తప్ప, అందఱును వినయశీలు రని విఖ్యాతిఁ జెందిరి కనుక విద్యవ లన స్త్రీలకు భూషణప్రదము లయిన వినయమర్యాదాదిగుణ ములు లోపించక, అధికసంస్కృతము లయి వెల్లడిల్లునని చెప్పకతప్పదు

కోలాపురములోని బాలికాపాఠశాలలును, బావడేయన్న గ్రామములోని బాలికాపాఠశాలలును, సరిగా జరుగుచున్నవా లేదా యని పరీక్షించుటకు సౌ రఖమాబాయి ప్రతిదినమును, బగ్గీ మీఁద నెక్కి యాయాపాఠశాలలకు వెళ్లుచుండును వెళ్లునప్పుడు వెంబడిని మిఠాయి, బొమ్మలు మొదలయినపదార్థములు తీసికొని పోయి, పాఠశాలలోని చిన్నబాలికలకు నిచ్చి, విద్యయందు వారికి నభిరుచి పుట్టించును కొద్దిగాఁ బెద్దబాలికలతోఁ బ్రియోక్తులు పలికి వారికి విద్యాప్రభావము బోధించుచుండును ఈమె బాలి కలకుఁ జేయుబోధ బహుశ్రావ్యముగనుండును ఆఁడుపిల్లల తల్లు లతో మాటలాడునప్పుడు, వారిపిల్లలను పాఠశాలలకుఁ బంపుట విషయమయి వారుష్వయముగా విద్య నేర్చుకొనుటను గుఱించి బోధించి, వారిమనసు త్రిప్పుచుండును ఎప్పుడయిన నాదివా

సౌభాగ్యవతి రఖమా[illegible] [illegible] ప్రతి
[illegible]
రమునాఁడు సభ్యస్త్రీలను పేరంటమునకు తనయింటికిఁ బిలిపించి, వారికి ననేకసంగతులను బోధించుచుండును

ఈమె యింతయధికారసంపన్నురా లయినప్పటికి పాఠశాల పని కాఁజేసికొని యింటికి వచ్చినతరువాత నీమె నెవరయినఁ జూచినయెడల ఇంతయధికారము గలస్త్రీయని యనుకొనఁజా లరు ఈమె యుద్యోగము చేయుననికూడ నెవరికి సంశయము రానేరదు ఇంటికి రాఁగానే యుద్యోగపు దుస్తులు తీసి విడిగా నుంచి, వేఱుబట్టలు గట్టుకొని యీమె యింటిపనులు చేయుట కారంభించును ఒకవంటకత్తెను ఇద్దఱు ముగ్గురు సేవకులను బెట్టుకొని యన్నిపనులు వారిచేఁ జేయించి, తాను సుఖముగా కూర్చుండునంతధనము ఈమెకు నీశ్వరుఁ డిచ్చియున్నాఁడు కాని తా నట్లు చేసినయెడల, విద్య నేర్చినస్త్రీలు సోమరిపోతు లగుదు రన్న నిరాపనింద స్త్రీవిద్యయందు నారోపింపఁ బడునని తలఁచి, యీగృహిణీలలామ, యింటిలోనివంట, పిల్లలకును పతికినిఁ గావ లసిన బట్టలు స్వయముగాఁ గుట్టుట, మొదలైనయింటిలోని పను లన్నియు స్వయముగాఁ జేయుచుండును కేవలము విద్యలో నేగాక, కుట్టుపని, ఉన్నితో అల్లిచేసెడిపనులు, స్వయంపాకము మొదలయినవానియందుఁగూడ నీమెకు నధికప్రవీణత గలదు! భిన్నభిన్నదేశములలోని పక్వాన్నములు రుచిగా వండుట యీ మెకుఁ దెలియును ఇంతియకాక, శిశువులను బోషించుట, వారి యారోగ్యరక్షణము చేయుట, వారికిఁ దగిన యౌషధంబు లిచ్చుట సశాస్త్రముగాఁ బురుడుపోయుట మొదలయినపనులు

గూడ నీమెకుఁ దెలియును ఇట్లు సంసారమున కత్యంతావశ్య కంబు లయినపను లన్నియు నీమె యెఱుఁగును

ఈమె ప్రతిదినము బాలికాపాఠశాలల నన్నిఁటిని జూచి, ట్రేనింగు కాలేజు చూచుటకు వెళ్ళును సమయ ముండిన యెడల నచ్చటియుపాధ్యాయినులకుఁ గొంతసేపు తాను స్వయముగాఁ జదువు చెప్పును బాలికాపాఠశాలలకొఱకు నామె చేసిన నిబంధనలు బహుబాగుగనున్నవి బాలికల కెవరికిని దేహ దండన చేయక, వారిని లాలించి, బుజ్జగించి, బహుమానముల యాశ చూపి చదువు చెప్పవలెనని రఖమాబాయిగారు నియమించిరి దెబ్బలు కొట్టనిదే పిల్లలకుఁ జదువు రాదనినమాట రఖమాబాయిగా రబద్ధముచేసిరి పాఠశాలలయందుఁ జదువు పిల్లలయొక్కయు, చదువుచెప్పెడి యుపాధ్యాయినుల యొక్కయు, ఆచరణయు నీతియు స్తోత్రార్హముగా నుండవలయునని యామె యెల్లప్పుడును యత్నించుచుండును దుర్నీతియే జీవనముగాఁ గలవేశ్యాంగనలును, కొందఱు నీతిమాలిన నీచజాతిస్త్రీలును, విద్యార్థివేతనము దొరకు నన్నయాశచే పాఠశాలలోఁ జదువు కొనుటకు వచ్చుచుండిరి కాని వీరివలన నితరబాలికలు చెడుదు రని అవివాహిత లైనయెడల తండ్రివద్దనుండి యోగ్యతాపత్రిక, వివాహితలయిన యెడల పెనిమిటివద్దనుండి యోగ్యతాపత్రిక తెచ్చినఁగాని యెవరిని బాలికాపాఠశాలలోనికిఁ జేర్చుకొనవలదని రఖమాబాయిగారు నియమించిరి ఇట్లీమెచేతిక్రింద నున్న బాలికాపాఠశాలలలో నెల్లప్పుడును విద్యావృద్ధియు, నీతివృద్ధియు జఱుగు చుండును ఈపాఠశాలలలోని బాలికల సత్ప్రవర్తనయు, విద్యా

కుశలతయు, అక్షరసౌందర్యమును, జూచి మన దేశములోని బాలిక లింత యోగ్యురాం డ్రయిరి యని మనమున కత్యంతా నందము కాకమానదు వారి నింతవారిని జేసిన రఖమాబాయి గారి యెడలఁ బూజ్యభావము గలుగక పోదు

ఉద్యోగసంబంధమునరఖమాబాయిగారు సేయుపనులను ఇది వఱకు వర్ణించితిని ఇఁకనింటియందలియామె దినచర్యవిషయమయి కొంచెము వ్రాసెదను ఈమెయొక్క యుద్యోగశీలతను జూచి లోకులు మహాశ్చర్యమును బొందుదురు ఈమె యెప్పుడును ఇంటివద్ద నూరక కూర్చుండియుండదు సదా సర్వకాల మేద యినపని చేయుచుండును ఈమెకు నైదుగురు ఆఁడుపిల్లలును, నలుగురు మొగపిల్లలును గలరు ఇంతపరివారమును ఈమె స్వయ ముగాఁ బోషించుచుండును ఇంట వంటలక్క లేదనియు నీమెయే వంటఁ జేయుననియు వెనుకనే వ్రాసియున్నాను వంటలక్కలు తీక్ష్ణగా, రుచిగా, స్వచ్ఛముగా వంటచేయరనియు, వస్తువు లను దొంగిలించి నాశము చేసెదరనియు, వారితో తగవులాడుచు నుండవలెననియు, కనుకనే మనమే వండుకొనిన మేలనియు నీమె యభిప్రాయము 'నే నే స్వయముగ వంట చేసికొనని యెడల నాకు అన్నము రుచిగాను యుండదు' అని ఆమె చెప్పును ఇట్లు ఉద్యోగమునుండి రాఁగానె యింటిపనియందును, ఇంటిపని అ యినతోడనే ఉద్యోగమునందును రఖమాబాయిగారు నిమగ్న రాలయియుండుదురు మధ్యాహ్నము కొంచెము విశ్రాంతి కొఱకు నింటికి వచ్చినప్పుడును, ఆమెకు విశ్రాంతి దొరకదు ఉపాధ్యాయినులును, ఇతరసేవకులు మొదలైన వారు, సెలవు

లడుగుకొనుటకు, జీతము హెచ్చింపుమని యడుగుకొనుటకు, ఇతరమైన మొఱలు చెప్పుటకు, ఆవిశ్రాంతి సమయములోనే యామెవద్దికి వచ్చుచుండెదరు వీరికి సెలవులిచ్చి, వారిస్థలమున నింకొకరిని నియమించి, తగినయేర్పాట్లు చేయుటకే విశ్రాంతికాల మంతయును సరిపోవును ఈపనిగాక యింటిపనులును అనేకము లుండును చిన్నచిన్నపిల్లలను పెంచుట యెంతకష్టమో పిల్లలు గలమాతలకే వేద్యము ఒకపిల్లకావురు మన్న, రెండవ పిల్ల బావురు మనును నేడు వీనికి రోగము వచ్చిన, రేపు వానికి రోగమువచ్చుగా ఇటుల నత్యంతకష్టప్రద మయినను రఖమాబాయిగారు శిశుసంరక్షణ మత్యంతజాగరూకతతోఁ జేయుచుండును, వారికి విద్యాబుద్ధులు చెప్పుచుండును, వయోమానమును గుర్తెఱిఁగి వారివారికిఁ దగినవిద్య నేర్పుచుండును ఈమెను జూచుటకు గ్రామములోని పెద్దమనుష్యులభార్యలు పలువురు వచ్చెదరు వారితో మాటలాడుటయందును, ఆమాటలలో స్త్రీవిద్య, బాలసంగోపనము మొదలయిన విషయములను గుఱించి యుపదేశము చేయుటయందును గొంతకాలము గడచును ఇట్లీమెకాలమంతయు స్త్రీవిద్యాభివృద్ధిని జేయుటయందే వినియోగ మగుచుండును

ఇతరులబాలికలకు విద్య చెప్పెడి విషయమై రఖమాబాయిగా రధికముగాఁ బరిశ్రమపుచ్చుకొనియెద రని చెప్పినందువలనఁ దమకన్యల కెంత శ్రద్ధతో విద్య నేర్పెదరో చదువరులే యూహింపఁగలరు ఈకుటుంబమువలన నీదేశమునందు స్త్రీవిద్యాభి వృద్ధి కావలయునని యీశ్వరసంకేత ముండినందునఁ గాఁబోలును

మొదటి నాలుగు కానుపులకు నీమెకు ఆఁడుపిల్లలె కలిగిరి ఈనలు గురు బాలికలకు సౌ రఖమాబాయిగారు సద్విద్యయును నీతియుఁ గఱపనారు వీరిలోఁ బెద్దవారయిన సౌ ద్వారకాబాయియు సౌ కృష్ణాబాయియుఁ బ్రధమశాస్త్ర పరీక్షయందుఁ గృతార్థురాం డ్రయి, యిప్పుడు బొంబాయిలోని వైద్యవిద్యామందిరమునందు ఎల్ ఎమ్ అండు ఎస్ అను వైద్యపరీక్షకుఁ జదువుచున్నారు ఈపాఠశాలయందు వీరు అందఱకంటెఁ బ్రథమలుగానే యుం దురు కొన్నిదినములక్రిందట శారీరశాస్త్రమునందు జఱిగిన పరీ క్షలో సౌ ద్వారకాబాయిగారు మొదటినంబరును సంపాదించె నని వినుచున్నాము ౧౮౯౫ వ సంవత్సరమున పూనాపట్టణము నందు దేశీయమహాసభ జరిగినప్పుడు, ఈయక్కచెల్లెండ్రు కోలా పూరుపట్టణమునుండి ప్రతినిధులుగా నామహాసభకు వచ్చియుం డిరి వీరెల్లప్పుడు తమ యాచరణమునందుఁ దల్లినే యనుసరించె దరు మూడవ నాల్గవ కన్నియలైన సౌ యమునాబాయియు, సౌ అహల్యాబాయియు పూనాపట్టణములోని ఫమెల్ హైస్కూ లులో (స్త్రీలకు ఉన్నతవిద్య నేర్పుటకు పూనాయందు స్థాపిం చఁబడిన పాఠశాలయందు) చదువుకొనుచున్నారు. కొన్నిరోజుల క్రిందటఁ జిన్నకొమార్తె గణితములోని పరీక్షలోని మొదటిసంఖ్య సంపాదించెనఁట! ఇదేప్రకారము చిన్నచిన్నపిల్లలవి ద్యనుగుఱించి సౌ రఖమాబాయిగారు శ్రద్ధ వహించి, వారికిఁ జన్నప్పటినుం డియు సుగుణములను ఉగ్గ్గ త్రాగించుచుండును పిల్లలకు, పెని మిటికి, తనకుఁ గావలసిన బట్టలన్నియు నీమె స్వయముగా నింటనే కుట్టును ఎండకాలపు సెలవులలోఁ బిల్లలందఱును ఇంటికి

వచ్చినప్పుడు, సంవత్సరమునకుఁ గుటుంబమునకు సరిపోవు నన్ని బట్టలు, వారిసాహాయ్యముచే గుట్టి యుంచును ఇంటిపనులన్ని యుఁ జేసివేళ దొరకినయెడల వృత్తాంతపత్రములను, మాసపత్ర ములను, నూతనగ్రంథములను జదువుచుండును ప్రతిదినము క్రొత్త దేమయినఁ జదువనియెడల నామెమనసు వికాసముగానే యుండ దఁట! ఈమె వంటచేయుచున్నపుడును, ఇతరమైనపనులు చేయు చున్నపుడును, డాక్టరు కృష్ణాజగారు లేక యీమెపుత్రికలలో నెవరయిన, ఈమెకు సద్గ్రంథ మేదయినఁ జదివి వినిపించెదరు ఇట్లీ యద్వితీయగృహిణీలాలమ, యొకక్షణమయిన వ్యర్థపుచ్చక స్వపరజ్ఞానాభివృద్ధిఁ జేయుచుండును

జ్ఞానార్జనము చేసినస్త్రీలు గృహకృత్యములను జేయరనియు, శిశుపోషణముచేయ రనియు, మగవారికి నాఁడువారిపనులు చేయ వలసివచ్చుననియు స్త్రీవిద్యానిందకులు చెప్పుదురు కాని, యీ మాట లన్నియు మత్సరజన్యములేకాని, సత్యములుకావనియు, రఖమాబాయిగారిప్రవర్తనము వేయినోళ్ళఁ జెప్పుచున్నది ఇట్టి దురాక్షేపములు చేయువారు, ఈసంసారములోని సంగతు లన్నియు మానవేచ్ఛప్రకారమే నడచుననియు, వానిని నడుపుట యందు ఈశ్వరనియామక మేమియు లేదనియుఁ దలఁచెదరు గాఁబోలును ఇప్పుడు జగత్తులోని స్త్రీలందఱును దమతమ పిల్లలను సంరక్షించుకొను చున్నందునకుఁ గారణము వారికి భార తభాగవతములు చదువుట రాకపోవుటయేయని వీరి తాత్పర్యమా యేమి? అందఱు స్త్రీలకు భారతభాగవతములు చదువుట వచ్చిన యెడల జనవృద్ధి నేటితో నాగిపోవును గాఁబోలును! స్త్రీలు తమ

పిల్లలను ప్రేమించుటకుఁ బెద్ద వారిని జేయుటకు వారి యజ్ఞానము కారణముగాక, ఈశ్వరుఁడు వారియం దుంచిన నైసర్గిక పుత్రవాత్సల్యమే నిజమయిన కారణమని చెప్పవలయును ఈవాత్సల్యము పశువులయందుఁ బక్షులయందు క్రిమికీటకాదులయందు, పురుషుల యందు, స్త్రీలయందు, విద్యనేర్చినవారియందు, విద్యనేరువనివారియందు అంతటియందును ఉండును ఇట్టి విశ్వవ్యాపకమైన యీవాత్సల్యము విద్య నేర్చుకొనిన స్త్రీలయం దుండదనుకొనుటకు మాత్సర్యము తప్ప యుండవకారణము లేదు ఇంతియ కాదు విద్యావతులు, విద్యలేని స్త్రీలవలెఁ దమపిల్లలను, ఎండకు ఎండినట్టును వానకుఁ దడిసినట్టును ఉంచక, వారిపోషణయందును ఔషధోపచారములందును విద్యాబుద్ధులయందును విశేష దక్షులై యుండుదురని యు, రఖమాబాయిగారిచరిత్రమువలనఁ దెలియుచున్నది విద్య నేర్చినందువలన లలనలు ఇంటిపనులయం దలక్ష్యము చేయుదురన్నమాటయు నమ్మఁ దగి దికాదు ఇప్పుడు సంసారము చక్కఁగాఁ జేయుచుండు రీమణులకుఁ జదువుటయు, లెక్కవేయుటయు, రానందువలననే వారు సంసారమునందు శ్రద్ధ గలిగి యున్నారనియు, లేనియెడల వారు సంసారమును నాశము చేసియుందు రనియు, చెప్పుట యెంత హాస్యాస్పదము! 'సతీహితబోధిని' 'గృహనిర్వాహకత్వము' 'స్త్రీధర్మరత్నభాండాగారము' 'కుమారిశతకము' 'మానినీశతకము' మొదలయినగ్రంథములను జదివినందువలనను, ఇంటివెచ్చముల లెక్కలువేయుట నేర్చుకొనినందువలనను, స్త్రీలు గృహకార్యములందు అధికతత్పరత వహించెదరో లేక తత్పరత వహింపకపోవుదురో సారాసార

విచారము గలచదువరులే యోచించఁగలరు అపాత్రదానము, చిఱుతిండి, చూచుటకు రమ్యముగానుండి గవ్వకయినఁ గొఱకాని యసత్యపునగలు కొనుట, లెక్కవేయుట రానందువలన సేవకుల మోసము కనుఁగొనలేక ధనమును బోఁగొట్టుకొనుట, ఆయ వ్యయములు ఎంతెంతయని చూచుటకు చేతఁగానందున ఆయము నకంటె నధికముగా వ్యయపఱచుట, మొదలయిన యజ్ఞానజన్య దోషము లన్నియు స్త్రీ విద్యవలనఁబోయి, స్త్రీలు సంసారసుఖమును వృద్ధి చేయుదురు గాని యెంతమాత్రమును సుఖహాని చేయఁజాలరు

ఇంటియందు స్వచ్ఛత యుంచుటయందును, స్నానపానాదులయందు దేహారోగ్యమున కనుకూలముగా నడచుకొనుటయందును భోజనవిషయము మితముగా నుండుట యందును రఖమాబాయిగారు బహుదక్షురా లయియుండును ఇందువలననే వీరి యింట రోగములు చాల అరుదుగా ప్రవేశించును సౌ రఖమాబాయిగా రన్న వ్యాధి అన్నమాటయే యెఱుఁగదని చెప్పెదరు తనపిల్లలను పాఠశాలలోనిపిల్లలను స్వచ్ఛముగా నుంచి వారికి స్వచ్ఛతయొక్కయావశ్యకము బోధించుచుండును స్త్రీవిద్యను గుఱించియు, పురుషవిద్యను గుఱించియు, ఈమె చాల విచారము చేసియున్నది ఇందువిషయమయి యామెమనమునందనేకమైనయూహలు కలిగియున్నవి ఇప్పుడు పాఠశాలలయందుఁ జెప్పెడి పురుషవిద్యయందేమి, స్త్రీవిద్యయందేమి యనేకగ్రంథములను వ్రాయఁదలఁచి యున్నది కాని మనదురదృష్టమువలన నామెకు గ్రంథరచన చేయుటకు సమయమే చిక్కక యున్నది

ప్రాత కాలము ఆఱుకొట్టినప్పటినుండియు రాత్రిపదికొట్టువఱకు నామె యేదో యొకపనిలోనే యుండును

తనకుఁ గలిగిన యవిశతవిద్యవలనను, విద్వాంసుఁడును రసికుఁడును అయిన భర్తయొక్క సహవాసమువలనను, ఈమె అత్యంత ఉన్నతములయిన మతములను (అభిప్రాయములను) గ్రహించినది అయినను దేవుఁడు, దైవభక్తి, ముఖ్యములయిన వ్రతములు, మొదలయినవానిని విడిచినదికాదు కాని, యీమె యన్నివ్రతములకంటెను 'పతిభక్తి' యను వ్రతమునే యెక్కువగ నెంచుచుండును పతినిఁ బ్రత్యక్షదైవముగ నెంచి, ఆయనను సంతుష్టినిగనుంచవలయునని యెల్లప్పుడును యత్నించుచుండును నేఁడు రఖమాబాయిగారికి సౌభాగ్యమును, సంపత్తియు, సంతతియుఁ గలవు, గొప్ప యధికారపుగలదు, రాజసంస్థానమునందు మాన్యతగలదు ఇవి యన్నియుఁ జూచి ఈమె 'చాలసుఖి' యనికొందఱు అనుకొనియెదరు కాని యీమెయిన్నిసంపద లుండినను సదామనసునందు విషాదముగనే యుండును అందుకు, డాక్టరు కృష్ణాజీగారి అంగవైకల్యమే కారణమని చదువరు లిదివఱకె గ్రహించియుందురు ఎల్లప్పుడును తనపతియొక్క హతాశస్థితి కనులయెదుట నుండుటవలన రఖమాబాయిగారు రేయుఁబగలును చింతామగ్నలయి యుందురు గొప్పవిద్వాంసుఁడును, రసికుఁడును, గుణియు, జనహితకర్తయు, నయినపెనిమిటి యింటఁ గూర్చుండుటయు, తాను ఉద్యోగము చేయుటయు, తనపెరే లోకులలోఁ బ్రసరించి తన్నేలోకులు నుతించుటయు నీమె కెంతమాత్రమును నిష్టములేదు ఆమె యప్పుడప్పు డిట్లనును "పురుషులు ఇంటఁ

యందు నాకుఁ బూజ్యభావము గలదు. ఈమె శ్రేయస్సును బొందుచున్నదని విని, నా కెల్లప్పుడును సంతోషమే యగును"

(దస్కతు) ఎచ్ లిటిల్,
ఆగస్టు ౨౦, ౧౮౮౫ } లేడీసూపరింటెండెంట్, ఫీమేల్ ఎడ్యుకేషన్

పరదేశవాసినియగు మిస్ లిటిల్‌గారిచే నింత స్తోత్రమును బడసిన సౌ॥ రఖమాబాయిగా రెంత సద్గుణవతి యైనది, యెంత విద్యావతి యైనది, యెంత వినయశీలయైనది, చదువరులే యోచింపఁగలరు. స్త్రీవిద్యాస్వాతంత్ర్యము లక్కఱలేదని చెప్పెడివారి కీమె కుమార్తెయై జన్మించినందున, భరతఖండములోని లలనల కంద ఱకు నీమె లలామభూతయని చెప్పవలసియున్నది.

ఓసహోదరీమణులారా! సౌ॥ రఖమాబాయిగారి చరిత్రము వలన మీ రనేకోపదేశములు గ్రహింపవచ్చును. 'కుమారీశతకము' 'మానినీశతకము' మొదలయిన గ్రంథములవలె నిదియు మీ కొకయుపదేశ శతకమే. మీ రందఱును సౌ॥ రఖమాబాయిగారి వలెనే సద్గుణసంపన్నలగుటకు విద్య నభ్యసింపుఁడు. విద్యవలన లాభము లనేకములు గలవని మీకుఁ దెలిసినవిషయమే. సౌ॥ రఖమాబాయిగారి వలె మీ రందఱును నుద్యోగము చేయవలసిన యావశ్యకము లేకపోయినను, గృహకృత్యములయందు, శిశుపోషణాదులయందుఁ మీవిద్య మీకుఁ జాల సహాయకారి కాఁగలదు. కనుక తల్లిదండ్రులయింటను పుట్టినింటను ప్రొద్దుపుచ్చుకొనక, తండ్రులవద్దనో భర్తలవద్దనో, అన్నలవద్దనో, మఱి యెవరివద్దనో, విద్యాభ్యయనము చేయుఁడి. విద్య నేర్చుకొని అందుచేతనే గర్వపడక, సౌ॥ రఖమాబాయివలె విద్యతోఁగూడ

వినయాది సద్గుణములను స్వీకరింపుఁడి సౌ రఖమాబాయి గారివలెనే మీరు పతిభక్తియం దధిక తత్పరురాండ్రయి, విద్యారహితలయిన భార్యలకంటె విద్యాసహితలయిన భార్యలే, సంసార సుఖమును అధికముగా వృద్ధిఁజేసెదరని, సోదాహరణపూర్వకముగా సిద్ధాంతీకరించి, కొందఱ జనులయందుఁగల స్త్రీవిద్యాద్వేషమును తొలఁగించి, దేశహితములు సమకూర్పుఁడు ఇట్టిమె పవిత్రమయిన చరిత్రములోనుండి మీ రనేకోపదేశములను గ్రహింపవచ్చును

తుదకు సౌ రఖమాబాయిగారు అనేక సంవత్సరములవఱకు బ్రతికి సౌభాగ్యము, సత్కీర్తి, మొదలయిన సకారముల నవిచ్ఛిన్నముగా ననుభవింతురు గాకయనియు, ఆమెవలన నీదేశమందంతటను స్త్రీవిద్యాభివృద్ధియై యీదేశము బాగుపడును గాకయనియు, ఈశ్వరుని అనన్యభావముతోఁ బ్రార్థించి యీ చరిత్రమును, ముగించుచున్నాను



కర్మదేవి

తే గీ ప్రాణిలోకంబు సంసార పతితమగుట
వసుధపైఁ బుట్టి గిట్టనివారు గలరె
వారిజన్మంబు సఫలమెవ్వారివలన
వంశమధికోన్నతి వహించి వన్నె కెక్కు

మన భరతఖండమున నవతరించి, తమసత్కార్యములవలనను సద్గుణములవలనను దేశము నలంకరించిన స్త్రీరత్నములలో ననేకులకు రాజపుత్రస్థానమే జన్మభూమి యైయున్నది రాజపుత్రానాయంపెలి క్షత్రియవీరులు తమశౌర్యమువలన స్వదేశమున కెటులు కీర్తికారణులైరో, అటులనె క్షత్రియస్త్రీలును పురుషులు సంపాదించుకీర్తిని వృద్ధిపఱిచిన వారయిరని చెప్పుటకు నెంతమాత్రమును శంకింపఁ బని లేదు ఇటు వెనుక నాలుగువందల సంవత్సరములనుండియు రాజపుత్రస్థానముయొక్క స్వరూపముమాఱి, యది వీరపుత్రజనని యను నామమాత్రావశిష్ఠమయియున్నది కాని యంతకుఁ బూర్వ మచటిరాజపుత్రులన్న, నన్ని దేశములవారికిని కాలాంతకులవలెఁ గానఁబడుచుండిరి అటులనే యచటిరాజపుత్రస్త్రీలన్న దృఢనిశ్చయ విభూషిత లనియు, సద్గుణసంపన్న లనియు, పరమపతివ్రత లనియు ప్రసిద్ధిఁగాంచిరి ఇట్లు తమ యపూర్వ సద్గుణపుంజమువలన దేశమున కలంకారభూత లయిన యనేక రాజపుత్రస్త్రీలలో కర్మదేవి యొకతె ఈపతివ్రతాతిలకము మార్వాడదేశములోని

'జౌరింత్' అను సంస్థానమునం దుదయించెను ఈమెజన్మకాలము ఐదవశతాబ్దప్రారంభ మని తోఁచుచున్నది ఈమె మోహిల రాజమాణిక్యరాజు కూఁతురు కర్మదేవి, యత్యంతరూపవంతురాలును, సుగుణసంపన్నురాలును, అయినందున బాల్యమునుండియుఁ దల్లిదండ్రు లామెను తమప్రాణములకంటె నధికముగాఁ బెంచుచుండిరి పిమ్మట నామె పెరిఁగినకొలఁదియు వీరులచరిత్రములను వినుటయం దత్యంతాసక్తి గలిగి, జననీజనకుల నెప్పుడును ఆసంగతులనే యడుగుచుండెను వారును తమముద్దుల కూఁతురిని సంతోషపెట్టుటకయి నానావిధ్ధ కనేక ప్రాచీనశూరుల చరిత్రలనే చెప్పుచుండిరి కాన కర్మదేవికి నితరసంభాషణ లేవియు రుచింప కుండెను ఆమె యల్పవయస్కురా లయినను జ్ఞానముచేఁ గసువృద్ధురా లయినందున వృథాసంభాషణ, సోమరితనము, మొదలయినవానియం దత్యంతతిరస్కారము గల దయి ప్రాచీన యోధుల కథలను వినుచు వారినే దైవతుల్యులనుగా భావించి, మానసమునం దెల్లప్పుడును పూజింపుచుండెను జశల్మీరుని భట్టిరాజ్యములోఁ జేరిన పూగల్ నగరాధిపతి యగు రాణారంగ దేవుని పుత్రుఁడయిన సాధునామధేయున్ని యసమానపరాక్రమ మెల్లప్పుడు నామె కతిప్రియముగా నుండెను ఆవీరునిచరిత్రము వినినపి ~ మఱి యొకరిచరిత్రము వినుటకామెకు నిష్టమే లేదయ్యెను ఆతేజోనిధి యనేక దేశములను జయించి శౌర్యమునం దభిమన్యుతుల్యుఁడని కీర్తిని సంపాదించెను నాగూరు మొదలు సింధునదిపర్యంతము దండు వెడలి యనేకవీరుల ననేకశూరుల నోడించెను రాజు లందఱు నాయన కతిభీతు లగుచుండిరి సాధు

ంపు వెడలినప్పుడెల్లను జౌరింతనగరముమీఁదినుండియే పోవుచుండెను కాన ఆనగరమునందుఁ గలవా రందఱును ఆయనసౌందర్యమును, శౌర్యమును, సద్గుణములను పూర్తిగా గుర్తెఱిఁగియుండిరి కర్మదేవితండ్రి యగు మాణిక్యరాయలుసాధును మిక్కిలి మన్నించి యప్పుడప్పుడు తనగృహమునకుఁ దోడుకొని వచ్చి, తగిన మర్యాదలుచేయుచు వచ్చెను తండ్రితో సాధు ప్రసంగించు సమయమున కర్మదేవి చాటుననుండి వారి ప్రసంగము మిక్కిలి యుత్సుకతతో వినుచుండెను ఆప్రసంగము నామె కధికోల్లాసమును, ఆనందమును కలిగించెను క్షత్రియస్త్రీల మనస్సులు క్షాత్రతేజమునకు నివాసస్థలములు రాజపుత్రస్త్రీల *జహరవ్రత మనుశబ్దము వినఁగానే యేయార్యునకు వారియెడ గౌరవబుద్ధి గలుగక యుండును ప్రాచీనరాజపుత్ర స్త్రీలయందు చెట్టి క్షాత్రతేజముండెనో యట్టి తేజము కర్మదేవియందు నుండుటవలన, నామెకు వీరులను గుర్తించు సహజశక్తి గలిగెను ఆమె సాధు పరాక్రమము విన్నకొలఁదిని, చూచినకొలఁదిని, ఆయనయందధికప్రేమ కలదియై, బద్ధానురాగ యయ్యెను ఇట్లుండ నొకదినము కర్మదేవి తనమేడగచ్చుపై నుండఁగా నామేడక్రిందుగా సాధుపోవుట తటస్థించెను ఆసమయమునం దాయిరువురును ఒకరి నొకరు చూచిరి సాధు తా నామెను చూచియు లోకులనిందకు వెఱచి నిలువకుండుట కయి యచటినుండి త్వరగా వెడలి

చిత్తూరుకోటపై అల్లాఉద్దీన్ ఖిలజీ యను తురుష్కుఁడు దండెత్తి వచ్చినప్పుడు అచ్చటి రాజపుత్రస్త్రీలు తమ పాతివ్రత్యసంరక్షణార్థమయి యగ్నిలోఁ దుమికిరి ఈయగ్నిప్రవేశము నే జహరవ్రత మనియెదరు

పోయెను కాని ఆయన మనస్సంతయుఁ గర్మదేవీమయమయి యుండెను కర్మదేవియు నాటినుండి సాధునందు నధికాదరము కల దయి, ఆతనిఁ దప్ప మఱి యొకరిని వరింపనని నిశ్చయము చేసి కొనెను ఇట్టి యపూర్వప్రేమ యామె తలిదండ్రుల కించుకమా త్రమును తెలియలేదు వారామెకు యుక్తవయసు రాఁగా ననీజనకు లామెకు వరుని శోధింపుచుండిరి ఇట్లు వెదకివెదకి ముందరాధిపతి రాణాసింగ్ అను నృపతియొక్క సతుర్థపుత్రుఁ డగు అరణ్యకమలుఁ డనువాఁడు రూపవంతుఁడును, శౌర్యవం తుఁడును, ధనవంతుఁడును, ఐనందున కర్మదేవి నాతనికిచ్చి వివా హము చేయ నిశ్చయించిరి ఉభయ పక్షముల వారికిని సమ్మతమైనందున లగ్న నిశ్చయము చేయబడెను కాని యాలగ్నదినము సమీపించినకొలఁదిని కర్మదేవికింతకంతనధికాధిక విచారముగలుగు చుండెను ఆమె యంతకు మును దె తనమనసునందు సత్పురుషుఁడైన సాధును భర్తనుగా వరించెను గాన నితరపురుషుల నెవ్వరిని వరియింపఁ గోల్లదయ్యె ముందరాధిపతికుమారుఁ డగు అరణ్యకమలుఁడు, కర్మదేవి సౌందర్యమున కధికమోహితుఁడై తనవలెనే కర్మదేవియుఁ దనయందధికానురాగముగలదై వివాహదినము కొఱ కెదురుచూచుచున్నదని తలఁచెను కాని కభ్రాకాశమ్మూ కస్మికముగా మేఘాచ్ఛాదితమై ప్రచండ వర్షము కురియుననియు, మొదట గాలియులేక యదాయనఁ బ్రచండమారుతము వచ్చి భూమిని కంపింపఁ జేయు ననియు, ఆయన కెప్పుడును తోఁచ దయ్యెను ఆ కాలుఁ డెప్పుడును ముందు రాఁబోవుసుఖమునెన్నుచు

జాగ్రత్ స్వప్నావస్థలయందును, మనోరాజ్యముల యందును విహరించుచుండెను!

కర్మదేవి తల్లిదండ్రులు తమకూతునకు యోగ్యవరుఁడు దొరకెనని యధికోత్సాహముతోఁ బెండ్లిపనులను జేయుచుండిరి. వివాహదినము సమీపించుచున్నందున కర్మదేవి కధికవ్యసనముగా నుండెను. తనమనోనిశ్చయము తల్లిదండ్రుల కెటులనైనఁ దెలుపవలయునని నిశ్చయించుకొని కర్మదేవి తన కట్టిసమయమునందు సాయముచేయు ప్రాణసఖు లెవ్వరు గలరాయని యోచింపుచుండెను.

ఇట్టిసమయమున నొకనాటిరాత్రి పున్నమవెన్నెలగాయ నతిరమ్యమగుచల్లని గాలి వీచుచున్న మనోహర మగు సమయమునందు కర్మదేవి తనయంత పురములో గవాక్షము చెంత నేమో విశేషవ్యసనకర మగువిచారము చేయుచు నిలుచుండెను. ఆమె వెనుక నామె సఖియగు అమలవచ్చి నిలుచున్న సంగతియే యామెకుఁ దెలియకుండెను. ఇట్లు కొంతతడవు నిలుచుండి యా సఖి కర్మదేవికి నేదో యసహ్య మగుమనోవ్యధకలదని తెలిసికొని ప్రాణమిత్రురా లగు అమల యదాటున "అక్కా! నీవింత విచారమేల చేయుచున్నావు?" అని ప్రశ్నచేసెను. ఆమాటకు కర్మదేవి జవాబు చెప్పుటకు సిగ్గుపడి యెట్లనైన తప్పించుకొనవలయునని వేఱుప్రసంగమున కారంభించెను. కాని యమల కామాటయం దెంతమాత్రమును ధ్యానములేక యది కర్మదేవి ప్రతిదినమువలె ప్రసన్నముఖిగా నుండక యామెముఖ మధికవిచారముచేతఁ గళాహీనమై యున్నకారణ మేమోయని చింతింపు

చుండెను ఇట్లు చింతించి యమల కర్మదేవికరములను తనకరము లచేఁ బట్టుకొని "ప్రాణసఖి! నీవింత ఖిన్నురాలవై యుండుటకు నిమిత్తమేమి? త్వరలోనే నీ వివాహమై నీయఖండసౌఖ్యమునకుఁ బ్రారంభము కాఁగలదు, గాన నీవిప్పు డధిక సంతోషముతో నుండవలయును, గాని దుఃఖించుటకుఁ గారణమేమి! ఏకారణ మైన నున్న యెడల దాచక నాకు విశదపఱుపుము" ఇట్లు తన ప్రియసఖి యడుగుటవలన కర్మదేవికి నధికదుఃఖము గలిగెను వివాహానంతరము పితృగృహము విడువవలయును గదా యని కర్మదేవి చింతిల్లుచున్నదని అమలకుఁ దోఁచెను కాని తదనంతర మామె యపారదుఃఖమును గని భీతిల్లినదాయెను ఆమె కర్మ దేవితో వినోదము చేయవలయునని యచటికి వచ్చిన దయ్యును తనసఖి మిక్కిలి దుఃఖములో నుండుట గని దీనముఖ ముతోఁ గర్మదేవి వైపుఁ జూచుచు నిలుచుండెను అంతఁ గొంత సేపునకుఁ గడుపులోనుండి పొంగిపొరలి వచ్చుదుఃఖమును అతి ప్రయాసముతో నాపుకొని కర్మదేవి అమలతో నిట్లనియె "సఖీ! నాదుఃఖకారణము విన్న యెడల నీకును విశేషదుఃఖము కలుగును నీవు తత్క్షణమున నేపోయి నా ప్రియజననీజనకులతో నిట్లనుము 'నేనిదివఱకే వీరపురుషుఁ డగుసాధును నాహృదయమునందు నిలిపితిని గనుక నిఁక నితరపురుషునిదర్శన మైన జేయను" అని చెప్పి యామె దుఃఖముతోఁ దనముఖము మఱియొకవైపునకుఁ ద్రిప్పుకొనెను ఆమె దృఢప్రతిజ్ఞను విని అమల మిక్కిలి చింత నొంది అరణ్యకమలునికొఱకు నిశ్చయింపఁబడిన వివాహము మర లుట దుస్తరమని తలఁచి మెల్లగాఁ గర్మదేవీ! అరణ్యకమలుఁడు

సాధునకంటెం దక్కువవాఁడు కాఁడు మఱియు మీవివాహ
మును గుఱించి యిదివఱకే వారు నిశ్చయము చేసియున్నారు ఇట్లు
సిద్ధమైన వివాహము వడఁగొట్టఁగూడదు అరణ్యకమలుఁడు
కులమునందును, శీలమునందును, సంపదయందును సాధుతో
సమానుఁడనవచ్చునుగాన నీవతనినే వరియింపుము" ఆమా
టలు విని కర్మదేవి మిక్కిలి గంభీరముగా నిట్లనియె "ఈహృద
యము ధనైశ్వర్యములను కులశీలములను, కోరదు ధైర్యశౌ
ర్యాది క్షాత్రగుణములను విని యెవని లోకపర్యాయము వరిం
చెనో అట్టి యీశరీరమును కధిపతి. ఈమనశ్శరీరము లాత
నికిఁ దప్ప పరుల జన్మమున లభించుట సంభవింపదు" ఇట్లతి
దృఢనిశ్చయముతో నుచ్చరించినవాక్యములు విని యమల
యీసంగతి కర్మదేవి తలిదండ్రులకుఁ దెలిపి, యీమెకు హిత
మాచరింపవలయునని యచ్చటినుండి వెడలెను కర్మదేవి జననిజ
నకులు లమలవలన కూఁతురి యభిప్రాయ మెఱిఁగి, యేమియుఁ
దోఁపక మిక్కిలి విచారింపడసాగిరి సర్వసిద్ధమైనవివాహ మెట్లు
ఆపవలయునో వారికిఁ దోఁచకుండెను సిద్ధమైన వివాహమునకు
విఘ్నము గావించుట యనఁగా నొకగొప్పసంకటమును దెచ్చు
కొనుటయే అరణ్యకమలుఁడు సామాన్యుఁడు కానందున నిట్టి
యవమానము ఆతనికిఁ గలిగినపక్షమున, వారి వంశీకులందఱును
మిగుల నాగ్రహపడి దండెత్తివచ్చి మహానర్థము చేయ సమర్థులు
ఇట్టి వివాహభంగమువలనఁ దమకు నష్టము కలుగుటయేగాక
తమముద్దుల కూఁతునకును క్రొత్తయల్లునకును గొప్పసంకటము
ప్రాప్తించునని వారు చింతింపనాగిరి కాని వారికి కర్మదేవియందు

నవమాన్యత్రితి గలుగుటచే నెట్టి సంకటములనైన లక్ష్యము చేయక కన్యకోరినవరునకే యామె నిచ్చి వివాహము సేయ నిశ్చయించిరి. ఇట్లు నిశ్చయించి వారప డా వీరపురుషుఁడగు సాధును పిలువనంపి ఆయనతోఁ దమకొమార్తె వృత్తాంతమంతయుఁ జెప్పి వివాహమాడవలెనని వేఁడుకొనిరి. సాధు, అదివఱకే కర్మదేవి యందు బద్ధానురాగుఁడై సందున వివాహమునకు సమ్మతించెను. కొన్నిరోజులలోనే కర్మదేవికిని సాధునకును వివాహము చేయఁ బడెను. ఆమె మాతాపితరులు తమపుత్రిక హాసముఖమునుఁగని ధన్యులైరి. కర్మదేవి వివాహవార్త స్వల్పకాలములోనే యరణ్యకమలునకుఁ దెలిసెను. ఇట్లు తనకు నిశ్చయింపఁబడిన కన్యను మఱియొకఁడు పెండ్లి చేసికొని తన కవమానము కలిగించినందున అరణ్యకమలుఁడు క్రోధాంధుఁడాయెను. ఆతని మనస్సున క్రోధవిషాదము లధికముకాఁగా నాతఁడు "నన్ను సవమానపఱిచిన సాధును చంపినఁగాని నేను క్షత్రియుఁడఁగాను" అని ప్రతిజ్ఞ చేసి సాధుపై దండు వెడలుటకై తనసేన సిద్ధము చేసెను. ఈసంగతి యంతలో దేశమంతటను వ్యాపింపఁగర్మదేవి జననీజనకులు తామిముం దువచ్చుననుకొనిన సంకట మిప్పుడె ప్రాప్తమైనదని భయపడుచుండిరి. అంతఁ గొన్నిరోజులకు సాధు మామగారి సెలవు బొంది భార్యాసమేతుఁడై తన రాజ్యమునకు వెడలెను. అప్పు డాతని వెంట నాతని సంరక్షణార్థమై విశ్వాసార్హులగు నేఁబదుండల వీరభటులుండిరి. ఇంకను కొంత సేనఁ గొనిపొమ్మని మామగారు వేఁడుకొన్న ఆయన సమాధానమునకై సాధు ఇంకను ఏఁబదుగురు సైన్యమును వెంటఁగొనెను. అప్పు డశ్రుపూర్ణనేత్రములతోఁ

గర్మదేవి యందఱి సెలవుపొంది యత్తవారింటికిఁ బోవ బయ లుదేరెను ఇల్లు వారు కొంతదూరము పోయినపిదప, త్రోవ నుండి నరణ్యకమలుఁడు తనసేనతో వారి నడ్డగించెను. వాఁడిది నుఱకొక్కి సమయమునకే వేచి, పగసాధింప నెదురు చూచుచుం డెను. అవమానమువలన వాఁడత్యంతకుపితుఁడై, "చంపుదు, లేక చత్తు"నని నిశ్చయము చేసికొనియున్నందున నచట నా రెంటు సేనల ను ఘోరసంగ్రామ మారంభమాయెను. ఆయు ద్ధమునం దిరుగడలనుగల వీరు లనేకులు వీరస్వర్గమును స్వీకరిం చిరి ఉభయసేనలను వెనుకదీయక ప్రాణములకాశింపక పోరు సలిపెను. అప్పుడు తనసైన్యమునకు జయము కలుగునో లేదో, యని చింతించి అరణ్యకమలుఁ డింకొకయుక్తి నాలోచించెను. అతఁ డప్పుడు సాధునకు "నీవు నిజమైన క్షత్రియుఁడవైన నాతో ద్వంద్వయుద్ధమునకు రమ్ము. అట్టిసమయమున నన్నోడించి నీవు విజయము పొందిన మిగుల ఘనతగలుగును" అని వర్తమాన మంపెను.

అప్పుడు సాధు ద్వంద్వయుద్ధమునకుఁ బోవుట కయి తనప్రి యభార్యను అనుజ్ఞ అడుగఁగా నామె సామాన్యస్త్రీలవలె నధై ర్యపడక మిగుల ధైర్యముతో భర్తకు నమస్కరించి, వీరపత్నికి నుచిత మగునటుల నిట్లనియె. "స్వామీ! పోయిరండు వీర ధర్మ మును వదలక పాలింపుఁడు యుద్ధమునందు తమకు జయము కలిగెనేని మన మిహమందే యొకరినొకరి చూడఁగలము. అటులఁగాక మీకు యుద్ధమునందు మరణము ప్రాప్తించెనేని తమ్ము స్వర్గమునందుఁ గలిసికొనియెదను. కాని తమరు విచారప

దించెను ఆదినములలో భోజనసామగ్రి చవుకగా దొరకుటవలన స్వల్పవేతనము గలయుద్యోగము దొరకినను ప్రజ లానందించు చుండిరి ఠాకూర్ దాసునకు రూపాయిలవేతనము గలపని దొర కుట విని దుర్గాదేవి తనపర్ణకుటీరములో నానందోత్సవము చేసెను వారి ... కాంక్షలం ... మయమున ... లసంత సించిరి ... దనంతరము కొన్ని దినములకు రామజయుడు (విద్యా సాగరుని తాత వచ్చి) భార్య కష్టములను విని మిగుల చింతించెను ... మిగుల తీర్థాటన ము ... విశేష ... నములు ... ఆయన వచ్చి ... మహాపురుషు ... యన ... రామ ... నివెల నీకు టుంబమును ... తిరిగెదవు? ... నీయింటి కరుగుము ... వానిదయా ... పర ... ఈస్వప్నము ... రామజయుడు ... వచ్చి ... ప్పటికి ... కలకత్తాలో నుద్యోగము చేయుచుండెను అతనిభార్య యగుభగవతీదేవి గర్భవతియయి యున్మాదము గలిగి యింటిమొద్దనే యుండెను రామజయుడు కోడలి పిచ్చి పోవుట కనేక విధములును, మంత్రతంత్రములును చేసి ... గాలి యంమనలన నాపిచ్చి కుదురకుండెను కాన ... కొ

జ్యోతిషు లిఖిత యదునాగా నాజ్యోతిష్కుడు భగవతీదేవి గొక్క తకమును ఆమె యవయవములును జూచి యిట్లు చెప్పెనట "ఈమె గర్భమునం లోకమహాపురుషుడు గలడు ఆయన ప్రభావమువలననె యీమె కీర్తియు గ్యాదావద్ధి గలిగెను ప్రమాదం ర మీమె రోగమును కుప్ప షధోపచారములు చేయుటవలన నేమియు ప్రయోజనము లేదు" ౧౮౪౫ వ సంవత్సరము ఆశ్వయుజ మాసమునందు సాకోత్వయకెక్కయప దాన దారు డగు ఈశ్వరచంద్రుడను పెద్ద కొమరుడు భగవతీదేవికి గాయునాడము పోయెను

భగవతీదేవి ... ముఖము సం ... తేజము విశేషమ్మాలోము ... సంగదేశమునందలి ... ప్రవిష్టుడు ... మునగూర్చి యిట్లు వ్రా ... భగవతీదేవి ముఖమునందలి ... మనోహరయు ... ఆమెయొక్క ప్ర ... లుచున్న ... కను బొమలును సన్నని పెదవులును ఆయతనేత్రములు, ... దంతపఙ్క్తులు యోగానందము, ... కము—ఇట్టి యవయవములు ... మహనుమయ మైనయామె ముఖసౌందర్యము ... వారిహృదయమున కధిక మునావ ... నమును బుట్టించును. ఇందువలన (భగవతీదేవి ముఖమునందు దైవికళ వెలిగినందున) నే విద్యాసాగరుడు ఇతర పౌరాణిక దేవతలనేరిని బూజింపక తననొల్లిన దేవతయని పూజించుటకు గారణముకూడ వ్యక్తమగుచున్నది"

[ఏదలను ఖమ్ములఁ గనిన భగవతీదేవికి మిగుల జాలిపుట్టి కన్నుల నీరు గారుచు తాను ఆఁకొన్నవారికి నన్న మిడుటయు, రోగుల శుశ్రూషోపచారము గావించుటయు, తృష్ణాతురుల కుదకదానము చేయుటయు, చలికి బాధపడువారికి వస్త్రము లొసంగుటయు లోనుగాఁగలవి భగవతీదేవియొక్క నిత్యవ్రతములు ఎవ్వరికేని రోగమువచ్చినయెడల భగవతీదేవి చేత నౌషధములు తీసికొని వారిసేవచేయుటకు సిద్ధముగానుండెను ఎవ్వరేని అర్థాభావము వలన బాధపడుచుండిన యెడ భగవతీదేవి తనచేతఁ గలది కొంగునఁ గట్టి వారికి గుప్తముగా సహాయముచేయుటకు పనుపు ఎవ్వరేని చలివలన బాధపడుచుండిన యెడ భగవతీదేవి తనవెచ్చని వస్త్ర వారి కిచ్చును! ఆమె బ్రాహ్మణకులమునందు జన్మించినదైనను నీచకులములవారి యిండ్లకు బోయి వారి యుపచారములు చేయుటలో నెన్నఁడును అసహ్యపడినదికాదు ఇదియే నిజమైన భూతదయ]

ఒకానొక సమయమునందు విద్యాసాగరుఁ డింటివారు కప్పుకొనుటకుఁ గొన్ని వస్త్రముల నింటికిఁ బంపెను అవి యింటికి రాఁగాఁ జూచి తనపొరుగువారలు చలిచే బాధపడుచుండఁగని భగవతీదేవి వానిని పొరుగువారల కిచ్చి కొడుకున కిట్లు వ్రాసెను "ఈశ్వరా! నీవు పంపినబట్టలు మనపొరుగువారలు చలిచే బాధపడుచుండఁగా వారి కిచ్చితిని కాన మనయింటికొఱకును వేరే బట్టలు పంపవలయును" తల్లియొక్క భూతదయకు సంతసించి విద్యాసాగరుఁడు 'మనయింటికొఱకును ఎదవారికొఱకను మరియెన్నిబట్టలు కావలయునో వ్రాసినయెడలఁ బంపెద'

నని కల్పించ్రాసెను తల్లి మెట్టిదో కుమారుఁడును నట్టివాఁడే యగునుగదా?

విద్యాసాగరుని సహోదరుఁడగు దీన బంధు న్యాయరత్నమును ... కుమారుఁడుగానే యుండెను ఆయన వస్త్రహీనులను జూచినపుడు, తనపైనున్న వస్త్రమును వారికిచ్చుచుండెను. పరుల దుఃఖమును నిన న్తాళలేక ... విద్యా ... ఒకదినము దీనబంధుఁడు ... నిలిచి యుండఁగా ... కవిదస్త్రీ చింపిబట్టను కట్టుకొని పోవుచుండెను దానిని దీనబంధుఁడు పైనున్న చిన్నవస్త్రమును తాను ... కట్టబట్టను దానికిచ్చివచ్చి తల్లికావృత్తాంతము నంతను చెప్పెను అందు కామె మిగుల సంతసించి "నాయనా! నీవు బహుమంచిపని చేసితివి ... దినము రాత్రి ... కనను కోవలెయుఁగ" అని చెప్పెను ... తపమునందను ... అతిథి అభ్యాగతులకు ... పుత్రప్రదము గానుండెను ... విద్యాసాగరుని ... కలిమియే ... మిక్కిలి ... పకారము చేసియుండునో, ... దీనివలనే గ్రహింపవలయు.

ఇంతేత ఈశ్వరచంద్ర విద్యాసాగరులవారు, ... వివాహములనుగూర్చి యత్నముచేయుట భగవతీదేవిగారి ప్రేరణచేత ... చెప్పెదరు ... దీనినుగూర్చి జనానాపత్రికయందిట్లు వ్రాయఁబడియున్నది—

'విద్యాసాగరుఁడు మహోన్నతపదవియందుండి, తనసత్పాత్రదానమువలన వంగదేశమున కొకకష్టము రాకుండఁ గాపా

డుచున్నసమయమునం దొకనాఁడు శ్రీభగవతీదేవిని సందర్శించు టకయి యొకబాలవితంతువు వచ్చియుండెను ఆమె శ్రీభగవతీ దేవిని దర్శించి సంభాషణవశమునఁ దననిర్బంధవైధవ్యదశను గూర్చి దుఃఖముతో నించుక ముచ్చటించెను ఆర్త్రత్రాణపరా యణత్వమును వహించిన భగవతీదేవి యామెకష్టమును వినఁ గానే పట్టఁజాలని దుఃఖముతోఁ దన కుమారునివద్దకుఁ బోఁతివచ్చి "కుమారా! నీవు సమస్తశాస్త్రములను జదివితివిగ దా, ఆపన్నులయిన బాలవితంతువులను సంరక్షించుశాస్త్రమే దియును నీకుఁ గానుపించలేదా?" అని యడిగెను

"విద్యాసాగరునికిఁ దనతల్లియం దతిగౌరవము గలదు అతఁడు తనయౌన్నత్యమునంతను జిన్ననాఁడు తన కామె కఱ పిన సద్గుణపుంజమువలన నందియుండెను దుఃఖముతో నట్లు తనతల్లి చెప్పినమాటలను వినఁగానే, విద్యాసాగరుఁడు తిరిగి శాస్త్రములను జదువుట కారంభించి తుట్టతుదకుఁ బరాశరస్మృ తియందు, స్త్రీపునర్వివాహము తప్పక జరుపఁబడవలెనని విధించు నీక్రింది వాక్యమును గాంచెను"

"నష్టే మృతే ప్రవ్రజితే క్లీబేచ పతితే పతౌ
పంచస్వాపత్సు నారీణాం పతి రన్యోవిధీయతే"

"తనకుమారుఁడు స్త్రీపునర్వివాహములను జేయ నారంభిం చినతరువాత నామెనికి బహువిధముల ధైర్యము నొసంగుచు కుమారా నీ వవలంబించినమార్గమును విడువక పూనిన యీమహా హాకార్యమును నిర్వహింపుము ని కెన్నికష్టములు వచ్చినను మే మెప్పుడును నిన్ను విడువక నీకు సహాయులమై యుండె

దము ఒకవేళ మేము నిన్ను విడిచిపెట్టినను నీవు నిరుత్సాహుఁడవు గాకుమా" యని మాతనికి బోధించుచు శ్రీభగవతీదేవి బాలవితంతువులపాలిటికి సత్యమయిన రక్షకురా లయి నిలిచెను

పునర్వివాహము చేసికొనిన వధూవరులను ఆకాలమునందు వారియాప్తులు తిరస్కారముగఁ జూచి మిగుల బాధపెట్టుచుండిరి ఆయువతులను దనయొద్దకిఁ బిలిచి భగవతీదేవి వారికి ననేకబుద్ధులఁ గఱపి బుజ్జగించి వారినిఁ దనప్రక్కనఁ గూర్చుండఁబెట్టుకొని, భోజనము చేసి, యాప్తుల తిరస్కారమువలన ఖిన్నులైన వారిని సంతోషపెట్టుచుండెను ఇంటికి వచ్చిన అతిధిని తాను సన్మానించి, పంపనిదినము భగవతీదేవికి మిగుల దుఃఖదినముగా నుండెను తనశరీర మస్వస్థముగా నున్నను అతిధి కన్నము పెట్టించిగాని, యామె నిద్రించునది కాదు

సివిలియన్ హారిసన్ దొరగా రొకదినము విరియింటికి విందారగింప వచ్చెను అప్పుడు భగవతీదేవి తానె పాకముచేసి వడ్డించెను భోజనానంతరము వా రందఱు మాటలాడుచుండ నాదొర భగవతీదేవినిఁ జూచి 'మీయొద్ద చాలధనమున్నదా' యనియడిగెను అందు కామె కార్నేలియావలె తనకొమారులఁ జూపి వీరే నాధనమని చెప్పెను ఆమెనుగని, యాదొర విద్యాసాగరునితో 'ఈమాతృవలననే, నీవింతసద్గుణవంతుఁడవయితివ'నిపలికెను భగవతిదేవియొక్క సుగుణసంపదలఁ గని యామెయం దధికగౌరవభావము గలిగి యాయింగ్లీయుఁ డామెకు హిందూరీతి ననుసరించి సాష్టాంగముగా నమస్కరించెను

స్త్రీలయినను, పురుషులయినను, శ్రీమంతులయినను, విదల

యినను, [3]కుహీనులయినను, కులహీనులయినను, [4]విద్వాంసులయి నను, మూర్ఖులయినను, భేదభావములేక, భగవతీదేవి యందఱను సమానముగాఁ జూచుచుండెను ఈసమభావముచేతనే యామె సకలజనులచే సకలదిక్కులఁ బూజింపఁబడుచుండెను

భగవతీదేవిగారి దయకు మితిలేకయుండెను పరులదుఃఖముం గనిన నామెహృదయము కరఁగిపోవుచుండెను ఆమె [1]యతిథులకు, [2]నభ్యాగతులకు, [3]విద్యార్థులకు, [4]రోగులకు సహాయము చేయుచు వీరసింహ మనుపల్లెలోనే వాసము చేయుచుండెను. ఒక సమయమునందు విద్యాసాగరు లామెను కలకత్తాకు దీసికొని వచ్చిరి కలకత్తాలో వీరసింహములోఁ జేసినట్లు పరోపకారము చేయుటకు వీలులేదని చూచి యామె కుమారునితోఁ బలికినపలుకులు వినిన పాషాణహృదయుఁడుగూడ దయామయుఁడగుట వింతకాదు ఆమె కుమారునితో నిట్లనెను "నేను వీరసింహమునకుఁ బోకుండిన, మనయింట నారగించి విద్య నభ్యసించు విద్యార్థుల కెవరు భోజనము పెట్టఁగలరు? ఎండవానలలో నడచి యలసి వచ్చిన యతిథులకు, నాశ్రయ మొసఁగువా రెవరు? నిరాశ్రయమగు కుటుంబమునకు నాశ్రయ మొసంగు వారెవరు? ఇట్లచ్చట ననాథులు కష్టపడుచుండఁగా నే నిచ్చట నెట్లు సుఖముగా నుండఁగలను? నన్ను త్వరగా వీరసింహమునకుఁ బంపుము" విద్యాసాగరు లామె యభిప్రాయమును గనిపెట్టి దీనరక్షణార్థమై యామెను వీరసింహమునకుఁ బంపిరి మఱియొకసారి యామె ఈశ్వరచంద్రులు దమయొద్దికిఁ దోడ్కొనివచ్చుటకు యత్నము చేసినను కాని పరోపకారార్థమై యామె యాపల్లెను విడిచి రానని యుండె

స్వర్ణాలంకారములయందు భగవతీదేవి కెంతమాత్రము నిష్ఠము లేకయుండెను "నగలు పెట్టుకొనిన నేమి ప్రయోజనము? ఒకదినము దొంగలు తీసికొనిపోఁగలరు కాని యాధనముతోనే సహాయహీనకుటుంబములకు, దరిద్రులగు విద్యార్థులకు, సహాయము చేసిన నెంతయో యానందము కలుగును!" ఇట్లు భగవతీదేవి లోకుల కుపదేశించుచుండెను ఒకసారి విద్యాసాగరుఁడు తల్లితో నిట్లనియె "అమ్మా దేవి పూజచేయుటమేలా? లేక యాధనముతోనే పరోపకారము చేయుటమేలా?" అంచు నాపరోపకారపరాయణ "అదేధనముతో దుఃఖితులదుఃఖము నివారణమయ్యెడియెడలఁ బూజసేయుటకంటె దుఃఖితుల కిచ్చుటయే మేలు" అనెను ఆహా! భూతదయ యనిన నిట్టిదియే కదా! ఈమె వార్ధక్యకాలమునందు కాశీవాసము చేసి యచ్చటనే కాలధర్మము నొందెను

— ~~~~~~ -

అసామాన్య.

"ఉపకారిషు యః సాధుః సాధుత్వే తస్య కోగుణః
అపకారిషు యః సాధుః ససాధు సద్భిరుచ్యతే"*

ఈపరోపకారపరాయణురాలు, సురాజుద్దౌలా రాజ్యము జేయుసమయమున ముర్షిదాబాదులోనుండెను. ఈదుష్టప్రకృతి గల నవాబుయొక్క గుణములు చదువరులిదివఱకే రాణీభవాని చరిత్రమునందు చదివియున్నారు కాన వానివిషయమై నేనిందు విస్తరింప నక్కఱలేదు. పూర్వపు నవాబగు ఈయనతాత మనుమని మిక్కిలి గారాబము చేసినందువలనను దుష్టస్నేహితుల సహవాసమువలనను దుర్వర్తనపరుడై సురాజుద్దౌలా పెరిగి రాజ్యభారము వహించునప్పటికి లోకహానికరాత్ముడు నాయెను! ఈదుష్టుడు సింహాసనాసీనుడైన ప్రజలెట్లు బ్రతుకుదురా యని లోకులదివఱకె యధికభీతమనస్కులై యుండిరి. వారనుకొన్న భవిష్యమసత్యముగాక సత్యమైనందువలన. అన్యాయము, దుర్నీతి మొదలగు దుర్గుణముల నాయధముడు గ్రహించెను. ఆతడు రాజ్యమునకు రాగానే, నిరపరాధులసమూహములు కారాగృహముల పాలయ్యెను. రాజమందిర సమీపమునుండి గాని, మఱి యేరాజమార్గమునుండిగాని నడచుట, నిష్కారణముగా గొప్పసంకటము దెచ్చుకొనుటయై యుండెను. సురాజు

---

* ఉపకారికి నుపకారము విపరీతము గాదు సేయ వివరింపంగా
నపకారికి నుపకారము నెపమెన్నక సేయువాడు నేర్పరి సుమతీ

నము చేయకుండుట, " ద్యూతవిరుద్ధవాక్యముల నుచ్చరించుట, వ్యభిచారమును తిరస్కరించుట, ధర్మోపదేశము జేయుట, దుర్జనులను నిందించుట, మొదలగునవి యన్నియుఁ బంచమహాపాతకములుగా నెన్నఁబడుచుండెను తండ్రి, యన్న, భర్త మొదలగువారు చూచుచుండఁగ బిడ్డ, చెల్లెలు, భార్య మొదలగువారి కత్యంతమానహాని సంభవించుచుండెను సురాజు ద్వారా రాజ్యమునందలి యే స్త్రీని నేవేళ రాజభటులు గొనిపోవుదురోయని స్త్రీలందఱును, వెలుపలికెన్నఁడును రాక యిండ్లలో నేయెల్లప్పుడును దాఁగియుండు చుండిరి వంగదేశమునందు నితరదేశములకంటె ఘోషా (రాణివాసము) యధికమగుట కిదియే కారణము దుష్టులగు మ్లేచ్ఛులభయముచే నట్లు వంగస్త్రీలు రెండుమూడు శతాబ్దములవఱకును ఉండుటవలనఁ గొన్నిదినముల కదియే స్త్రీలకు ముఖ్యధర్మమని వారికిఁ దోఁచెను పిమ్మట నీ ఘోషాపద్ధతియే సభ్యస్త్రీల కుచితమనియు, నది లేని స్త్రీలు నీతిమాలినవారనియు వారు సిద్ధాంతీకరించిరి ఇతరదేశములం దిట్టిరాజబలాత్కారము లేనందున, మహారాష్ట్రదేశమునందును, తెనుఁగు దేశమునందును, ద్రావిడదేశమునందును, మఱి యనేకదేశములందును నిట్టి ఘోషాపద్ధతి లేదు వంగదేశీయు ఘోషా యుత్పత్తికారణమును దెలిసికొని న్యాయపరిపాలకులగు ఆంగ్లేయుల ప్రభుత్వమునందుఁ దురకలచేఁగాని మఱి యెవరివలనఁగాని స్త్రీల కెట్టిబాధయుఁ గలుగదుగాన ననేకశతాబ్దములనుండి యున్న కారాగృహావాసమునుండి తమ స్త్రీలను విడిపించెదరని నమ్మ

చున్నాను ఇట్లు కొంతకాలము జరిగిన వెనుక నవాబుగారిదృష్టి తనయొద్ద నున్నయధికారుల యంతఃపురముపైఁ బడెను! ఏయధికారియింటనైన నధిక సౌందర్యవతి గలదని తెలిసిన నవాబాయధికారితోఁ దన కా స్త్రీనిఁ దెచ్చి యిమ్మనియడుగును వాఁడట్లు తేనియెడల ననేకప్రయత్నముల నాయధికారిని బాధించి వాని యంతఃపురమునుండి యాస్త్రీని బలవంతముగాఁ గొనివచ్చుచుండెను!

ఇట్టి ప్రళయసమయమున ముర్షిదాబాదులో జగత్ సేటను ఇంటిపేరుగల మహాధనసంపన్నులగు సాహుకారు లుండిరి వీరికిఁ గల యమితధనమువలన వీరు కుబేరులనఁబడుచుండిరి నాగపూరు రాజగు భోన్సలా, బంగాళాదేశముపై దండెత్తిపోయినప్పుడీజగత్సేటు గృహమును కొల్లగొట్టి కోట్లకొలఁది ధనమును దీసికొనిపోయెను ఇట్లసంఖ్య ధనరాసులు వారు గొనిపోయినను జగత్సేటు "మరాఠావారు నా పాయిలోనుండి యొకకానిడబ్బు గొనిపోయిరి" అని యనెనఁట! ఇట్లా వంశమువా రపరిమితధనవంతు లయినందున బంగాళాదేశమునందంతటను జనులు వారిని మన్నించుచుండిరి ఆసమయమునందు మతెబ్ చందు అను సాహుకారు జగత్సేటువంశమున ముఖ్యుఁడుగా నుండెను ఈయన మిక్కిలి బుద్ధిమంతుఁడును, రాజకార్యకుశలుఁడును, అయినందున నవాబు దర్బారునందు ఆతని కధికమర్యాదలు జరుగుచుండెను కాన నధికారులంద ఱతనికి వెఱచుచుండిరి ఆతనియొద్దనుండి నవాబున కెల్లప్పుడును ధనసహాయముకావలసి యున్నందున సురాజ్జాజగత్సేటును అందఱికంటె నధికముగా

మన్నించుచుండెను ఈమతబ్ చందు, జగత్సేటున కత్యంత లావ
ణ్యవతియు, గుణవతియునగుకూఁతురు గలదు ఆమె యసమాన
రూపమును గని తండ్రి యాచిన్నదాని పేరు 'అసామాన్య' యని
పెట్టెను ఆమెకుఁ దండ్రి యత్యంతవైభవముతో వివాహమహో
త్సవము జరిపెను వివాహమైన స్త్రీ యత్యంతపవిత్రురాలనియు
దానిని దాఁకుట యత్యంతపాప మనియుఁ దురకల ధర్మశాస్త్ర
మునందుఁ జెప్పఁబడినను, సురాజుద్దౌలా, యసామాన్యయొక్క
సౌందర్యఖ్యాతిని వినఁగానే, మోహపరవశతచేఁ బిచ్చివాఁ డా
యెను కాని యామె జగత్సేటు కూఁతురైనందున నాసంగతి
యెవరికిఁ జెప్పుటకు వీలులేకుండెను అదేలయన రాజ్యమునందుఁ
గల ప్రజ లందఱును గత్సేటున కనుకూలురయినందునఁ దన
దుర్నీతి తెలిసినయెడల లోకు లందఱును దనకు విరుద్ధు లగుదు
రని సురాజున కత్యంతభయము కలిగియుండెను ఇట్లత్యంతభీతిచే
గొన్నిదినము లరుగ నాతని కామాగ్ని యంతకంత కధికము
కాఁగా, వాఁ డొకదినము రాత్రి స్త్రీవేషము వేసికొని, యొకా
నొకి నామాన్యస్త్రీవలెనే జగత్సేటుమందిరముఁ బ్రవేశించి యసా
మాన్య వశించునట్టి యంత పురములోనికి వెళ్లెను! అచటికిఁ
బోయి యసామాన్య వాస్తవముగా నసమాన సౌందర్యవతి
యగుటఁ గని యాదుష్టుఁడు భ్రమిష్ఠునివలెఁ, దానపుడుదాల్చిన
వేషమునకు భంగము కలుగునని యైనఁ దలఁపక, అత్యంతపవి
త్రురా లగుపతివ్రత నంటఁబోయెను అది గని యసామాన్య
భీతినొఁ గేక వేయ నవా బచటనుండి పాఱిపోవ యత్నించెను
అంత నామెభర్తయు నింటఁ గల యితరజనులును వచ్చి గాంచి

ప్రవేషధరుఁ డగు సురాజుద్దౌలాను గుర్తించి యామెభర్త వానికిఁ దనపాదరక్షచేఁ జక్కఁగా బుద్ధిచెప్పి, నవాబుగానఁ గరుణించి ప్రాణములతో విడిచెను

ఇట్లు తాఁ దలఁచినకార్యసిద్ధి గాకపోఁగా, మీఁదు మిక్కిలి యవమాన మగుటకు రోయుచుఁ దన్ను ట్లవమానపఱచినవాని పగ తీర్చుకొను దినమును నిరీక్షించుచుండెను

తదనంతర మొకనాఁడు అసామాన్యపెనిమిటి రాజమందిర సమీపమునుండి యరుగుటఁ గని నవాబు వానిఁ బట్టి తెప్పించి తల తీయించెను అట్లతని శిరచ్ఛేదము చేసి యాతల నొక వెండి పళ్లెరమునం దుంచి యసామాన్య యొద్దక పెను ప్రాణపతి యొక్క శిరమును జూచి యసామాన్య యెట్టిదుఃఖములో మునిఁ గెనో చదువరులె యూహించుకొనఁ గలరు ఆదుఃఖాతిరేకము వలన నాటినుండి యామెకు మతిభ్రమ కలిగెను ఆపిచ్చిలో నొకప్పుడు దుఃఖించుచు, మఱియొకప్పుడు నవ్వుచు, ఇంకొక ప్పుడు గంతులువేయుచుఁ గాలము గడుపుచుండెను!

ఇట్లపరిమిత ఘోరకృత్యములు చేయుటవలన వంగదేశము నందుఁ గల సంస్థానీకులును, సరదారులును, విసిగి సురాజునకు విరుద్ధులయిరి స్వజాతీయుఁడగు సైన్యాధీశునిరాజ్యముపై నునిచి, పూర్వము నవాబు మక్కాకు వెళ్లినప్పటినుండియు, నవాబు లందఱును సరదార్ల చేతులలోని కీలుబొమ్మలై యుండిరనుటకు సందియము లేదు ఈసరదారు లందఱొకప్పుడు సభచేసి సురాజుద్దౌలాను ఇంగ్లీషువారి సహాయముచే బదభ్రష్టునిఁ జేయ నిశ్చయించిరి ఈసంగతి సవిస్తరముగా రాణీభవాని గారి

చరిత్రమునందు వివరింపఁబడెను అటుపిమ్మట ౧౭౫౭వ సంవత్స
రమునం దైనప్లాసీయుద్ధమందు నింగ్లీషుసైన్యాధిపతి యగుక్లైవను
నతఁడు సురాజు నోడించెను అప్పుడు సురాజు యుద్ధభూమి
విడచి యొక లొట్టిపిట్ట నెక్కి మురీదాబాదు వైపునకుఁ బాఱి
పోయెను కాని యతని పరాభవ మచటివారి కంతకుముందే
తెలిసినందున, నచటనుండ వీలులేక యచటినుండి మఱియొక
వైపునకుఁ బోయి తుదకు బాగాబంగోలా యనుగ్రామమునందు
నతఁడు శత్రువులచేతఁ జిక్కెను మీర్జాఫర్ పుత్రుఁ డగుమిరాన్
యొక్క యాజ్ఞప్రకారము, మహామదీబేగను తురుష్కుఁ డాయన
శిరము ద్రుంచెను బంగాళదేశపు నవాబునకిట్టియవస్థ ప్రాప్తిం
చుటకు నాతని దుష్టత్వమే కారణమని వేరుగాఁ జెప్పనక్కఱ
లేదుగదా? అవినీతి, క్రూరత్వము, పరపీడనము, చేయువారి కెన్న
టికిని తగినశిక్ష గాకమానదు ఇందునగుఱించి యొకకవి యిట్లు
వ్రాయుచున్నాఁడు

గీ॥ క్రూరులై పరుల కకారణంబుగ నుర్వి
హానిఁ జేయఁ జూచునట్టివారు ॥
తీరని కడగండ్లఁ దెచ్చుకొనుచుఁ దామె
దుఃఖ పడుదు రాత్మదోషమునకు

కాఁబట్టి మనుష్యు లెప్పుడును, పరుల కపకారముఁ జేయక
స్వశక్త్యనుసారముగా నుపకారమే చేయుచుండవలయును ఈసం
గతి నాసహోదరీమణు లెప్పుడును మఱవకుండవలెనని వేఁడె
దను ఇట్లు చేయుటవలన మన కందఱును మిత్రులే యగుదురు
శత్రువులు మన కెవ్వరును లేకుండుదురు సురాజు సకలప్రజలకు

ననేకపీడలు గావించినందువలన సంకటసమయమునందు మిత్రులు సహితము వానిశత్రువులైరి వాఁడేపరోపకారుఁడై యుండినయెడల విధివశముచే నొకసంకటము వచ్చినను, వాని కనేకులు సహాయులై యుందురు ఈసురాజుచరితమువలన నింకొకయుపదేశమును గ్రహింపఁదగియున్నది అది యేదనఁగా నైశ్వర్యము గలిగినప్పు డత్యంతగర్వముచేఁ గన్నుమిన్నుఁ గానక నొరుల నతి తుచ్ఛముగా నెంచి, వారిని బాధించినయెడల, విపద్దశయందుఁ జగత్తంతయుఁ దనకుఁ బ్రతికూలమగును కాన నీయుపదేశము గ్రహించి, ద్రవ్యవంతురాండ్రగు మాయక్కలందఱును, గర్వమును జేరనీక, బీదవారియందు దయ గాపెదరని, నమ్ముచున్నాను

పతి గతించిన నాటనుండియు నసమాన రెండుమూడు సంవత్సరములవఱకును మతిభ్రమ కలిగియే యుండెను ఆమె కాభ్రమ వదలవలయునని యామెతండ్రి యనేకవైద్యులచే ననేకవిధోపాయములు చేయించెను కాని వానివలన నెంతమాత్రమును గుణము లేకపోయెను ఆసమయమునందె సురాజుద్రోహిగా శిరచ్ఛేదమగుట సంభవించెను కాన కొందఱు ఘనవైద్యు లామెకుఁ బతి మరణమువలన భ్రమ గలిగినది గాన తనపతినిఁ జంపినవాఁడు తెగినసంగతి యామెకుఁ దెలిపి, వానితల నామెకుఁ జూపిన నామెపిచ్చి వదలునని చెప్పిరి అందుపై నామాటను పరీక్షింప కొఱకు సురాజు శిరస్సొక బల్లెమునకుఁ గ్రుచ్చి ప్రజలకుఁ జూపుచున్నస్థలమునకు సమీపమునందున్న మేడమీఁదినుండి యామెచే దానిని జూపిరి ఆశిరస్సును గని యత్యంతదయతో నామె

సమీపమున నున్నవారిని గని 'పాప మీదురదృష్టవంతుం డెవఁడు?' అని యడుగఁగా వారు 'అమ్మా! తమభర్తను అతి క్రూరుఁడై వధించిన దుష్టుఁడు వీఁడె వీనిశత్రువులు వీనికిఁదగిన శిక్షనే చేసిరి' అని చెప్పిరి అందుపై నామె మిక్కిలి జాలిపడి 'అయ్యో పాపము వీని కిట్టిదురవస్థ ప్రాప్తించినదా' యని యిఁక నన్నింటికిఁ గొనిపొండు' అని చెప్పెను అటుపిమ్మట నామెను వారింటికిఁ గొనిపోయిరి అప్పు డామెపిచ్చి పోయి యామెకు జరి నసంగతి తెలియఁగ, నామె సురాజుద్దౌలా సంగతి యంతయు సవిస్తరముగా నడిగి తెలిసికొని, వాని దురదృష్టవంతురా లగుభార్య సంగతియును దెలిసికొనెను అకస్మాత్తుగా నామెయొక్క భ్రమ విడలుటఁ గని యాప్తజనుల కపరిమితాశ్చర్యమును, ఆనందమును గలిగెను కాని బాగైననాట నుండియు నప్పుడప్పుడు 'పరమేశ్వరుఁడు నేను చేయవలసిన కార్యమును తానే చేసెను, గాన పరమేశ్వరుఁడు చేయవలసిన కార్యమును నేనే చేయవలయునని యీశ్వరసంకల్పమై యుండును అట్లయిన నేనాకార్యమును చేసెదను" అని యనుచుండెను ఈవాక్యములకు నర్థమేమని యామె ననేకు లనేకవిధముల నడిగి చూచిరి కాని యామె వారికిఁ దెలిసినఁ గార్యము కొనసాగనీయరనియును, నవ్వుదురనియు దలఁచి యామె యెవరికిని చెప్పకుండెను ఇట్లుండి నింట నెవ్వరికిని జెప్పక యొకనాటి రాత్రి అసామాన్య యిల్లు వెడలెను! ఇట్లామె బయలుదేఱి భయము విడిచి యొంటరిగా శాంతాబంగోల యనుగ్రామమునకుఁ బ్రయాణమయిపోయెను సురాజుద్దౌలా శిరమును చూచిన

నాటనుండియు నామె యంతరంగము దివ్యవిచారములతో నిండి యుండెను "నాపెనిమిటిని జంపినవాని పగతీర్చుకొనుట నాపని వాని నవమానించుట, పదభ్రష్టునిం జేయుట, వానితలం దీయుట, మొదలయినపను లన్నియు నావై యుండఁగా బరమేశ్వరుఁడు నాకొఱ కాపను లన్నియుం దానే చేసెను దయాళుఁడును, సంపూర్ణకరుణాయుక్తుఁడును, అగు పరమేశ్వరుఁడు సురాజుపై గయగలిగి, వాని యపరాధములను క్షమింపవలయును వాని యం దనుగ్రహించి వాని నత్యంతసుఖునిగాఁ జేయవలయును కానియాపను లన్నియు నీశ్వరుఁడు చేయనందున వానిని నాకొఱకే యుంచినాఁ డనుటకు సందేహము లేదుగాన నీపనులన్నియు నేనే చేయవలయును" అను సువిచార మామె యంతఃకరణము నం దెల్లప్పుడు భ్రమణము చేయుచుండెను! రాజు గతించినం దున వానిని క్షమించుటగాని వానిని సుజనుం జేయుటగాని య సంభవముగాన నిరపరాధిని యగు వానిభార్యకు సహాయము చేయువారులేక, బాగాబంగో రాయం డితరులకుం దెలియకుండ నత్యంత సంకటమున నున్నదని యామెకుం దెలిసెను. ఆమెకు సహాయ్యముచేయుట యనఁగా నప్పటి నవాబగు మీర్జాఫరుయొక్కయు, వానికి సహాయులైయున్న యాంగ్లేయులయొక్కయుం బ్రబల కోపమునకుం బాత్రురా లగుటయే. అసామాన్యతంత్రి యగు జగత్సేటును, తదితరు లనేకులను, సురాజు సంబంధు లెవ్వ రగు పడినను వారినిం జంపవలయునను ఉద్దేశము గలి యుండిరి కాని మిత్రులవలెనే శత్రులయందును ఉపకారము చేయుమహా త్ముల యంతఃకరణము లత్యద్భుతములు! అసామాన్య తాను

సురాజుభార్యకు నుపకారము చేయఁదలఁచెనుగాన నెంతమంది యెన్నివిధముల నడిగినను పైని చెప్పఁబడినకారణమువలన తనకార్యమునకు భంగము కలుగునని యెంచి యెవ్వరికిని జెప్పక యిల్లుబయలుదేఱెను! అమె యట్లు బయలుదేఱి బాగాబంగోలాకు వచ్చి చేరఁగా నచట నామెకు సురాజుభార్యను గుఱించి యిట్లువర్తమానము తెలిసెను

సురాజు బలహీనుఁడయి, రాజ్యచ్యుతుఁడై ముర్షిదాబాదు నుండి ప్రాణములను రక్షించుకొను నిమిత్తము పాఱిపోవునపుడు, ఆయనకుఁగల యసంఖ్యసేవకులలో నొకరును సహాయులై ఆయనకుఁదోడు నడువకుండిరి! ప్రతి దుష్కార్యమునందును అతనిఁ బ్రోత్సాహపఱచి మాప్రాణములనైన నీకిత్తుమని చెప్పిన మిత్రులలో నొకరును అట్టిసంకటసమయమునందు సహాయులుగాకుండిరి అధికారారూఢుఁడైయున్నపు డాయన యనలోకమున కత్యంతము భీతిల్లి గంగెద్దులవలె నాతనివాక్యముల కన్నిఁటికి నౌనౌననుచు, తమ కనర్హకార్యములయినవానిని సహితము చేయుచు నుండువారిలో నొక్కరును సంకటసమయమున నతని యొద్దనుండక పలాయితులైరి ప్రత్యక్ష మాతనిబంధు లగువారు సహిత మావిపద్దశయందు దానికి సహాయులు కాకుండిరి! మనుష్యమాత్రుల కెవరికైనను నిట్టికాలమువచ్చిన నీప్రకారమే మిత్రు లందఱును తొలఁగుదురు ఇఁదునుగూర్చి యొకకవి యిట్లు వ్రాసియున్నాఁడు

క. కమలములు నీటఁ బాసిన,
గమలాప్తుని రశ్మిసోఁక కమలిన, భంగిన్
దమతమ నెలవులు దప్పినఁ
దమమిత్రులు, శత్రులగుట తథ్యము సుమతీ

ఇట్లధికారహీనుఁడును, ధనహీనుఁడునైన సురాజుద్దౌలా నందఱును విడిచిరి కాని యాతఁ డెచటికి నరిగిన నచటికి నతనిని వెంబడించియుండుట కాసమయమునం దొకప్రాణిమాత్ర ముండెను ఆప్రాణి యెవరనఁగా నాతనిపట్టపురాణియగు మెహరున్నీసాబేగమ్ సురాజామెను 'గుల్' అనఁగా గులాబుపువ్వని పిలుచుచుండెను సురాజెప్పుడును రదార్థాసక్తుఁడై యీయామెను ప్రేమతోఁ జూచినవాఁడు కాఁడు తన్నట్లు పతి త్యజించినను ఆపత్సమయమునం దాయనను దాను విడువనొల్లక, యాకుల కాంత తనవిభునకు సహాయురాలై నడిచెను! అట్టి సాధ్వి ధన్యురాలని యెవరు పొగడకుందురు? "చండాలోస్తు సద్విజోస్తు గురురిత్యేషా మనీషా మమ" అని శ్రీమచ్ఛంకరస్వాములవారు చండాలుని విషయమునఁ జెప్పినటులనె యీపరమపతివ్రత యవన కులమున జన్మించినను తనయుదాత్తగుణములచే హిందూసుందరులకును, స్త్రీవర్గమున కంతకును గురుతుల్యురా లగుచున్నది కాన నామెయుదాహరణము ప్రతికులవధువు గ్రహించవలయును ద్రవ్యహీనుఁడగు భర్తను స్త్రీలు తిరస్కరించుదురనియు, వానిని హీనముగాఁ జూతురనియు, పెనిమిటిని త్యజించుదురనియు, ననేక యారోపణములు స్త్రీలపై స్త్రీద్వేషులు మోపుదు

న్నారు వారికి సహాయుఁడగు కవి యొకఁ డిప్రకారము వ్రాసి యున్నాఁడు —

క॥ కులసతి రోయును, పుట్టం
బులు వాయుదు రోరులు గష్టపుంబలుకుల ని
మ్ముల నాడఁ దొడఁగుచుందురు॥
కలియుగమున ద్రవ్యహీనుఁ గల కాలంబున్

ఈపద్యమునందుఁ గల యితరుల విషయమై వ్రాయుట నా పనికాదు కాని కులసతివిషయమున కవి వ్రాసినవాక్య మసత్యమని చెప్పి వక్కాణించకుండఁజాలను ఈకవీశ్వరున కీయవన నాశ్వచరిత యించుక చెవినిఁబడియుండిన యెడలఁ దనయసత్యమునకు లజ్జితుఁడై యావాక్యము నాపద్యమునుండి తీసివేసియుండు ననుటకు సందియములేదు కులసతి తనపతికి సంకటసమయమున సహాయురాలు గాఁ యుండినఁ గులసతికిని వేశ్యకునుగల తారతమ్యమేమి? ఇతర దేశముల విషయమయి నాకంతగాఁ దెలియదుగాని మన హిందూస్థానమునం దెప్పటను పతిదరిద్రుఁడని “కులసతి రోయును” అనువాక్య మబద్ధమనుట కెంతమాత్రమును సంశయములేదు ఒక బిదతనమే యననేల? ఇంటఁ గడుపునిండ తిండిలేకుండఁగా దుష్టుఁడగు భర్తచే నిత్యమును వీపుపగులునట్లకారణముగా దెబ్బలఁదినుచు, నింటనెల్లప్పుడు అత్తయాడుబిడ్డలచే నతిశయమగు కోడంట్రికమనుభవించువారి ననేకులను మనకన్నులారఁ జూచుచున్నాము [బాధలనుభవించుచుఁ బతియం దధికభక్తిఁగలిగి ఆయన కనేకవిధములఁ బరిచర్యలను జేయుచు భర్తను రక్షించు నిమిత్తము ప్రతిదినము వ్రతములు చేయుచు, ముడుపులుగట్టుచు నెట్టి ఘోరసంకటమునందైన

నాతనికి సహాయురాండ్రై యుండు యువతీరత్నంబు లీ దేశము నం దసంఖ్యలుగా మనము చూచుచున్నాము హిందూస్థానమునందలి పురుషులు, తమస్త్రీల ననేకబాధలఁ బెట్టుటయందును, స్త్రీలు వాని నన్నిఁటిని సహించి వారి కతిభక్తితో నుపచారములు చేయుటయందును, జగత్తునం దంతటను బహు దినములనుండి ప్రఖ్యాతిగాంచిరని చెప్పిన నాపై నసత్యారోపణము రాదని నమ్మెదను భర్త ధనహీనుఁ డని, భార్య యాతనిని విడిచినట్టి యుదాహరణము ఈ దేశమునందు వెయ్యికుటుంబములలో నొకటి యారుచునో లేదో సంశయింపవలసియున్నది అట్లు జరికినను అత్యంత కనిష్ఠజాతియందును, అత్యంతాజ్ఞానులుగా నుండి మూర్ఖతయే ప్రధానముగా నుండిన వారిలోను విద్యాగంధ మెఱుఁగక నీతియన్న వాక్యమునైన నెఱుఁగనివారిలో నొకప ౘ్ప్రకారమగునేమో ఇంతమాత్రముచేత "కులసతిరోయును" అను సిద్ధాంత మేతర్కశాస్త్రమువలనను సద్ధపడనేరదు స్త్రీలపైఁ గొంద ఱారోపించిన యారోపణ యసత్యమని సిద్ధాంతము చేయుటకుఁ గొంత విషయాంతరమాయెను ఇందుకై చదువరులు నన్ను మన్నింపవలెనని వేఁడెదను

ఇట్లు 'గుల్' తనపతివెంట నరిగినపు డామెకుఁ బదునెనిమిది సంవత్సరములప్రాయముండెను అట్టి యల్పవయసునందు నిండు గర్భిణిగానుండియు, రాళ్ళనక, ముళ్ళనక యెండవానలకు సహించి యాతనివెంటఁ బరుగిడుచు బాగాబంగోలాకుఁ జేరి యచటఁ బ్రసూతయాయెను అందువలనఁ గొన్నిదినము లచట నుండవలసినవాడైరి పిమ్మట నచటనే సురాజు శత్రులచేతిలోఁబడి చంపఁ

బడెనని యిదివఱకే తెలిపియున్నాను పతిమరణానంతర మా సాధ్వి యదృష్టహీనురాలగు కూఁతురిని రక్షించుచు నచట నుండు బదవారి గుడిసెలలోఁ గాలము గడుపుచుండెను! ఈసమాచారము అసామాన్యకుఁ దెలియఁగా నామె 'గుల్' అచట నున్నదనినమాటకు సంతోషించి, యాబీదవారి యిండ్లచట నని శోధింపసాగెను ఒక స్త్రీ తనకొఱకు వెతకుచున్నదని 'గుల్' బేగమునకుఁ దెలియఁగా, నాస్త్రీశత్రుపక్షమునుండి వచ్చినదై యుండునని యామె మిక్కిలి భయపడెను ఆమెకుఁ దనప్రాణములకొఱ కంత భయము లేకున్నను, నూతనముగా జన్మించిన పసిబిడ్డప్రాణముల కెక్కడ భయముకలుగునోయని భీతిల్లెను ఇట్లు భీతిల్లి, యామె యంతతో నూరకుండక, యిచట తనకు జరిగిన యన్యాయమంతయు, ఢిల్లీ కేగి పాదుషాకు నివేదించి, గతవైభవమును తన కొమార్తె కిచ్చునటుల చేయవలయునని యామె యాక్షణముననె బిడ్డ నెత్తుకొని ఢిల్లీమార్గమున నడువసాగెను! ఆవర్తమాన మసామాన్యకుఁ దెలిసి, మిక్కిలి విచారపడి, యామె దృఢనిశ్చయవంతురాలైనందున నాపని నంతతో విడువక ఆబేగము నడచినదారినే తానును నడువ నారంభించెను బాగా బంగోలాకుఁ దనకొఱకు వచ్చినస్త్రీ తన్ను వెంబడించినదని 'గుల్' బేగము విని మఱింత భీతయై యతి త్వరగా నడువసాగెను అసామాన్య యదివఱకు నడిచి యలసియున్నదిగాన నతిత్వరగా నడువఁజాలక తిన్నఁగా నడుచుచుండెను ఆమె, తాను బేగమున కపకారిణిని కానియు, సహాయము చేయుటకె వచ్చితినిగాన భయపడవల దనియు, దోవనడుచువారిచే ననేకవర్తమానములు పంపెను

గాని 'గుల్' బేగ మామాటలయందు విశ్వాసముంచక ముం దున కతిత్వరగా నడుచుచుండెను ఇట్లొకరు భయముచేతను, మఱియొకరు ఉపకారబుద్ధిచేతను, ఒకరెండుమకామములు హెచ్చు తగ్గుగా, నీయూరినుండి యా యూరికి నాపల్లెనుండి మఱియొక పల్లెకు నరుగుచుండిరి తనకు మంచిమాటలుపంపి, తన వెంట విడువక యొకస్త్రీ వచ్చుచున్నదని విని బేగమునకు మఱింత సంశయము కలిగి, భయమువలన ఢిల్లీమార్గమువదలి పసిబిడ్డను రక్షించుకొను నిమిత్తము ఆమె అడ్డదారిని బడి పరుగెత్తసా గెను ఇట్లామె యెంతటికిం బోయినను లోకుల నడి తెలిసికొ నుచు అసామాన్య యామెవెనుకనే పోవుచుండెను ఇట్లాయిరువు రొకసంవత్సరమువఱకుం దిరుగుచుండిరి కాని యొకరిదర్శన మొకరికిం దటస్థించినదికాదు! సంవత్సర మైనవెనుక నొకదిన మసామాన్య బేగమునకుం గొంచెము దూరమువఱకు వచ్చిచే రెను ఆదిన మత్యంతభయంకర మైనది ఆకాశమంతయు మేఘ ములచే వ్యాపింపంబడి యురుములతోను మెఱుపులతోను భయం కర మైనవాన కురియ నారంభించెను ఇట్లు పిడుగులు పడుచున్న భయంకర మైనవానలో నసామాన్యయొక్క భీతిచేత 'గుల్' బేగము బిడ్డను వీపునకుం గట్టుకొని పరుగెత్తసాగెను ఆమె వెనుకనే యసామాన్య "భయపడవలసినపని లేద" ని మొఱ్ఱపె ట్టుచుం బరుగెత్తసాగెను కాని యాగాలివానలో నా మెధ్వని యా బేగమున కెంతమాత్రమును వినంబడినది కాదు ఆమె యట్లు పోయిపోయి, మహావేగముతో రెండుగట్లనుండి సముద్ర మువలెం బొంగి పాఱుచున్న గంగానదియొద్దికి వచ్చెను అచట

నుండి పోవుమార్గముఁ గానక యామె యచటనున్న నావికులను త న్నావలిగట్టునకుఁ ద్వరగాఁ జేర్పుఁడని వేఁడుకొనసాగెను గంగయం దట్టితుపాను సమయమున నావవేయ వీలుగాదని యచటినావికు లందఱును చెప్పఁగా నత్యంత భయాకులయైన బేగము, తనచేతనున్న రత్నఖచితమైన యుంగరమును వారికి నియ్యఁబోయెను ఱిక్కిలి వెలగలయుంగరము దొరకు నన్న యాసచే వారిలో నొకఁడు నావ నడుప నుద్యుక్తుఁ డాయెను వారు పడవ నెక్కి కొంతదూఱమువరకుఁబోయిరి కాని నదీవేగ మతిశయమైనందున న వట నావోడ మునిఁగెను అట్టిసమయ మున నసామాన్య గంగయొద్దనకువచ్చెను నావ మునుఁగుటఁ గనినతోడనే నావలోనివారిని రక్షింపవలెనని యామె యామహా నదిలో దుఃకెను ఆమె యట్లు దుముకి తనశక్తికొలఁది నీఁదుచు మధ్యమధ్య ప్రవాహవేగమువలనఁ గ్రమమైన మార్గమునుండి తొలఁగుచు మునుఁగుచుఁ దేలుచు నావమునిఁగినచోటికిఁ బోయి చేరెను ఇట్లంతటి ధైర్యముతో దృఢనిశ్చయులైనవారు చేయఁబూనినకార్యము లెవ్వి గాకయుండును? అప్రకార మామె యచటికిఁబోయి నీట మునిఁగిన 'గుల్' బేగము జడఁబట్టి యీవలకు లాగెను ఆమెవీపున గట్టిగాఁ గట్టఁబడిన పసిపిల్లయుం దల్లితో నీవలికి వచ్చెను ఇంతలోఁ దుపాను కొంత తగ్గినందున నామె ఱిక్కిలి ప్రయాసముతో వారి నీవలకుఁ దెచ్చి యొడ్డు మీఁద సమీపమునం దున్నగుడిసెకుఁ గొనిపోయి, అచటివారి

నడిగి పొడిగడ్డి, నిప్పు మొదలయినవి దెచ్చి వారి కుష్ణోపచారములు చేయసాగెను కాని బేగమును, ఈనశ్వర మయినట్టియు, దుఃఖభూయిష్ఠ మయినట్టియు ప్రపంచసుఖమునుండి గంగాదేవి యదివఱకే ముక్తురాలినిగాఁ జేసెను, గాన నామె దీర్ఘనిద్ర నుండి లేవనేలేదు కాని యాశిశువు కొంతసేపటికి స్మృతికి వచ్చెను అసామాన్య బేగమున కచటనే దహనవిధులు చేయించి తా నాశిశువును ఇంటికిఁ గొని చని తాఁ గన్నకూఁతురివలె సంరక్షించెను నేటివఱకు వంగాళాదేశమునందు అసామాన్యను దేవిగా భావించి, యాబిడ్డ నెత్తుకొనినటుల నామె విగ్రహమును చేసి, పూజించువాడుక గలదఁట

ఈప్రకార మసామాన్య తనదృఢనిశ్చయమువలన శత్రువుల యందును మిత్రభావముంచి, యొరుల కసాధ్య మైనసత్కృత్య మొనరించి తన పేరు సార్థక మగునటులుగాఁ జేసెను అదే ప్రకార మామెచరితము చదివిన యువతులును తమచేత నైనంత వఱకుఁ బరులకు నుపకారము చేయుచుండవలయును ఒరులు మీపై నన్యాయముగా నాగ్రహపడినను మీరు వారి నత్యంత ప్రేమతోఁ జూచినయెడల మీరందఱకును పూజ్యురాండ్రయి యీశ్వరుని ప్రేమచే ననామాన్య లగుదురు

ఖనా.

'విద్యచే శాశ్వతంబుగ వినుతి కెక్కు'

పూర్వకాలమునందు, ఖనా యను స్త్రీ జ్యోతిశ్శాస్త్రమునం దధిక ప్రవీణురాలై యుండెను ఆమె చేసినకవిత్వ మాబాల వృద్ధుల కధికప్రియముగా నుండెననియు ఖ్యాతిగలదు కాని మనదేశమునందుఁ జరిత్రములు వ్రాయువాడుక లేనందున నామె చరిత్రము సవిస్తరముగా నెచ్చటను దొరకలేదు ఇందున కెంత యుం జింతిల్లవలసియున్నది ఈమె తలిదండ్రు లెవ్వరో తెలి యదు కాని యీమె జననీజనకులు బాల్యమునందే మృతి నొందినందువలన నీమె నెవఁడో యనార్యుఁడు పెంచుకొని యతఁడే యామెకు జ్యోతిషవిద్య నేర్పెనని యొకవింతకథఁ జెప్పె దరు ప్రాచీనకాలమునం దార్యులకంటె ననార్యులే జ్యోతిషము నందు విశేషపాండిత్యము గలిగియుండిరని యందురు ఖనా కుశాగ్రబుద్ధిగలదై నందున నితరబాలికలవలె నాటలతోఁ గాలము గడపక తనపెంపుడు తండ్రియొద్ద స్వల్పకాలములోనే సంపూర్ణ జ్యోతిశ్శాస్త్రము నభ్యసించెనఁట! ఆపెంపుడుతండ్రి యీమెబుద్ధి కెంతయు మెచ్చి తనకు వచ్చినవిద్య యంతయు నామెకు సాంగో

పాంగముగా నేర్పెను ఇట్లు పురుషులకుసహితము దుర్లభమయిన గణితజ్యోతిషము లీమెకుఁ గరతలామలకము లయ్యెను

ఖనా వసియించెడి గ్రామమునందే మిహీరుఁ డను బ్రాహ్మణచిన్నవాఁ డొకఁ డనార్యులచేఁ బెంపఁబడెను పెంపుడుతండ్రియయిన యనార్యుఁడు మిహీరునిఁ బుత్రవాత్సల్యముతోఁ బెంచిపెద్దవానిఁ జేసి జ్యోతిషమునం దపారపండితునిగాఁ జేసెనఁట తదనంతరమునందు,ఖనా మిహీరు లిరువురును,యుక్తవయస్కులై తమ పెంపుడుతండ్రుల యనుమతి వడసి, వివాహముఁ జేసికొని సంసారభారమును మోయుచుండిరి

ఖనాయొక్క తలిదండ్రు లెవ్వరైనది తెలియకపోయినను, మిహీరునివంశము మన మెఱుఁగవచ్చును లోకప్రసిద్ధు డగువిక్రమాదిత్యుని సభయందుండు నవరత్నములలో నొకఁ డగువరాహుని కిమిహీరుఁడు పుత్రుఁడఁట వరాహుఁడు జ్యోతిషమునం దధికప్రవీణుఁడయి జ్యోతిషగ్రంథములు కొన్నిరచించెను ఆయన కు మిహీరుఁడు పుట్టఁగానే జాతకము వేసిచూచి యందులో సంఖ్యలు తప్పుటవలన, నూఱేండ్ల యుర్దాయ మున్నను తండ్రి లెక్కకుఁ బదిసంవత్సరములే జీవితమని వచ్చెనఁట అందుకు వరాహుఁడు మిక్కిలి చింతిల్లి పిల్లవాఁడు పదిసంవత్సరములు పెరిగి మృతినొందిన విశేషదుఃఖమగుఁ గాన నిప్పుడె వీని నెక్కడనైన విడిచిన శాంతుండునని యోచించి, కఱ్ఱదోనెలో బాలుని నునిచి నీట ప్రవాహములో విడిచెనఁట తదనంతర మాబాలుఁ డొక

యనార్యునకు దొరకఁగా వాఁడు నాఁకి విద్యనేర్పినసంగతి యిది
వఱకే వ్రాసినాను

వివాహానంతరము ఖనా మిహిరుల కిరువురకును ఆర్యులలోనికి
వెళ్ళవలయునను వాంఛ గలిగి తమపాలనకర్తల యనుజ్ఞనడిగిరి
అందుకు వారు సమ్మతించి వారినంపి వచ్చుటకయి వెంట నొక
యనార్యదాసినిఁ బంపి దానిచేతికిఁ గొన్ని జ్యోతిషగ్రంథముల
నిచ్చిరి ఆర్యు లుండుప్రాంతము యొక్క పొలిమేరదాఁటి
వారి దేశమునకు వెళ్ళునపుడు, ఆస్త్రీ జ్యోతిషమునందు ఖనాకును
మిహిరునకును గలప్రజ్ఞను బరీక్షింపఁ దొడఁగెను వారు జ్యోతి
షమునందు పండితులని తెలిసిన నాపుస్తకముల మరల స్వదేశ
మునకుఁ దీసికొని రమ్మనియు, లేనియెడల పుస్తకములు వారికినిచ్చి
రమ్మనియు ననార్యులు చెప్పిరఁట కాన వారినిఁ బరీక్షిం
చుటకయి యాదాసి యచట నీనుటకు సిద్ధముగానున్న యొక
గోవును మిహిరునకుఁ జూపి 'ఈయావునకు నెఱ్ఱదూడ పుట్టునా,
తెల్లదూడ పుట్టునా' యని యడిగెను మిహిరుఁడు 'తెల్లదూడ
పుట్టు'నని ప్రత్యుత్తరమిచ్చెను అంతట నాయావు ఈనఁగా నెఱ్ఱ
దూడ పుట్టెను అందుపై నాదాసి మిహిరునకు జ్యోతిషజ్ఞానము
పూర్ణముగా లేదని యెంచి యాపుస్తకముల నాతని కిచ్చి తన
స్వదేశమునకు మరలిపోయెనఁట అంత మిహిరుఁడు తా నిన్ని
దినములనుండి శ్రమపడి యభ్యసించిన విద్యయందు తాను ప్రవీ
ణుఁడు కానందునకు నెంతయుఁ జింతిల్లి, యింత కష్టపడిన రాని

విద్య యిఁక నీపుస్తకములవలన నేమి రాఁగలదని కోపముతో నాపుస్తకములను ఏటిలోఁ బాఱవేసెను అప్పుడు ఖనా సమీపముననే యున్నదిగాన పరుగెత్తుకొని వెళ్లి యాపుస్తకములలో రెంటినిమాత్రము నదీప్రవాహములోనుండి యీవలికిఁ దీసెను కడమపుస్తకము లామెకు దొరకక ప్రవాహములలో కొట్టుకొని పోయెను తదనంతర మాదంపతులు తిన్నఁగా విక్రమాదిత్యుఁడు వేటకు వచ్చియున్నస్థలమునకు సమీప గ్రామముఁ జేరిరి అచట విక్రమాదిత్యుఁడు విద్వాంసులను మన్నించునని విని మిహిరుఁడు రాజుసందర్శనముఁ జేసి తనవిద్యావిశేషమును గొంత కనుపరపఁగా రాజు సంతోషించి యాయనను దనయాస్థానపండితునిగా నేర్పరచి తనగ్రామమునకుఁ దోడుకొనిపోయి వరాహునిఁ బిలిపించి యీదంపతుల నతనికిఁ జూపి 'వీరిని నీయింటనునుచుమని' చెప్పెను అందుపై వరాహుఁడు వారినిఁ దనయింట నుంచుకొనెను అంతఁ గొంతకాలమునకు వరాహునకుఁ దాను పాఱవేసిన తనకొమారుఁ డీమిహిరుఁడే యని తెలిసి పితాపుత్రు లిరువురకును అపరిమితానందము కలిగెను తదనంతర మెప్పుడును వరాహుఁడు, మిహిరుఁడు, ఖనా తమలోఁ దాముజ్యోతిషమునుగుఱించి యనేకప్రసంగములు చేయుచు జ్యోతిశ్శాస్త్రములోని క్రొత్తక్రొత్తసంగతులను గనిపెట్టసాగిరి మిహిరుఁడు తండ్రితో సమానవిద్యావిశేషములు గలవాఁడుగాన విక్రమార్కుని సభయందును, దేశమునం దంతటను ఆయనకీర్తిని గొనియాడని

వారు లేకయుండిరి ఖనాయింటియొద్దనే యుండి రాజసభ కెన్నఁడును పోకపోయినను ఆమెయందుండు సుగుణసంపదయును, విద్యాపరిమళమును, దిగంతములయందంతటను వ్యాపించెను వరాహుని కోడలును మిహిరునిభార్యయు నగు ఖనా ఖగోళవిద్యయందధిక ప్రవీణురాలని యందఱును జెప్పుకొనుచుండిరి

ఇట్లుండ నొకనాఁడు విక్రముఁడు వరాహునిఁ బిలిచి యాకాశమునందుఁ గలనక్షత్రసంఖ్య చెప్పుమనెనఁట! అందున కాయన గ్రంథములను శోధించియు నక్షత్రసంఖ్య కనుఁగొనఁజాలక ఆకాశమునందుఁ గల నక్షత్రములను లెక్కించుటకు వీలు లేనందున మిక్కిలి చింతనొంది యాసంగతి కొమారునకుఁ దెలిపెను కొమారుఁడును దనశక్తి యంతయు వినియోగపఱచి చూచెనుగాని యాయుక్తు లేవియు నక్షత్రసంఖ్య దెల్పుట కెంతమాత్రమును పనిపడినవికావు! ఇట్లు పితాపుత్రు లిరువురును నిరుపాయులై రాజసభలోఁ దమకు నవమానము కలుగునని చింతాక్రాంతులై యుండ వారినిఁ జూచి, ఖానా, విచారహేతు వడిగెను ఆమె యందుకుఁ గారణము తెలిసికొని దీని కింతవిచారమేల యని వారికిఁ గొంతధైర్యముఁ జెప్పి తా నొకగడియసేపు గణితము చేసి నక్షత్రసంఖ్యఁ గనిపెట్టి వారికిఁ జూపెను అందుపై వారు ప్రముదితులై భోజనములుచేసి రాజసభకుఁబోయి యానక్షత్రసంఖ్యను దానిఁ గనుఁగొనినరీతియుఁ జూపఁగా సభికు లందఱును అధికాశ్చర్యమగ్నమానసులైరి అంత వరాహుఁ డామహా

కార్యము తనప్రజ్ఞవలనఁ దెలియలేదనియుఁ దనకోడలే విద్యాధికురాలై యందున నీసంఖ్య సులభముగాఁ గనిపెట్టెననియుఁ జెప్పెను ఆమాట విని యచటనున్నవా రందఱును ఆవిదుషిని వేనోళ్ళఁ గొనియాడిరి విక్రమాదిత్యుఁడు మిగుల సంతసించి "నాసభయందు నవరత్నములతో రేపటినుండి యామె దశమరత్నముగా నుండును కాన రేపటినుండి యామెను అవశ్యముగా సభకుఁ దోడ్కొనిరమ్మని" యానతిచ్చెను! రాజాజ్ఞ వినినతోడనే వరాహునకత్యంతభీతి కలిగెను ఎందుకన స్త్రీలను రాజసభలలోనికిఁ దీసికొనిపోవుట యెంతయు నవమానకరమనియు, లోకనిందాస్పదమనియు వరాహుని యభిప్రాయమఁట కోడలిని రాజసభకుఁ దీసికొని పోకుండిన రాజత్యంతాగ్రహపడునని తలఁచి వరాహుఁడు ఇందుకు మూలకారణురా లయిన ఖానానుచంపివేసిన బాగుండునని నిశ్చయించెనఁట వరాహుఁడాసంగతిఁ గొమారునకుఁ దెల్పి, నీభార్య నాలుక కోయుమని యాజ్ఞాపించెనఁట! కాని సద్గుణమణియగు ప్రియభార్య నంతక్రూరత వహించి చంపుటకు మిహిరున కెంతమాత్రమును మన సొప్పకుండెనఁట! ఈసంగతియంతయు ఖానాకుఁ దెలిసి, మామగారియాజ్ఞను ఉల్లంఘించక శిరసావహించి తన నాలుకనుజూపి ఖండింపుఁడని భర్తను భక్తితో వేఁడుకొనెనఁట! అందుపై నాతఁడు మనసు దృఢపరచుకొని ప్రియభార్యయొక్క జిహ్వను ఖడ్గముతోఁ గోసెనఁట అందుపై నామె త్వరలోనె యిహలోకము విడిచెనఁట కొంద

టీకధనే యిట్లు చెప్పుదురు —విక్రమార్కుని యాజ్ఞ ప్రకారము ఖనా యాతని సభలోని పదియవ రత్నమయ్యెను తరువాతఁ గొన్నిరోజులకుఁ గాలధర్మము నొందెను ఇట్లు చెప్పువారీమె స్వాభావికముగా మానవు లందఱు మృతిఁ జెందునట్లుగానే మృతిఁజెందినదనియు బరులచేఁ జంపఁబడలేదనియుఁ జెప్పెదరు. మొదటి కథకంటె నీ రెండవకథయే విశేష సంభవనీయముగా నున్నది విక్రమునికాలమునందు స్త్రీలకు రాణివాసము లేక యుండెనని యనేక ప్రమాణములవలనఁ గానఁబడుచున్నది ఇది యుంగాక యంతఃరాణివాసముండినయెడల రాజు ఖనాను రాజ సభకుఁ దీసికొనిరమ్మని యేల చెప్పియుండును ? తనప్రియభార్యను నిష్కారణముగా మిహిరుఁడు చంపెనన్న క్రూరపుమాట నమ్మ తగినదికాదు కనుక రెండవకథయె యుక్తియుక్తముగా నున్నది.

ఈచరిత్రమునం దనేకాసంభవములైన సంగతు లచ్చటచ్చటఁ గానుపించు చున్నవి వానిని విడిచినను పూర్వకాలమునం దొక స్త్రీ, పురుషులకుఁగూడ నసాధ్యమగు జ్యోతిర్విద్య నభ్యసించి ప్రవీణత నొందియుండెననియు, ఆమెకు జ్యోతిషముయొక్క యంగములైన జాతకస్కంధమునందును గణితస్కంధమునందును, అసమాన ప్రజ్ఞగలిగియుండినదనియు స్పష్టముగాఁ దెలియుచు న్నది ఖనాయొక్క బుద్ధి యిట్టి గహనవిషయమునం దింతసుల భముగాఁ బ్రవేశించుటఁ జూడఁగా, స్త్రీలబుద్ధి పురుషుల బుద్ధికంటె మంద మనియు, నాఁడువారిమెదడు (మస్తిష్కము) మగవారి

మెదడున కంటె బలహీనమనియుఁ దక్కువ తూఁగుననియు, నందువలన పురుషులకుఁ దెలిసినంతటిజ్ఞాన మతివలకుఁ దెలియుట సంభవింపదనియుఁ జెప్పువారిమాట లన్నియుఁ బక్షపాతవచనములని నిర్వివాదముగాఁ జెప్పవచ్చును స్త్రీలు నైసర్గికమూర్ఖురాండ్రని చెప్పుటకంటె నేటివఱకు స్త్రీలకు బాల్యమునుండియు విద్యాగంధము నించుక సోఁకనియ్యనందున వారు మూర్ఖురాండ్రుగాఁ గానుపించెదరని చెప్పవచ్చును బాల్యమునందు బాలురును బాలికలును సమానబుద్ధివైభవములు గలిగియే యుందురని మనకందఱకును దెలిసినమాటయే బాలురకంటె బాలికలెప్పుడును బుద్ధిహీనలుగా నుండరు బాల్యమునం దాఁడుపిల్ల యెట్టి బుద్ధివైభవము గలదైనను తలిదండ్రులు దానికి నెంతమాత్రమును విద్య నేర్పక జ్ఞానాభివృద్ధికిం దగినయుపాయము నేదియుఁ జేయనందున నది వివేక హీనురాలగుచున్నది బాలుఁడు చిన్నతనమునం దెంతమందబుద్ధియైనను, వాని కైదేండ్లు రాఁగానే తలిదండ్రులు విద్య నేర్పి వానికిఁగల మాంద్యమును వదలించి, జ్ఞానాభివృద్ధికొఱ కనేకశాస్త్రములను జదివింతురు కాన వాఁడు మిక్కిలి ప్రజ్ఞావంతుఁడై ప్రసిద్ధుఁడగును చిన్ననాఁడు వానికంటె విశేషప్రజ్ఞగల వానియక్కమాత్రము విద్యాగంధ మేమియు లేనందున మహామూర్ఖశిరోమణియై యుండును ఇట్లు తలిదండ్రులపక్షపాతముచేఁ బురుషసంతతిలోను స్త్రీసంతతిలోను జ్ఞానమును గుఱించి మహదంతరముపడినదేగాని స్త్రీలస్వాభావిక

మౌర్ఖ్యమువలనఁగాదు కాన స్త్రీలకును బక్షపాతరహితులై పురుషులు విశేషవిద్య నేర్పినచో స్త్రీలును అసామాన్యబుద్ధి చాతుర్యములను జూపి పురుషుల కనేకవిషయములలో సాయముచేసి యర్ధాంగులన్ననామమును సార్ధకపఱుతురని నొక్కి వక్కాణించుటకు సందేహము లేదు

మీరాబాయి

క. స్మృతిసౌఖ్య క్షాంతి శ్రీ
ధృతికీర్తులు గలుగు*దుర్మతియు క్రోధము లు
గ్రతయును మాత్సర్యములే
వతిపుణ్యత విష్ణుభక్తు*లైన జనులకున్ — శాంతిపర్వము

నేటివఱ కీమాలయందుఁ గూర్పఁబడిన నారీమణులలోఁ బలువురు రాజ్యకార్య ధురంధరత్వమునందును, కొందఱు పాతివ్రత్యమునందును, కొందఱు విద్యావినయాది సద్గుణములయందును, కొందఱు దానధర్మాదులయందును ప్రసిద్ధిని గాంచిరి అనఁగా వీరందఱును ఐహికసంబంధ మయినసంగతులయందే మనకు వంద్యులయిరి ఈచరిత్రనాయిక యిట్టివిషయములలో ప్రసిద్ధిఁగాంచలేదు ఈమె తత్త్వజ్ఞురాలనియు, భక్తాగ్రేసర చక్రవర్తిని యనియుఁ బ్రశంసింపఁబడు వనితారత్నము హిందూదేశమునందేమి యితరదేశములయందేమి జన్మించి భగవద్భక్తిచే నజరామరు లయినసాధువుల ధర్మమతము లెట్టివైనను వారందఱును పక్షపాతరహితు లగుజనులకుఁ బూజనీయులే యగుచున్నారు వారియాచారములు మనయాచారములకన్న భిన్నములైనను వారికిఁ గల నిష్కళంకమయిన యీశ్వరభక్తివలననే

వారు మనలకు వందనీయులగుదురు కాన విష్ణు భక్తిపరాయణ యగు ప్రస్తుత కథా నాయికయొక్క చరిత్రము సకల మత మతాంతరులకును గ్రాహ్యామేయని చెప్పవలెను

ఉత్తరమున హిమాచలము, దక్షిణమున వింధ్యాద్రి, తూర్పున గంగ, పశ్చిమమున సింధువు సరిహద్దులుగాఁ గలప్రదేశము నందెటుచూచినను, త్రోవనడుచు పాంథులును, ఇల్లిల్లు తిరిగి తిరిపెమెత్తుకొను భిక్షుకులును, గోడ్లను గాయు గొల్లపిల్లలును, రాజ సభలయందు సంగీతముపాడు గానవిద్యానిపుణులును మీరా నామాంకితముగల పదములఁ బాడుచుందురు వారిలో నెవరినైన 'మీరా' యెవరనియడిగిన వారత్యంత పూజ్యభావముతో నామెకు మ్రొక్కి "మీరా యొక యపూర్వ స్త్రీరత్నము" అని చెప్పుదురు ఈప్రకార మాప్రాంతమునం దంతట నాబాలవృద్ధుల కందఱకును నందనీయురాలై మీరాబాయి ప్రసిద్ధిఁ గాంచెను

మారవాడదేశమునందు మేరతనివాసులగు రాథోర్ రాజ పుత్రులవంశము గొప్పదని యెన్నఁబడును ఆవంశములోని వాఁడగు జయమల్లుఁ డను నొకసరదారునకు విక్రమశకం... వ సంవత్సరములో నీకన్యారత్నము జన్మించెను మీ... తండ్రియగు జయమల్లుఁడు మిక్కిలి దయాపరుఁడై... లను రక్షించుచు వీలుగానున్నసమయమున భగవ... నందుఁ గాలముఁ గడపుచుండెను ఆయన సహ... రాబాయికిని భక్తి పట్టువడెను తండ్రి యామెకుఁ

మునని విద్య చెప్పించినందున నామె భాగవతము, విష్ణుపురాణము, రామాయణము మొదలగు భక్తిరసప్రధానములగు గ్రంథములనె ల్లప్పుడును చదువుచుండెను

విద్యావతియు, సద్గుణవతియు, నసమానరూపసంపన్నయు నగు మీరాబాయి యుక్తవయస్కురాలు కాఁగా ఆమెను ఉదయపురాధీశ్వరుఁడగు కుంభరాణా కిచ్చివివాహము చేసిరి వివాహానంతరము దంపతు లిరువురును సమానవిద్యాగుణరూపములు గలవా రయినందునఁ బరస్పరానురాగము గలిగియుండిరి ఆదంపతు లిరువురును ఒకరి సహాయముచే నొకరు కవిత్వముఁ జెప్పుటయందు పారీణు రై రి కాని రాణాచేయు కవిత మంతయు నైహికవిషయములుగాను, మీరాబాయి చెప్పు పద్యము లన్నియుఁ బరమార్థవిషయములుగాను ఉండెను అంతఁ గొంతకాల మరిగినపిదపఁ దండ్రి మరణానంతరము కుంభరాణా రాజాయెను రాణాగారికి రాజ్యాధికారము దొరికినది మొదలు గాయిక మునుపటికంటెను స్వతంత్రతవిశేషముగా

ీన నామె భర్తయనుమతి వడసి నిత్యమును శ్వ

ర్తిని స పూజనము మొదలయినకార్యములయందే

ముకందే వుచుండెను ఆమె తనసఖుల కెప్పుడును సర్వ

నజరామర విగుణములనే చెప్పుచు భక్తులయెు ఆయ

దఱును సకాదరము లను చదివి వానిపై తాననేక

చున్నార రచించి దివి యానందపరవశు భిన్న

ము వలనఁ

యిల్లువిడిచి భగవంతుని స్మరింపుచు నొక నదీతీరమునకు వెళ్ళె
ను అచట నామె పతియాజ్ఞఁదలఁచి నిండి పాఱుచున్ననదిలో
దుమికెను! అంత నామెకు దేహ స్మృతి తప్పెనుగాని మధ్యమధ్యఁ
దనప్రాణ మింకను దేహమును విడువలేదనిమాత్ర మామెకు
దెలియుచుండెను. అట్టియర్ధ స్మృతిలో నామె కొకదివ్య తేజము
కనుపడెనఁట ఆ తేజమిటులఁ బలికినట్లు మీరాబాయికిఁ దోఁచెను
“ఓమీరా! నీవు నీభర్తయాజ్ఞఁ జెల్లించి యాత్మహత్యఁజేసికొని
కృతార్థురాలవైతివి, కాని నీకు నింకను ఆయువు చాలనున్నది
నీవింకను బ్రపంచముపైఁ జేయవలసినకార్యము లనేకము
లున్నవి కాన నీకర్తవ్యములఁ జేయుకొనుకులెమ్మ” ఈవాక్య
ముల విని యామె కన్నులు విప్పి చూచునప్పటికి నదీ తీరమున
తానున్న ట్లామెకుఁ దెలిసెను అప్పుడు తెల్లవారి సూర్యో
దయ మగుచుండెను అంత నామెలేచి యచట నలువంకలఁ
బరికించి యెవ్వరినిఁగానక కొంతసేపటివఱ కేమియుఁ దోఁచక
యూరకుండెను కాని మరల తెలివిఁ దెచ్చుకొని యీశ్వరభజన
చేయుచుఁ గొంతదూర మరిగి యచట గొల్లపిల్లలను గని“అన్న
లారా! బృందావనమార్గముఁ జూపెదరా?” యని యడుగఁగా
వారామెకుఁ ద్రోవఁజూపిరి ఆగోపాలకుల కామెభక్తిచేతను,
వినయవాక్కులచేతను ఆమెయెడఁ బూజ్యభావము గలిగినందున
వారలు “అమ్మా నీకేమి కావలెను” అని యడిగిరి ఆమె యాఁ
కొని యుండుటఁగనియామెకుఁ బాలు త్రాగనిచ్చిరి వారిలోఁ

గొందఱు బాలకు లామెకుఁ ద్రోవఁజూపుచు నామె వెంటఁ జనిరి అపు డామె వారు చూపినమార్గమునఁ బోవుచుండఁగా మార్గమునఁ గల పల్లెలయందలి ప్రజ లామెభక్తికి నచ్చెరువందుచు నామెకు శిష్యులై గుంపుగుంపులుగా నామెతో నడువనాగిరి వారికి రావలదని వారింపుచు వా రిచ్చువస్తువులను గైకొనక యాఁకలి సమయమునఁ గొంచెమాహారముఁ గొనుచు నామె, బృందావనమెప్పుడు వచ్చునోయని చింతింపుచు, యహోరాత్రములును నడుచుచుండెను ఇట్లామె వలదన్నను భజన చేయుచు వెంటవచ్చు జనసమూహముతో నామె బృందావన పురము సమీపింపఁగా నచటిప్రజ లామె కైలాసమునుండి గణములతో నిటకు వచ్చిన కాళికాదేవియని తలఁచిరఁట! ఆమె య చటికి వెళ్ళినపిదప జీవగోసాయియను గొప్పసాధువచట నుండు నని వినెను ఆజీవగోసాయి పరమభక్తుఁడును జ్ఞానియునై తన శిష్యుల కందఱకును "మీకు జ్ఞానము కావలెనన్న ధనమును స్త్రీనిఁ బరిత్యజించుటయేగాక వానిఁ గన్నులతోనైనఁ జూడఁ గూడదు" అని బోధించి తానును స్త్రీముఖముఁ జూడనని యొకవ్రత మవలంబించెను ఈసంగతియంతయు విని మీరాబాయి యాగోసాయి కిట్లు యర్థము గల వర్తమాన మంపెను "బృందావనమునందు శ్రీకృష్ణుఁ డొక్కఁడె పురుషుఁ డనియు భక్తులందఱును ఆయనను, పతిని ననన్యభక్తితో సేవించెడి పత్నివలె, సేవింతురుగాన నట్టి భక్తులందఱును, పురుషులయినను స్త్రీ)

లయినను స్త్రీ)లేయనియు జెప్పెదను ఇట్లందఱు భక్తులును సమానులయినప్పుడు మేము పురుషులమని గర్వించుట హాస్యాస్పదము మీకుఁ బురుషులమనిన గర్వము గలదేని మీరు భక్తులు కానేరరు భక్తులే యయినపక్షమున భక్తురాండ్రను జూచుట కేమి యభ్యంతరమో సెలవిండు" ఈయుపదేశ మయిన వార్తనువిని జీవగోసాయి తెలివిఁ దెచ్చుకొని తనవ్రతమును విడిచి మీరాబాయి సన్నిధికి వచ్చి యామెకు సాష్టాంగ నమస్కారముఁ జేసెను నాటినుండియు నాతఁడు తనకుఁ దెలియని పరమార్థవిషయములు మీరాబాయిని అడిగి తెలిసికొనుచుండెను మీరాబాయి జీవగోసాయికి తానే శిష్యురాలనని యందఱకును చెప్పుచుండెను కాని లోకులందఱామెకే జీవగోసాయి శిష్యుడాయెనని నమ్ముచుండివారు మీరాబాయి యచట శ్రీకృష్ణాలయములోనే వాసముచేయుచు స్వామిపైననేక కీర్తనలను రచించి పాడుచుండెను ఆభక్తిరసపరిపూర్ణము లగు కీర్తనలు వినుటకు దేశదేశములనుండి యాత్రకు వచ్చువారివలె ప్రజలు వచ్చుచుండిరి ఇట్లు కొంతకాల మరుగ నామెకీర్తిహిందూస్థానదేశమునం దంతటను వ్యాపించెను ఉదయపురమునందునుఆమెకీర్తి వ్యాపించెనని వేరుగఁ జెప్పవలెనా ? గ్రామమునందెచటికి వెళ్ళినను తనభార్య రచితము లగుపద్యములను పాటలను [illegible]మనుష్యుని నోటినుండియు కుంభరాణా వినుచుండెను ఆబాలవృద్ధుల కందఱకు నామెయందుఁ బూజ్యభావము గలిగి యా

మెను దైవమువలె భజించుచుండరి నిర్దోషిణి యగు తనభార్య నన్యాయముగా వెడలఁగొట్టినందుకు రాణా నందఱు దూషింప సాగిరి జగద్వంద్యయగు తనభార్యయెడలఁ దాను గొప్పయ పరాధంబుఁ జేసితినని యప్పుడు రాణాకుఁదోఁచెను అప్పు డాయన బయలుదేఱి బృందావనమునకు నెళ్లి మాఱువేషముతో మీరాబాయికి సాష్టాంగనమస్కారము చేసి నాకొకవర మిమ్మని యడిగెను అప్పుడు మీరాబాయి "నీకు కావలయుపదార్థములు గొప్పవా రియ్యఁగలరు గాని నానంటి బీదవారి నాశ్రయించిన ఫల మేమి" అని యుత్తర మిచ్చెను అందుకు రాజు "యాచకుఁడు సామర్థ్యము గలయజమానునిఁ జూచియే యాచించు" నని బదులు చెప్పెను అందుపైని 'నీవేమి కోరెద'వని యామె యడు గఁగా 'నన్ను క్షమింపు' మని కుంభరాణా నిజస్వరూపమును జూ పెను అప్పుడు మీరాబాయి యత్యానందమువలనఁ గొంత సేపు దేహము తెలియకయుండి పిదపఁ దెలివి తెచ్చుకొని యామె భర్తపదములకు నమస్కరించి 'స్వామీ! దాసురాలు తమకు నేఁటికి జ్ఞప్తికి వచ్చినందునఁగదా నేఁడు నేను ధన్యురాల నైతిని' అని గద్గదకంఠయై పలికెను తదనంతరము రాణా మీరాబా యిని స్వరాజ్యమునకుఁ దీసికొనిపోయి ప్రజలనందఱిని ఆనందింపఁ జేసెను నాఁటినుండియు నాదంపతుల యనురాగ మెన్నఁడును తగ్గక దినదినప్రవృద్ధమానమే యగుచుండెను అప్పటినుండియు మీరాబాయి యాఱుమాసములు బృందావనమందును ఆఱు

మాసములు ఉదయపురమునను వాసముచేయుచుండెను ఇట్టి భక్తశిఖామణి యయిన మీరాబాయి కొన్నిరోజులు దైవ భక్తియందును పతిభక్తియందును కాలముగడపి పరమపదము పొందెను



Madras The Guardian Press Mount Road